

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 242 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, డిసెంబర్, 4, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు కృషి...

- హైదరాబాద్‌ను టోక్యో, న్యూయార్క్ నగరాలతో పోటీ పడేలా చేస్తాం: రేవంత్ రెడ్డి
- హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం
- ఇబ్రహీంపట్నంలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్ నిర్మిస్తున్నామని వెల్లడి
- కాంగ్రెస్ వచ్చాక రియల్ ఎస్టేట్ వ్యాపారం 29 శాతం పెరిగిందన్న సీఎం



హైదరాబాద్,డిసెంబర్,3,తెలంగాణ పత్రిక: లక్షన్నరకోట్ల రూపాయలు ఖర్చు చేస్తే హైదరాబాద్ అద్భుత నగరం అవుతుందని, టోక్యో, న్యూయార్క్ నగరాలతో పోటీ పడేలా చేస్తామని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయో త్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన రైజింగ్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ... హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రూ.7 వేల కోట్లతో నగరంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, ఫ్లైఓవర్లు, నాలాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.
ప్రజాపాలన కోసం తెలంగాణ ప్రజలు ఏడాది క్రితం తీర్పునిచ్చారని, తాము ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. మెట్రో రైలును హైదరాబాద్ తీసుకు వచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని వెల్లడించారు. రూ.35 వేల కోట్లతో 360 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఇబ్రహీంపట్నంలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్‌ను నిర్మించబోతున్నామన్నారు. మాజీ సీఎం కేసీఆర్ అబద్ధాలతో పదేళ్లు గడిపేశారని ఆరోపించారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు....

## ఏక్‌నాథ్ షిండే ముందు మూడు దారులు

- డిప్యూటీ సీఎం, కూటమి చైర్మన్, కేంద్రమంత్రి ఆప్షన్స్ ఉన్నాయని వెల్లడి
- క్రితంసారి బీజేపీకి ఎక్కువ సీట్లు ఉన్నప్పటికీ షిండేకు అవకాశమిచ్చారన్న అథవాలే
- ఈసారి బీజేపీ సీఎం పదవిని వదులుకోవడానికి సిద్ధంగా లేదని కేంద్రమంత్రి అథవాలే వెల్లడి
- షిండే కలత చెందినప్పటికీ బీజేపీ నిర్ణయం మార్చుకోదన్న కేంద్రమంత్రి

ముంబయి, డిసెంబర్,3 : మహారాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ముందు మూడు దారులు ఉన్నాయని ఆర్పీఐ అధినేత, కేంద్రమంత్రి రాందాస్ అథవాలే అన్నారు. ఉపముఖ్యమంత్రి పదవిని తీసుకోవడం లేదా మహాయుతి కూటమి చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించడం లేదా కేంద్ర ప్రభుత్వంలో స్థానం కోరుకోవడం... ఈ మూడింటిలో ఏదో ఒకటి ఆయన ఎంచుకోవాలన్నారు. ఈసారి బీజేపీయే ముఖ్యమంత్రి పదవిని తీసుకుంటుందని అథవాలే స్పష్టం చేశారు. ఆపద్ధర్మ సీఎంగా ఉన్న షిందేకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చే అవకాశముందన్నారు. క్రితంసారి శివసేన పార్టీ రెండుగా చీలిపోయినప్పుడు బీజేపీకి ఎక్కువ బలం ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి పీఠాన్ని ఏక్?నాథ్ షిందేకు ఇచ్చారని గుర్తు చేశారు. బీజేపీ అధిష్ఠానం



నిర్ణయాన్ని గౌరవించి ఫడ్నవీస్ డిప్యూటీ సీఎంగా కొనసాగారన్నారు. కానీ ఈసారి కూడా సీఎం పదవిని శివసేనకు ఇచ్చేందుకుబీజేపీ సిద్ధంగా లేదని స్పష్టం చేశారు.బీజేపీ గతం లో కంటే ఈసారి ఎక్కువ స్థానాలను గెలుచుకుం దన్నారు. మరోసారి ముఖ్యమంత్రి పదవిని ఇచ్చేందుకు మహాయుతి కూటమిలోని బీజేపీ అధిష్ఠానం సుముఖత వ్యక్తం చేయకపో వడంతో ఏక్‌నాథ్ షిండే కలత చెందిన మాట వాస్తవమే అన్నారు.

## హైదరాబాద్‌కు ఎంఎన్‌సీ కంపెనీలు..

### అందుబాటులోకి కొత్త యాప్: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,డిసెంబర్,3,తెలంగాణ పత్రిక : తెలంగాణలో వ్యాపారాలకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తున్నట్టు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌కు ఎంఎన్‌సీ కంపెనీలు చాలా వస్తున్నాయి. ఈ క్రమంలోనే బిల్డ్ నౌ అనే యాప్‌ను అందుబాటులోకి తెచ్చినట్టు మంత్రి వెల్లడించారు. మంత్రి శ్రీధర్ బాబు తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'హైదరాబాద్ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాం. లీజింగ్ మార్కెట్ శరవేగంగా పెరుగుతోంది. లేఔట్ పర్మిషన్లు దాదాపు 22 శాతం పెరిగాయి. హైదరాబాద్‌కు ఎంఎన్‌సీ కంపెనీలు చాలా వస్తున్నాయి. గ్లో



బల్ కేపబులిటీ సెంటర్స్‌హైదరాబాద్‌కు పెద్ద సంఖ్యలో వస్తున్నాయి. రియల్ ఎస్టేట్ రంగంలో ఇప్పటికీ హైదరాబాద్ ప్రథమ స్థా నంలో ఉంది. వ్యాపారాలకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తున్నాం. ఈక్రమంలోనే బి ల్డ్‌నౌ అనేయాప్‌నుఅందుబాటులోకి తెచ్చాం. ప్రతి దరఖాస్తును ధృవీకరించి ట్రాక్ చేసేందు కు నమ్మకాన్ని బ్లాక్ చైన్ టెక్నాలజీ అవకాశం కల్పిస్తుంది. డిజిటల్ రంగంలో కొత్త అధ్యాయం మొదలు కాబోతుంది. గత సంవత్సరం కాలంలో హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలోఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రక్షణ శాఖ భూములకు ఆమోదం పొందటం జరి గింది. రెండు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మాణం 18కి.మీల పొడవుతో నిర్మాణం చేపడుతున్నాం.

## రేవంత్ రెడ్డీ..! నీకు చేతనైంది అదే కదా..!?

తప్పుడు కేసులు బనాయించడమే నీకు చేతనవుతుందని ఆగ్రహం
నిజస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు కేసులు పెట్టిస్తున్నారని ఆరోపణ లక్ష కేసులు పెట్టించినా ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపేది లేదని స్పష్టీకరణ: హరీశ్ రావు ఆగ్రహం..



హైదరాబాద్,డిసెంబర్,3,తెలంగాణ పత్రిక : రేవంత్ రెడ్డీ...నీకు చేతనైంది తప్పు చేసి దబాయించడం...తప్పుడుకేసులు బనాయిం చడమే కదాఅంటూ బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు ఆయ నఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ట్వీట్ చేశారు. "అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాననీమీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావు" అని ధ్వజమెత్తారు. రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేశావని అన్నందుకు యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించారని మండి పడ్డారు. ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డిఅని అన్నందుకు బేగం బజార్ పోలీస్ స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించారని ఆరోపించారు.
సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైంపోలీసు స్టేషన్‌లో తన మీద సంబంధం లేని కేసు పెట్టారన్నారు. పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే... మానకొండూరులో అక్రమ కేసు పెట్టించారని ఆగ్రహం వ్యక్తంచేశారు.రేవంత్ రెడ్డి రెండునాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఈరోజు పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారనిముఖ్యమంత్రిపైనిప్పులుచెరిగారు. "నువ్వు లక్షతప్పుడు కేసులు పెట్టించినా...నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపను... ప్రజా కోర్టులో,ప్రజా తీర్పుతో నీకు తగినశిక్ష పడేంతవరకు ఆగను" అని రాసుకొచ్చారు.

## రామగుండం సింగరేణి గనిలో ప్రమాదం.. కార్మికుడు మృతి



పెద్దపల్లి: రామగుండంలోని సింగరేణిలో ప్రమాదం కారణంగా ఓ కార్మికుడు మృతిచెందాడు. బంకర్ వద్ద జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తున్న సమయంలో గని కార్మికుడు సత్యనారాయణ ఇసుకలోకి కూరుకుపోయి చనిపోయాడు. ఈ ప్రమాదానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్ సింగ్. వివరాల ప్రకారం.. రామగుండం సింగరేణి సంస్థ 7 ఎల్ఈపీ గని వద్ద ప్రమాదం జరిగింది. ప్రమాదవశాత్తు ఇసుక బంకర్‌లో హెడ్ ఓవర్ మెన్ సత్యనారాయణ దుర్మరణం చెందాడు. బంకర్ వద్ద జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తున్న సమయంలో సత్యనారాయణ ఇసుకలోకి కూరుకుపోవడంతో ఆయన మృతిచెందాడు.

## ఉద్రిక్తతలు తగ్గించడం కోసం నిరంతరం చర్చలు

భారత్-చైనా సంబంధాలపై లోక్ సభలో జైశంకర్ కీలక ప్రకటన
ఇటీవలి కాలంలో రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగయ్యాయని వెల్లడి
2020లో చైనా చర్యల కారణంగా సంబంధాలు దెబ్బతిన్నాయన్న జైశంకర్
ఉద్రిక్తతలు తగ్గించడం కోసం నిరంతరం చర్చలు జరిపినట్లు వెల్లడి..



న్యూఢిల్లీ, డిసెంబర్,3: భారత్-చైనా మధ్య సంబంధాలపై కేంద్రమం త్రి జైశంకర్ కీలక ప్రకటన చేశారు. రెండు దేశాల మధ్య ఇటీవలి కాలంలో సంబంధాలు కొంత మెరుగయ్యా యన్నారు. ఈ మేరకు లోక్ సభలో ఆయన చైనాతో సంబంధాలపై వివ రణ ఇచ్చారు. 2020లో సరిహద్దు ప్రాంతాల్లో చైనా దుందుడుకు చర్యల కారణంగా దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయన్నారు. నాడు కరోనా వంటి క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికీ మన సైన్యం చైనాను కట్టడి చేసిందన్నారు. నిరంతర దౌత్య చర్యల ఫలితంగా ఇరుదేశాల మధ్య సంబంధాల్లో ఇటీవల కొంత మెరుగుదల కనిపించిందని తెలిపారు. 2020లో ఏప్రిల్-మే కాలంలో తూర్పు లఢఖ్ లోని పలు ప్రాంతాల్లో చైనా భారీ సంఖ్యలో బలగాలను మోహరించడం ఘర్షణకు దారి తీసిందని లోక్ సభలో తెలిపారు. ఓ వైపు మన బలగాలతో చైనాకు దీటుగా స్పందిస్తూనే... మరోవైపు ఉద్రిక్తతలను తగ్గించడం కోసం డ్రాగన్ కంట్రీతో చర్చలు జరిపినట్లు తెలిపారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫొటోకు పాలాభిషేకం..

అల్మాస్ గూడలో హైడ్రా చర్యలు - వెంకటేశ్వర కాలనీలో కబ్జాదారులకు హైడ్రా చెక్
పిల్లల ఆట పరికరాలు తొలగించి పార్కు స్థలం కబ్జా చేసిన కొందరు వ్యక్తులు
స్థానికుల ఫిర్యాదులతో రంగంలోకి హైడ్రా - జేసీబీలతో కంటైనర్ల షెడ్లను తొలగించిన హైడ్రా
పార్కుస్థలాన్ని కాలనీవాసులకు అప్పగించిన హైడ్రా - రంగనాథ్ ఫొటోకు కాలనీవాసుల పాలాభిషేకం - చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ చర్యలపై హైడ్రా దృష్టి

హైదరాబాద్,డిసెంబర్,3,తెలంగాణ పత్రిక: బడంగ్‌పేట్, అల్మాస్ గూడలో హైడ్రాచర్యలు చేపట్టింది. వెంకటేశ్వర కాలనీలో కబ్జాదారులకు హైడ్రా చెక్ పెట్టింది. పిల్లల ఆటపరికరాలు తొలగించి పార్కు స్థలం కబ్జా చేసిన కొందరు వ్యక్తులు.. కంటెనర్ల కోసం షెడ్లు వేశారు. స్థానికుల ఫిర్యాదుతో హైడ్రా అధికారులు పరిశీలించారు.





జేసీబీలతో కంటైనర్ల షెడ్లను హైడ్రా తొలగించి.. పార్కు స్థలాన్ని కాలనీ వాసులకు హైడ్రా అధికారులు అప్పగించారు. పార్కు ఆక్రమణ కాకుండా కాపాడారంటూ స్థానికులు.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫొటోకు పాలాభిషేకం చేశారు.
బాలాపూర్ పరిధిలోని అల్మాస్ గూడ వెంకటేశ్వరకాలనీ వాసులు.. ఫ్లెక్సీ పెట్టి పాలాభిషేకం చేశారు. కాగా, త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ రాబోతోందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించిన సంగతి తెలిసిందే. చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ చర్యలపై దృష్టి పెట్టామన్న రంగనాథ్.. హైడ్రా చర్యలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. అక్రమనిర్మాణాల కూల్చివేతల విషయంలో కోర్టు తీర్పులు కూడా స్పష్టంగాఉన్నాయన్నారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే ఎవరినీ వదలం..హైడ్రాకు వచ్చే ఫిర్యాదులను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటాం" అని రంగనాథ్ హెచ్చరించారు.

## ఢిల్లీకి రావాలంటేనే విసుగు కలుగుతోంది..!

ఢిల్లీలో నివసించడం ఏమాత్రం ఇష్టం లేదు: గడ్కరీ
ఢిల్లీకి వచ్చే ప్రతిసారి రావాలా? వద్దా? అని ఆలోచిస్తుంటానన్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ
శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడమే మార్గమని గడ్కరీ వ్యాఖ్య..!



న్యూఢిల్లీ, డిసెంబర్,3: దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యస్థాయి తీవ్రంగా పెరుగుతుండటంతో ఇక్కడకు రావాలంటేనే విసుగు కలుగుతోందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. తనకు ఢిల్లీలో నివసించడం ఏమాత్రం ఇష్టం ఉండదన్నారు. కాలుష్యం కారణంగా ఇన్‌ఫెక్షన్ సోకుతుండటంతో తనకు ఢిల్లీకి రావాలనిపించడం లేదన్నారు. ఢిల్లీలో కాలుష్యం బాగా ఉందన్నారు. తాను ఢిల్లీకి వచ్చే ప్రతిసారీ కాలుష్యం భయంతో వెళ్లాలా? వద్దా? అని ఆలోచిస్తుంటానన్నారు. శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడమే కాలుష్య నివారణకు ఉత్తమ మార్గమన్నారు. మన దేశం ప్రస్తుతం రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనా లను దిగుమతి చేసుకుంటోందన్నారు. లక్షల కోట్ల విలువైన దిగుమతుల నేపథ్యంలో ఈ ప్రభావం మన ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, జీవావరణంపై పడుతోందన్నారు. ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహించడం ద్వారా శిలాజ ఇంధనాల దిగుమతులను తగ్గించుకోవచ్చని వ్యాఖ్యానించారు.

# కళా, సాహితీ రంగాలకు "కిరీటం"..

**- సహజ కవికి సెల్యూట్..!**
**-అవమానింపబడ్డవాళ్లకు అందలం..!**
**- ఉద్యమ నేపథ్యంలేని శాసనకర్త నిర్ణయాలు శభాష్..!**
**-కవులు ప్రజాపక్షం, ధిక్కార స్వరాలు..!**

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 03, (తెలంగాణ పత్రిక)** :తెలంగాణ ప్రాంతానికి ఒక ప్రత్యేకత ఉంది. తెలంగాణ మట్టి వాసనలు అంటేనే గుర్తుకువచ్చేది "ఉద్యమం" భావుటాలు. ఆ స్ఫూర్తియే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చేలా చేసింది. రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత మాత్రం ఈ ప్రాంత కవులు, కళాకారులు తదితరులు గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురి కావడం జరిగింది. ఉద్యమ నాయకులు అని చెప్పుకొనే వారు వీరిని కలవడానికి కానీ, చూడటానికి కూడా ఇష్ట పడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కవులకు, కళాకారులకు పెద్ద పీట వేస్తూ కొన్ని సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. సహజ కవికి "సెల్యూట్"..!తెలంగాణ రాష్ట్రంలో "అందెశ్రీ" ని సహజ కవిగా పిలుచుకుంటారు. నిరక్షరాస్యుడు, దళితుడైనా ఈయన అసలు పేరు "అందె ఎల్లయ్య". గతంలో గొప్పగా చదువుకోకపోయినా పుట్టి పెరిగిన ప్రాంతంపై ఈయనకు ఉన్న ప్రేమ ఉద్యమం వైపు నడిపించింది. ఈయన పేరు చెప్పగానే గుర్తుకు వచ్చేది "జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం" గేయం. రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది ఈ గేయం. దీని రచయిత అందెశ్రీ స్వరాష్ట్రంలో తీవ్ర నిరాధరణకు గురయ్యారు. రాష్ట్రం వచ్చాక రాష్ట్ర గేయంగా ప్రకటిస్తాం అన్న ఆనాటి ఉద్యమ నాయకుడు కేసీఆర్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్ర గేయంగా ప్రకటించడం మాట దేవుడు ఎరుగు, కవులు, సాహితీ వేత్తలను కలవడానికి కూడా ఇష్ట పడకపోవడం తెలంగాణ సమాజాన్నే ఆశ్చర్యపరిచింది. మూడోసారి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక "అందెశ్రీ" కి సముచిత స్థానం కల్పించి గౌరవించింది. బాహుబలి, ఆర్ఆర్ఆర్ లాంటి సినిమాలకు సంగీతం



అందించినటువంటి ఎంఎం కీరవాణి దర్శకత్వంలో స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యవేక్షణలో రూపుదిద్దుకోవడమే కాక, తెలంగాణ ఆవిర్భావ దినాన్ని పురస్కరించుకొని ఆ రోజు అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం, మంత్రివర్గం ప్రకటించడంతో గత ప్రభుత్వ హయాంలో అణచివేతకు గురికాబడ్డ కవులు, కళాకారులకు రక్షణగా నిలిచే ఈ నిర్ణయం "సాహితీ సారస్వత "ప్రియులను ఎంతగానో ఆనందింపచేసిన సందర్భం. స్వరాష్ట్రంలో అవమానింపబడ్డవాళ్లకు అందలం..!మలి దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడడానికి కారణం మలి దశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంత చారి. ఆనాడు ఉన్న తెలంగాణ ప్రాంత పరిస్థితి, ఉద్యోగ నియామకాలలో పరాయి పాలకులు చూపిస్తున్న వివక్షను గ్రహించి తన తల్లికి ఈ ప్రాంత బిడ్డల జీవితాలు మారాలంటే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే అమృత సంజీవని అని చెప్పి హైద్రాబాద్ నడిబొడ్డున రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చేతిలో తన సుసైడ్ నోట్ పెట్టి ప్రాణ త్యాగం చేసుకొని విద్యార్థులను ఉద్యమం వైపు తిప్పిన శ్రీకాంత్ చారి కుటుంబం కూడా స్వరాష్ట్రములో నిర్లక్ష్యం కాబడ్డదన్నది జగమెరిగిన సత్యం. ఎన్నో ఏళ్లుగా అణచివేతకు, అన్యాయానికి గురికాబడి, పరాయి పాలనలో అభివృద్ధికి నోచుకోని తెలంగాణ ప్రాంతం ఎంతో మంది అమరుల బలిదానాల తర్వాత, సకల సబ్బండ వర్గాల పోరాటాల తర్వాత తెలంగాణ తల్లి దాస్యశృంకలాలు తెంచుకొని స్వరాష్ట్రంగా ఏర్పడింది. అందరు అనుకున్నట్టు రాష్ట్రం కోసం పోరాటం చేసిన వర్గాలకు కాని, ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉండవల్సిన ఆనాటి ప్రభుత్వం అసలు వారిని దగ్గరకు కూడా రానియ్యలేదు. ఒకానొక సందర్భంలో అమరులను గుర్తించడం కోసం ప్రభుత్వ కమిటీలు వేయడం అంటే ఒక తల్లి తన కడుపులో పుట్టిన పిల్లలు చనిపోతే తల్లి వారిని గుర్తించడం కోసం కమిటీ వేసుకుందాం అన్న చందంగా



ఉందనే ప్రశ్న ఉద్యమకారులను, మేధావి వర్గాలను ముక్కున వేలేసుకునేలా చేసింది. ఒకరకంగా చెప్పాలంటే ఎన్నో ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో ఉద్యమకారులను పక్కన పెట్టి ఉద్యమ ద్రోహులకు అందలం ఎక్కించింది కేసీఆర్ ప్రభుత్వం. గత ప్రభుత్వంలో "గద్దర్" లాంటి ప్రజాయుద్ధ నౌక ప్రభుత్వ అధినేత కేసీఆర్ ను కలవడం కోసం గేటు వద్ద పడిగాపులు కాయడం, ప్రభుత్వ అధినేత ఆయనను కలవకపోవడం అందరి మనసులను కలచివేసిన సంఘటన. జానపదం అంటే జనపదం అని, "మాభూములు మాకేనని" మలి దశ ఉద్యమాన్ని తట్టి లేపిన ప్రజాకవి, ప్రజా యుద్ధనౌక "గద్దర్" అలియాస్ గుమ్మడి విఠల్ రావు. గద్దర్ "అంటేనే విప్లవం". తన పాటలతో ఎంతోమందిని ఉద్యమం వైపు తిప్పిన వ్యక్తి గద్దర్. ఏనాడూ పదవుల కోసం కానీ, పైసల కోసం పాకులాడని వ్యక్తి గద్దర్. బ్యాలెట్ ద్వారా కాదు బుల్లెట్ ద్వారా రాజ్యాధికారాన్ని సాధించు కోవచ్చునని పరాయి పాలకుల తూటాలకు ఎదురొడ్డి పోరాడిన వ్యక్తి గద్దర్. గత ప్రభుత్వం గద్దర్ ను అవమానించినంత పనిచేసినా, ప్రస్తుత ప్రభుత్వం అయన కూతురికి సాంస్కృతిక శాఖను అప్పగించి, ఆశాఖను ఆమె చేతిలో పెట్టి, దానికి ఆమెను సారధిని చేస్తూ తీసుకున్న నిర్ణయం ఇది "గద్దర్" కు కాదు కళా ప్రపంచానికే ఇచ్చిన గొప్ప గౌరవంగా అన్ని వర్గాల ప్రజలను సంతృప్తి పరిచే నిర్ణయమని తెలంగాణ ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్న సందర్భం. ఉద్యమ నేపథ్యంలేని శాసనకర్త నిర్ణయాలు "శభాష్"..!తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి చెప్పుకోదగిన సంబంధం లేదు. ఒకరకంగా చెప్పాలంటే ఈయన ఉద్యమ నేపథ్యంలేని నాయకుడే అయినప్పటికీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు అనుగుణంగా కవులకు, కళాకారులకు పెద్ద పేట వేస్తూ, వారి గౌరవాన్ని పెంచే





రకంగా ఈ ప్రభుత్వం తీస్కుంటున్న నిర్ణయాలు అందరిని సంతృప్తి పరుస్తూనే ఒకింత షాక్ కి గురిచేస్తున్నాయి. రేవంత్ రెడ్డిని ఉద్యమ ద్రోహి అని తీవ్రంగా ప్రచారం చేసి, పదునైన విమర్శలు చేసిన ప్రతిపక్ష పార్టీలు చేసిన విమర్శలను అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే అదిగమించి తిప్పికొడుతూ సాహితీ రంగాన్ని రక్షించుకునే నిర్ణయం తీస్కొని ఆ వర్గానికి ఒక రక్షకుడిగా నిలిచారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సేవ చేయడానికి గొప్ప మనసు ఉండాలే కానీ ఉద్యమ నేపథ్యం కాదు అని ఆయన చెప్పకనే చెబుతున్నట్టు ఉన్నారు. ఉద్యమ నేపథ్యం ఉన్నవాళ్లు చెయ్యలేని పనులు ఈయన చేస్తూ అందరి విమర్శలకు చెక్ పెట్టే దిశగా పావులు కదుపుతున్నారు. సరే ప్రభుత్వంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా వారు తీసుకునే కొన్ని మంచి నిర్ణయాలను స్వాగతించాలని రాజకీయవిశ్లేషకులు, మేధావులు విశ్లేషిస్తున్నారు. కవి గళాలు, ధిక్కార స్వరాలు..!కవులు ఎప్పుడైనా ప్రజాపక్షమే. కవులు శ్రామిక, కార్మిక వర్గాల గొంతుకగా ముందుకు సాగుతుంటారు. సమాజంలో కొన్ని వర్గాలు అణిచివేతకు, దోపిడీకి గురవుతున్నప్పుడు కవులు ప్రజల అభిప్రాయాన్ని తమ కవిత్వం ద్వారా, పాటల ద్వారా, తమ బాణిల ద్వారా ప్రభుత్వాన్ని, పాలకులను ప్రశ్నిస్తూ గొంతులేని వారికి తమ గొంతును అందిస్తారు. దాశరథి, కాళోజి వారసత్వాలను పునికి పుచ్చుకున్న ఈ ప్రాంతంలో ఎప్పుడు ఉద్యమాలే ఉంటాయి. ప్రజాస్వామ్య భారతంలో ప్రశ్నించే దానిలో కవుల పాత్ర కీలకం. కవులు సమాజంలో ప్రభుత్వాన్ని మంచి పనులు చేసినప్పుడు వినమ్రంగా స్వాగతిస్తాయి. ప్రజలకు ఇబ్బంది వచ్చినప్పుడు తీవ్ర స్వరంతో కాకున్నా తమ కలానికి పదును పెట్టి ప్రభుత్వాన్ని నిద్ర లేపుతారు. కాబట్టి ప్రభుత్వం మంచి చేసినప్పుడు ఎలాగైతే కవులు స్వాగితించిన తీరును ఎలాగైతే స్వీకరిస్తుందో, తప్పులను ఎత్తిచూపినప్పుడు అదే విధంగా స్వీకరించాలి, గౌరవించాలి. కవులపై నిర్బంధాలు పెట్టి అణిచి వేయాలని చూస్తే ఉద్యమాలు పుట్టి అశాంతి నెలకొలిపే తప్పులను చేయరాదు. ఇప్పుడు ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలు అందరిని హర్షింపచేసే విధంగా ఉన్నప్పటికీ భవిష్యత్ కాలంలో కవులు, కళాకారుల విషయంలో ఎలా వ్యవహారం చేస్తుందో చూడాలి మరి.

# పారదర్శకత జవాబుదారీతనం కోసమే సమాచార హక్కు చట్టం

**సమాచార హక్కు చట్టం 2005,ఆక్టివిస్ట్ సొసైటీ జిల్లా అధ్యక్షులు జాదవ్ విజయ్ కుమార్**

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ లింగాపూర్ డిసెంబర్ 03:తెలంగాణ పత్రిక** పారదర్శకత జవాబుదారితనం కోసమే సమాచార హక్కు చట్టం 2005 భారతదేశంలో అమలులోకి వచ్చిందని సమాచార హక్కు చట్టం 2005 ఆక్టివిస్ట్ సొసైటీ జిల్లా అధ్యక్షులు జాదవ్ విజయ్ కుమార్ అన్నారు, మంగళవారం రోజున లింగాపూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన ప్రతి పనిని ప్రజలు తెలుసుకునేందుకు ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు అమలు విధానాన్ని, నిధుల ఖర్చుల వివరాలు తెలుసుకునేందుకు పారదర్శకత జవాబుదారీతనం కొరకు ప్రజలు ప్రశ్నించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అయోధ్యమే సమాచార హక్కు చట్టం 2005 అని అన్నారు, భారత ప్రభుత్వం పార్లమెంటు ద్వారా 12 అక్టోబర్ 2005 తేదీన సహ చట్టాన్ని దేశమంతట అమలులోకి తెచ్చిందని అన్నారు, 2005 సంవత్సరం ముందు ప్రభుత్వ కార్యాలయం నుంచి ఏదైనా సమాచారం తీసుకోలేని పరిస్థితి ప్రజలకు ఉండేదన్నారు, ప్రజలు సమాచారం అడిగితే నీకెందుకు సమాచారం అనే ధోరణి ప్రభుత్వ కార్యాలయాలలో ఉండేదన్నారు, కానీ నేడు సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని నిర్ణీత గడువులోపు తీసుకునే అవకాశం కలదని అన్నారు, సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 6(1) దరఖాస్తు చేసుకుంటే, సెక్షన్ 7(1)ప్రకారం 30 రోజులలో సమాచారం ఇవ్వాలని, వ్యక్తి ప్రాణానికి లేదా స్వేచ్ఛకు సంబంధించినది అయితే దరఖాస్తు అందిన 48 గంటల్లోపు సమాచారం ఇవ్వాలని, కోరిన సమాచారం సెక్షన్ 4(4)ప్రకారం స్థానిక అధికారి భాషలో ఇవ్వాలని చట్టప్రకారం ఉందన్నారు, నిర్ణీత గడువులో సమాచారం ఇవ్వనట్లయితే సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ చేసుకోవాలి, మొదటి అప్పీల్ నిర్ణీత గడువులో సమాచారం ఇవ్వనట్లయితే రెండవా అప్పీల్ సెక్షన్ 19 (3) ప్రకారం రాష్ట్ర సమాచార కమిషనర్ కు చేయవచ్చు అన్నారు, పారదర్శకత జవాబుదారితనం లక్ష్యంగా వచ్చిన ఈ సహ చట్టం పకడ్బందీగా అమలు కావాలంటే ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సెక్షన్ 4 (1)(బి )ప్రకారం స్వచ్ఛందంగా 17 అంశాలు తెలిపాలి, ప్రభుత్వ యంత్రాంగం అధికారులు సహ చట్టంలోని సెక్షన్ (4) నీ అమలు చేస్తే పౌరులు సమాచారం కోసం దరఖాస్తులు చేయాల్సిన అవసరం ఉండదు, కొన్నిచోట్ల ఉన్నప్పటికీ అసంపూర్తిగానే ఉన్నాయని దీనితో దరఖాస్తుదారులు ఎవరికి దరఖాస్తు చేయాలో అర్థం కావడం లేదన్నారు, పారదర్శకత ఎలా అమలు అవుతుందో ఇక్కడే అర్థమవుతుందన్నారు, అధికారులు చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం ప్రజలకు సహ చట్టంపై అవగాహన కనిపించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలి కానీ నిర్లక్ష్యం వహిస్తుందన్నారు, దరఖాస్తుదారులకు నిర్ణీత సమాచారం ఇవ్వడం లేదన్నారు, సమాచార దరఖాస్తు దారులు వివరాలను బహిర్గత%శీ% చేస్తున్నారని అన్నారు, ప్రత్యక్షంగా పరోక్షంగా చట్టాన్ని నీరు గారించేందుకు ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు ప్రయత్నిస్తుందన్నారు, అట్టి అధికారులపై రాష్ట్ర సమాచార కమిషన్ నందు కమిషనర్లు కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంలో విఫ్లం అవుతుందన్నారు, నామమాత్రంగానే విచారణ చేపట్టి చేతులు దులుపుకుంటున్నదన్నారు, సమాచార హక్కు చట్టాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు, మేధావులు, విద్యావేత్తలు, సహ చట్టం కార్యకర్తలు చట్టాన్ని కాపాడుకుంటూనే, చట్ట బలోపేతానికి ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు, ప్రభుత్వ కార్యాలయాలలో పనులు చేపించుకునేందుకు సమాచారాన్ని తీసుకునేందుకు సామాన్య ప్రజానీకం పక్షాన ఉన్న ఏకైక చట్టంసమాచార హక్కు చట్టం అని అన్నారు,తెలంగాణ రాష్ట్ర సమాచార




కమిషనర్ నియమించండిచట్టం బలోపేతంలో రాష్ట్ర సమాచార కమిషన్ కిలిక పాత్ర పోషిస్తుంది, ఒక మాటలో చెప్పాలంటే చట్టానికి రక్షణ కవచంల రాష్ట్ర సమాచార కమిషన్ ఉంటుందని అనడంలో సందేహం లేదు, రాష్ట్ర సమాచార కమిషన్ పూర్తిగా ఏర్పాటు సమాచార హక్కు చట్టం అమలు విధాన పరిస్థితి రాష్ట్రంలో ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు, తెలంగాణ రాష్ట్రంలో సమాచార కమిషన్ 2017 సెప్టెంబర్ లో ఏర్పడింది, ప్రధాన సమాచార కమిషనర్ గా డాక్టర్ రాజా సదరం, కమిషనర్ గా బుద్ధి మురళిని నియమించారు, 2020 ఆగస్టులో ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ రాజసదరం పదవి విరమణ చేయగా, వారి స్థానంలో బుద్ధ మురళి ప్రధాన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు, అనంతరం 2022 సెప్టెంబర్ లో పలువురు రాష్ట్ర సమాచార కమిషనర్లను నియమిం చబడ్డారు, కానీ వీరందరి పదవీకాలం 2023 ఫిబ్రవరిలో ముగియడం జరిగింది, అప్పుడు నుండి నేటి వరకు రాష్ట్రంలో సమాచార కమిషనర్లను ఏర్పాటు చేయలేదు,రాష్ట్ర సమాచార కమిషనర్ ఏర్పాటు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని గతంలో సూచించడం జరిగింది, ప్రభుత్వం 2023 జూన్ లో కమిషనర్ ఏర్పాటు కొరకు నోటిఫికేషన్ ఇచ్చిన ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదు, తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్లు ను త్వరగా నియమించాలని కోరారు,ఈ కార్యక్రమం లో జాదవ్ ఈశ్వర్, బానోత్ కవిందర్, బానోత్ అంబాజీ పాలుగోన్నారు.

# శ్రీకాంతాచారి ప్రాణత్యాగాన్ని తెలంగాణ ప్రజలు ఎన్నడూ మరువరు

**- బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి**
**- గజ్వేల్ పట్టణంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి ఘనంగా నివాళులు**

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 03, (తెలంగాణ పత్రిక)**: తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి ప్రాణ త్యాగాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ శ్రీకాంతాచారి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన త్యాగాన్ని స్మరించుకున్నారు. శ్రీకాంతాచారి అమృతం గొప్పదని ఆయన ప్రాణ త్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ధమనకాండ కెసిఆర్ అరెస్టును చూసి తట్టుకోలేక పోయిన శ్రీకాంతాచారి అగ్నికి ఆహుతి అయి అమరుడు అయ్యారని చెప్పారు. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసిందన్నారు. అగ్నికి ఆహుతి అవుతూ జై తెలంగాణ అంటూ దిక్కులు పిక్కటిల్లేల



నినదించిన పోరాటయోధుడు శ్రీకాంతాచారి అని ప్రతాపరెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తన బలిదానంతో కోట్లాది తెలంగాణ గుండెలను కదిలించి, తన అమరత్వంతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన శ్రీకాంతాచారిని ఈ తెలంగాణ గడ్డ ఎప్పటికీ మరువబోదని ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కియోద్దీన్, గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, కొండపాక మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, గజ్వేల్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, హజ్ కమిటీ మెంబర్ జాఫర్ ఖాన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి త్యాగం వెలకట్టలేనిది

**తుంగతుర్తి : డిసెంబర్ 3. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి:** తుంగతుర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మంగళవారం రోజున పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య శ్రీ కాంతాచారి వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించి మాట్లాడుతూశ్రీకాంత చారి బలిధానం రాష్ట్ర వ్యాప్తంగా అగ్గి రగిలించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిందని అన్నారు. భవిష్యత్ తరాలు శ్రీకాంతా చారి త్యాగాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాగానీ రాములుగౌడ్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, చింతకుంట్ల మనోజ్, ఉప్పుల నాగమల్లు, కొండగడుపుల వెంకటేష్, వెంకటేష్, గోపగాని వెంకన్న. తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



## బాధిత మహిళలకు, చిన్న పిల్లలకు భరోసా సెంటర్ ద్వారా సత్వర సేవలు అందించాలి

**భరోసా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్**






**జగిత్యాల జిల్లా...తెలంగాణ దినపత్రిక ప్రతినిధి** పట్టణ కేద్రంలోని భరోసా సెంటర్ ని సందర్శించి లైంగిక, భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్ లో కల్పించే న్యాయ సలహాలు,సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు,మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలు అడిగి తెలుసుకొని,భరోసా సెంటర్ అందిస్తున్న సేవలు,పరిసరాలను ఎస్పీ అశోక్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ...పోలీస్ శాఖ మహిళల రక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని మహిళలకు ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే స్పందిస్తూ పోలీస్ శాఖ రక్షణ కల్పిస్తుందని అన్నారు. మహిళలను, చిన్నపిల్లలను వేధిస్తే చర్యలు తప్పవు అన్నారు.లైంగిక దాడులకు గురైన బాధితులకు సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత భరోసా కేంద్రం పై ఉందని,లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పిండంతో పాటు వారికి పూర్తి సహయ సహకారాలను అందించాలని, జిల్లాలో ఎక్కడైనా పోక్సో మరియు అత్యాచారం కేసులు జరగగానే సంబంధిత బాధితులను నేరుగా భరోసా సెంటర్ కు సంబంధిత అధికారులు తీసుకొని రాగానే చట్ట ప్రకారం వారికి అందించవలసిన సూచనలు సలహాలు తక్షణమే అందించాలని భరోసా సిబ్బందికి సూచించారు.పోక్సో మరియు అత్యాచార కేసుల్లో బాధితులకు త్వరగా కాంపెన్సేషన్ ఇప్పించడానికి వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.భరోసా సెంటర్ సేవల గురించి జిల్లాలో విద్యార్థులకు, మహిళలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు.ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ వెంట సీసీ రంజిత్ రెడ్డి, భరోసా సిబ్బంది ఉన్నారు.

తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

## సుదీర్ఘ తగువుకు పాక్షిక ఊరట!

షష్టిపూర్తికి చేరువలో ఉన్న ఒక వివాదాస్పద కేసుకు సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం పాక్షికంగా ముగింపు పలికింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవి నుంచి వైదొలగుతున్న చివరి రోజున ఆయన ఆధ్వర్యంలోని ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం వెలువరించిన మెజారిటీ తీర్పు అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ (ఏఎంయూ)కు మైనారిటీ ప్రతిపత్తి అర్హతలేదన్న 1967 నాటి నిర్ణయాన్ని కొట్టేస్తూనే వేరే ధర్మాసనం దాన్ని నిర్ధారించాలని తెలిపింది. గత తీర్పుకు అనుసరించిన విధానం సరికాదని తేల్చింది. బెంచ్‌లోని ముగ్గురు సభ్యులు అసమ్మతి తీర్పునిచ్చారు. ఒక వివాదాన్ని ఏళ్ల తరబడి అనిశ్చితిలో పడేస్తే నష్టపోయే వర్గాలుంటాయి. ఏళ్లు గడిచేకొద్దీ సమస్య జటిలమవుతుంది కూడా. జేఎన్‌యూ మాదిరే ఏఎంయూ కూడా వివాదాల్లో నానుతూ ఉంటుంది. 2014లో ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక ఇవి మరింత పెరిగాయి. చిత్రమేమంటే ఈ రెండు యూనివర్సిటీల నుంచి పట్టభద్రులైనవారిలో చాలామంది సివిల్ సర్వీసులకూ, ఇతర ఉన్నత స్థాయి ఉద్యోగాలకూ ఎంపికవుతుంటారు. పార్టీల్లో, ప్రభుత్వాల్లో, బహుళజాతి సంస్థల్లో ప్రముఖ పాత్ర పోషిస్తుంటారు. ఏఎంయూది ఒక విషాద చరిత్ర. సమస్యలు కూడా భిన్నమైనవి. సర్ సయ్యద్ మహ్మద్ ఖాన్ అనే విద్యావంతుడు మదర్సాల్లో కేవలం ఇస్లామిక్ విలువల విద్య మాత్రమే లభించటంవల్ల ఆ మతస్తులు అవకాశాలను అందిపుచ్చుకోలేకపోతున్నారని భావించి వాటితోపాటు ఆధునిక విద్యాబోధన ఉండేలా 1877లో స్థాపించిన ఓరియంటల్ కళాశాల ఆరంభంలో ఎదుర్కొన్న సమస్యలు అన్నీ ఇన్నీ కాదు. మౌల్వీలనుంచీ, మదర్సాలనుంచీ సర్ సయ్యద్‌కు ప్రతిఘటన తప్పలేదు. ఆధునిక విద్యనందిస్తే పిల్లల మనసులు కలుషితమవుతాయన్న హెచ్చరిక లొచ్చాయి. అన్నిటినీ దృఢచిత్తంతో ఎదుర్కొని ఆధునిక దృక్పథంతో ఏర్పాటు చేసిన ఈ ఉన్నత విద్యాసంస్థపై 147 ఏళ్లు గడిచాక మత ముద్ర పడటం, దాన్నొక సాధారణ వర్సిటీగా పరిగణించాలన్న డిమాండు రావటం ఒక వైచిత్రి. చరిత్ర ఎప్పుడూ వర్తమాన అవసరాలకు అనుగుణంగా కొత్త రూపు తీసుకుంటుంది. అందు వల్లే కావొచ్చు... ఏఎంయూ చుట్టూ ఇన్ని వివాదాలు! 1920లో నాటి బ్రిటిష్ ప్రభుత్వం ఓరియంటల్ కళాశాలనూ, ఆ ప్రాంతంలోనే ఉన్న ముస్లిం యూనివర్సిటీ అసోసియేషన్ సంస్థనూ విలీనం చేసి 1920లో అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీని ఏర్పాటుచేసింది. ఆ చట్టంలోని 23వ నిబంధన యూనివర్సిటీ పాలకమండలిలో కేవలం ముస్లింలకు మాత్రమే చోటీయాలని నిర్దేశిస్తోంది. అయితే ముస్లిం విద్యార్థులను మాత్రమే చేర్చుకోవాలన్న నిబంధన లేదు. స్వాతంత్ర్యానంతరం 1951లో ఆ చట్టానికి తెచ్చిన రెండు సవరణలు మతపరమైన బోధననూ, పాలకమండలిలో ముస్లింలు మాత్రమే ఉండాలన్న నిబంధననూ రద్దుచేశాయి. ఈ చర్య రాజ్యాంగంలోని 30వ అధికరణతోపాటు మత, సాంస్కృతిక, ఆస్తి అంశాల్లో పూచీపడుతున్న ప్రాథమిక హక్కులను ఉల్లంఘించటమేనంటూ పిటి షన్ దాఖలైంది. అయితే ఆ సవరణలు చెల్లుతాయని 1967లో సుప్రీంకోర్టు అయిదుగురు సభ్యుల బెంచ్ వెలువరించిన తీర్పే ప్రస్తుత వివాదానికి మూలం. వర్సిటీ స్థాపించిందీ, దాన్ని నిర్వహిస్తున్నదీ ముస్లింలు కాదని ఆ తీర్పు అభిప్రాయపడింది. అయితే అలా మారటం వెనక ముస్లిం పెద్దల కృషి ఉన్నదని అంగీకరించింది. ప్రభుత్వం స్థాపించిన వర్సిటీకి మైనారిటీ ప్రతిపత్తి ఎలా వస్తుందని ప్రశ్నించింది. ఈ తీర్పును వమ్ముచేస్తూ 1981లో ప్రభుత్వం ఏఎంయూ చట్టానికి సవరణలు తెచ్చింది. తిరిగి మైనారిటీ ప్రతిపత్తినిచ్చింది. దాంతో మెడికల్ పీజీలో 50 శాతం సీట్లను ముస్లింలకు కేటాయించాలని పాలకమండలి 2005లో నిర్ణయించింది. దాన్ని అలహాబాద్ హైకోర్టు కొట్టేసింది. నాటి యూపీఏ సర్కారు, పాలకమండలి 2006లో దాఖలు చేసిన అప్పీళ్లను సుప్రీంకోర్టు స్వీకరించినా రిజర్వేషన్ల విధానంపై స్టే విధించింది. ఆనాటినుంచీ అనాథగా పడివున్న ఆ కేసు నిరుడు అక్టోబర్‌లో జస్టిస్ చంద్రచూడ్ రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయటంతో ముందుకు కదిలింది. అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం 30వ అధికరణను పరిమితార్థంలో చూసిందనీ, యాంత్రికంగా అన్వయించిందనీ తాజా మెజారిటీ తీర్పు అభిప్రాయపడింది. ఏఎంయూ స్థాపన నేపథ్యం, పరిస్థితులు పరిగణనలోకి తీసుకోవాలి తప్ప తర్వాతకాలంలో వచ్చిన చట్టాన్ని కాదని తెలిపింది. ఈ తీర్పుతో విభేదించిన ముగ్గురు న్యాయమూర్తులు లేవనెత్తిన అంశాలు కూడా ప్రాధాన్యత గలవే. ఇద్దరు సభ్యుల డివిజన్ బెంచ్ అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పుపై మరో రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటుకు ఎలా సిఫార్సు చేస్తుందని వారి ప్రశ్న. కేశవానంద భారతి కేసులో 1973 నాటి 'రాజ్యాంగ మౌలిక స్వరూపం' తీర్పుపై 15 మందితో ధర్మాసనం ఏర్పాటు చేయమని రేపన్నరోజు మరో బెంచ్ ఆదేశిస్తే పరిస్థితేమిటని నిలదీశారు. ఏదేమైనా ఆలస్యమైనకొద్దీ సమస్య ఎంత జటిలమవుతుందో చెప్పటానికి ఏఎంయూ కేసే ఉదాహరణ. ఈ వర్సిటీ స్థలదాత జాట్ రాజా మహేంద్ర ప్రతాప్ సింగ్ అని హిందూ సంస్థలూ...ఆయన నెలకు రూ. 2కు 1929లో లీజుకు మాత్రమే ఇచ్చారని ముస్లింలూ రోడ్డుకెక్కారు. హిందువు ఇచ్చిన స్థలమైనప్పుడు దానికి మైనారిటీ ప్రతిపత్తేమిటన్న ప్రశ్న తలెత్తింది. మైనారిటీ సంస్థలో చదువుకుని ఎదిగినందుకు కృతజ్ఞతగా లీజుకిచ్చారని, అలా ఇచ్చిన వందమందిలో ఆయనొకరని అవతలి పక్షం వాదించింది.

# సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రజలకు ఏం చేసారు..?

## తెలంగాణ ప్రజల పట్ల మీ యొక్క చిత్తశుద్ధి నిరూపించుకోండి - సీఎం రేవంత్ రెడ్డికి ఓయువకుడి లేఖ



**నిజామాబాద్ జిల్లా (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి. డిసెంబర్ 03**

**గౌరవనీయులైన ఏనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి.. సచివాలయం, హైదరాబాద్.. భహిరంగ లేఖవిషయం...**

**సంవత్సర కాలంపాటు సాగిన మీ కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన అంధకారంలోకి నెట్టబడిన తెలంగాణ రాష్ట్ర భవితవ్యం... ఈ లేఖ ద్వారా మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడగాలి అనుకుంటున్నాను.... సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రజలకు ఏం చేసారని ప్రజాపాలన విజయోత్సవాల పేరిట ప్రజా ధనాన్ని దుర్వినియోగం చెయ్యడానికి నాంది పలికారు...**

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ప్రజల తరపున ఈ బహిరంగ లేఖ ద్వారా నేను అడుగుతున్న నా ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్న ఎన్నికల సమయంలో మీరు చేసిన వాగ్దానాలను నెరవేర్చుటలో గడిచిన సంవత్సర కాలంలో తెలంగాణ రాష్ట్రంలో మీ ప్రభుత్వం ఎంతవరకు సఫలీకృతం అయ్యారో నా లేఖకు భహిరంగముగా సమాధానం చెప్పి తెలంగాణ ప్రజల పట్ల మీ యొక్క చిత్తశుద్ధి నిరూపించుకోగలరు. 1. ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో జగనందుకు మీరు చేసిన వాగ్దానం నెరవేర్చనందుకు ఈ విజయోత్సవాలా ? 2. రైతులకు,కౌలు రైతులకు 15000 రూ. రైతుభరోసా ఇవ్వనందుకు ఈ విజయోత్సవాలా ? 3. వ్యవసాయ కూలీలకు 12000 రూ.ఇవ్వడంలో విఫలమైనందుకు ఈ విజయోత్సవాలా ?4. వరి పంటకు 500 రూపాయలు ఇవ్వనందుకు ఈ విజయోత్సవాలా ?5. ప్రతి పేదింటి మహిళకు 2500 రూ.ఇవ్వనందుకు ఈ విజయోత్సవాలా? 6. కల్యాణ లక్ష్మి / షాదీముబారక్ తో తులం బంగారం కేవలం మాటలకు పరిమితం చేసినందుకు ఈ విజయోత్సవాలా ?7. చదువుకునే ప్రతి ఆడపిల్లకు ఎలక్ట్రికల్ స్కూటీ ఇస్తామన్న హామీ ప్రచారానికే పరిమితం చేసినందుకు ఈ విజయోత్సవాలా ?8. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనందుకు ఈ విజయోత్సవాలా ?9. యువవికాసం పేరుతో యువతను మోసం చేసినందుకు ఈ విజయోత్సవాలా ?10. నిరుద్యోగ భృతి 4వేల పేరుతో యువతను మోసం చేసినందుకు ఈ విజయోత్సవాలా ?11. అంబేద్కర్ అభయ హస్తం పేరిట %ంఎ, ర్% లకు 12లక్షలు అంటూ దళితులను దగా చేసినందుకు విజయోత్సవాలా ? 12. కార్పొరేషన్ల అభివృద్ధికి 750 కోట్ల నిధులు ఇస్తామని నమ్మబలికి -నమ్మకద్రోహం చేసినందుకు ఈ విజయోత్సవాలా ? 13. విద్యాజ్యోతి పథకం నీరుకార్చి %ాజ, ా% విద్యార్థులకు %ాాజ% 10 వేలు, %×త్వతీ 15000,ఐవస్త్రతీవవ% 25 వేలు,%ూ+% లక్ష రూపాయలు, %వీ. ్రాష్ట్రఅశ్రీ% 5 లక్షలు ఇచ్చినవ్ అని ఈ విజయోత్సవాలా ?14. బీసీ సంక్షేమానికి ఏడాదికి 20 వేల కోట్ల నిధులు ఇస్తామని బిసిలను మోసం చేసినందుకు ఈ విజయోత్సవాలా ? 15. గొల్లకూరుమలకు 2వ దశ గొర్ల పంపిణీ అంటూ మోసం చేసినందుకు విజయోత్సవాలా ?16. విద్యార్థులకు ఫీ రియంబర్స్మెంట్ బకాయిలు 6500 కోట్లు ఇప్పటివరకు చెల్లించనందుకు ఈ విజయోత్సవాలా ?17. అర్హులైన వారికీ కొత్త



రేషన్ కార్డులు ఇవ్వనందుకు ఈ విజయోత్సవాలా ? 18. ఆటో డ్రైవర్స్ కు 12000 ఆర్థిక సహాయం చేస్తామని డ్రైవర్ అన్నల పొట్టగూటి పై కొట్టినందుకు ఈ విజయోత్సవాలా ? 19. బెల్ట్ షాపుల రద్దు అంటూ మద్యం ఏరులై పారుతున్నందుకు ఈ విజయోత్సవాలా ?20. జూనియర్ న్యాయవాదులకు నెలకు 5 వేలు ఇవ్వనందుకు ఈ విజయోత్సవాలా ?21. జర్నలిస్టుల సంక్షేమానికి 100 కోట్ల నిధులు కేటాయించనందుకు ఈ విజయోత్సవాలా ? 22. చేయూత పథకం క్రింద 4000 రూ. వృద్దులకు ఫెన్షన్ ఇవ్వనందుకు ఈ విజయోత్సవాలా ?23. గల్ఫ్ లో మరణించిన వారి కుటుంబాలకు 5 లక్షల రూ. ఇవ్వనందుకు ఈ విజయోత్సవాలా ?24. గురుకుల పాఠశాలలలో ఆహారాన్ని కలుషితం చేసి విద్యార్థుల ఉసురు తీస్తున్నందుకు ఈ విజయోత్సవాలా ?25. తెలంగాణాలో డ్రగ్స్ నియంత్రణ చెయ్యడంలో విఫలం అయినందుకు ఈ విజయోత్సవాలా ?26. హిందువుల ఆరాధ్య దేవి దేవతలపైన, గుడుల పైన జరుగుతున్నా దాడులకు ఈ విజయోత్సవాలా %ొ?%ఇట్లు ధన్ పాల్ సూర్యనారాయణ నిజామాబాదు అర్బన్ శాసనసభ్యులు (17)

# ప్రభుత్వ భూములలో ఉన్న బహుళ నిర్మాణాలను కూల్చి చెయ్యాలి

### ఆదివాసి సంక్షేమ పరిషత్
### ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్

**( తెలంగాణ పత్రిక) వెంకటాపురం నవంబర్ 3** వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ 5వ షెడ్యూల్డ్ భూభాగంలో 1/59,1/70, పేసా చట్టాలను అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా 1970 సంవత్సరం తర్వాత గిరిజనేతరులు వలసలు వచ్చి వ్యాపారాలు చేస్తూ ఏజెన్సీ ప్రాంతంలో విచ్చలవిడిగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బహుళ అంతస్థుల భవనాలు ప్రభుత్వం లో నిర్మిస్తున్నారు.ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా క్రయావిక్రయాలు చేస్తూ ఆదివాసి చట్టాలను కఠినంగా అమలు చేయాల్సిన అధికారులు చట్టాలను మర్చిపోయినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1/59,1/70, పేసా చట్టాలకు విరుద్ధంగా షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి తెగల అన్యాక్రాంతమును అడ్డుకునే అధికారం ఉంటుంది 1/70(డి)ప్రకారం



అక్రమ వ్యాపార దుకాణాలు మరియు బహుళ నిర్మాణ కట్టడాలను నిరోధించే అధికారం ఉన్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఎవరిస్తున్నారని వాపోయారు. వెంకటాపురం(%్గ%) సర్వే నెం:68,69 ప్రభుత్వ భూములలో అక్రమంగా 1970సం,తర్వాత వలసలు వచ్చి వ్యాపారాలు చేస్తూ నూతనంగా నిర్మించిన గిరిజనేతరులపై %ూ=% కేసులు నమోదు చేయాలని మరియు ఇంటి పన్నులను రద్దు చేయాలని వాటిని కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, కుర్సం ముత్తయ్య, మీడియం పెద్ద ముత్తయ్య, కుంజ సంతోష్, మడకం ప్రసాద్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి
## క్యాంటీన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మెట్టుపల్లి, 03,నవంబర్, ( తెలంగాణ పత్రిక ).**మెట్పల్లి మున్సిపల్ కార్యాలయం పక్కన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ నీ ప్రారంబించిన కోరుట్ల ఎంఎల్ఏ కల్వకుంట్ల సంజయ్కుమార్. మరియు మున్సిపల్ చైర్మన్ రాణవేని సుజాత సత్యనారాయణ ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సూచీకరమైన, రుచికరమైన టిఫిన్ లు అందించాలనే ఉద్దేశంతో రాజ రాజేశ్వర పొదుపు సంఘానికి ప్రభుత్వం రుణం ఇప్పించి టిఫిన్ సెంటర్ ఏర్పటు చేయటం జరిగింది. అలాగే తొమ్మిది మహిళ పొదుపు సంఘాలకు ఒక కోటి 5 లక్షల రూపాయల జంబో చెక్కు ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ టీ మోహన్, కౌన్సిలర్లు, మున్సిపల్ డి ఈ నాగేశ్వర్, మెప్మా టిఎంసి సోమిడి శివ మరియు మెప్మా అధ్యక్షులు, మెప్మా ఆర్పీలు పాల్గొనడం జరిగింది.

# అక్రమ అరెస్టులు చేసి బిఆర్ఎస్ ను బంధించలేరు...

### - లోకేశ్వరంలో బిఆర్ఎస్వి నాయకుల అరెస్ట్
### - అక్రమ అరెస్టులను ఖండించిన బిఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యాంసుందర్

**నిర్మల్ జిల్లా లోకేశ్వరం డిసెంబర్ 03 ( తెలంగాణ పత్రిక):**ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఒకపక్క ఘనంగా వార్షిక ఉత్సవాలు జరుపుకుంటుంటే మరోపక్క ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బారాస నిరసనలకు తెరలేపింది. ఇందులో భాగంగానే ఇటీవల వివిధ సంక్షేమ పాఠశాలలు మరియు వసతి గృహాలలో ఫుడ్ పాయిజన్ సంబవించి రాష్ట్రంలోని చాలాచోట్ల విద్యార్థులు అస్వస్థతకు గురవడంతో పాటు కొందరు విద్యార్థులు మరణించడం కూడా జరిగింది. వీటికి ప్రభుత్వ అసమర్థతే కారణంగా భావిస్తూ బారాస ఆధ్వర్యంలో 'గురుకుల బాట' నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగా మంగళవారం లోకేశ్వరం మండలంలోని బీసీ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి వెళ్లిన బీఆర్ఎస్వి నాయకులను స్థానిక పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ కన్వీనర్ కరిపే శ్యాంసుందర్ మాట్లాడుతూ... సంక్షేమ




వసతి గృహాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వారికి అండగా ఉండడానికి ప్రయత్నిస్తున్న బీఆర్ఎస్వి నాయకులను ఇలా అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం సిగ్గుచేటని అన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించాల్సింది పోయి వారికి అండగా ఉంటున్న నాయకులను ఇలా పోలీసులను ఉసిగొలిపి అరెస్టు చేయించడం ద్వారా ప్రభుత్వం భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు చిరుమని దిగంబర్, బండి ప్రశాంత్, సాయన్న, హరీష్, నరేష్,అనిల్ తదితరులున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన
## ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 03, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు సంబంధించిన, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. లబ్ధిదారులు అనిల్, సత్తమ్మ, హారిక, యాదమణిలతో పాటు మరో పదకొండు మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్, ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డిలు కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, గజ్వేల్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

### - జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక):** భూ నిర్వాసితులకు న్యాయం చేసేందుకు తమవంతు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో రీజనల్ రింగ్ రోడ్డు వలన భూమి కోల్పోతున్న ఆయా గ్రామాల రైతులతో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సమావేశం నిర్వహించారు.భూ నిర్వాసితులు మాట్లాడుతూ భూమే ఆధారంగా.. వ్యవసాయమే బతుకుదెరువుగా జీవనం సాగిస్తున్నామని.. అలాంటి భూమిని రిజనల్ రింగ్ రోడ్డుకు తీసుకోవడం అత్యంత బాదకరమైనను, ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఇవ్వడానికి సుముఖంగానే ఉన్నామని తెలిపారు. నష్ట పరిహారం విషయంలో ప్రత్యేక చోరవ చూపించి బహిరంగ మార్కెట్లో ప్రస్తుతం ఉన్న ధరను ఆయా గ్రామాల వారిగా తెలుపుతు దానికనుగుణంగా తగినంత మొత్తంలో నష్టపరిహారం ఇవ్వాలని, లేదా ల్యాండ్ పూలింగ్ లో మాదిరి అక్కడే రోడ్డు వెంబడి కొంత స్థలం అయిన ఇప్పించగలరని ఆయా గ్రామ రైతులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గం గుండా రీజనల్ రింగ్ రోడ్డు వెళ్తున్నందున ఈ ప్రాంత అభివృద్ధి కోసం భూమిని ఇవ్వడానికి ఒప్పుకోవడం శుభపరిణామం. ఆయా గ్రామాల్లో భూమి విలువను మీరు తెలిపిన వాటిని పూర్తిగా నోట్ చేసుకుని దీనిని రాష్ట్ర స్థాయి అధికారులకు పంపించి అందరికి న్యాయం చేయడానికి తమ వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ల్యాండ్ పూలింగ్ గుర్చి కూడా అధికారులతో చర్చిస్తానని తెలిపారు.

# తుదిదశ తెలంగాణ ఉద్యమ అమరుడు
## కాసోజు శ్రీకాంతాచారికి ఘనంగా నివాళులు



**కొండపాక, డిసెంబర్ 03, (తెలంగాణ పత్రిక):**తుది దశ తెలంగాణ ఉద్యమ అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా మంగళవారం కొండపాక మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరవై ఏండ్ల తెలంగాణ పోరాటానికి దారి చూపినవాడు అగ్నికి ఆహుతి అవుతూ జై తెలంగాణ అంటు
క్కులు పిక్కటిల్లేలా నినదించిన పోరాట యోధుడని కొనియాడారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసి ఉద్యమానికి ఆయువు పోసిన అమరుడు శ్రీకాంతాచారికి ఘన నివాళులు అర్పించి, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి బాలచందర్ గౌడ్, బొద్దుల రామకిష్టయ్య, కొడకండ్ల భిక్షపతి, బాలనర్సుయాదవ్, కనకరాజు గౌడ్, చెన్న రమేష్, నవీన్, తుపాకుల శేఖర్, నల్ల రవి, సంతు మెడికల్, శ్రీరామ్ శ్రీకాంత్, చింతల బాను తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి జనవరి 1 వరకు బహిరంగ సభలు సమావేశాలు అనుమతి లేదు

### 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుంది. ఎస్సై విక్రం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి 4** మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం. శాంతి భద్రత దృష్ట్యా ప్రశాంతతను పెంపొందించే ప్రక్రియలో భాగంగా డిసెంబర్ 2 నుండి జనవరి ఒకటి 2025 జిల్లా అంతట 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని నవాబుపేట ఎస్సై విక్రం తెలియజేశారు. పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున మండల స్థాయిలో గాని జిల్లా స్థాయిలో గాని పోలీసు అధికారులు మరియు ఉన్నతాధికారుల నుండి ఆమోదం లేకుండా ఇలాంటి బహిరంగ సమావేశాలు సభలు మరియు ఆయుధాలు, జెండా కర్రలు టపాసులు కూడా పేల్చరాదని పట్టుకు వెళ్ళకూడదని నేరాలకు పురుగులుపే ఎలాంటి ఆయుధాలుగాని వాడరాదని,ప్రజలను ఇబ్బంది పెట్టి ఎలాంటి మీటింగ్లు కానీ పెట్టుకోకూడదని హెచ్చరించారు. లౌడ్ స్పీకర్లు మరియు డీజే బాక్సులు అనుమతించబడవని ప్రజలు ఇందుకుగాను సహకరించాలని నవాబుపేట ఎస్సై విక్రం తెలియజేశారు

# కన్నులపండుగగా అయ్యప్పస్వామికి అష్టాభిషేకాలు

**-అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన ఆలయ పరిసర ప్రాంతం..**
**-పడిపూజ దాతలుగా మాదరపు చంద్రశేఖర్ రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులు.**
**-20 వ రోజుకు చేరుకున్న మహా అన్నప్రసాద కార్యక్రమం**

**నర్సంపేట డిసెంబర్ 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామికి చేపట్టిన అష్టా భిషేకాలు కన్నులపండుగగా జరిగాయి.అలాగే మహాదివ్య పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది.శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో ట్రస్ట్ కమిటీ అధ్యక్షుడు సైఫా సురేష్ అధ్యక్షతన నిర్వహిస్తున్న 24వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా ట్రస్ట్ భాద్యులు మాదరపు చంద్రశేఖర్ రాజ్యలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మహాదివ్య పడిపూజ మహోత్సవాన్ని నిర్వహించారు .నర్సంపేట ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా ముందుగా ఆలయంలో ఆలయ కమిటీ,పడిపూజ దాతలు,అన్న ప్రసాదదాతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పదునెట్టాంబడి వద్ద కలశాలతో పూజలలు చేశారు.ఈనేపథ్యంలో అయ్యప్ప స్వామి మూలవిరాట్టు విగ్రహానికి పాలు,పెరుగు,తేనె,నెయ్యి,చందనం,విభూది,కళాశాభిషేకం,పంచామృత అభిషేకాలు కన్నుల పండుగగా జరిగాయి.వివిధ రకాల అభిషేకాలు చేపట్టగా అక్కడికి వచ్చిన మాలాదారులు,భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు.అనంతరం మహా దివ్యపూజలో పదునెట్టాంబడిపై కర్పూర జ్యోతులు వెలిగించగా అయ్యప్ప స్వామి నామస్మరణతో అయ్యప్పస్వామి దేవాలయ పరిసర ప్రాంతాలు మారు మ్రోగింది. కళ్యాణరాముడు,సురేష్ భజన బృందం ఆలపించిన అయ్యప్పస్వామి సంకీర్తనలు ఎంతగానో అలరించాయి.హాజరైన అయ్యప్పస్వాములతో అభిషేకాలు.. నర్సంపేట అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి పూజ విధానంలో మన్ననలు పొందుతున్న ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా అయ్యప్పస్వామికి నిర్వహిస్తున్న నేపథ్యంలో ట్రస్ట్ కమిటీ పడిపూజకు హాజరైన మాలాదారులతో అభిషేకాలు చేయించగా భక్తీసముద్రంలో మునిగితేలారు.20 వ రోజుకు చేరుకున్న మహా అన్నప్రసాద కార్యక్రమం.24వ మండల పూజ మహోత్సవాలలో భాగంగా శనివారం నాటికి మహా అన్నప్రసాద కార్యక్రమం 20 వ రోజుకు చేరుకున్నది.కాగా అన్నదాతలుగా మాదారపు రాజ్యలక్ష్మి చంద్రశేఖర్, ఇరుకు స్వరూప కోటేశ్వర్ రావు, మాదారపు సరస్వతి రవీందర్, మహాదేవ ఇండస్ట్రీస్ యాజమాన్యం పాలకుర్తి శ్రీనివాస్, రాజ్ కుమార్, వేమిశెట్టి రమాదేవి శ్రీనివాస్, ఓమా సంధ్యారాణి కరుణాకర్,డికొండ చంద్రకళ సమ్మయ్య, వీరమనేని శ్రీలత నారాయణరావులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్



గుప్తా,ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీలు ,శ్రీరాముల శంకరయ్య,చకిలం కృష్ణమూర్తి,తక్కలపల్లి యుగంధర్ రావు,బండారుపల్లి చెంచారావు,పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు వజినపెల్లి శ్రీనివాస్,ముఖ్య సలహాదారులు వంగేటి గోవర్ధన్,శ్రీరాముల ఈశ్వరయ్య,దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేష్,భూపతి లక్ష్మీనారాయణలు,ప్రచార కమిటీ బాధ్యులు భీరం నాగిరెడ్డి,రాజేంద్రప్రసాద్ రెడ్డి,కందుల శ్రీనివాస్ గౌడ్,భరత్ కుమార్,పూల శ్రీదర్,భీరం రవీందర్ రెడ్డి,జూన్నూరి చంద్రమౌళి, గురుస్వాములు సంజీవరావు,బొట్ల నాగరాజు,యాదగిరి, రాయసాబ్,అంకూస్ గౌడ్,ఆలయ సిబ్బంది దేశి రాము,తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవే..మాధవ సేవ- ప్రగతి జాన్

**వైద్య శిబిరానికి భారీ స్పందన..**



**( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 3:**మానవులకు సేవ చేయడం..మాధవునికి చేసినట్లేనని,సేవలో ఉన్న తృప్తి ఎక్కడ లభించని ని ప్రగతి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గద్దల జాన్ అన్నారు.ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో,లయన్స్ క్లబ్ సహకారంతో మంగళవారం నెల్లికుదురులో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. శిబిరానికి భారీగా తరలివచ్చారు.హనుమకొండ కు చెందిన అజార,లక్ష్మీ నరసింహ,మేద కంటి ఆసుపత్రి వైద్యులు సంధ్యారాణి, పావని రెడ్డి, తదితరులు బిపి,షుగర్,గుండె,కంటి,కీళ్ల నొప్పులు, గైనకాలజీ సంబంధిత వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.కార్యక్రమంలో ఎపిఎం వరదయ్య,జిపి కార్యదర్శి వేద రాజేశ్వర్,ప్రగతి మండల కో-ఆర్డినేటర్ చెడుపాక వెంకన్న,సునీత,పుష్పలత,సీసీ మహేందర్,విలేజ్ కోఆర్డినేటర్లు రాధిక, సిహెచ్ కవిత, సంధ్య, మహేశ్వరి,మహేంద్ర,సుమలత,శ్రీలత వివిధ మండలాల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## కొత్తగూడలో శ్రీకాంత చారికి ఘన నివాళులర్పించిన విశ్వబ్రాహ్మణ సంఘం



**పెద్ద గూడూరు /కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు తొలి అమరవీరుడు కాసోజు శ్రీకాంతా చారి, 15వ వర్ధంతి వేడుకలు కొత్తగూడ మండల అంబేద్కర్ సెంటర్ వద్ద, విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమ అమరవీరుల ఆశయాలను సాధిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ మండల కమిటీ అధ్యక్షుడు కంచర్ల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కాయతోజు ఉపేంద్ర చారి, నామోజు కృష్ణ చారి, కోశాధికారి కల్లూరి కృష్ణ , కట్లోజు వెంకట నారాయణ చారి, కట్లోజు రవి, మండల నాయకులు కట్రోజు బిక్షపతి, సత్యం, ప్రవీణ్, కట్రోజు రవీంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్, బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఇర్ప రాజేశ్వర్, మాజీ సర్పంచ్ వెలుదండి వేణు, టౌన్ ఉపాధ్యక్షుడు నోముల ప్రశాంత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ కార్యదర్శి ఈసం స్వామి, మాజీ సర్పంచ్ జాడి సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

**సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ (ప్రజా పంథా)**
**కొత్తగూడ గంగారం సంయుక్త మండలాల కమిటీ సహాయ కార్యదర్శి యాదన్న రాజు డిమాండ్**

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కమిటీ సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా ల్యాదల్ల రాజు మాట్లాడుతూ.. ఆసుపత్రికి ఆరుగురు డాక్టర్లు కావలసి ఉండగా ఇద్దరు మాత్రమే ఉండడం విడ్డూరమన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ ఒకరు అవసరం ఉండగా, ఎవరు లేకపోవడం దారుణమన్నారు. వెంటనే డాక్టర్లను, ల్యాబ్ టెక్నీషియన్ ను భర్తీ చేయాలని కోరారు. నర్సులు కావాల్సింది నలుగురు కాగా, ఒకరు మాత్రమే ఉండడం చాలా బాధాకరమన్నారు. దీంతో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు స్కావెంజర్స్ ఇద్దరు అవసరం ఉండగా, నేటికీ వాటిని భర్తీ చేయకపోవడం ప్రభుత్వ ఉన్నతాధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను, ప్రభుత్వం తక్షణమే భర్తీ చేసి, ప్రజలకు వైద్య సౌకర్యాలు మెరుగు పరచాలని కోరారు. ప్రభుత్వ హాస్పిటల్లో సౌకర్యం లేకపోవడం వల్ల, ప్రైవేట్ హాస్పిటల్ లోకి పేద ప్రజలు వెళ్లడంతో, ప్రైవేట్ యజమాన్యం వేలకు వేల రూపాయల ఫీజులను, బిల్లులను నిరుపేద ప్రజల నుండి దండుకొంటున్నారని వ్యాఖ్యానించారు. దీంతో ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్పటల్లో అడ్మిటైనా పేషంట్లకు భోజన వసతి కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. కాని ఇప్పటివరకు కూడా భోజనాలు రోగులకు అందించడం లేదని తెలిపారు. రోగులకు కావలసిన మందులు సరిగా లేకపోవడం వల్ల, ప్రైవేట్ మెడికల్ షాపులకు వెళ్లి తీసుకోవడంతో, వేలకు వేల రూపాయలు దండుకుంటున్నారని ఆయన తెలిపారు.



ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఆరోగ్యాన్ని అందించే దిశగా ఆస్పత్రి సమస్యలను పరిష్కరించాలని, లేనియెడల (పివైఎల్) (పి ఓ డబ్ల్యు) సంఘాల ఆధ్వర్యంలో, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సర్వే కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు రాజబోయిన రాజు, డాక్టర్ సంపత్, ఏఎన్ఎంలు శ్రీ కల, విజయ, రాజేశ్వరి, పూల, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు చేసి సైడ్ డ్రైనేజీ కాలువ సీసీ రోడ్డు పునః నిర్మించాలి

**- ధర్మసాగర్ 1,2 వార్డు స్థానికులు**

**ధర్మసాగర్ డిసెంబర్ 3 ( తెలంగాణ పత్రిక):** ధర్మసాగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల ఒకటి రెండు వార్డుల సీసీ రోడ్డు డ్రైనేజ్ కాలువలు పంచాయతీ అధికారులు పునర్నిర్మించేలా చొరవ తీసుకోవాలని1,2 వార్డులలోగల స్థానికులు గంటే కొమురయ్య పాతపెల్లి కనుకయ్య కనకమ్మ నాగరాజు రవీందర్ మంగళవారం మీడియా ముఖంగా తమగోడు వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ 8 సంవత్సరాల నుండి సైడ్ మురికి కాలువలు లేవని వర్షపు నీరు రోడ్డు వంపుగా ఉండడం వల్ల నిలుస్తున్నాయని ఇండ్లు ఇరుకుగా ఉండటం వల్ల సిసి రోడ్డు వెడల్పుగా పాతకాలంలో వేయలేకపోయారని ఇప్పుడు మేము స్థలం ఇవ్వడానికైనా సిద్ధమని సైడు మురికి కాలువలు నిర్మించి సీసీ రోడ్డు ఎత్తుగా వేయాలని అన్నారు. డ్రైనేజీ సైడ్ కాలువ కొద్ది వరకే ఉండడం వల్ల కాలువ ఉన్న పరిధి ఇండ్ల వారు వాడిన మురికి నీరు వచ్చి కాలువ లేని ఇండ్ల వద్ద నీరు రోడ్డుపై జమ అవుతుందని దీనివల్ల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని చెరువును తలపిస్తుందని వర్షం నీరు జమ అవుతుందని మురికి మలమూత్రాలు బట్టలు ఉతికిన నీరుతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీలో దోమల ఈగల స్వైరవిహారం జరుగుతుందని ఈ నీటి వల్ల కాలనీలో గొడవలు జరుగుతున్నాయని గ్రామపంచాయతీ అధికారులకు సమస్యను చెప్పినప్పటికిని గ్రామసభలో



విన్నవించినప్పటికిని మండల ఆఫీసులో చెప్పినప్పటికిని ప్రయోజనం లేకుండా పోయిందని తమ గోడును వెళ్లబోసుకున్నారు. లోతుగా ఉన్న సీసీ రోడ్డుపై వ్యర్థ మురికి నీరు చేరడం వల్ల ముసలి వారు చిన్న పిల్లలు జారిపడుతున్నారని ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి రోడ్డు సైడ్ మురికి కాలువలు సిసి రోడ్డు పునర్నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి కారోబార్లను వివరణ కోరగా గ్రామపంచాయతీకి సరిపడా నిధులు లేని కారణంగా సైడ్ డ్రైనేజీ కాలువలు సీసీ రోడ్డు పునర్ నిర్మించలేకపోయామని అయినప్పటికిని ఎప్పటికప్పుడు కాలువలు ఉన్నంతవరకు మురికి లేకుండా శుభ్రం చేస్తున్నామని అన్నారు . గ్రామ పంచాయతీకి బడ్జెట్ వచ్చిన తర్వాత పనులు పూర్తి చేస్తామని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల

**- జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

**వరంగల్ జిల్లా డిసెంబర్3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**వరంగల్ లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల మరియు పత్రిక సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .వరంగల్ రత్న హొటల్ లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి సూచన మేరకు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల మరియు పత్రిక సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మరియు అతిథులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు 66 మోసాలతో పాలన చేస్తుందని, తెలంగాణలో ప్రజలు మార్పు కోసం వేటు వేసి అధికారాన్ని అందిస్తే 420 హామీల పేరిట మోసం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయ్యింది కానీ తెలంగాణ ఎలాంటి అభివృద్ధిని నోచుకోలేదు అని తెలియచేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ



పాలన వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్ షీట్ ను విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ , మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ , వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు , జిల్లా సభ్యత్వ ప్రాముఖ్ కుసుమ సతీష్ , నర్సంపేట నియోజకవర్గం కంటెస్టెడ్ పుల్లారావు, జిల్లా చార్జ్ షీట్ ఇన్చార్జి రత్నం సతీష్ షా , కో-ఇన్చార్జి జలగం రంజిత్ , జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ , మల్లాడి తిరుపతిరెడ్డి , జిల్లా పదాధికారులు, జిల్లా మోర్చా అధ్యక్షులు, బీజేపీ నాయకులు, మేధావులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్

**- తొగుట సిఐ లతీఫ్, ఎస్సై రవికాంత్ రావు**

**తొగుట, డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక):**మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్ పనిచేస్తున్నాయని, పాఠశాలలో కానీ బయట కానీ ఎవరైనా ఈవ్ టీజింగ్ చేస్తే విద్యార్థినిలు భయపడకుండా షీ టీమ్స్ దృష్టికి తీసుకురావాలని తొగుట సిఐ లతీఫ్, ఎస్సై రవికాంత్ రావులు పేర్కొన్నారు. మంగళవారం సిద్ధిపేట పోలీస్ కమీషనర్ అనురాధ ఆదేశానుసారం తొగుట మండలం వెంకట్రావుపేట జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకి తొగుట సీఐ లతీఫ్, తొగుట ఎస్సై రవికాంత్ రావులు షీటీమ్, ఉమెన్ సేఫ్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తొగుట సీఐ లతీఫ్, తొగుట ఎస్సై రవికాంత్ రావులు మాట్లాడుతూ విద్యార్థులు తమ స్కూల్ లో గాని భయట గాని ఎవరైన ఈవ్ - టీసింగ్ చేసినపుడు విద్యార్థినులు భయపడకుండా అట్టి విషయాన్నీ షీటీం సెల్ నంబర్ 8712667434 ద్వారా పోలీస్ వారికి చెప్పాలని, అలా చెప్పిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అలాగే విద్యార్థినులు తమ సోషల్ మీడియా



అకౌంట్ లలో డీపీగా తమ ఫోటో పెట్టుకోకూడదని, అపరిచిత వ్యక్తుల నుంచి వీడియో కాల్స్ వస్తే వాటిని లిఫ్ట్ చేయవద్దని, ఏవైన ఇబ్బందులు ఉన్నచో భయపడకుండా పోలీస్ వారికి చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటశాల హెచ్ఎమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమం కోసమే ఇందిరమ్మ ప్రభుత్వం

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట డిసెంబర్ 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**పేద ప్రజల సంక్షేమం కోసమే రాష్ట్రం లో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ లో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాలలో బాగంగా మంగళవారం మూడవ రోజు నిర్వహించిన కార్యక్రమం లో ఎమ్మెల్యే దొంతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చుతున్నదన్నారు. గృహజ్యోతి, మహాలక్ష్మి, ఉచిత వంట గ్యాస్, రైతులకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీ,సన్న వడ్లకు 500 బోనస్,మద్దతు ధరకు దాన్యం కొనుగోలు, సంహాత్సర కాలం లోనే నిరుద్యోగులకు వేలాది ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని ఎమ్మెల్యే దొంతివివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని నమ్మి తెలంగాణా ప్రజలు ఓట్లేసి గెలిపించారని



తెలిపారు. అనంతరం మునిపాలిటీ ఉద్యోగుల ను ఎమ్మెల్యే మాధవరెడ్డి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ చైర్ పర్సన్ గుంటి రజిని, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, ఎలకంటి విజయ్ కుమార్,, ఓర్సు తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి అన్యక్రాంతం కాకుండా చూడండి

**-డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత**

**నర్సంపేట డిసెంబర్ 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా చూడాలని నర్సంపేటలో మాదన్నపేట రోడ్డు ఇరువైపులా 111వన్ ప్రభుత్వము అన్య క్రాంతం కా కూడా చూడాలని మాదన్నపేట రోడ్డు 111/1/91 ప్రభుత్వ భూమి రియల్ ఎస్టేట్ వాళ్లు చదును చేయుచున్నారు వాటిని ఆపివేయాలని ఎమ్మార్వో ఆఫీస్ లోని డిప్యూటీ తాసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది, అదేవిధంగా డి.బి.ఆర్.పి సంఘం డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో వరంగల్ కమిటీ



మెంబర్ రాపర్తి జగన్నాథం, నా డిపిఆర్పి నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి గరిక అశోక్ ,అల్లం రాజక్క ,బాదావత్ సెక్రూ, గండికోట సమ్మక్క ,తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య నియంత్రణకు తోడ్పడాలి

**-గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ రోజా.**

**సుల్తానాబాద్, డిసెంబర్-03 (తెలంగాణ పత్రిక):**కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరు తోడ్పడాలని గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ ఎస్ హెల్త్ సూపర్వైజర్ రోజా అన్నారు. మంగళవారం కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతో పాటు కాట్నపల్లి గ్రామంలోని ఇటుక బట్టీల వద్ద వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, పొగ తాగటం వాయు కాలుష్యం వల్ల వచ్చే వ్యాధుల పట్ల కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కాలుష్యం వల్ల అనేక రోగాల బారిన కార్మికులు పడుతున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాలుష్యం వల్ల శ్వాస కోస వ్యాధులతో పాటు దగ్గు, ఆస్తమా లాంటి రోగాలు వస్తాయని ప్రతిరోజు తప్పనిసరిగా కార్మికులు బెల్లం తీసుకోవాలని



సూచించారు. ఆరోగ్య పరిరక్షణ కోసం గ్రామాలలో ఉన్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకట్ రెడ్డి, ఏఎన్ఎం కవిత, ఆశ లావణ్య సహా పలువురు పాల్గొన్నారు.

# మనో సంకల్పం ముందు వైకల్యం అవరోధం కాదు

**- కలెక్టర్ పి. ప్రావిణ్య**



**హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 3(తెలంగాణ పత్రిక)**మనో సంకల్పం ముందు వైకల్యం అవరోధం కాదని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు,అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజున డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్ లో జిల్లా మహిళలు పిల్లలు దివ్యాంగులు మరియు వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అధ్యక్షతన జరిగింది, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం థీమ్ – ఉద్దేశించి మాట్లాడుతూ వైకల్యం ఉన్నదని బాధ పడుతూ కూర్చోక భవిష్యత్ పై దృష్టి సారించి జీవితాన్ని మలచుకోవాలని, వైకల్యం ఉండి ఉన్న స్థితి నుండి అత్యున్నత స్థితికి ఎదిగిన వారి జీవితాలను ఆదర్శంగా చేసుకొని భవిష్యత్ దిశగా పయనించాలని అన్నారు. దివ్యాంగులై జీవితంలో ఎదిగిన వారు మరో పది మందికి ఆదర్శంగా నిలవాలని, ఆ పది మంది మరో కొంతమందికి ఆదర్శమై సంఘటిత శక్తి ఎదగాలని ఆకాంక్షించారు, ఉన్నత విద్యను అభ్యసించిన వారు, ఉపాధి రంగాల్లో రాణించాలనుకునేవారు ఓబీఎంఎస్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకునే వారు పోర్టల్ లో అప్లై చేసుకోవాలని, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగం పొందాలనుకునేవారు ఉపాధి శిక్షణ అధికారి పోర్టల్ లో సంప్రదించాలని, అర్హులైన మహిళా దివ్యాంగులు మహిళా శక్తి పథకాల ద్వారా రాణించాలని అన్నారు.అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల సౌకర్యార్థం ప్రతి ప్రభుత్వ కార్యాలయంకు వచ్చినప్పుడు వారికి ర్యాంపు సౌకర్యం కల్పించాలని అట్టి నిబంధనలు ఇదివరకే అన్ని శాఖలకు పంపించామని వాటి అమలుకు మళ్ళీ సూచన చేస్తామని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి జే జయంతి మాట్లాడుతూప్రి, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు, స్వయం ఉపాధి పథకాలు, వివాహ ప్రోత్సాహక బహుమతి,తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ , దివ్యాంగుల ఉపాధి అవకాశాలు గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు సర్దార్ దర్శన్ సింగ్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పథకాల అమలు గురించి కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా బన్ను, మల్లికాంబ, స్పందన,అతిథి, వికాస్,లిటిల్ ఫ్లవర్స్ సంస్థల చిన్నారులు



ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.అనంతరం ఇటీవల జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ బహుమతి ప్రదానోత్సవం చేసారుకార్యక్రమంలో ఆర్డీడీ ఝాన్సి లక్ష్మి బాయి, డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డిఆర్డీఓ ఎం శ్రీనివాస్, ఏపిడి శ్రీనవాస రావు, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు కే అనితారెడ్డి, ప్రముఖ కవి, విద్యా ఫౌండేషన్ చైర్మన్ బిల్ల మహేందర్, డాక్టర్ వెంకట్ రాం రెడ్డి, సిడిపివోలు విశ్వజ, స్వరూప, స్వాతి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ,కార్యాలయ సూపరింటెండెంట్ జి లక్ష్మి కాంత్ రెడ్డి, ఎఫ్ఆర్వో రవి కృష్ణ , ఇన్చార్జి డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్, కళ్యాణి, సుమలత, అరుణ, స్వర్ణలత దివ్యాంగుల జిల్లా కమిటీ బాధ్యులు డి శ్రీనివాస్,ధనుంజయ్,కుంట రాజు, సంతోష్ రెడ్డి, సురేష్, అరుణ్ కుమార్,వనిత జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలు







**బెల్లంపల్లి, డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక).**కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలు ప్రజల్లోకి వెళ్తున్న నేపథ్యంలో రాష్ట్రమంతటా ప్రజాపాలన విజయోత్సవాలు జరపాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది. ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ కాంటా చౌరస్తా వరకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 1 నుండి 9వ తేదీ వరకు రోజుకు ఒక కార్యక్రమం చొప్పున ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కమిషనర్ శ్రీనివాసరావు, సిబ్బంది, ఆర్పీలు, ఆశా, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థులు.

# సీఎం పర్యటన సందర్భంగా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు

**-పోలీస్ కమీషనర్ - ఎం శ్రీనివాస్ (ఐపిఎస్)**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-03 (తెలంగాణ పత్రిక):** ముఖ్యమంత్రి గ్రూప్-4 తో పాటుగా వివిధ పరీక్షల ద్వారా రిక్రూట్ అయిన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత, పలు అబివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలలో భాగంగా పెద్ద కల్వలలో ముఖ్యమంత్రి పర్యటన ఉన్నందున పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్(ఐజి) తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా పెద్దపల్లి రంగంపల్లి లోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్లో బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి సిపి భద్రతారమైన సూచనలు చేయడం జరిగింది. మొత్తం 2000 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని సిపి తెలిపారు. పెద్దపల్లి కలెక్టరేట్ లోని హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్, శిలా పలకాల ప్రారంభోత్సవాల, రుప్ టాప్, పబ్లిక్ మీటింగ్, డయాస్, పార్కింగ్ ప్రాంతాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి, అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు భద్రతాపరమైన సూచనలు చేశారు. పోలీసు బందోబస్తును సెక్టార్లుగా విభజించి డీఎస్ పీ / ఏసీపీ లు ఇంచార్జీ లుగా బారి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రోప్ పార్టీలు, రోడ్ ఓపెనింగ్ పార్టీ లు, పెట్రోలింగ్ పార్టీలు, ట్రాఫిక్ డైవర్షన్, పికెటింగ్, బిడి టీమ్స్ మొదలగు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని, ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ సెక్టర్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని సీపి తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్, మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్, కొమరం భీం ఆసిఫాబాద్ ఎస్పీ శ్రీనివాస్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సీ. రాజు, రాజన్న సిరిసిల్ల అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎసిపిలు, సీఐ లు, ఎస్ఐ లు బందోబస్త్ హాజరైన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బిసి విద్యార్థి సంఘం అద్వర్యంలో కాసోజు శ్రీకాంత్ చారి వర్ధంతి



**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 03 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో 1986 ఆగష్టు 15 న జన్మించిన శ్రీకాంత్ చారి తెలంగాణ మలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించాడు. మొదటగా బీజెపి లో కార్యకర్తగా చేరి ఆ తర్వాత టిఆర్ఎస్ లో మరియు విద్యార్థి సంఘ నాయకుడిగా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న శ్రీకాంత్ చారి ఆ నాటి అక్రమ అరెస్టులు,లాఠి చార్జీలు చూసి తట్టుకోలేక పోయాడు. కే.సి.ఆర్ అమరణ దీక్షలో బాగంగా ఎల్బి నగర్ చౌరస్తలో కే.సి.ఆర్ అరెస్టుకు నిరసనగా వ్యతిరేకంగా జరిగిన దర్నాలో తన చావైన ఈ మొండి ప్రభుత్వంలో చలనం రావాలని నిర్ణయం తీసుకున్న శ్రీకాంత్ చారీ 2009 నవంబర్ 29 రోజు కట్టలు తెంచుకొని ఆగ్రహంతో తన ఒంటి మీద పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని మరి జై తెలంగాణ అంటూ ముందుకు సాగాడు.. యశోద,అపోలో హస్పిటల్ లో దాదాపు 5 రోజులు మృత్యువుతో పోరాడి 2009 డిసెంబర్ 3 న రాత్రి 10:30 లకు తుది శ్వాస విడిచాడు. ఆ నాడు తెలంగాణ బిడ్డ ను ఎగిసే మంటల్లో చూసిన తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల గుండెలు రగిలాయి. ప్రతి ఒక్కరి గుండెల్లో ఉద్యమ జ్వాలా నెలకోల్పింది.ఈ రోజు శ్రీకాంత్ చారీ వర్ధంతి సందర్బంగా ఆయనకు ఇవే మా ఘన నివాళులు. ఆయన ఉద్యమంమాప్రతి యొక్క విద్యార్థి సంఘ నాయకుడికి ఎంతో స్పూర్తి నిచ్చింది.జోహార్ శ్రీకాంత చారీ జోహార్ జోహార్%% ఈ కార్యక్రమం లో నాయకులు జనార్దన్ గౌడ్, అచ్యుత్,ప్రశాంత్, సందీప్,డిల్లీప్, మహేష్,మణికాంత్, సంతోష్ తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే రైతురాజ్యం సాధ్యమవుతుంది

**తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ**
**రాష్ట్ర చైర్మన్ సుంకెట అన్వేష్ రెడ్డి**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి–డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక:–** ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా నిర్మల్ రూరల్ మండలం మేడిపల్లి గ్రామ రైతు వేదికలో మంగళవారం రైతు పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రైతులకు పదేళ్ళలో బీఆర్ఎస్ పార్టీ చేయని మేలు, పది నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ చేసి చూపిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ అమలు చేసి ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని తెలిపారు రైతులు పండించిన సన్న రకం బియ్యానికి 500 రూపాయల బోనస్ అందిస్తున్నదని తెలిపారు. తెలంగాణకు భారీగా అప్పులు ఉన్నప్పటికీ రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు విమర్శించిన సరికాదని పేర్కొన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు, సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమ భీమ్ రెడ్డి అబ్దుల్ హది, రామేశ్వర్ రెడ్డి, సోనియా సంతోష్, మామడ ఎంపీపీ జైసింగ్, రాజేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు, కుంట వేణుగోపాల్, వోడ్నాల రాజేశ్వర్, ఇంద్రకరణ్ రెడ్డి, మధుకర్ రెడ్డి, సాగర్ రెడ్డి, నాయకులు ఈటల శ్రీనివాస్, వోస రాజేశ్వర్





అతీక్ అహ్మద్, వాజిద్ అహ్మద్, సభ కలీం మజర్, మహిళా నాయకురాలు వేణి రెడ్డి, చిన్ను, అజహరుద్దీన్, మతీన్, ఎంబడి రాజేశ్వర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్ష ప్రధా కార్యదర్శులునియామకం

**-మండల అధ్యక్షురాలుగా బండి విజయ**
**-ప్రధా కార్యదర్శురాలు కారుపోతుల శ్రీదేవి**
**-బీసీ సంఘం జిల్లా నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



**నర్సంపేట డిసెంబర్ 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ చెన్నారావుపేట మండల బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలిగా బండి విజయ మహిళా ప్రధాన కార్యదర్శిగా కారుపోతుల శ్రీదేవి లతో పాటు చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలిగా ముంజ లక్ష్మి లను నియమిస్తున్నట్లు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బండి విజయ మాట్లాడుతూ బీసీ కులాల అభ్యున్నతి కోసం అదేవిధంగా బీసీ మహిళల కోసం నిరంతరం కృషి చేస్తున్న జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మరియు నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలిసి పని చేయడానికి మేము ముందుకు రావడం జరిగిందని తెలిపారు. ఈ మా నియామకానికి సహకరించిన బీసీ నాయకులందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు తెలియజేయడం జరుగుతోందని అన్నారు.

# నిరుపేద మృతురాలి కుటుంబానికి క్వింటా బియ్యం అందజేత

**గూడూరు మండల బ్లాక్ కాంగ్రెస్**
**అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :– డిసెంబర్ 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతి పరిదిలోని, చంద్రుగూడెం నివాసి అయిన, నిఖార్సైన కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ రహీం, నానమ్మ లతీఫ బి, అనారోగ్యంతో ఆకస్మికంగా మరణించగా, విషయం తెలుసుకున్న గూడూరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, హుటా హుటిన వారి స్వగృహానికి చేరుకొని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తదానంతరం ఆ నిరుపేద కుటుంబానికి క్వింట బియ్యం తక్షణ సహాయంగా అందజేశారు. ప్రధాన అనంతరం మహమ్మద్ లతీబా బీ, కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి వారి కుటుంబానికి అండదండలుగా ఉంటానని భరోసా ఇస్తూ.. తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్. వారితో పాటు రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి. యాకూబ్ పాషా, మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, కోరే కుమార స్వామి, టౌన్ ప్రధాన కార్యదర్శి దోమ ఉపేందర్, పత్తి వెంకన్న, గోనే శోభన్ బాబు, దోమ సతీష్, మహమ్మద్ సలీం, నబి సాబ్, కుండె కిషన్, మాజీ వార్డు సభ్యుడు హెచ్. శివ, గోపగాని యాదగిరిగౌడ్, మండల మల్లేష్, గళ్ళ చంటి, బండారి యుగంధర్, గొడుగు మునేష్, వాంకుడోత్ చందు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ స్కూల్ ను సందర్శించిన

**రంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు**
**-విద్యార్తినిలతో కలిసి భోజనం చేసిన శ్రీహరిరాజు**

**వనపర్తి జిల్లా డిసెంబర్ 3 ధర్మరాజు శ్రీరంగపూర్ మండల (తెలంగాణ పత్రిక)** మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరిరాజు మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న కేజీబీవీ స్కూల్ ను సందర్శించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసి వసతులను మరియు భోజనం ను పరిశీలించడం జరిగింది. శ్రీహరిరాజు విద్యార్తినిలతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు మెస్ ఛార్జిలు పెంచడంతో రోజూ మీకు నాణ్యమైన భోజనం మంచి కర్రీస్ అందుతున్నాయా అని విద్యార్థులకు వంట వండే వంటగదిని పరిశీలించి, బియ్యంను కూరగాయలను ఎప్పటికప్పుడు తాజా కూరగాయలు వాడాలని, రోజూ ఉదయం టిఫిన్'లో వాడే రవ్వను పరిశీలించారు విద్యార్తినిలను మీకు అన్ని సక్రమంగా అందుతున్నాయా అని అడిగారు విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వం మాకు మెస్ ఛార్జిలు పెంచడంవలన లబ్ది చేకూరిందని,



ప్రతిరోజు స్కూల్ లో నాణ్యమైన ఆకుకూరలతో పండ్లు, గుడ్లు తో భోజనం అందుతుందని ఇందుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ లివాణి కేజీబీవీ స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నస్పూర్ మున్సిపల్ 6వార్డ్ కౌన్సిలర్ పూదరి కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛత పరిశుభ్రత

**నస్పూర్, డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక):** తెలంగాణ ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం నస్పూర్ మున్సిపాలిటీ లోని 6వార్డ్ లో స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్, చైర్మన్ సుర్మిల్ల వేణు, వైస్ చైర్మన్ గెల్లు రజిత మల్లేష్, స్థానిక కౌన్సిలర్ పూదరి కుమార్ లు పాల్గొని ప్రజలకి స్వచ్ఛత పరిశుభ్రత మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ సీపతి సతీష్, మెప్మ, మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ప్రజలు మహిళలు మహంకాళి విమల, జక్కుల గంగమ్మ -శ్రీనివాస్, దూడ లచ్చయ్య, గండు మల్లయ్య, శనిగరపు భూమయ్య, కళ్లేపల్లి స్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం షిర్కె సెంటర్ నుండి సీసీ కార్నర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. శానిటేషన్ సిబ్బందికి హెల్త్ క్యాంప్, శానిటేషన్ పీపీ కిట్లను పంపిణి చేయడం జరిగింది.









# సీఎం కప్ పోటీల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయండి

**-కలెక్టర్ అభిలాష అభినవ్**

**97.22 శాతం సమగ్ర కుటుంబ సర్వే పూర్తి-**

**డాటా ఎంట్రీ పనులు జరుగుతున్నాయి**

**వర్షాల దృష్ట్యా రైతులకి ధాన్యం తడవకుండా ఉండేందుకు టార్పలిన్ కవర్లను అందుబాటులో ఉంచండి**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-డిసెంబర్-3 తెలంగాణ పత్రిక:-** మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయంలో సీఎం కప్ పోటీల నిర్వహణ, ధాన్యం కొనుగోళ్లు, సమగ్ర ఇంటింటి సర్వే, ప్రభుత్వ వసతి గృహాల పర్యవేక్షణ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలు సీఎం కప్ క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. మొదట గ్రామీణ స్థాయిలో పోటీలు నిర్వహించి, వాటిలో విజయం సాధించిన వారికి మండల, జిల్లా స్థాయిల్లో పోటీలు నిర్వహించాలని సూచించారు. పోటీల నిర్వహణకు గ్రామాల్లో ఆట మైదానాలను గుర్తించి, పోటీలకు సిద్ధం చేయాలన్నారు. క్రీడల నిర్వహణలో క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా త్రాగునీరు, టెంట్ సహా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. పోటీల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ గడువును డిసెంబర్ 6వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. క్రీడల్లో అధిక సంఖ్యలో యువత పాల్గొనే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ స్థాయిలో నలుగురు సభ్యులతో కూడిన బృందానికి పంచాయతీ కార్యదర్శి ఛైర్మెన్ గా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ నెల 7 - 8 తేదీల్లో గ్రామీణ స్థాయి, 10 నుంచి 12 తేదీల్లో మండల స్థాయి, 16 నుంచి 21 తేదీల్లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులంతా గ్రామీణ, మండల, జిల్లా స్థాయిలోని పోటీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పోటీలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ 97.22 శాతం పూర్తి అయ్యిందని తెలిపారు. డేటా నమోదు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు.

ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కేజీబీవి, వసతి గృహాల్లోకి బయటి వ్యక్తులను అనుమతించకూడదని అధికారులను ఆదేశించారు. వసతి గృహ ప్రత్యేక అధికారులు అప్రమత్తంగా ఉండి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు వసతి గృహాలను తనిఖీ చేస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం, డిఆర్డీఓ విజయలక్ష్మి, డీఈఓ రామారావు, డిపిఓ శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ గోవింద్, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహా రెడ్డి, సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, మోహన్ సింగ్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.





## ఘనంగా శ్రీకాంతాచారి వర్ధంతి



**కోరుట్ల (తెలంగాణ పత్రిక )డిసెంబర్ 3.తెలంగాణ** మలిదశ పోరాటంలో తొలి అమరుడు నల్గొండ జిల్లాకు చెందిన విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ, కాసోజు శ్రీకాంతచారి. ఆయన ఆత్మబలి దానం తర్వాతే తెలంగాణ ఉద్యమం మరింత ఊపందుకుంది. నేడు మంగళ వారం రోజున కాసోజు శ్రీకాంత చారి వర్ధంతి ని పురస్కరించుకొని, ఘనంగా నివాళులు అర్పించారు, తెలంగాణ ఏర్పాటు చేసుకున్న తరువాత అతని స్మరిస్తూ, అమరుడైన శ్రీకాంతాచారిని విశ్వబ్రాహ్మణ నాయకులు ఘనంగా నిర్వహించారు, ఇట్టి వర్ధంతి కార్యక్రమములో జగిత్యాల జిల్లా సేవాదళ్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జారపు భూమాచారి,మెట్టుపల్లి మండల్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఇల్లేందుల రాజు. మెట్టుపల్లి టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బెజ్జరాపుశ్రీనివాస్, తుమ్మనపల్లి రాజేందప్రసాద్, తాడూరి రంగయ్య. శ్రీపాద లింబాద్రి. సహకార సంఘాల అధ్యక్ష. కార్యదర్సులు. పొలాస శేఖర్. ఇంద్రాల మల్లేశం. బెజ్జరాపు గంగాధర్. కతిరాజ్ శంకర్ . శ్రీ గద్దె శేఖర్, గోగులకొండ జగదీష్ ,వెంకటరమణ, పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి.**

**ప్రతి గ్రామంలో సిసిఐ కేంద్రాలను ఏర్పాటు చేయాలి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**

**చంద్రుగొండ మండలం డిసెంబర్ 03 ( తెలంగాణ పత్రిక** అకస్మాత్తుగా వచ్చిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని పండించిన పంటకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి ఎస్కె ఉమర్,అఖిలభారత రైతుకూలీ సంఘం(ఏ ఐ కె ఎమ్ ఎస్)జిల్లా సహాయ కార్యదర్శి కుంజ కృష్ణ అన్నారు.చంద్రుగొండ మండలంలో పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ వరకుటి వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు ప్రసంగిస్తూ ఆరు కాలం కష్టపడి పండించిన రైతు పంటకు మొన్న వచ్చిన అకాల వర్షాలతో పంట మొత్తం కలిసి ముద్దయిందని వీటిని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం వలన ప్రైవేట్ వ్యాపారస్తులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని దీంతో పండించిన పంటకు సరైన ధర రాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు కోరారు. పంటల కోసం ఆలు పుస్తెల్ని తాకట్టు పెట్టి అప్పులు తీసుకొచ్చి పెట్టుబడి పెట్టి పంట పండిస్తే ఆ దా మొన్నటి వర్షాలకు తడిసి ద్దయిందని వారు అన్నారు.పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించిన రోజు మాత్రమే రైతు రాజవుతాడని వారు అన్నారు. అలాగే రైతు సంక్షేమం కోసం



పాటుపడతామని చెబుతున్న పాలకులు ప్రతి గ్రామంలో సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసి చూపించాలని వారు అన్నారు. సన్నధాన్యాలకు బోనస్ ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని, సన్నాలకు బోనస్ చెల్లించి రెండు లక్షల రుణమాఫీ చేయాలని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక బుద్ధి మార్చుకున్న పద్ధతిలో హామీలను మర్చిపోయారని రన్నారు. ఈ హామీలను నెరవేర్చకపోతే ఉద్యమాలు తప్పవని వారన్నారు. ఈ సమావేశంలో ములుగు లో జరిగిన ఏడుగురు ఎన్ కౌంటర్ బూటకపు ఎన్ కౌంటర్ అని ప్రజల కోసం పోరాడుతున్న వారిపై కాల్పులు జరిపి హతమార్చడం ఎన్ కౌంటర్ చేయడం మంచిది కాదని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు కుంజ కృష్ణ,సవాల్ల ఆదినారాయణ, రాజేష్,జరీనా,రమేష్,భీముడు,బాలు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాపయ్య పేటలో రైతుల పండుగ

**-ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ**

**-కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ**

**నర్సంపేట డిసెంబర్ 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**చెన్నారావుపేట మండలం పాపయ్య పేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కంచ ప్రభాకర్ ఆధ్వర్యంలో... తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన లో వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్య పేట గ్రామంలో రైతులు టపాసులు కలవడం జరిగింది , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి పాల్గొనడం జరిగింది..వరంగల్ రైతు డిక్లరేషన్ ఇచ్చినటువంటి మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగింది అదేవిధంగా... ఒక కింటకు 500 రూపాయల బోనస్ మద్దతు ధర రావడం రైతులు చాలా సంతోషపడుతూ వ్యవసాయం చేయుటకు మరింత ప్రోత్సాహం చేస్తూ ఆనందం వ్యక్తం చేసినారు .ఈ పథకం అమలు చేసినటువంటి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వ్యవసాయ




శాఖ మంత్రులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ... అదేవిధంగా టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రజాపాలనపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ నాయకుల పై రైతుల తిరగబడి రోజులు వస్తాయని రైతులు అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సొసైటీ డైరెక్టర్ ఎస్సీ సెల్ నాయకులు యూత్ నాయకులు , రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాలి దశ ఉద్యమ కారుడు దాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి నివాళులు అర్పించిన

**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 03 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల మాలి దశ ఉద్యమ కారుల ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఎల్బీ నగర్ చౌరస్తాలో తెలంగాణ మాలి దశ ఉద్యమ కారుడు దాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా బాన్సువాడ మాలి దశ ఉద్యమ కారుల పక్షాన వారికి నివాళులు అర్పించాడం జరిగింది నేను సైతం ప్రపంచానికి సమిధ నొక్కటి ఆహుతిచ్చాను..అని శ్రీ శ్రీ అన్నట్లు..తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసి ఉద్యమానికి ఆయువు పోసిన అమరుడా..నీ త్యాగాలను మేము మరవం అమరుడా శ్రీకాంతుడా!!ఆవేశం ఆపుకోలేక..ఆక్రోశం చూపియలేక..ఎంతో గుండె ధైర్యంతో నీకునివే ఆహుతైనవాడ.. 60 ఏండ్ల తెలంగాణ పోరాటానికి దారి చూపినవాడు శ్రీకాంత చారి అని మాలి దశ ఉద్యమ కారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉడుత గంగాధర్,ఎర్రవట్టి సాయిబాబా గంజివర్ చందు,దండు విజయ్,భీమా



నాయక్,రాజు,కృష్ణ,మారుతి,పవన్,గంగారాం,భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా విజయోత్సవాల్లో భాగంగా గత ఏడాది

# కాలంగా ప్రజా ప్రభుత్వం చేపడుతున్న

**సంక్షేమ పథకాల గురించి వివరించి,స్వయం సహాయక గ్రూపు(ఎస్ హెచ్ జి ) మహిళాశక్తి సభ్యులకు మరియు వీధి వ్యాపారులకు బ్యాంక్ లోను చెక్కులను పంపిణీ చేసినతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి**

**తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు**




**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 03 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ కేంద్రంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈరోజు బాన్సువాడ పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ




రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి,తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా గత ఏడాది కాలంగా ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాల గురించి వివరించి,స్వయం సహాయక గ్రూపు(ఎస్ హెచ్ జి ) మహిళాశక్తి సభ్యులకు మరియు వీధి వ్యాపారులకు బ్యాంక్ లోను చెక్కులను పంపిణీ చేసిన పోచారం ఇటీవల ప్రారంభించిన మహిళా శక్తి క్యాంటీన్ లో స్థానిక నాయకులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన పోచారం అనంతరం బాన్సువాడ పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రి ఆవరణలో తాత్కాలికంగా నిర్మించే షెడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్,పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు,మహిళలు, అధికారులు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ

# సలహాదారులు పోచారం శ్రీనివాస రెడ్డి

**తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు**



బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 03 తెలంగాణ పత్రికనిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం సిద్దాపూర్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న సిద్దాపూర్ రిజర్వాయర్ నాలుగు ఆనకట్టల నిర్మాణ పనులను ఈరోజు ఆకస్మికంగా పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు సిద్దాపూర్ రిజర్వాయర్ రూ.258 కోట్ల రూపాయల వ్యయంతో,ఒక టీఎంసీ కేపసిటీ తో నిర్మిస్తున్నాం, నిర్మాణ పనులు త్వరితంగా పూర్తి కావాలి 24 గంటలు నిర్మాణ పనులు షిఫ్టుల వారిగా జరిపించాలి నాలుగు ఆనకట్టల నిర్మాణ పనులను మరింత వేగంగా జరిపించాలని ఎక్కువ యంత్రాలను తెప్పించి మరింత వేగంగా రాత్రింబవళ్లు పనులు చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు.ఇరిగేషన్ అధికారులు,ఇంజనీర్లు 24 గంటలు అందుబాటులో ఉంటూ నిర్మాణ పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు.పనులు వేగంగా





జరిపించడంతో పాటుగా నాణ్యత లోపం లేకుండా చూడాలని సూచించారు.రిజర్వాయర్ నిర్మాణ పనుల పురోగతిని నిత్యం పర్యవేక్షిస్తూ ఉంటాను.వచ్చే వానాకాలం నాటికి పనులు పూర్తి చేయాలి.సిద్దపూర్ రిజర్వాయర్ నా ఆశయం,ఈ ప్రాంతంలోని 14,000 ఎకరాల మెట్ట భూములకు పుష్కలంగా సాగునీరు అందాలి,ఆర్థికంగా రైతులు స్థిరపడాలని నా కల...

# యాదగిరి గుట్టలో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు..

**-ఎడాది పాలనలోనే ఆరు గ్యారెంటీల అమలు**

**-రైతులకు 2 లక్షల రుణమాఫీ**

**-నిరుద్యోగ యువతకు 50 వేల ఉద్యోగాల కల్పన**

**-రిజర్వేషన్ లెక్కలు తేలేందుకు కులగణన సర్వే పూర్తి**

**-ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ పథకం ప్రారంభం**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక)**ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదవ్, ప్రజా పాలన పరిశీలకులు ఆలేరు నియోజకవర్గ సమన్వయకర్త తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారుఅనంతరం ఆలేరు నియోజకవర్గంలోని పలు డెవల ప్మెంట్ కార్యక్రమాలకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, అయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ గంగాధర్ ముఖ్య అతిధులుగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. అదే విధంగా తెలంగాణ తొలిఅమరుడుశ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.







# విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

**భీమారం డిసెంబర్ 03(తెలంగాణ పత్రిక ):**భీమారం మండల కేంద్రంలో ఐటీడీఏ కాలనీలో మంగళవారం విద్యుత్ ఘాతంతో ఒకరు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై కే. శ్వేత తెలిపిన వివరాల ప్రకారం. మండలానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు రాంటేనికి రంజిత్ మామ అయిన కరీంనగర్ నివాసి పప్పు చంద్రమౌళి(55) అనే వ్యక్తి బిల్డింగ్ వద్ద రాడ్లు కింద నుంచి పైకి తీసుకెళ్లే క్రమంలో ప్రమాదవశాత్తు బిల్డింగ్ పక్కన ఉన్న 11కేవి గల కరెంటు తీగలకు తగిలి విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు. మృతుడి అల్లుడు రంజిత్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 03తంగళ్ళపల్లి మండలం చిన్నలింగాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులైనచిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన వర్కల ముత్తవ్వ రూ. 60,000 ,వర్కల బాలయ్య 30,000 ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు ఒక వరమని,నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానోఅండగాఉంటుందనిపేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ %ఁ% జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోని), మాజీ ఎంపీటీసీ బైరినేని రాము లకు ఇట్టి చెక్కుల లబ్ధిదారులైన వర్కల బాలయ్య,వర్కల ముత్తవ్వ, కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్



మంద నారాయణ గౌడ్, మాసిని మదు,రెగుల ఎలయ్య, పిట్ల పర్శరములు, రేగుల కనుకరాజు , పండుగ నర్సయ్య ,శ్రీరాముల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 3.51 కోట్ల గంజాయి, అల్ఫోజోలం కాల్చివేత



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 :కామారెడ్డి జి ల్లాలో 36 కేసుల్లో పట్టుకున్న రూ. 3.51 కోట్ల విలువ చేసే గంజాయి, అల్ఫోజోలంను కాల్చివేశారు. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి, పెద్దాక్కల్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ అమోదం పొందిన శ్రీ మెడికెర్ సర్వీస్‌లో గంజాయిని దగ్ధం చేశారు.కామారెడ్డి జిల్లాలోని ఐదు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలోని 36 కేసుల్లో పట్టుబ డిన 783.36కిలోల గంజాయి, 16.625 కిలోల అల్ఫోజోలం, 2.15



కేజీలడ్రైజిఫామ్0.852గంజాయిమొక్కలనుకాల్చివేశారు.నిజామాబాద్ జిల్లా డిప్యూటి కమిషనర్ సోమిరెడ్డి డిస్పోజల్ అధికారిగా ఇచ్చిన అదేశాల మేరకు కామారెడ్డి ఎక్సైజ్ సూపరిండెంట్ హన్మంతరావు ఎక్సైజ్‌పోలీస్‌స్టేషన్లఎస్‌హెచ్‌ఓలుగంజాయినికాల్చివేశారు.గంజాయిని డిస్పోజల్‌చేసినఎక్సైజ్అధికారులనుఎక్సైజ్ఎన్‌ఫోర్స్‌మెంట్‌డైరెక్టర్‌వి. బి.కమలాసన్‌రెడ్డి అభినందించారు.

# చలో ఢిల్లీ..మహా ధర్నాను విజయవంతం చేయాలి

## -అధ్యక్షులు అన్న గౌడ్ నారా గౌడ్

నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 03(తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో చేపట్టిన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఈ యొక్క మహాధర్నాను విజయవంతం చేయాల్సిందిగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బగోని అశోక్ గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అన్నగౌడ్ నారా గౌడ్ కరపత్రాన్ని విడుదల చేయడం జరిగిందని తెలియజేశారు.బీసీల దేశవ్యాప్త కుల గణన సాధన కోసం డిసెంబర్ 2024 16 నుండి 18 వ తేదీ వరకు జరగబోయే కార్యక్రమానికి బీసీ నాయకులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందరూ కదిలి రావాలని ఈ యొక్క సభను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అన్న గౌడ్ నారా గౌడ్ నిజామాబాద్ జిల్లాలోని కేంద్రంలో గల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కరపత్రాన్ని విడుదల చేశారు.బీసీలకుజరుగుతున్నటువంటి అన్యాయం కోసం విద్యా వైద్య ఉద్యోగ రంగాలలో వారి వాటా కోసము జంతర్ మంతర్ వద్ద ధర్నా కోసం వెళ్తున్నట్లు అన్న గౌడ్ నారాగౌడ్‌తెలిపారు.చట్టసభలలో బీసీలకు తమ రావలసిన వాటా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని అన్నగౌడ్ నారా గౌడ్ తెలియజేశారు. ఈ యొక్క సభకు అన్ని బీసీ సంఘాల నాయకులు హాజరై యొక్క సభను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ



సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన యొక్క బీసీలకు సాధన కోసం అందరూ తరలి రావాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు అన్న గౌడ్ నారగౌడ్ తెలియపరిచారు.ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు కొయ్యడ నరసింహులు గౌడ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా యూత్ అధ్యక్షులు రాజు గౌడ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం యూత్ కార్యదర్శి కపిల్ పవర్ తదితర బీసీ నాయకులు యువ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మున్సిపల్ కార్యాలయంలోని ప్రజా పాలన విజయోత్సవాలు





## -మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3:కామారెడ్డి పురపాలక సంఘంలోని మంగళవారం ప్రజా పాలన ప్రజా విజేత్సవాల్లో భాగంగా జిల్లా పురపాలక సంఘం మరియు మెప్మా మహిళా సంఘాల ఆధ్వర్యంలో 2 కె రన్ నిర్వహించారు. పురపాలక సంఘం నుండి నిజాంసాగర్ చౌరస్తా వరకు నిర్వహించారు మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో,మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్, శ్రీహరి మెప్మా పిడి శ్రీధర్,టి.పి.ఓ గిరిధర్, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు,ఎస్సై పర్వేజ్, జవాన్లు,మున్సిపల్ సిబ్బంది. మెప్మ మహిళలు 300 మంది పైగా పాల్గొన్నారు.

# 2 వ రోజు జరిగిన డి ఎస్ పి రిలే నిరాహారదీక్షలు

హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 3(తెలంగాణ పత్రిధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంద రమేష్ ఆధ్వర్యం లో పేద, మధ్య, తరగతి వర్గాలైన బి సి, ఎస్సీ, ఎస్టీ, మరియు ఇ బి సి ప్రజలకు విద్య వైద్యము, ఇల్లు, భూమి, ఉపాధి సాధన కై 2వ రోజు రి లే నిరాహార దీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వి ఆర్ ఎ హక్కుల సాధన జిల్లా అధ్యక్షులు మధు మరియు ధర్మ సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు గాదే జితేందర్ పాల్గొని మద్దతుగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శిలు బరిగల బాబు, మైదం రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు చుక్క రత్నాకర్, కార్యదర్శి కోకిల రూప, చింత సుమలత, కోశాధికారి కొట్టే యేసేబు , జిల్లా సీనియర్ నాయకులు మాదాసి కుమారస్వామి, మండల అధ్యక్షులు: నాగరాజు, దళపతి ప్రసాద్, రజినీకాంత్, ఎల్లస్వామి, ప్రతాప్, వంశీ పాల్గొన్నారు



# కొనుగోలు కేంద్రాలలో 300నుండి 700గ్రాముల అదనపు తూకాలను వెంటనే ఆపాలి

## -అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గూడూరు మండల కేంద్రంతో పాటు బొద్దుగొండ, కొల్లాపురం, మచ్చర్ల లో ఐకెపి, పిఎసిఎస్, జి సి సి ఆధ్వర్యంలో నడుస్తున్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అఖిలభారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్, వారి పార్టీ నాయకులతో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి ధాన్యం కొనుగోలు చేస్తున్న కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం చెప్పిన లెక్కల కంటే అదనంగా, 300 గ్రాముల నుండి 700 గ్రాములు ఎక్కువ కాంట పెట్టడాన్ని వెంటనే ఆపాలి. కొనుగోలు కేంద్రాల వద్ద పెట్టిన బ్యానర్లపై ఎన్ని కేజీలు కాంట వెయ్యాలి. .అనేది నిర్దిష్టంగా రాయాలి. కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. తార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలి. ధాన్యం ఆరబెట్టడానికి, ధాన్యం ఆరపోసుకోవడానికి సరిపడ స్థలం లను ఎంచుకొని, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి. కాంటాలు అయిన వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలి. లారీలను అందుబాటులో ఉంచాలి. సన్నధాన్యానికే కాకుండా, దొడ్డు రకం ధాన్యాన్ని కూడా 500 రూపాయల బోనస్




ను ఇవ్వాలి. ఎలాంటి షరతులు లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి, బోనస్ డబ్బులు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడ, గూడూరు, గంగారం మండలాల సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ మండల ప్రధాన కార్యదర్శి గజ్జి లింగన్న, నాయకులు అడ్డూరి వెంకన్న, కోట్టెం వజ్జయ్య, కాడబోయిన నరసయ్య, రామనాథం, యాకయ్య, కాడబోయిన వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# న్యూమోనియా బాధితుడికి సకాలంలో ఓ నెగటివ్ రక్తం అందజేత..

## -58వ సారి సకాలంలో రక్తాన్ని అందజేసిన రక్తదాత కిరణ్..

## -ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు.

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3:కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మధుసూదన్ రెడ్డి (58) న్యూమోనియా వ్యాధితో నిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతుండడంతో వారికి అత్యవసరంగా ఓ నెగటివ్ రక్తం అవసరమని వైద్యులు సూచించడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా డాక్టర్ బాలు ను సంప్రదించడంతో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన రక్తదాత వెంటనే స్పందించి హైదరాబాద్ వెళ్లి 58 వ సారి ఓ నెగటివ్ రక్తాన్ని సకాలంలో అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదాత కిరణ్ గతంలో చాలా సందర్భాల్లో అనీమియా వ్యాధితో బాధపడుతున్న గర్భిణీ స్త్రీల కోసం,వివిధ ఆపరేషన్ల నిమిత్తమై, కరోనా సమయంలో కూడా రక్తాన్ని అందజేయడం జరిగిందని,ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడమే కాకుండా డెంగ్యూ



వ్యాధితో బాధపడే వారికి కావలసిన తెల్ల రక్త కణాలను సకాలంలో అందజేస్తూ మానవత్వాన్ని చాటడం జరుగుతుందని,యువత వీరిని స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి ముందుకు రావాలన్నారు. సకాలంలో స్పందించి రక్తదానం చేసిన రక్తదాత కిరణ్ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అభినందనలు తెలియజేశారు.

# అమరవీరుడు శ్రీకాంతచారి వర్ధంతి

## -విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన రాజ్ కుమార్..

చిగురుమామిడి,డిసెంబర్03 (తెలంగాణ పత్రిక):తెలంగాణ మలిదశ ఉద్యమ అమరవీరుడు కాసోజు శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద విశ్వ బ్రాహ్మణ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రీకాంత్ చారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు సంఘం మండల అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నీరుగారి పోతున్న సమయాన స్వరాష్ట్ర సాధన కొరకై మండే అగ్ని కనికై జై తెలంగాణ అంటూ నినాదిస్తూ యావత్ తెలంగాణను నిద్రలేపి అందరిలో పోరాట స్ఫూర్తిని నింపిన శ్రీకాంత్ చారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రచురించాలని,వర్ధంతి జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ప్రతి మండల కేంద్రంలో శ్రీకాంత్ చారి విగ్రహ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ తోపాటు ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సదాచారి, ఉపాధ్యక్షుడు అనువోజు బాలకృష్ణమాచారి,కార్యదర్శి



కందుకూరి శ్రీనివాసచారి, చిగురుమామిడి గ్రామ అధ్యక్షుడు పోలోజు సదాచారి, విశ్వబ్రాహ్మణ నాయకులు అనువోజు చిరంజీవి,వడ్లూరి నరేష్,చొప్పదండి అభిషేక్, పోలోజు కుమారస్వామి, చొప్పదండి శ్రీనివాస్ బహుజన నాయకులు కుతాడి కొమురయ్య,పెనుకుల తిరుపతి,నిలిగొండ కిషన్, గందె రాములు,కాశవేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విజయ రమణారావుకు పాలాభిషేకం.

## - ఎలిగేడు ప్రజల 23 సంవత్సరాల కలను నిజం చేసిన నాయకుడు.

ఎలిగేడు, డిసెంబర్-03 (తెలంగాణ పత్రిక): ఎలిగేడు మండల ప్రజల చిరకాల కోరిక అయిన పోలీస్ స్టేషన్ ఏర్పాటు, అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు కు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామరాజేశ్వర్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, జూలపల్లి మండలం నుండి ఎలిగేడు మండలం ఏర్పడి ఇన్ని సంవత్సరాలు కావస్తున్న, టిఆర్ఎస్ పది సంవత్సరాల కాలంలో కనీసం పోలీస్ స్టేషన్ కూడా ఏర్పాటు చేయలేదని, మండలాన్ని గాలికి వదిలేసారని, మండల ప్రజలు ఏవైనా సమస్యలు వస్తే పక్క మండలమైన జూలపల్లి పోలీస్ స్టేషన్ కి వెళ్లాల్సి వచ్చేదని తెలిపారు. విజయ రమణారావు ఎన్నికల సమయంలో ఎలిగేడు మండలానికి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి తీరుతానని చెప్పిన మాట నిలబెట్టుకున్న గొప్ప నాయకుడని కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రాష్ట్ర



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యేవిజయరమణారావుకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు, సుల్తాన్పూర్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు, నరహరి సుధాకర్ రెడ్డి, పరుశురాములు, బోర్ల సత్యనారాయణ, పుల్లారావు, దేవరాజు, రమేష్, మండిగ రేణుక రాజనర్సయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 03నిజామాబాద్ నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో .ఎస్ఐ మాట్లాడుతూ...ప్రతి ఆటో డ్రైవర్ లు ధృవీకరణ పత్రాలు వెంట వుంచుకోవాలి,రాంగ్ రూట్ లో నడపవద్దు,రోడ్డు మధ్యలో పార్కింగ్ చేయవద్దు,ఎక్కువ మందిని ఎక్కించుకోవద్దు,ప్రతి ఒక్కరూ ఆటో కు ఇన్సూరెన్స్ చేసుకోవాలి,మద్యం సేవించి ఆటో నడపావద్దు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుమన్, ఏఎస్ఐ రాజు,సిబ్బంది పాల్గొన్నారు.



# దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పనిచేస్తుంది





## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3:ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని దివ్యాంగులకోసం 48,446 ధ్రువీకరణ పత్రాలను అందజేశామని, వివిధ రుణాలు అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో సుమారు 18 వేల మందికి ప్రతీ నెల 7.26 కోట్ల రూపాయల ఫించన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సకలాంగులు వికలాంగులను పెళ్లి చేసుకుంటే ఒక లక్ష రూపాయలు ఇన్సెంటివ్ ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. 14 మందికి స్కూటర్లు, 8 మందికి వీల్ చైర్స్ అందించామని అన్నారు. ఎలిన్కో క్యాంపు లను నిర్వహించుటకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద పనులు కల్పించుటలో రాష్ట్రంలోనే నాలుగవ స్థానంలో నిలచామని తెలిపారు. 64 వేల లేబర్ ను జనరేట్ చేశామని, 2661 వేజ్ సీకర్స్ కు పనులు కల్పించామని తెలిపారు. సదరం క్యాంపు స్లాట్ లను 650 కి పెంచామని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి మాట్లాడుతూ, సంస్థ దివ్యాంగులకు అండగా నిలుస్తుందని, ప్రభుత్వం దివ్యాంగులకు కావలసిన అవసరాలను సమకూరుస్తున్నదని తెలిపారు. దివ్యాంగులు మరొకరికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్ణయం మేరకు పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద సులువు పనులు కల్పిస్తున్నామని తెలిపారు. దివ్యాంగులకు ఉపాధి హామీ పథకం కింద పనులు రిజిస్ట్రేషన్ కల్పించుటలో రాష్ట్రంలో నాలుగవ స్థానం, 64 వేల పనులు కల్పించి రాష్ట్రంలో ఐదవ స్థానంలో నిలిచామని తెలిపారు. దివ్యాంగుల సంఘం నాయకులు మాట్లాడుతూ, బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, అంత్యోదయ కార్డులు అందించాలని, రెండు పడక గదులు ఇళ్ళు మంజూరు చేయాలనీ కోరారు. అనంతరం దివ్యాంగులకు నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన వారికి కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఉపాధి హామీ పథకం కూలీలను, సిబ్బందిని శాలువా, బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా సంక్షేమ అధికారి చందర్ నాయక్, దివ్యాంగుల యూనియన్ నాయకులు, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల ను వర్షం భారినుంచి కాపాడాలి..

## -పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలి..
## -పాలనాధికారి అద్వైత్ కుమార్ సింగ్
## -కలెక్టర్ ధాన్యం కొనుగోలు-అంగన్వాడిల విజిట్..



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 3: ధాన్యం విక్రయానికి తీసుకువచ్చిన రైతుల వడ్లను వర్షం నుంచి కాపాడేలా తగిన వ్యూహాలతో చర్యలు ఉండాలని జిల్లా పాలనాధికారి అద్వైత్ కుమార్ సింగ్ కొనుగోలు కేంద్రాల బాధ్యులను ఆదేశించారు.

రానున్న రోజుల్లో వర్షాలు పడే సూచనలు కనిపిస్తున్నందున ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులు ఇబ్బంది పడకుండా టార్పాలిన్ షీట్లు తగిన మేరకు ఏర్పాట్లు చేయాలన్నారు.కాటా పెట్టిన ధాన్యాన్ని త్వర త్వరగా తరలించాలని చెప్పారు. కొనుగోలు చేసిన వడ్ల,రైతుల వివరాలుఒపిఎంఎస్ లో ఎంట్రీ చేయాలన్నారు. మండలంలోని ఎర్రబెల్లి గూడెం,మునిగలవీడు, నెల్లికుదురు పిఎసిఎస్,ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఎర్రబెల్లి గూడెం అంగన్వాడి సెంటర్ ను మంగళవారం కలెక్టర్ ఆకస్మిక విసిట్ చేశారు.ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలకు ఎంత ధాన్యం వచ్చింది, ఎంత తరలించడం జరిగింది,ఇంకా ఎంత హార్వెస్టింగ్ అయ్యిందనే వివరాల రిజిస్టర్లను కలెక్టర్ తనిఖీ చేశారు.ఎర్రబెల్లి గూడెం లోని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న డైట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.పౌష్టిక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారం అందించాలని, తమ పరిధిలో సామ్, మామ్ పిల్లల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అంగన్వాడి కేంద్రంలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నెల్లికుదురు తహసిల్దార్ కోనిచింతల రాజు, పిఎసిఎస్ చైర్మన్ కొనుగోటి దేవేందర్ రావు ఎంఎఒ షేక్ యాస్మిన్,ఎంపీవో బానోతు పద్మ, సిఇఒ పులి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకోవడం,ఇవ్వడం నేరం:కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు..



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 03 అవినీతి వ్యతిరేకవారోత్సవాల వాల్ పోస్టర్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం కలెక్టర్ చాంబర్ లో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.కలెక్టర్ మాట్లాడుతూ.. లంచం తీసుకోవడం, ఇవ్వడం నేరమని అన్నారు. ఎవరైనా లంచం కు డిమాండ్ చేస్తే ఈ టోల్ ఫ్రీ నంబర్ 1064కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్, ఇన్ స్పెక్టర్లు నగేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరాలు గడిచిన తీరని డ్రైనేజీ సమస్య

## -అస్వస్థకు గురి అవుతున్న 12 వ వార్డు ప్రజలు






బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 03)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లోని 12 వ వార్డు లో డ్రైనేజీ సమస్య వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలు గ్రామపంచాయతి అధికారి మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కూడా డ్రైనేజీ సమస్య గురించి పట్టించుకోవడం లేదు గ్రామంలోని కొన్ని ఏరియాలకు సంబంధించిన డ్రైనేజీ వాటర్ మొత్తం ఈ 12వ వార్డు డ్రైనేజీ గుండా బయటికి పోవాల్సిన పరిస్థితి నెలకొంది కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఈ డ్రైనేజీ సమస్యను పట్టించుకునే నాధుడే లేదు డ్రైనేజీ కూలిపోయి దాన్లో చెత్తాచెదారంతో రాళ్లతో నిండిపోయి మురికి నీటితో నిండిపోవడం జరిగింది ఈ డ్రైనేజీ లోని మురికి నీరు బయటకు పోకపోవడం వలన డ్రైనేజీలోని నీళ్లు ఇండ్ల లోకి చొరబడటం తో పాట డ్రైనేజీ చుట్టూ దోమలు కుప్పలు కుప్పలుగా చేరి ఇండలోకి వచ్చి కుట్టడం వల్ల అనారోగ్య సమస్యలు రావడం జరుగుతుంది కాబట్టి డ్రైనేజీ సమస్యను నిర్మూలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరడం జరుగుతుంది త్వరగా డ్రైనేజ్ సమస్య తీర్చకపోతే కలెక్టర్ వద్దకు తీసుకెళ్లే పరిస్థితి వస్తుందని చెప్పడం జరుగుతుంది

# సెపక్ తక్రా పోటీలలో సత్తా చాటిన ఐపీఎస్ విద్యార్థి..

-ఐపీఎస్ పాఠశాల చైర్మన్ - మాటేటి సంజీవ్ కుమార్.



సుల్తానాబాద్, డిసెంబర్-03 (తెలంగాణ పత్రిక) : రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలలో సత్తా చాటిన ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి కళ్యాణ్.డిసెంబర్1,2 తేదీలలో కామారెడ్డి జిల్లాలో ఎస్ జిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన 14 సంవత్సరాల బాలుర సెపక్ తక్రా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించిన స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఎం. కళ్యాణ్ గుణాకర్ ఆరవ తరగతి విద్యార్థి. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థికి పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు.ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ లు మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి పోటీలలో రెండో బహుమతి సాధించడం అభినందనీయమని, విద్యార్థులు మా పాఠశాలలో వ్యాణ తీసుకొని రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో పాల్గొనడం తీష్, పాల్గొన్నారు.

# గోపాలపూర్ లో ప్రజా పాలన విజయోత్సవాలు

## -విజయోత్సవాల కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే నాగరాజ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక) గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ గోపాలపూర్ కల్లు మండువా జంక్షన్ వద్ద డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మరియు వర్ధన్నపేట చరిత్ర ను తిరుగారస్తు సుమారు 20 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించి మంగళవారంతో వీ 8 సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు కేక్ కట్ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను చైతన్య పరిచే అనేక కార్యక్రమాలు చేపడతాం



## -ప్రతి ఊరు, ప్రతి తండా ప్రతి ఇంటికి తీసుకేళ్తం,
## -బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట డిసెంబర్ 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంఖానాపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేఖరుల సమావేశంలో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈసందర్భంగా మాట్లాడుతూ... కేసిఆర్ దశాబ్ది కాలం పాలించిన నాటికి ముందు రైతుల దుస్తితి ఎలా ఉందో ఇప్పుడు అలానే ఉన్నాది అప్పటి ఆందోళనలు, అప్పటి ఆత్మహత్య లు, మద్దతు ధర కోసం,ఎరువులు,విత్తనాల కోసం క్యూలో నిలబడడం చెప్పులు లైన్లో పెట్టడం కరెంట్ కొరత అర్ధరాత్రి కరెంట్ షాక్ లతో బావుల వద్ద చనిపోవడం , ఆనాటి స్థితిని, పరిస్థితూలను ఇవాళ కాంగ్రెస్ పార్టీ మళ్ళీ ప్రజల ముందు పెట్టింది దీనికి ప్రతి రైతు సాక్ష్యం కేసిఆర్ పథకాలు ఎలాగో వస్తున్నాయి కదా మార్పులో భాగంగా ఈ పథకాలు పోగా పెంచి చెప్పుతున్నటువంటి కొత్త పథకాలు వస్తాయి అని ఆశతో ఓట్లు వేసినారు ప్రజలుఇవాళ గ్రామీణ ప్రాంతంలోని పేదలు,రైతులు, కౌలురైతుల,రైతూకూలీలు,మహిళలు కాంగ్రెస్ పార్టీ మాటలకి మరొక సారి మోస పోయినారు.కెసిఆర్ ఇచ్చే సంక్షేమ పథకాలకు దిక్కు లేదు ఈ పాలనలో.ప్రతి దానికి 100 రోజుల సమయాన్ని పెట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలిచిన శాసన సభ్యులు, ఎక్కడ కూడ గ్రామీణ ప్రాంతంలో, పల్లెల్లో , తండాల్లో ముఖం చూపించడం లేదు సంవత్సరం పూర్తి దశకు వచ్చింది .ఏ గ్రామానికి, పల్లెకు, మండలానికి, ఏం వచ్చింది అనేది నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి అని విజ్ఞప్తి చేస్తున్నగతంలో ఉన్న నిధులని ఉన్న పథకాలు రద్దు చేసిన నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదిఇవాళ బ్రహ్మాండంగా కేసిఆర్ దయతో తెచ్చిన గోదావరి ప్రాజెక్టు కింద, పాఖాల కింద పంట దిగుబడి పడిపోయింది.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోకి వచ్చి సంవత్సరం అవుతుందిముఖ్యంగా రైతుల పరంగా రైతుల యొక్క ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నది , వ్యవసాయం పైన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్త శుద్ధి లేదు, రైతులతో ఒక రకమైనటువంటి రాజకీయ క్రీడను ప్రారంభించాడు రేవంత్ రెడ్డి.గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు వచ్చారు, ఎన్నో పార్టీలు వచ్చాయి, పోయినాయి కానీ ఇంత దిగజారినటువంటి అబద్ధపు, నిలకడ లేని మాటలు మాట్లాడి,వ్యవసాయాన్ని అదోగతి పాలు చేసినటువ%శీ%టి మొట్ట మొదటి చరిత్ర రేవంత్ రెడ్డి కి దక్కిందిపాడీ అయితే పూర్తిగా 40 శాతం దిగుబడిపడిపోయిందిపత్తి రైతు బ్రతుకు అయితే పరాయి బ్రతుకు అయింది 2 లేదా 3 క్వింటాలు దాటి పత్తి దిగుబడి వచ్చినా రైతులు ఒక్కరు కూడా లేరు ఊర్లలో,దీనికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వనికి బాధ్యత లేదా అదే కేసిఆర్ మళ్ళీ ప్రభుత్వంలో ఉండి ఉంటే కేసిఆర్ ప్రభుత్వం అయి ఉంటే ఇవాళ ఈ రైతులను ఆదుకునే అవకాశం ఉండేదా లేదా అనేది రైతాంగం ఆలోచించాలని కోరుతున్నాను.కేసిఆర్ పాలన అంటే రాజకీయాలకు తావులేదు పథకం ఏది అయిన జెండా మోసిన కార్యకర్తలకు పరిమితం కాకుండా ప్రజలందిరికి పథకాలను తీసుకువచ్చారు.ఈ దేశానికీ స్వాతంత్రం వచ్చినా తరువాత కేంద్రప్రభుత్వాలు కానీ అనేక రాష్ట్ర ప్రభుత్వాలు కానీ ఏ ప్రభుత్వం ఆలోచించని ఆలోచన నిష్పాక్ష పాలన కేసిఆర్ కొనసాగించారు.ఇవాళ విద్య, వైద్యం, రైతంగా పరిస్థితులు, నిరుద్యోగ సమస్య, గ్రామీణ ప్రాంత రవాణా రంగానికి సంబంధించిన రోడ్ల నిర్మాణం ఇతర అభివద్ధి పథకాలు అన్ని కూడా ఆగిపోయినాయి,మేం తెచ్చిన పథకాలు కొనసాగిస్తే చాలు,ఇవాళ పేరు ఖ్యాతి మాకు ఎక్కడ ఉంటదో అనే దురుబుద్ధితో చిల్లర బుద్ధితో, గెలిచిన ప్రజా ప్రతినిధులు చిల్లరగా ఆలోచించి నర్సంపేట నియోజక వర్గంలో గతంలో అమలు అవుతున్న పథకాలు అన్ని కూడా గొడ్డలి కాటు పెట్టినట్టు ఆపేశారు..ఈ అన్నిటి మీద వివరాలు నియోజక వర్గం లోని ఇంటింటి కి పంపిస్తాం త్వరలో,నియోజక వర్గంలో గతంలో అభివృద్ధి పండగ ఎలా ఉండేది.ఇవాళ సంవత్సర కాలంలో ఏం జరిగింది, ఏ రంగంలో ఏం జరిగింది , ప్రజలకు అర్ధమయ్యే విధంగా కరపత్రం ఇంటింటికీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంవత్సర కాలంలో వచ్చిన , ఎగవేతలు ఎన్నీ రకాలుగా వచ్చిన పథకాలు వెనక్కి పంపడం కొత్త రకమైన అభివృద్ధి ఆ వివరాలు , అది ఎవరికోసం జరిగింది అనేది ఆ వివరాలు అన్ని కూడా మా గ్రామ పార్టీ శాఖల ద్వారా ఇంటింటికీ తీసుకెళ్తా%శీ%.కొత్త ప్రభుత్వం సంవత్సర కాలం సమయం ఇవ్వాలని కేసిఆర్ యొక్క ఆదేశాలతో ఇన్ని రోజులు ఆగడం జరిగింది. డిసెంబర్ 7 వ తేది అనంతరం ప్రజలను చైతన్య పరిచే అటువంటి అనేక కార్యక్రమాలు బిఆర్ఎస్ మండల, గ్రామ కమిటీ ల అధ్వర్యంలో ప్రతి ఊరు, ప్రతి తండా ప్రతి ఇంటికి తీసుకేళ్తం,ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ ,మాజీ జెడ్పిటిసి ,మాజీ వైస్ ఎంపీపీ, మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, మండల పార్టీ నాయకులు క్లస్టర్ బాధ్యులు పాల్గొన్నారు.

# రామగిరిఖిల్లా అభివృద్ధికి సీఎం చొరవచూపాలి

## -చారిత్రాత్మక ఘట్టాలకు నెలవు ఈకోట..
## - పర్యాటకానికి రూ.2వందల కోట్లు కేటాయించిన కేంద్రం..
## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ రెడ్డి.



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-03 (తెలంగాణ పత్రిక): రామగిరిఖిల్లా అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ చూపాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టెముక్కుల సురేష్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అదే సభలో రామగిరిఖిల్లా అభివృద్ధి కొరకు ప్రకటన చేయాలని కోరుతూ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ, స్వయాన శ్రీరామచంద్రుడు సీతాసమేతంగా ఇక్కడ నడయాడిన ఆనవాళ్ళు ఉన్నాయని, రాములవారు స్వయంభుగా ఇక్కడ వెలిశారనడానికి చారిత్రక ఆధారాలు ఉన్నాయన్నారు. ప్రపంచ శాస్త్రవేత్తలను సైతం ఆశ్చర్యచకితులను చేసే వనమూలికలు ఈఖిల్లా సొంతమన్న ఆయన, పేరొందిన సైంటిస్టులు ఇక్కడికి వచ్చి వనమూలిక సేకరణ జరుపుతున్నారని అన్నారు. పర్యాటకానికి కేంద్రం రూ. 2వందలకోట్లు :రామగిరిఖిల్లా అనగానే శ్రావణమాసం గుర్తుకువస్తుందన్న సురేష్ రెడ్డి, ఆ కాలంలో పర్యాటకులతో ఖిల్లా సందడిగా ఉంటుందన్నారు. ప్రస్తుతం రామగిరిఖిల్లా రాష్ట్రపరిధిలోని అంశమని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించి పర్యాటక శోభను పెంచాలన్నారు. లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వానికి అప్పగించేలా లేఖ ఇస్తే, అక్కడి నుండే నిధులుతెప్పించి రామగిరికి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చేలా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఆలయాలు, పర్యాటక అభివృద్ధి కొరకు రూ. 2వందల కోట్లను రాష్ట్రానికి కేంద్రంలోని బిజెపి సర్కారు కేటాయించిందని తెలిపారు. రామగిరిఖిల్లా అభివృద్ధి చెందితే జిల్లాకు అంతర్జాతీయంగా మంచి పేరు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# గూడూరు మండలంలో రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుని పర్యటన

## -రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబరు 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యావ్యవస్థలో సంస్కరణలను తీసుకురావడానికి, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి ఆధ్వర్యంలో, ఏర్పాటు చేసిన రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు, మంగళవారం గూడూరు మండలంలో జ్యోతిబాపూలే బాలికల గురుకులం, కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం, ఎస్సీ బాలికల హాస్టల్ లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు పాఠశాలల్లోని ప్రతి అంశాన్ని పరిశీలించారు. పాఠశాలకు సంబంధించిన రిజిస్టర్ లు, రికార్డులు, వంటగది, డైనింగ్ హాల్. బాత్రూమ్స్, డార్మిటరీ రూమ్స్, అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. పిల్లల ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నాణ్యమైన భోజనాన్ని అందించాలని, అన్ని రకాల ప్రమాణాలను పాటించాలని ఎక్స్పైరీ డేట్ ను పరిశీలించి మాత్రమే వంట సామానులను స్వీకరించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశం అయి వారి అభ్యసనా, సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని నాణ్యమైన విద్యను అందించడంలో, అధికారులు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. వీరి వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్ రెడ్డి పరిశీలనలో పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో అధికారులు స్థానిక



తహసీల్దార్ సంగు శ్వేతా, ఎంపీడీవో ఎర్ర వీరస్వామి, బీసీ ఎస్సీ సంక్షేమ అధికారి నరసింహ స్వామి, ఎస్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సైదానాయక్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస రావు, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రజనీ దేవి, కేజీబీవీ ప్రత్యేక అధికారి సునీత, జ్యోతిబా పూలే గురుకులం ప్రిన్సిపల్ రాధిక, ఏ ఎం ఓ. చంద్రశేఖర్ అజాద్, మండల విద్యాశాఖ అధికారి జంజిరాల రవికుమార్, జి సి డి ఓ. విజయ కుమారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుండెబోయిన మల్లయ్య, సీఆర్పీలు రవికుమార్, శోభన్ రెడ్డి, బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి రమేష్ నాయక్ లు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి తడిసి ముద్దయిన వరి ధాన్యం

## -తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 03)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లోని కొనుగోలు కేంద్రాలలో రైతులు ఆరబోసిన వారి ధాన్యం రాత్రి కురిసిన వర్షానికి తడిసి ముద్ద కావడం జరిగింది తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేయడం జరిగింది సోమవారం రాత్రి కురిసిన వర్షానికి బోయినపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులు ఆరబోసిన వరి ధాన్యం తడవడంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారు రైతులు నీళ్లలో నుంచి ధాన్యాన్ని చేతలతో తీసి ఆరబోస్తూ ఆరు కాలం కష్టపడి పండించిన పంట నీలపాలు అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు తడిసిన ప్రతి దాని యొక్క గింజను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు

# సిసి రోడ్డు, డ్రైనేజీ కి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక)వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం రోజున 56వ డివిజన్ గోపాలపూర్ లో రూ. 1కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులకు నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే దశల వారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి కానీ నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య మా దృష్టి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు



కొంక హరిబాబు, సీనియర్ నాయకులు కందుకూరు పూర్ణచందర్, నాయకులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ నిర్వహించిన దాడులలో పలు కేసులు నమోదు

సూర్యాపేట జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 3ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జిన్నా నాగార్జున రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎక్సైజ్ సిబ్బంది డిసెంబర్ 1 మరియు 2 వ తేదీలలో నిర్వహించిన దాడులలో 450 కిలోల బెల్లం 350 కిలోల పటిక మరియు 36 లీటర్ల నాటు సారా స్వాధీనంహుజుర్ నగర్ చింతలపాలెం మండలం ఎల్లకుంట తండా కి చెందిన పద్య నర్సింహ అను వ్యక్తి నందిగామ నుండి నాగరాజు అతని భార్య అయిన సుజాత సాయం తో వారి ఆటో లో 450 కిలో ల బెల్లం ను తరలిస్తుండగా దొండపాడు వద్ద వారి ఆటో ను సీజ్ చేయడమైనది. బెల్లం అమ్మిన నందిగామ వ్యాపారి రామకృష్ణ పై కూడా కేస్ నమోదు చేయడమైనది. కొత్త తండా కు చెందిన ఐదుగురు వ్యక్తులు, భూక్యా పీకా, భూక్యా చంటి భూక్యా తేజ,భూక్యా వినోద్, బానోతు లచిరామ్,వ్యక్తులు ను 3 ద్విచక్ర వాహనాల పై 350 కిలోల పటిక మరియు 15 లీటర్ల సారా తరలిస్తుండగా వారి 3 వాహనాలు ను స్వాధీనం చేసుకొని వారి ని అరెస్ట్ చేయడమైనది. మఠం పల్లి మండల కొత్త తండా కు చెందిన బానోతు రవీందర్ అను వ్యక్తి తన వాహనం పై 8 లీటర్ల సారా తరలిస్తుండగా వాహనం ను సీజ్ చేసి ఆ వ్యక్తి పై కేసు నమోదు చెయడమైనది. చింతలపాలెం మండలం కీ చెందిన గుర్తు తెలియని వ్యక్తి 6 లీటర్ల సారా తరలిస్తుండగా అతని వాహనం ను సీజ్ చేయడమైనది. ఆ వ్యక్తి పరారీలో ఉన్నాడు.కొత్త తండా కె చెందిన మాలోతు శ్రీను తండ్రి పాచ్యా 7 లీటర్ల సారా తరలిస్తుండగా అడ్డుకోగా ఆ వ్యక్తి పారిపోగా అతని వాహనాన్ని సీజ్ చేయడమైనది.ఈ దాడుల్లో 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనపరచున్నట్లు తెలిపారు. ఈ దాడులలో సిబ్బంది ఎస్సై జగన్మోహన్ రెడ్డి ,దివ్య వెన్నెల సిబ్బంది రుక్మ రెడ్డి నాగయ్య , జయరాజు,నాగమణి, నాగరాజు, రవికుమార్,బాలు, నవీన్,మెయిన్, సంజయ్ పాల్గొన్నారు.

# ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం...





పోతంగల్ ( తెలంగాణ పత్రిక) డిసెంబర్3.పోతంగల్ మండలంలో కోడిచర్ల గ్రామంలోఉచిత గర్భకోశ చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి పశుఘన అభివృద్ధి సంస్థ వారు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో పశు ఘన వృద్ధి సంస్థ కార్యనిర్వహణాధికారి డాక్టర్ మజీద్ హైమద్ పాల్గొన్నారు. రైతులకు ఇటువంటి ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చలికాలంలో పశువులు ఎదకు వస్తాయి సకాలంలో వాటిని గుర్తించి అందుబాటులో ఉన్న గోపాల మిత్రుని ద్వారా కృత్రిమ గర్భాధారణ చేయించినట్లయితే మంచి మేలు జాతి దూడలు పుడతాయన్నారు. రైతులకు సలహా సూచనలు చేశారు. పొతంగల్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ సి. హెచ్ సురేష్ గర్భకోశ వ్యాధుల పశువులకు 24, కృత్రిమ గర్భధారణ 2 సాధారణ చికిత్స ఐదు నట్టల నివారిణి 23 మొత్తం 54 పశువులకు ఉచితంగా మందులు ఇచ్చినట్లు పశువైద్యాధికారి డాక్టర్ సి. హెచ్. సురేష్ తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొన్నావారు పశు సహాయకులు. సుధీర్ గోపాలమిత్ర సూపర్వైజర్ తిరుపతి గోపాల మిత్రులు నాగేష్ రియాజ్ రాము మైత్రి రాజేష్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి కి ఘన నివాళి





## -ప్రభుత్వ హాస్పటల్లో పండ్లు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం

సూర్యాపేట జిల్లా (తెలంగాణ పత్రిక) డిసెంబర్03
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని అడ్డరోడ్ సెంటర్లో మంగళవారం తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత్ ఆచారి 15వ వర్ధంతిని హుజూర్ నగర్ విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది అనంతరం హుజూర్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు సూపర్డెంట్ సమక్షంలో పంపిణీ కార్యక్రమం జరిగినది అనంతరం జరిగినకార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పెంటర్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణాల అర్పించడం గొప్ప విషయమని తెలంగాణ సాధనకు ప్రాణత్యాగం మలుపు తిప్పిందని సరిగ్గా 15 సంవత్సరాల క్రితం తెలంగాణ మలిదశ ఉద్యమం ఒక్కసారిగా ఉవ్వెత్తునా ఎగిసింది అదే మన శ్రీకాంత్ చారి వీరమరణ 03-12-2009.ప్రత్యేక రాష్ట్రం కోసం ఎంత ఉద్యమించినా. ఎన్ని పోరాటాలు చేసినా. ప్రభుత్వాల నుంచి ఎలాంటి స్పందన రావట్లేదని తలచి..తెలంగాణ తల్లికి తన అత్మార్పణంతోనైనా పాలకుల మనసుల్లో చలనం వస్తుందని భావించాడు. తన ఆత్మాహుతితోనైనా తెలంగాణ ఉద్యమ జ్వాలలు హస్తినకు తగులుతాయని ఆకాంక్షించాడు. 2009 నవంబరు 29న హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ చౌరస్తాలో జరిగిన ధర్నాలో నడి రోడ్డు మీద.. అందరూ చూస్తుండగానే ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. ఐదు రోజుల పాటు మృత్యువుతో పోరాడి.. 2009 డిసెంబర్ 3 న శ్రీకాంతా చారి హైదరాబాద్‌లోని యశోదా ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చేపూరి నరసింహ చారి రాగి శ్రీనివాసచారి వీరబ్రహ్మేంద్రస్వామిదేవాలయ అధ్యక్షులు తాళ్లూరు హను మాచారి కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షులు గోదూరి బ్రహ్మచారి ప్రధాన కార్యదర్శి దేశోజు ఉపేంద్ర చారి పాలోజు వీరాచారి చికాకుల శ్రీనివాసచారి నెమోజు నవీన్ లింగగిరి దుర్గా నవీన్ చారి చింతూజు శివాచారి శ్రావణ్ విక్రమ్ చల్లాల శ్రీనివాసచారి శంకరాచారి బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనముగా “ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



సూర్యాపేట జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక) డిసెంబర్03
సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ ఎన్ఎస్పి క్యాంపు, నందలి భవిత కేంద్రం నందు సమగ్ర శిక్షా అభియాన్ - విద్యాశాఖ ,సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో “ ప్రపంచ దివ్యాన్గుల దినోత్సవము” ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్ర్యక్రమంకు మండల విద్యాధికారి సైదా అధ్యక్షత నిర్వహించడం జరిగింది వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాన్గుల చిన్నారులలో వైకల్యం అనేది వారి శరీరానికే గాని వారి మనసుకు కాదని వారి నైపుణ్యానికి అనుగుణంగా తర్ఫీదు నివ్వడానికే భవిత కేంద్రాలు ఉన్నవని వీటిని తల్లిదండ్రులు సక్రమంగా ఉపయోగించుకోవాలని కోరణైనది..అటు పిమ్మట మండల నోడల్ అధికారి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్షా వారు ఉచిత ఉపకరణాలు,ఉచిత ఆపరేషన్స్ మరియు అలోవెన్సెస్తదితరములుఅన్నిఇవ్వడంజరుగుతుందని,ఫీజియోథెరపి సేవలు గూడా ఇవ్వడం జరుగునని కాబట్టి భవిత కేంద్రం నందలి ఐ ఈ ఆర్ పి సేవలను వినియోగించుకోవాలని కోరనైనది. తదనంతరం పిఎస్ హెచ్ఎం సుహాసిని మాట్లాడుతూ ఈ చిన్నారులకు భవిత కేంద్రాలు ఎంతగానో ఉపయుక్తమగును కాబట్టి ఈ కేంద్రాలను ఈ చిన్నారుల తల్లిదండ్రులు తప్పక ఉపయోగించుకొని చిన్నారుల అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరనైనది..ఫిజియోథెరపీ మీరా ఈ చిన్నారుల కోసమని కేక్ తేవడం దానిని ఈ చిన్నారులతో కట్ చేయించనైనది..తదనంతరం ఆటలలో పాల్గొన్న ప్రతి ఒక్క చిన్నారికి బహుమతిని అందిచడం,ర్యాలీ నిర్వహించడం మైనది.అటుపిమ్మట మఠంపల్లి మండలం లోని ఉపాధ్యాయులు నందిపాటి సైదులు (స్కూల్ అసిస్టెంట్) వారి బాబు తేజా ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిన్నారులకు పండ్లు,స్వీట్స్ అందించడం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమంలో ఫీజియోథెరపిస్ట్ డాక్టర్ మీరా, ఐ ఈ ఆర్ పి లు పెండెం శ్రీనివాస్,గోవింద్, సి ఆర్ పి లు సైదులు, ఎల్ డి ఏ అబ్దుల్ అలీం,మెసెంజర్ జయరాజు ,కేర్ గివ్ వాలంటీర్ నాగమణి మరియు హుజుర్ నగర్ మండలం నందలి దివ్యాంగ చిన్నారులు వారి వారి తల్లిదండ్రులు పాల్గొనైనది.

# మహిళా మెడలో నుండి రెండు తులాల చైన్ ను ఎత్తుకెళ్లిన దుండగుడు





నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 03
నిజామాబాద్ జిల్లా కేంద్రంలో చైన్ స్నాచర్లు రెచ్చిపోతున్నారు. మంగళవారం ఉదయం నగరంలోని మూడో ఠాణా పరిధిలో మరో ఘటన చోటు చేసుకుంది.సుభాష్ నగర్ రాధా కిషన్ టాకీస్ సమీపంలోని కిరాణా దుకాణానికి ఓ దుండగుడు ద్విచక్ర వాహనంపై వచ్చాడు. షాప్ లోకి వెళ్లి రజిని అనే మహిళ మెడలో నుంచి 2 తులాల బంగారు గొలుసును బలవంతంగా తెంపుకొని పారిపోయాడు. ఆమె వెంటనే మూడో టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ హెచ్ వో మహేష్ ఘటనా స్థలికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్గాను రాగి నాగరాజు సన్మానించిన రూలర్ అర్బన్ నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు



వేములవాడ, డిసెంబర్ 03.(తెలంగాణ పత్రిక):
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని నూతనంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాగి నాగరాజు ను వేములవాడ రూలర్ అర్బన్ నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు మంగళవారం రోజున సన్మానించారు. కావున మా నాయి బ్రాహ్మణ సోదరునికి డైరెక్టర్గా ఆకాశం ఇచ్చిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్దపెల్లి నరసయ్య, ప్రధాన కార్యదర్శి కళ్యాణం లక్ష్మణ్, ఉపాధ్యక్షులు కోత్వాల్ నరసింహులు, గడ్డం తిరుపతి, గడ్డం నరేష్, కోశాధికారి వెలిశాల తిరుపతి, సూత్రం శ్రీనివాస్, ఓరుగంటి శ్రీశైలం, వడ్నాల తిరుపతి, గంగిపల్లి రవి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నాగారం లో యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 03 నిజామాబాద్ నగరంలోని ఐదవ టౌన్ పోలిస్ స్టేషన్ లిమిట్స్ లోని నాగారంలో ఒక యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటన మంగళవారం ఉదయం వెలుగు చూసింది. నాగారం కు చెందిన ఆటో డ్రైవర్ సలీం (28) స్థానికంగా నిజాం సాగర్ కాలువ వద్ద ఉన్న పట్టణ ప్రగతి పార్కులో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. 18 నెలల క్రితం భీంగల్ కు చెందిన యువతితో సలీంకు వివాహం జరిగిందని తరువాత కాలంలో కుటుంబ కలహాలు, గోడవలు జరుగుతున్నట్టు తెలిసింది. సోమవారం వరకు భీంగల్ లో ఉన్న సలీం ఎప్పుడు వచ్చి ఉరివేసుకున్నాడో తెలియదని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు ఐదవ టౌన్ పోలిసులు కేసు నమోదు చేసి డేడ్ బాడిని పోస్టు మార్టం కోసం ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు.

# ఫోన్ పోతే..సి.ఇ. ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండి

## -పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక)సెల్ ఫోన్ యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే చింతించవద్దని... తక్షణమే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు ఇవ్వాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల స్వాధీనంకు సంబందించి హనుమకొండ పోలీసుల ఆధ్వర్యంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ల ను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతులమీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. దొంగతనం కాని పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ సిసిఎస్ తో పాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని. వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సి.ఇ.ఈ.ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్



పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి.ఇ.ఐ. ఆర్ పోర్టల్ (%ష్ట్రజూం://షషష.ఎవఱతీ.స్త్రశీఙ.ఱఅ%) నందు బ్లాక్ చేసి, సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా హనుమకొండ ఏసీపీ, ఇన్స్ స్పెక్టర్ సతీష్, హోమ్ గార్డ్ అశోక్ లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# ప్రజాపాలనలో అధికారులకు రక్షణ లేదు.

## -తహసీల్దార్ పై దాడి చేసిన నిందితులను రిమాండ్ చేయాలి.
## -ఎస్సీ, ఎస్సీ చట్టను నీరుగారుస్తున్న అధికారులు.
## -లగచర్ల ఘటనలో ఒక న్యాయం.. ఇక్కడొక న్యాయమా.?



డిసెంబర్, 03రాజోలి తెలంగాణ పత్రికజోగులాంబ గద్వాల్ జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం లోని రాజోలి తహసీల్దార్ కు వినతిపత్రం అందజేసిన బీఎస్పీ అలంపూర్ అసెంబ్లీ కార్యదర్శి రాజారావు.రాజోలి తహసీల్దార్ పై దాడికి పాల్పడి కులం పేరుతో దూషించిన దుండగులను రిమాండ్ చేయాలనీ బహుజన్ సమాజ్ పార్టీ అలంపూర్ అసెంబ్లీ కార్యదర్శి రాజారావు డిమాండ్ చేశారు. నిందుతులు సమాజంలో ఉంటే దళిత ప్రభుత్వ అధికారులు, దళిత ప్రజాప్రతినిధులపై కూడా దాడులు జరిగే అవకాశం ఉందన్నారు.ఈ మేరకు నిందితులను తక్షణమే రిమాండ్ చేయాలని మంగళవారం రాజోలి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామ్మోహన్ కు వినతిపత్రంను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటిక్యాల తహసీల్దార్ పై గత ఒకటవ తేదీన మునుగాల గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి మరియు ఆయన అనుచరులు తహసీల్దార్ కార్యాలయంలోనే తహసీల్దార్ ను కులం పేరుతో దుశిస్తూ దాడికి పాల్పడ్డారని అన్నారు.దాడికి చేసిన వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసినప్పటికీ రిమాండ్ చేయలేదని అన్నారు. వారం రోజుల క్రితం గద్వాల డిఎస్పీ సైతం విచారణ కూడా చేపట్టారని అన్నారు.దాడి చేసిన వ్యక్తులు సమాజంలో ఉంటే ఇతర ప్రభుత్వ అధికారులపై మరియు దళిత ప్రజాప్రతినిధులపై కూడా దాడులు చేసే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ప్రభుత్వం అంటున్న ప్రజాపాలనలో దళితులకు రక్షణ కరువైందని అన్నారు. ఒక వైపు దళితులకు అండగా ఉంటామని చెబుతూనే మరో వైపు దాడులు చేయిస్తుందని అన్నారు. రెండున్నర సంవత్సరాల క్రితం ప్రజలకు సర్వీస్ చేయాలనీ గద్వాల మండల ఆర్ఐ ను ప్రశ్నించినందుకు. ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్ చేసిన పోలీసు అధికారులు తహసీల్దార్ పై దాడి కేసులో చర్యలు తీసుకోక పోవడం విడ్డురం గా ఉందని అన్నారు. అదేవిధంగా లగచర్ల ఘటనలో కలెక్టర్ పై దాడి చేశారని ఒక మాజీ ఎమ్మెల్యేతో ఇతరులను అరెస్ట్ చేసి రిమాండ్ చేసిన ప్రభుత్వం తహసీల్దార్ పై దాడి కేసులోఎందుకు నిందితులను రిమాండ్ చేయలేదని ప్రశ్నించారు. లాగచర్ల ఘటన లాగే తహసీల్దార్ పై దాడి కేసులో నిందితులను రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు.కలెక్టర్ ఒక జిల్లాకు మేజిస్ట్రేట్ అయితే తహసీల్దార్ ఒక మండలంకు మేజిస్ట్రేట్ అని అన్నారు. కలెక్టర్, తహసీల్దార్ లలో స్థాయి మాత్రమే తేడ ఉందని.. ఇద్దరు కూడా మేజిస్ట్రేట్ లేనని అన్నారు.మాది ప్రజాపాలన అని మాటిమాటికీ చెబుతున్న ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కేసు నీరుగార్చకుండా తక్షణమే తహసీల్దార్ పై దాడి చేసిన నిందితులను రిమాండ్ చేయాలనీ అన్నారు. భాధితులను నిందితులుగా.. నిందితులను భాధితులుగా చేయరాదనీ అన్నారు. నిందితులను రిమాండ్ చేయలేని పక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని అన్నారు.వినతిపత్రం ఇచ్చిన వారిలో బోయజు, చరణ్ మరియు రవీందర్ లు ఉన్నారు.

# సీఎం కప్ పోటీల్లో జిల్లాను అగ్రగామిగా నిలపాలి. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్





## -రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత.

మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 03: తెలంగాణ పత్రిక మెదక్ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం నుండి రాందాస్ చౌరస్తా వరకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు లో భాగంగా 02 కే రన్ నిర్వహణ, క్రీడాకారులు, వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల, విద్యార్థిని విద్యార్థులు, క్రీడాభిమానులతో ఉత్సాహవంతంగా కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తికానున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సంబరాలలో భాగంగా మంగళవారం డిసెంబరు మూడవరోజు మెదక్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం నుండి రాందాస్ చౌరస్తా వరకు జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ ను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన 2కె రన్ ను జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ తో కలిసి జెండా ఊపి 2కే రను ప్రారంభించారు.ఉపాధ్యాయులు జిల్లా అధికారులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, క్రీడాకారులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఈ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ఈనెల 7, 8 తేదీల్లో గ్రామస్థాయిలో,10 నుండి 12వ తేదీ వరకు మండల స్థాయిలో, 16 నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో ఆయా కమిటీల ఆధ్వర్యంలో వివిధ క్రీడా అంశాల్లో సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు, తెలిపారు. మెదక్ జిల్లా నుండి ఈ పోటీల్లో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. మెదక్ జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయితోపాటు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికి ప్రాధాన్యత కల్పిస్తుందని. మహిళలకు ఉచిత బస్సు అతిపెద్ద విజయం అని, ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ ,రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇవన్నీ ప్రజలకు అందిస్తూ రైతాంగానికి పెద్ద పీట వేస్తుందని చెప్పారు. ఈ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు మెదక్ జిల్లాలో ఇంత ఘనంగా నిర్వహించడానికి జిల్లా పాలనాధికారులు తీసుకుంటున్న చొరవ అభినందనీయమని అన్నారు.2కె రన్ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసే విధంగా ప్రచార నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి దామోదర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్, ఎస్సీ సంక్షేమ అధికారి శశికళ, మెదక్ పట్టణ క్రీడాకారులు,క్రీడాభిమానులు ,వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ విజయోత్సవాలను ఘనంగా జరపండి, మందముల పరమేశ్వర్ రెడ్డి,





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 3 ( తెలంగాణ పత్రిక)తెలంగాణలో అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలన అంటేనే ప్రజా పాలన అని, అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలుపెట్టారన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఏకకాలంలో 21వేల కోట్లతో రైతు రుణమాఫీ చేసిన సర్కార్ రేవంత్ సర్కార్ అని పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలున్న చోట ఒక్క రూపాయి నిధులు కూడా వచ్చేవి కావని... కానీ ఉప్పల్ నియోజకవర్గ ప్రజల మీద ఉన్న ప్రేమతో సీఎం రేవంత్ ఈ ఏడాదిలోనే ఏకంగా 200కోట్ల నిధులు ఇచ్చారని పరమేశ్వర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ లో ప్రజా పాలన ఉత్సవాలు చేయాలని... ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పథకాలను వివరిస్తూ, రాబోయే రోజుల్లో చేసే పనులను వివరించాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ చర్లపల్లి కాప్రా డివిజన్ కార్పొరేటర్లు రజిత పరమేశ్వర్ రెడ్డి,బొంతు శ్రీదేవి స్వర్ణరాజ్ శివమణి,ధనపాల్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు తౌఫిక్ కంది ఆగిరెడ్డి,కృష్ణ రెడ్డి,సుధాకర్ రెడ్డి చెన్ రెడ్డి రఘు పతి రెడ్డి తావీడబోయిన గిరిబాబు,సీత రామ్ రెడ్డి మాజీ కౌన్సిలర్ రాజేందర్,బజారు జగన్నాథ్ గౌడ్ ,రాఘవ రెడ్డి లింగంపల్లి రామకృష్ణ ,గడ్డం యాదగిరి ఉప్పల్ నియోజకవర్గం అన్ని డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ నాగ శేషు ,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,అంజయ్య కాప్రా సాయి ,శ్రీకాంత్ గౌడ్ ,విజయ్ కుమార్ ,రఫీక్ ,రాజేష్ ముదిరాజ్ , నెమలి అనీల్,వసునూరి ప్రకాష్ రెడ్డి, వర్కల మహేష్ యాదవ్,కొంపల్లి బాలరాజు,గణేష్ నాయక్, కిషన్ నాయక్,గరిక సుధాకర్,ఎహె ఆర్ మెహన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్,మార్తా ఉపేందర్ రెడ్డి, పవన్, మళ్ళారెడ్డి, కొబ్బరి నాగరాజు, శ్రీహరి,అలుగుల అనీల్ కుమార్, ఆల్వాల్ భాస్కర్, సత్యనారాయణ, సతీష్ యాదవ్, లూకాస్,సుంకు శేఖర్ రెడ్డి, మంద మురళి కృష్ణ రెడ్డి,సాబుదిన్ , పాశికంటి నాగరాజు,సంతోష్ చారీ,జోష్ మల్లికార్జున,బెల్లం శ్రీనివాస్,దంతురు రాజు, సద్గుణ, మహేష్ నాయక్,కిట్టు,విట్టల్ నాయక్,రాజన్న బాల్ రెడ్డి ,పూర్ణ యాదవ్ తెల్కల మోహన్ రెడ్డి ,ఈగ అంజన్అమరేశ్వరి,మాధవి,బాలమణి,విజయ,రేణుక,మాదేవి సంధ్య,జమీల బేగం,బొక్క సురేష్ పెద్ది శ్రీనివాస్ ,పెద్ది నాగరాజు,అజీజ్ భాయ్, భూపాల్ రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి,బాబురావు,షార్ఫుదిన్, మొమద్ అజీమ్,యూసఫ్, బాబు యాదవ్,పస్తాం శ్రీరాములు, శ్రవణ్,బజార్ నవీన్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,జావీద్, రాజేంద్ర ప్రసాద్, వాసు నాయక్,ధర్మ, సాల్మన్ రాజ్,సాయి కిరణ్,జంగయ్య,అమర్, సత్యం, రాధా కృష్ణరణ్,తదితరులు పాల్గొన్నారు

# తహసీల్దార్ పై దాడి చేసిన నిందితులను రిమాండ్ చేయాలి.

## -ఎస్సీ, ఎస్సీ చట్టను నీరుగారుస్తున్న అధికారులు.
## -లగచర్ల ఘటనలో ఒక న్యాయం.. ఇక్కడొక న్యాయమా.?

డిసెంబర్, 03ఉండవల్లి తెలంగాణ పత్రికజోగులాంబ గద్వాల జిల్లాఉండవల్లి నాయబ్తహసీల్దార్వనతిపత్రం అందజేసిన బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబుజోగులాంబ ఉండవల్లి తహసీల్దార్ పై దాడికి పాల్పడి కులం పేరుతో దూషించిన దుండగులను రిమాండ్ చేయాలనీ బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు డిమాండ్ చేశారు. నిందుతులు సమాజంలో ఉంటే దళిత ప్రభుత్వ అధికారులు, దళిత ప్రజాప్రతినిధులపై కూడా దాడులు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు నిందితులను తక్షణమే రిమాండ్ చేయాలని మంగళవారం ఉండవల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాయబ్ తహసీల్దార్ రమణకు వినతిపత్రంను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటిక్యాల తహసీల్దార్ పై గత ఒకటవ తేదీన మునుగాల గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి మరియు ఆయన అనుచరులు తహసీల్దార్ కార్యాలయంలోనే తహసీల్దార్ ను కులం పేరుతో దుశిస్తూ దాడికి పాల్పడ్డారని అన్నారు. దాడికి చేసిన వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసినప్పటికీ రిమాండ్ చేయలేదని అన్నారు. వారం రోజుల క్రితం గద్వాల డిఎస్పీ సైతం విచారణ కూడా చేపట్టారని అన్నారు. దాడి చేసిన వ్యక్తులు సమాజంలో ఉంటే ఇతర ప్రభుత్వ అధికారులపై మరియు దళిత ప్రజాప్రతినిధులపై కూడా దాడులు చేసే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ప్రభుత్వం అంటున్న ప్రజాపాలనలో దళితులకు రక్షణ కరువైందని అన్నారు. ఒక వైపు దళితులకు అండగా ఉంటామని చెబుతూనే మరో వైపు దాడులు చేయిస్తుందని అన్నారు. రెండున్నర సంవత్సరాల క్రితం ప్రజలకు సర్వీస్ చేయాలనీ గద్వాల మండల ఆర్ఐ ను ప్రశ్నించినందుకు.. ప్రశ్నించిన వారిపై



కేసులు నమోదు చేసి రిమాండ్ చేసిన పోలీసు అధికారులు తహసీల్దార్ పై దాడి కేసులో చర్యలు తీసుకోక పోవడం విడ్డురం గా ఉందని అన్నారు. అదేవిధంగా లగచర్ల ఘటనలో కలెక్టర్ పై దాడి చేశారని ఒక మాజీ ఎమ్మెల్యేతో ఇతరులను అరెస్ట్ చేసి రిమాండ్ చేసిన ప్రభుత్వం తహసీల్దార్ పై దాడి కేసులో ఎందుకు నిందితులను రిమాండ్ చేయలేదని ప్రశ్నించారు. లాగచర్ల ఘటన లాగే తహసీల్దార్ పై దాడి కేసులో నిందితులను రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు.కలెక్టర్ ఒక జిల్లాకు మేజిస్ట్రేట్ అయితే తహసీల్దార్ ఒక మండలంకు మేజిస్ట్రేట్ అని అన్నారు. కలెక్టర్, తహసీల్దార్ లలో స్థాయి మాత్రమే తేడ ఉందని.. ఇద్దరు కూడా మేజిస్ట్రేట్ లేనని అన్నారు. మాది ప్రజాపాలన అని మాటిమాటికీ చెబుతున్న ప్రభుత్వం.. ఎస్సీ, ఎస్టీ కేసు నీరుగార్చకుండా తక్షణమే తహసీల్దార్ పై దాడి చేసిన నిందితులను రిమాండ్ చేయాలనీ అన్నారు. భాధితులను నిందితులుగా.. నిందితులను భాధితులుగా చేయరాదనీ అన్నారు. నిందితులను రిమాండ్ చేయలేని పక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని అన్నారు.

# ఘనంగా మలిదశ ఉద్యమకారులు శ్రీకాంత్ ఆచారి 15వ వర్ధంతి.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబర్ 3.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని.

మండల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి. పట్టణ అధ్యక్షులు అప్రోచ్ ఆధ్వర్యంలో .స్వర్గీయ శ్రీ శ్రీకాంత్ చారి 15వ వర్ధంతి ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్ .డేగల పాండు.మాజీ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పడమటి మమత నరేందర్ రెడ్డి. చేగూరి గోపాల్ .బాలకృష్ణారెడ్డి. సత్యనారాయణ .కళ్లెం మారయ్య .పలుసం రాజు. శాంతి కుమార్. పబ్బా స్వామి .టిఆర్ఎస్ నాయకులు శేఖర్. ఉప్పలయ్య. పోలేపాక బిక్షపతి .మల్లారెడ్డి. టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఘనంగా వర్ధంతి



నిర్వహించినారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 03
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లో ఉమ్మడి జిల్లా సైక్లింగ్ అండర్ -17 ఎంపికలు నిర్వహించారు. టైమ్ ట్రాయల్ లో మనీష్(హరి చరణ్ పాఠశాల), రాకీబాబా (సెయింట్ జూడ్స్ పాఠశాల) మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. మాస్ స్టార్ట్ లో రాథోడ్ కార్తీక్(సెయింట్ జూడ్స్), సీహెచ్.అఖిల్ రెడ్డి (అభ్యాస) విజేతలుగా నిలిచారు. గెలుపొందిన క్రీడాకారులు త్వరలో రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని ఎస్జీఎఫ్ కార్యదర్శి నాగమణి తెలిపారు. కార్యక్రమంలో సైక్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి విజయ్ కాంత్, పీడీలు గోపిరెడ్డి, మధుకర్, పీఈటీ రాజ్ కుమార్ పాల్గొన్నారు.



# అవంతిపురం గురుకుల పాఠశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ దరఖాస్తుల ఆహ్వానం

## ఎస్.ఓ.జి పార్వతి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 03:మిర్యాలగూడ మండల కేంద్రంలోని కెజిబివి మిర్యాలగూడ (అవంతిపురం)పాఠశాలలో ఖాళీగా ఉన్న పీజీ సిఆర్టి నర్సింగ్, పిఈటి ఫోస్టులకు గెస్ట్ ఫ్యాకల్టీగా అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా ఎస్ ఓ జి పార్వతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పిజిసిఆర్టి నర్సింగ్ కు గాను బిఎస్సి నర్సింగ్, వ్యాయామ ఉపాధ్యాయురాలు కు బీపీఈడి అర్హత కలిగిన వారు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లతో 4,5 తేదీలలో కేజీబీవీ మిర్యాలగూడ (అవంతీపురం)నందు దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

# శ్రీకాంతాచారి చిత్రపటానికి ఘనంగా వర్ధంతి వేడుకలు. .

## -వలిగొండ మండలం ఉద్యమం కారుల ఫోరం ఆధ్వర్యంలో .

వలిగొండ మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 3.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని.

తెలంగాణ ఉద్యమకారుల పోరం మండల కమిటీ ఆధ్వర్యంలో. మలి దశ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో తొలి అమరుడు కాసోజ్ శ్రీకాంతాచారి వర్ధంతి ఘనంగా నిర్వహించినారు.ఈ వర్ధంతి సమావేశానికి మారగోని శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వలిగొండ మండల అధ్యక్షులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి జోగు అంజన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రత్యేక అతిథి కల్లెం లక్ష్మారెడ్డి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవాధ్యక్షులు పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో శీలం స్వామి, బత్తిని రవీందర్, బచ్చు శ్రీనివాస్, మైసొల్ల రమేష్, పాతకోట నరేష్, పబ్బు స్వామి, మల్లం వెంకటేశం, దండ మల్లికార్జున్, లింగస్వామి, ఐటిపాముల పుష్పమ్మ, రాము సింగ్, మారగోని నరసింహ గౌడ్,



శ్రీనివాసచారి, మునుకుంట్ల అశోక్, శీలం ఇందిర తదితరులు పాల్గొన్నారు..

# నేటి నుండి జనవరి 1 వరకు బహిరంగ సభలు సమావేశాలు అనుమతి లేదు.

## -30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుంది. ఎస్సై విక్రం.

తెలంగాణ పత్రిక ప్రతినిధి 4 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం. శాంతి భద్రత దృష్ట్యా ప్రశాంతతను పెంపొందించే ప్రక్రియలో భాగంగా డిసెంబర్ 2 నుండి జనవరి ఒకటి 2025 జిల్లా అంతట 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని నవాబుపేట ఎస్సై విక్రం తెలియజేశారు. పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున మండల స్థాయిలో గాని జిల్లా స్థాయిలో గాని పోలీసు అధికారులు మరియు ఉన్నతాధికారుల నుండి ఆమోదం లేకుండా ఇలాంటి బహిరంగ సమావేశాలు సభలు మరియు ఆయుధాలు, జెండా కర్రలు టపాసులు కూడా పేల్చరాదని పట్టుకు వెళ్ళకూడదని నేరాలకు పురుగులుపే ఎలాంటి ఆయుధాలుగాని వాడరాదని,ప్రజలను ఇబ్బంది పెట్టి ఎలాంటి మీటింగ్లు కానీ పెట్టుకోకూడదని హెచ్చరించారు. లౌడ్ స్పీకర్లు మరియు డీజే బాక్సులు అనుమతించబడవని ప్రజలు ఇందుకుగాను సహకరించాలని నవాబుపేట ఎస్సై విక్రం తెలియజేశారు

# సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు





## - 2కె రన్ ప్రారంభించిన అదనపు కలెక్టర్ రాంబాబు

పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహణసూర్యాపేట జిల్లాప్రతినిధి డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక ): ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన 2కె రన్ ను జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరం కాలంలో సాధించిన ప్రగతిని ప్రజలకు తెలియపరచడానికి జిల్లా వ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అర్బన్ డే సందర్భంగా సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 2కె రన్ ప్రారంభించడం హర్షణీయమని అన్నారు. మున్సిపల్ చైర్మన్, కమీషనర్ మరియు సిబ్బంది కి అభినందనలు తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం నందు పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మాట్లాడుతూ సూర్యాపేట పట్టణాన్ని పరిశుభ్రంగా వుంచడానికి పారిశుధ్య కార్మికులు నిరంతరం కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి సంవత్సరం మున్సిపాలిటీ నందు హెల్త్ క్యాంప్ లు నిర్వహించి కార్మికులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్మికుల సేవల ద్వారానే సూర్యాపేట మున్సిపాలిటీకి జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి అవార్డులు లభించాయని అన్నారు. కార్మికులకు మున్సిపాలిటీ ద్వారా బూట్లు, గ్లౌస్ లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలన ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా విజయోత్సవ సంబరాలు జరుపుతున్నట్లు చెప్పారు. సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేసిందని, మరికొన్ని పథకాలు త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం డాక్టర్ ల ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందజేశారు. అత్యుత్తమ సేవలను అందించిన కార్మికులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఇఇ కిరణ్, డిఇ సత్యారావు, ఎస్ ఐ లు సారగండ్ల.శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ యం. సురేష్ ,బూర సతీష్, జూనియర్ అసిస్టెంట్లు గౌసుద్దిన్,ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్, యాదగిరి, మనోజ్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ , మెప్మా ఇంఛార్జ్ శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యరెంటీల గారడీ, 6 అబద్ధాలు.. 66 మోసాలు,





మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్డిసెంబర్ 3( తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై ప్రజలకు ఇచ్చిన హామీలను 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు బిజెపి ఉప్పల్ అసెంబ్లీ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ "యాక్సి " రోడ్స్ నుండి కుషాయిగూడ వరకు పాదయాత్ర నిర్వహించిన నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్-ఎస్ ప్రభాకర్,బేతి సుభాష్ రెడ్డి,రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పరెడ్డి,ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజవను మోసం చేసిందని రాష్ట్రాని అప్పుల ఊబిలో ముంచుతుందిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి కేవలం తన సియం కూర్చుని కాపాడుకునేందుకు పలుమార్లు ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను కలుసుకున్నారని కాంగ్రెస్ పార్టీకి గ్యారంటీ లేదని వారు ఇచ్చిన హామీలకు ఏం గ్యారంటీ ఉంటుందని ఏడాది కాంగ్రెస్ పాలనలో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందిని రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిజెపి చిల్కానగర్ డివిజన్ నుంచి సీనియర్ నాయకులు గోనె అంజయ్య ముదిరాజ్, వైద్యుల వీరారెడ్డి, పారుపాటి రాంరెడ్డి, కావాలి నర్సింహ్మా ముదిరాజ్, కాసుల రామకృష్ణ గౌడ్, పోలోజు శ్రీనివాస్ చారి పుప్పాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# పోగొట్టుకున్న సెల్ ఫోను ను బాధితుడికి అందించిన చిన్నకోడూరు ఎస్సై

చిన్నకోడూర్. డిసెంబర్. 3.( తెలంగాణ పత్రిక). సిద్దిపేట జిల్లా, చిన్నకోడూరు మండలం,కిష్టాపూర్ కు చెందిన పసుపుల బాబు, గత 15 రోజుల క్రితం తన ఫోను పోగొట్టుకున్నాడు.ఈ విషయాన్ని చిన్నకోడూరు పోలీసులకు సమాచారం అందించిన వెంటనే పోలీసులు.%ఎఅతీ%. టెక్నాలజీ ద్వారా అట్టి పోగొట్టుకున్న ఫోన్ ను మంగళవారం రోజున. అట్టి ఫోనును పసుపుల బాబుకు అందజేసిన చిన్నకోడూరు ఎస్సై బాలకృష్ణ. ఈ కార్యక్రమంలో కానిస్టేబులు పాల్గొన్నారు

# అపోలో డయాగ్నొస్టిక్స్ సెంటర్ ని ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ నగరంలో రాజరాజేంద్ర చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. సందర్భంగా ఆయన. మాట్లాడుతూ.అపోలో డయోగోస్టిక్స్ రాజా రాజేంద్ర చౌరస్త లో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషమని, చుట్టుపక్కల ఉన్న ప్రజలకు, ఈ డయగో స్టిక్స్ సేవలను ఉపయోగించుకోవచ్చని, ఆయన అన్నారు. ఈ సందర్భంగా అపోలో డయోగ్నోస్టిక్స్ మేనేజర్ బానావత్ సాయి తేజ మాట్లాడుతూ, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే చేతుల మీదుగా తమ డయాగ్నొస్టిక్స్ ప్రారంభించడం ఎంతో సంతోషదాయకమని, ఓపెనింగ్ సందర్భంగా ఒక నెల వరకు అన్ని రకాల టెస్టులపై 40 శాతం డిస్కౌంట్ ఉంటుందని ఆయన అన్నారు. స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని,ఉపయోగించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ , ల్యాబ్ టెక్నీషియన్ స్నేహ



తదితరులు పాల్గొన్నారు

# వికలాంగుల సమాఖ్య స్పెషల్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 3 ( తెలంగాణ పత్రిక )మంగళవారం కాప్రా పట్టణ వికలాంగుల సమాఖ్య స్పెషల్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో కాప్రా డివిజన్లో నిర్వహించిన ప్రపంచ వికలాంగుల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వికలాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ అంగవైకల్యం మనోస్థైర్యానికి అడ్డు కాదని ఎంతో గొప్ప గొప్ప విజయాలు సాధించి ప్రపంచ స్థాయిలో పేరు సంపాదించుకుని ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారిలో దివ్యాంగులది ప్రత్యేక విశిష్టమైన స్థానం అని, మనిషి అనుకోవాలి గాని ఏదైనా సాధించగలను అనే పట్టుదల మనస్తైర్యం ఆత్మవిశ్వాసం వికలాంగులకు ఉంటుందని ఆ యొక్క ఆత్మవిశ్వాసం సాధారణ మనుషులమైన మనకు ఎంతో ఆదర్శప్రాయమని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో వికలాంగులకు ప్రత్యేక స్థానాన్ని ఇస్తూ గతంలో 500 రూపాయలు ఉన్న వికలాంగుల పెన్షన్ 4016 రూపాయలు చేసి వారి యొక్క ఆత్మస్థైర్యాన్ని పెంచి వారి కాళ్ళ పైన వారు నిలబడి జీవన విధానాన్ని మెరుగుపరుచుకునే విధంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని అలాగే ప్రభుత్వ పథకాల సంబంధించిన ఏ పథకమైన దివ్యాంగులకు ముఖ్య పాత్ర ముందు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ పథకంలో కూడా వికలాంగులు రెండు మూడు ఆపై అంతస్తులకు చేరుకోవడం చాలా ఇబ్బందికరమైన విషయం గా పరిగణించి మొదటి అంతస్తులో వారికి ప్రాధాన్యత ఇచ్చి ఇళ్ల పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బైరి నవీన్ గౌడ్ కాసం మహిపాల్ రెడ్డి స్పెషల్ ఫ్రెండ్స్ డైరెక్టర్ స్వాతి, కాప్రా పట్టణ వికలాంగులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# కోహీర్ మండలం లో బి ఆర్ ఎస్ వి నాయకులను నాయకుల అరెస్టు

జహీరాబాద్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 03 బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జహీరాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు మణిక్ రావు సూచనల అనుగుణంగా బి ఆర్ ఎస్వి గురుకుల బాట" కార్యక్రమానికి వెళ్తున బి.ఆర్ ఎస్ వి నాయకులను అక్రమంగా కోహీర్ మండలము లోని దిగ్వాల్ గ్రామం లో గల సాంఘిక సంక్షేమ పాఠశాల మరియు జూనియర్ కళాశాల వద్ద లో బి.ఆర్ ఎస్ వి నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కొహిర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ సంధర్భంగా విద్యార్థి విభాగం జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు రాకేష్ మరియు విద్యార్థి నాయకులు మట్లాడుతూ అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరు అని విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం కోసం వెళ్లిన నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదు అని అన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సరియైన సదుపాయాలు కల్పించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది అని అన్నారు. విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు నిలబడినట్లు చరిత్ర లో లేదు అని హితవు పలికారు. విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి మంచి



పౌష్టిక ఆహారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్వీ నాయకులు జే .రవి కిరణ్ , బండి మోహన్, ఓంకార్ , శివప్పా , మధు, ప్రణీత్ రెడ్డి, సందీప్ తదితరుల పాల్గొన్నారు

# కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన నవీన్ గుప్తా

నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:03తెలంగాణ దినపత్రిక :శివంపేట మండలం చిన్న గొట్టిముట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త షేక్ రహీం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా వారి కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయలు రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేసి ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చిన్న గొట్టిముక్కల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సయ్యద్ ఎజాజ్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేలు రూపాయలు రూ 5000 ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.చిన్న గొట్టిముక్కుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుమ్మడి కృష్ణ మృతి చెందిన విషయం తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల రూపాయలు(5000) ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్న గొట్టిముట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రహ్లాద్ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ చందర్రావు పటేల్, షేకలి,ఎత్తే శ్యామ్, అల్తాఫ్, జనార్ధన్, హరికృష్ణ, గఫూర్, అబ్బాస్, ఫిరోజ్, ఆంజనేయులు, రాములు తదితరులు పాల్గొన్నారు.



# దేశం పంపిస్తానని, లోన్ లిపిస్తానని మోసం చేసిన యువకుడు

ముస్తాబాద్ డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక)వేములవాడ మండలం నెమలి గుండపల్లి గ్రామం కు చెందిన చంద్రగిరి రాహుల్, కొన్ని నెలల క్రితం బైరాన్ దేశం కు వెళ్లి వచ్చి ఇక్కడ జల్సాలకు అలవాటుపడి. ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామం కు చెందిన సుమారు 10 మంది దగ్గర బైరన్ దేశం పంపిస్తా అని మరియు ఇండ్లపై లోన్స్, షాపులపై లోన్స్, బ్యాంకులలో అధిక మొత్తంలో లోన్ ఇప్పిస్తానని వారి వద్ద ఉంది అధిక మొత్తం డబ్బులు వసూలు చేసి వారి ని మోసం చేసినాడు.




# అద్భుతాలు జరిగాయి: శ్రీను వైట్ల



"నేను ఊహించని ఎన్నో అద్భుతాలు నా కెరీర్‌లో జరిగాయి. దర్శకుడిగా 25 ఏళ్ల జర్నీ చాలా ఆనందాన్ని ఇచ్చింది. నన్ను ఇంత గొప్పగా ఆదరించిన ప్రేక్షకులకు, మీడియాకి, ఎంతగానో సపోర్ట్ చేసిన నిర్మాతలకు, నటీనటులకు, టెక్నిషియన్స్ కు అందరికీ కృతజ్ఞతలు"అని అన్నారు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ శ్రీను వైట్ల. 'నీ కోసం' చిత్రంతో దర్శకుడిగా పరిచయమయ్యారు శ్రీనువైట్ల. మాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన ఈ చిత్రం అందరి ప్రశంసలు అందుకొని ఘన విజయాన్ని సాధించింది. ఏడు నంది అవార్డులు సొంతం చేసుకున్న ఈ చిత్రం 25 ఏళ్ళు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీనువైట్ల విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "ఇది బ్యూటీఫుల్ జర్నీ. నన్ను దర్శకుడిగా ఆదరించి, ఈ 25వ సంవత్సరంలో కూడా 'విశ్వం' లాంటి మంచి సక్సెస్ ఇచ్చిన ప్రేక్షకులు, మీడియాకి, నాకు సపోర్ట్‌గా నిలిచిన నిర్మాతలు, నటీనటులు అందరికీ ధన్యవాదాలు. ఇంకా మంచి మంచి సినిమాలు చేయాలనే కోరిక బలంగా వుంది. ఇక కొన్ని కారణాల వలన 'నీ కోసం' సినిమా కొంతకాలం ఆగింది. రామోజీ రావు సినిమాని చూశారు. ఆయనకి చాలా నచ్చింది. ఆయన సినిమాని కొనేసి విడుదల చేశారు. అనంతరం రామోజీ రావు నాకు వారి బ్యానర్‌లో 'ఆనందం' సినిమా ఇచ్చారు. నా జర్నీలో ఆనందం, వెంకీ, రెడీ, దూకుడు, ఢీ టాప్ 5 సినిమాలు. ఇక నా రాబోయే సినిమా ప్రేక్షకులు నా నుంచి ఎలాంటి ఎంటర్‌టైన్‌మెంట్‌ని కోరుకుంటున్నారో ఆ వినోదం ఉంటూనే ఒక ఫ్రెష్ ఐడియాతో వుంటుంది. ఇది చాలా పెద్ద హిట్ అవుతుందనే నమ్మకం వుంది. కథ 70శాతం సిద్ధమైంది. త్వరలోనే ప్రాజెక్ట్ ని ప్రకటిస్తాం. ఇక వెంకీ సినిమాకి సీక్వెల్ చేయాలనే ఆలోచన ఉంది" అని అన్నారు.



# ఎల్లో ఎల్లో.. శ్రద్ధా ఫెల్లో...

సిద్దూ ఫ్రమ్ శ్రీకాకుళం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రద్ధా దాస్. 2008లో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈ అమ్మడు ఇప్పటికీ సినిమాలు, సిరీస్‌ల్లో అప్పుడప్పుడు కనిపిస్తూనే ఉంది. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ కన్నుల విందు చేస్తోంది. సినిమాలతో కంటే ఈమెకు అందాల ఆరబోత ఫోటోలతో ఎక్కువ పాపులా రిటీ వచ్చింది అనే టాక్ ఉంది. ఆ విషయం పక్కన పెడితే మరోసారి ఈ అమ్మడు అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. ఈసా రి ఎల్లో డ్రెస్‌లో మెరిసిన శ్రద్ధా ని చూసి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.రెగ్యులర్‌గా శ్రద్ధా దాస్ అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం, అవి సోషల్ మీడియాలో వైరల్ కావడం చాలా కామన్‌గా జరుగుతూ ఉంటుంది. ఇప్పుడు అదే జరిగింది. ఈసారి ఎల్లో డ్రెస్‌లో కన్నుల విందు చేస్తోంది. ఎల్లో ఎల్లో అంటూ ఈ అమ్మడి అందాన్ని ఎన్నో రకాలుగా అభిమానులు వర్ణిస్తూ వస్తున్నారు. సోషల్ మీడియాలో ఎప్పటిలాగే ఈమె అందాల ఫోటోలు వైరల్ అవుతూనే ఉన్నాయి. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అంటూ కామెంట్స్ వస్తున్నాయి. టైట్ డ్రెస్‌లో థైస్ అందాలను చూపడంతో పాటు, క్లీ వేజ్ షో చేస్తున్న శ్రద్ధా అందాల జాతరకి అంతా వావ్ అంటూ కామెంట్స్ చేస్తూ ఉన్నారు. ఈ ఫోటోలు శ్రద్ధా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన కొన్ని గంటల్లోనే వేలల్లో లైక్స్ పడ్డాయి. దాదాపుగా మూడు మిలియన్‌ల ఫాలోవర్స్ కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా తన ఫాలోవర్స్ సంఖ్యను అంతకంతకు పెంచుకుంటూ వస్తోంది. హీరోయిన్‌గా పెద్దగా ఆఫర్లు రాకున్నా ఇలా అందాల ఆరబోత ఫోటోలతో ఇండస్ట్రీలో కొనసాగుతూ వస్తోంది. 1991, మార్చి 4న ముంబైలో బెంగాలీ తల్లిదండ్రులకు జన్మించిన శ్రద్ధా దాస్ జర్నలిజంలో బ్యాచిలర్ ఆఫ్ మాస్ మీడియా పట్టభద్రురాలు. తండ్రి వ్యాపారవేత్త కాగా, తల్లి వైద్యురాలు. అయినా ఆమెకు మీడియా వైపు ఆసక్తి ఉండేది. అందుకే మాస్ కమ్యూనికేషన్స్‌లో డిగ్రీ చేసింది. డిగ్రీ చదివే రోజుల్లోనే శ్రద్ధా దాస్‌కి థియేటర్ ఆర్ట్స్‌లోనూ ప్రావిణ్యం దక్కింది. అప్పుడప్పుడు స్టేజ్ షోలు ఇవ్వడం వల్ల నటన వైపు ఆసక్తి కలిగింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టే అవకాశం రాగానే వదులుకోకుండా వచ్చిన అవకాశంను సద్వినియోగం చేసుకుంది.



# మినీ స్కర్ట్‌లో అందాల... టైగర్ మెరుపులు

సేవ్ ది టైగర్స్ వెబ్ సిరీస్‌లో కీలక పాత్రలో నటించిన ముద్దుగుమ్మ దేవియాని శర్మ. చేసిన సినిమాలు, పాత్రలు తక్కువే అయినా సోషల్ మీడియాలో ఈ అమ్మడి ఫాలోయింగ్ కాస్త ఎక్కువే. రెగ్యులర్‌గా ఈమె అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉన్న ఈ అమ్మడి ఫోటోలకు మంచి స్పందన దక్కుతూ ఉంటుంది. సోషల్ మీడియాలో ఈమె ఫోటోలను చూసి చాలా మంది ఫిల్మ్ మేకర్స్ ఈమెని సంప్రదిస్తూ ఉంటారు. అంతటి అందాల ఫోటోలను ఈమె షేర్ చేస్తూ ఉంటుంది అనడంలో సందేహం లేదు. సాధారణంగా టాప్ స్టార్ హీరోయిన్స్ ఫోటోలకు సోషల్ మీడియాలో ఎక్కువ రీచ్ ఉంటుంది. కానీ దేవియాని శర్మ షేర్ చేసే ఫోటోలకు నెటిజన్స్ నుంచి ఎక్కువ రెస్పాన్స్ దక్కుతూ ఉంటుంది. ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటోలకు, వీడియోలకు ఎక్కువగా లైక్స్ రావడంతో పాటు, కామెంట్స్ షేర్స్ దక్కుతూ ఉంటాయి. అందుకే ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయి అంటూ కొందరు కామెంట్ చేస్తూ ఉంటారు. అందంగా కనిపించే దేవియాని మరోసారి తన అందాల ఫోటోలతో వార్తల్లో నిలిచింది. ఈసారి మినీ స్కర్ట్ ధరించి నడుము అందం చూపిస్తూ హొయలు పోయిన ఈ అమ్మడి లుక్‌కి నెటిజన్స్ ఫిదా అయ్యారు. థైస్‌ను చూపించడంతో పాటు, నడుము చూపించడంతో ముద్దుగుమ్మ నుంచి చూపు తిప్పలేక పోతున్నారు. ఈ స్థాయి అందం స్టార్ హీరోయిన్స్‌కి మాత్రమే సాధ్యం అంటూ కొందరు మాట్లాడుతూ ఉంటేమరికొందరు ఇండస్ట్రీలో ఉన్న ఎంతోమంది హీరోయిన్స్ అందంతో పోల్చితేదేవియాని అందంఅదుర్స్ అన్నట్లు గా మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు.




## వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి...

# 'సంక్రాంతికి వస్తున్నాం'..

రమణ గోగుల సాంగ్స్ కి తెలుగునాట ప్రత్యేకమైన ఆదరణ ఉంది. ఒకప్పుడు అతని పాటలు యువతని బాగా ఉర్రూతలూగించాయి. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలకి రమణ గోగుల ఎక్కువ మ్యూజిక్ కంపోజ్ చేయడమే కాకుండా పాటలు కూడా పాడారు. అతనికి విశేషమైన క్రేజ్ ఉంది. అయితే రమణ గోగుల మ్యూజిక్ డైరెక్టర్, సింగర్ గా విరామం తీసుకొని యూఎస్ లో సెటిల్ అయ్యారు. చాలా కాలంగా అయన సినిమాలకి దూరంగా ఉన్నారు. ఇదిలా ఉంటే మరల విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా కోసం అతనిని తీసుకొచ్చారు. ఈ సినిమా నుంచి తాజాగా ఫస్ట్ సింగిల్ ని రిలీజ్ చేశారు. గోదారి గట్టు మీద రామసిలకవే అంటూ సాగే ఈ పాటని రమణ గోగులతో పాడించారు. భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్ గా ఉన్నారు. ఇక భాస్కరపట్ల రాసిన ఈ సాంగ్ ని రమణగోగుల, మధుప్రియ ఆలపించారు. వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ మధ్య వచ్చే భార్యాభర్తల డ్యూయెట్ గా ఈ పాట ఉంది. కంప్లీట్ విలేజ్ నేటివిటీ ఉట్టిపడే ఇంట్లో ఈ సాంగ్ ని షూట్ చేశారు. ఈ సాంగ్ తో రమణ గోగుల తిరిగి ఫామ్ లోకి వచ్చే అవకాశం ఉందనిపిస్తోంది. డిఫరెంట్ స్టైల్ తో చక్కనైన తెలుగు సాహిత్యంతో ఈ పాట ఉండటం విశేషం. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ గా వచ్చిన ఈ పాట కచ్చితంగా ట్రెండింగ్ లోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. అనిల్ రావిపూడి ఈ సాంగ్ కోసం ఏరికోరి రమణ గోగులని తీసుకొచ్చి పాడించారు.

## బుచ్చిబాబు.. బన్నీ గురించి

# ఎందుకు చెప్పలేదు?

టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ బుచ్చి బాబు తనకంటూ ఎలాంటి ఫేమ్ సంపాదించుకున్నారో అందరికీ తెలిసిందే. తొలి సినిమా ఉప్పెనతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. రూ.100 కోట్ల హిట్ ను డెబ్యూతోనే సాధించిన డైరెక్టర్స్ లో ఒకరిగా నిలిచారు. దీంతో తెలుగు సినీ ఇండస్ట్రీకి మరో సరైన దర్శకుడు దొరికారని సినీ ప్రియులు, ఆడియన్స్ అంతా అభిప్రాయపడ్డారు. ఉప్పెన తర్వాత బుచ్చిబాబు.. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ తో వర్క్ చేస్తారని జోరుగా ప్రచారం సాగింది. ఏమైందో తెలియదు కానీ ఆ కాంబో సెట్ కాలేదు. ఆ తర్వాత స్టార్ హీరో రామ్ చరణ్ తో సినిమా అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. రీసెంట్ గా మైసూరులో %=జ% 16 షూటింగ్ కూడా స్టార్ట్ అయింది. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుగుతోంది. ఉత్తరాంధ్ర బ్యాక్ డ్రాప్ తో మూవీ రూపొందుతున్నట్లు వార్తలు వస్తున్నా.. ఎలాంటి క్లారిటీ లేదు. క్యాస్టింగ్ ను చూస్తుంటే సినిమా భారీగా ఉండనున్నట్లు క్లియర్ గా అర్థమవుతుంది. దీంతో అంతా సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు. వచ్చే ఏడాది మూవీ రిలీజ్ కానున్నట్లు సమాచారం. అది పక్కన పెడితే.. బుచ్చిబాబు సుకుమార్ శిష్యుడు అన్న విషయం తెలిసిందే. దీంతో సుకుమార్ సినిమాల ఈవెంట్స్ కు బుచ్చి బాబు అటెండ్ అవుతుంటారు. ఈ నేపథ్యంలో నిన్న జరిగిన పుష్ప 2 వైల్డ్ ఫైర్ ఈవెంట్ కు అటెండ్ అయ్యారు. వేదికపై మాట్లాడారు కూడా. తన గురువు సుకుమార్ ను ఓ రేంజ్ లో కొనియాడారు. పుష్ప ఒక బ్రాండ్ అని.. దానికి పబ్లిసిటీ అవసరం లేదని అన్నారు.



RASHMIKA MANDANNA

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# హుజూరాబాద్‌లో కార్డియాలజిస్టులను నియమించండి

**- హెల్త్ మినిస్టర్ దామోదరకు సబ్బని వెంకట్ వినతి**
**- నియోజకవర్గ పరిధిలో గుండె వైద్య నిపుణుల కొరత**
**- త్వరలో నియమిస్తామని మంత్రి రాజనర్సింహ హామీ**



హుజురాబాద్ డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో సమస్యలపై ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్ ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ తన గళం వినిపిస్తున్నారు. ఇటీవల జమ్మికుంట సివిల్ హాస్పిటల్ ను సందర్శించి వసతుల కల్పన, వైద్య నిపుణుల కొరత గురించి వెంకట్ వాకబు చేశారు. హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో గుండె వైద్య నిపుణుల కొరత, ఆవశ్యకత గురించి తెలుసుకుని రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహాను కలిసి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. గోల్డెన్ అవర్‌లో ట్రీట్‌మెంట్ అందించేందుకు కార్డియలజిస్టుల అవసరముందని వివరించారు. నియోజకవర్గ పరిధిలో గుండె వైద్య నిపుణులను నియమించాలని కోరారు. తనతో ఉన్న సన్నిహిత్యం కారణంగా మంత్రి సానుకూలంగా స్పందించారని.. త్వరలో అధికారులతో మాట్లాడి గుండె వైద్య నిపుణులను నియమిస్తానని హామీ ఇచ్చారని సబ్బని వెంకట్ వెల్లడించారు. హుజూరాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు తన వంతుగా కృషి చేస్తూనే.. ప్రభుత్వాల పరంగా చేయాల్సిన విషయాలపై సామాజికవేత్త తన వాయిస్ వినిపిస్తున్నారు. ప్రజల పక్షాన ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్తూ.. పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి సైతం సబ్బని వెంకట్ ఆర్థిక సాయం చేస్తున్నారు.

# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా 2కె రన్ లో పాల్గొన్న స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ జిల్లా ప్రతినిధి–డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక:– ప్రజా పాలన ప్రజా విజయవత్సవాల కార్యక్రమాల్లో భాగంగా 3వరోజు మున్సిపల్, జిల్లా యువజన క్రీడల శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2కే రన్ ను మంగళవారం ఉదయం పట్టణంలోని మంచిర్యాల చౌరస్తా నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జండా ఊపి ప్రారంభించారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు అయ్యి సంవత్సరకాలం పూర్తి చేసుకున్నందున ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రతి అధికారి జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు అదనపు కలెక్టర్ పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, డి వై ఎస్ ఓ శ్రీకాంత్ రెడ్డి, డిసిఓ రాజమల్లు, తహసిల్దార్ రాజు, గిరిజన క్రీడా అధికారి భుక్యా రమేష్, పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ విజయోత్సవ సభను విజయవంతం చేయండి.ప్రణవ్...

**- నిరుద్యోగులకు బాసటగా కాంగ్రెస్ ప్రభుత్వం.**
**- రైతులకు అండగా ఉంటామని రుణమాఫీ,సన్నవడ్లకు బోనస్ తో స్పష్టం.**
**- ఏడాదిలో ప్రజలకు వారధిగా కాంగ్రెస్ ప్రభుత్వం.**
**- భారీగా తరలిరావాలని కార్యకర్తలకు,యువకులకు పిలుపు..**



హుజురాబాద్ డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక)బుధవారం రోజున 4వ తేదీ న పెద్దపల్లి జిల్లాలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు యువకులు,రైతులు,కార్మికులు,ప్రజలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవతో పాటు నిరుద్యోగుల విజయోత్సవ సభ ఏర్పాటు చేశారని తెలిపారు.నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం బాసటగా నిలిచిందని,ప్రభుత్వం వచ్చిన ఎనమిది నెలల్లోనే సుమారు యాభై వేల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చామని పదేళ్ళు అధికారంలో ఉండి నిరుద్యోగుల సమస్యలు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు.గడిచిన ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని,దేశంలో ఏ రాష్ట్రం చేయనట్టుగా 2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని,రైతుల మీద ప్రేమతో 54 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చు చేశామని వరి వేస్తే ఉరి అనే దాని నుండి సన్నపంట వేస్తే 500 రూపాయల బోనస్ ఇచ్చే స్థితికి వచ్చామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు.అన్ని రకాల వర్గాలను సంతృప్తి పరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మరింత ముందుకు వెళుతుందని ధీమా వ్యక్తంచేశారు.

# దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం–కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి–డిసెంబర్ 3–తెలంగాణ పత్రిక:– మంగళవారం పట్టణంలోని టిఎన్జీఓ సంఘ భవనంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఫైజాన్ అహ్మద్ (జిల్లా ఇన్చార్జి సంక్షేమ అధికారి) సీనియర్ సివిల్ జడ్జి రాధిక లతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో దివ్యాంగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల సంక్షేమానికై ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నాయని, వాటిని వినియోగించుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని తెలిపారు. దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారాదని సూచించారు. దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. దివ్యాంగుల చట్టాలు, వారికి ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ఇదివరకే జిల్లాలో అలిమ్కో సంస్థ వారి ఆధ్వర్యంలో క్యాంపులు నిర్వహించామని తెలిపారు. అర్హులైన 868 మంది దివ్యాంగులకు 1429 ప్రత్యేక పరికరాలు త్వరలోనే అందిస్తామన్నారు. సదరం క్యాంపులు నిర్వహించి అర్హులైన వారికీ ధ్రువ పత్రలను అందిస్తామని తెలిపారు. అలాగే బస్ పాస్, సబ్సిడీ రుణాలు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగుల కోసం ప్రత్యేక ర్యాంపు, వీల్ చైర్ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ, దివ్యాంగుల హక్కుల పరిరక్షణ అనేది సమాజంలో దివ్యాంగులకు సమాన అవకాశాలు, హక్కులు, గౌరవాన్ని అందించే ప్రాముఖ్యమైన అంశమని తెలిపారు. భారతదేశంలో దివ్యాంగుల హక్కుల చట్టం, 2016 దీనికి బలమైన చట్టబద్ధతను కల్పించిందని దివ్యాంగుల హక్కులను పరిరక్షించడానికి వారి జీవిత ప్రమాణాలను మెరుగుపరచడానికి ముఖ్యమైన నిబంధనలు చేయడం జరిగిందని తెలిపారు. ఉద్యోగాల్లో, విద్యాలో, పౌరసేవలలో 4% రిజర్వేషన్‌ను



అందించడంతో పాటు దివ్యాంగుల పట్ల వివక్ష చేయకుండా, వారి హక్కులను పరిరక్షించే విధానాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగుల పట్ల సానుకూల దృష్టి, గౌరవం చూపుతూ వారి హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజయం సాధించిన దివ్యాంగులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు కలెక్టర్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఎంహెచ్ఓ రాజేందర్, మెప్మా పీడీ సుభాష్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, డీఎస్పీ ప్రభాకర్, ఎ సిడిపివో నాగలక్ష్మి, సంక్షేమ శాఖ అధికారులు, దివ్యాంగుల సంక్షేమ సంఘ నాయకులు, దివ్యాంగులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తోటి స్నేహితుడి అంత్యక్రియలకు ఆపన్నహస్థం అందించిన స్నేహితులు



తెలంగాణ పత్రిక ప్రతినిధి 4 మహబూబ్నగర్ జిల్లా.ఆప్తమిత్రుడు అయినటువంటి, తానెం యాదయ్య నిన్న ట్రాక్టర్ మీద పడి చనిపోయిన విషయం తెలుసుకున్న తన చిన్ననాటీ పదవ తరగతి స్నేహితులు అంత్యక్రియలనిమిత్తం వాళ్ల కుటుంబానికి స్నేహితులఅందరి తరపున ప్రగాడ సానుభూతి తెలియజేస్తూ వాళ్ల కుటుంబానికి అండగా %బూజ% బ్యాచ్ యాదయ్యపిల్లల కు విద్య ఇతరేతర అవసరాల కోసం ఆర్థిక సహాయం తమ వంతు అందజేయడం జరిగింది. భవిష్యత్తులో యాదయ్య పిల్లలకు చదువుకోవడానికి తమ వంతు తోడుగా ఉంటామని చదువుకి సంబంధించిన ఖర్చులను కూడా స్నేహితులు ఎస్ఎస్సి బ్యాచ్ క్లాస్ మేట్స్ అందిస్తామని స్నేహితులు అందరూ తెలిపారు.ఈ కార్యక్రమంలో కే కృష్ణ. లైన్మెన్.ఎండి ఆఫీస్.వి. సంతోష్ .కేశవులు ఎం రామకృష్ణ,కే రామస్వామి సయ్యద్ పాషా .నరేష్ బాబు కన్మన్ కాల్వ కృష్ణ,మైబు దామోదర్. గోల్డి .నరసింహులు,రమేష్ .అచ్చయ్య స్నేహితులు పాల్గొన్నారు

# విద్యార్థుల ప్రాణాలను బలిగొంటున్న పైశాచిక కార్పొరేట్ విద్యాసంస్థలు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 3 ( తెలంగాణ పత్రిక)పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారాయణ కళాశాలలో ఫీజు విషయంలో చదువు విషయంలో కళాశాల యాజమాన్యం చేస్తున్న ఒత్తిడికి తట్టుకోలేక సోమవారం రోజు తనుష్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న అంశంపై తీవ్రంగా స్పందించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి,ఇట్టి దుర్ఘటన తన దృష్టికి రాగానే ఆయన పెద్ద ఎత్తున తన అనుచరులు, బిజెపి శ్రేణులతో కలిసి సోమవారం రాత్రి పెద్ద ఎత్తున కళాశాలను ముట్టడించి నిరసన తెలియజేశారు.తెలుగు రాష్ట్రాల్లో తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్ కొరకు పడే తపనను ఆసరాగా చేసుకొని కార్పొరేట్ విద్యా సంస్థల మాఫీయా దాన్నే పెట్టుబడిగా మార్చుకొని ఒకవైపు ఫీజుల రూపంలో తల్లిదండ్రుల రక్తాన్ని పీల్చుతూ, మరొకవైపు ర్యాంకుల పేరుతో విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తూ వారి బంగారు భవిష్యత్ ను బలిగొంటున్నారు అని దుయ్యబట్టారు.ప్రభుత్వాలలో ఉండే పెద్దలతో కలిసి వ్యవస్థీకృత దోపిడీకి పాల్పడుతూ తెలంగాణ సమాజాన్ని దోచుకుతింటున్న ఈ రక్కసిని తరిమికొట్టి రాష్ట్ర యువతను కాపాడాల్సుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు,తనుష్ ను బలిగొన్న కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్ లో మరలా పునరావృతం కాకుండా ప్రభుత్వం నూతన విధానాన్ని తీసుకురావాలని తెలిపారు.బాధిత కుటుంబానికి ఆ యొక్క విద్యార్థిని తీసుకు రాలేనప్పటికి వారికి జరిగిన నష్టం కొంతలో కొంత అయినా తీర్చేలా నష్టపరిహారం చెల్లించాలి అని డిమాండ్ చేసారు.



# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాలల యజమాన్యాలు

**- విద్యాశాఖ అధికారులు వారిపై చర్యలు తీసుకోని యెడల ఆందోళనలు తప్పవు**
**- వి.జె.ఎస్ రాష్ట్ర కార్యదర్శి. పల్లపు తులసీరామ్మి**



ర్మల్ జిల్లా ప్రతినిధి–డిసెంబర్ 3–తెలంగాణ పత్రిక:– నిర్మల్ జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేయడం సమంజసం కాదని డిమాండ్ చేశారు. వి.జె.ఎస్ రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసిరాం మాట్లాడుతూ.. కొంతమంది ప్రైవేటు జూనియర్ కళాశాల యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన పరీక్ష వార్షిక ఫీజులను కాకుండా అధిక మొత్తంలో ప్రైవేటు జూనియర్ కళాశాల లోని యాజమాన్యం అధికంగా మూడింతలు వసూలు చేస్తూ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి అధిక మొత్తంలో వసూలు చేసిన, లేదా చేస్తున్న ప్రైవేటు జూనియర్ కళాశాలలపై చర్యలు చేపట్టాలని లేదంటే పెద్ద ఎత్తున జిల్లాలోని జూనియర్ కళాశాల ముందు ఆందోళన చేస్తామన్నారు. ఎవరైతే అధిక ఫీజులు వసూలు చేస్తున్నారో వారిపై విచారణ సంబంధిత జూనియర్ కళాశాల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ బోర్డ్ ఫీజును 700 రూపాయలు నిర్ణయించినప్పటికీ జిల్లాలో అధిక ఎగ్జామ్ ఫీజును వసూలు చేస్తున్నారని దీనిపైన విద్యార్థికి అదనంగా1600 నుంచి 1800 వరకు వసూలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థిని, విద్యార్థులకు న్యాయం జరగాలని కోరుతున్నామన్నారు.

# 5 న జిల్లాకు మంత్రి జూపల్లి రాక



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3: ఈనెల 5 న రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు జిల్లా పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్ తో కలిసి మంత్రి పర్యటన ఏర్పాట్లు, ధాన్యం సేకరణ, సమగ్ర కుటుంబ సర్వే ఆన్లైన్ ఎంట్రీ లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 5 వ తేదీనజుక్కల్ నియోజకవర్గం మద్నూర్ లో యంగ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ శంకుస్థాపన, మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం, లింగంపేట్ నాగన్న బావి, కామారెడ్డి మున్సిపల్ లో త్రాగునీటి వసతుల కల్పన, తదితర కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారని తెలిపారు. అట్టి కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేసి ట్యాబ్ ఎంట్రీలు త్వరితగతిన చేయాలని, రైతులకు వెంటది వెంట చెల్లింపులు జరిగేలా త్వరితగతిన పూర్తి చేయాలని పౌర సరఫరాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సమగ్ర కుటుంబ సర్వే ఆన్లైన్ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలనీ అన్నారు. ఇప్పటివరకు 83 శాతం ఆన్లైన్ నమోదు జరిగిందని, మిగతా నమోదు వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్, సహాయ పౌర సరఫరాల అధికారి నరసింహారావు, సి. పి. ఒ. రాజారాం, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, మున్సిపల్ డిప్యూటీ ఈ ఈ వేణు గోపాల్, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ సర్కిల్ టు జిహెచ్ఎంసి కార్యాలయంలో మెడికల్ క్యాంపు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక) ప్రజాపాలన విజయోత్సవం సెలబ్రేషన్స్ సందర్భంగా ఉప్పల్ జిహెచ్ఎంసి సానిటేషన్ వర్కర్లకు మెడికల్ క్యాపిటల్ నిర్వహించడం జరిగింది,



# బల్కంపేట ఎల్లమ్మా.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించు: మంత్రి పొన్నం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 3 ( తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ శాసనసభ్యుడిగా ఎన్నికై సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ బల్కంపేట ఎల్లమ్మ,పోచమ్మ ఆలయం ల లో మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే 4 సంవత్సరాలు ప్రజలకు మరింత సంక్షేమం అభివృద్ధి అందించేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని అమ్మవారిని వేడుకున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# నిజామాబాద్ నగరంలో విద్యుత్ షాక్ తో మేస్త్రి మృతి..



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 03 విద్యుత్ షాక్‌తో మేస్త్రీ మృతి చెందిన ఘటన నగరంలోని హబీబ్ నగర్‌లో చోటుచేసుకుంది. ఆటోనగర్‌కు చెందిన షేక్ మిసు(30) మేస్త్రీ పనులు చేసేవాడు. ఈ క్రమంలో మంగళవారం హబీబ్ నగర్‌లోని ఓ అపార్ట్ మెంట్ పనులు చేపడుతుండగా కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి భహిరంగ లేఖ



నిజామాబాద్ జిల్లా (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి. డిసెంబర్ 03

గౌరవనీయులైన ఏనుముల రేవంత్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి
సచివాలయం, హైదరాబాద్.

భహిరంగ లేఖ

విషయంబీ సంవత్సర కాలంపాటు సాగిన మీ కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన అంధకారం లోకి నెట్టబడిన తెలంగాణ రాష్ట్ర భవితవ్యం .ఈ లేఖ ద్వారా మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడగాలి అనుకుంటున్నాను.

సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రజలకు ఏం చేసారని ప్రజాపాలన విజయోత్సవాల పేరిట ప్రజా ధనాన్ని దుర్వినియోగం చెయ్యడానికి నాంది పలికారు.నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ప్రజల తరపున ఈ బహిరంగ లేఖ ద్వారా నేను అడుగుతున్న నా ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్న ఎన్నికల సమయంలో మీరు చేసిన వాగ్దానాలను నెరవేర్చుటలో గడిచిన సంవత్సర కాలంలో తెలంగాణ రాష్ట్రంలో మీ ప్రభుత్వం ఎంతవరకు సఫలీకృతం అయ్యారో నా లేఖకు భహిరంగముగా సమాధానం చెప్పి తెలంగాణ ప్రజల పట్ల మీ యొక్క చిత్తశుద్ధి నిరూపించుకోగలరు.

1. ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో జగనందుకు మీరు చేసిన వాగ్దానం నెరవేర్చనందుకు ఈ విజయోత్సవాలా ?
2. రైతులకు,కౌలు రైతులకు 15000 రూ. రైతుభరోసా ఇవ్వనందుకు ఈ విజయోత్సవాలా ?
3. వ్యవసాయ కూలీలకు 12000 రూ.ఇవ్వడంలో విఫలమైనందుకు ఈ విజయోత్సవాలా ?
4. వరి పంటకు 500 రూపాయలు ఇవ్వనందుకు ఈ విజయోత్సవాలా ?
5. ప్రతి పేదింటి మహిళకు 2500 రూ.ఇవ్వనందుకు ఈ విజయోత్సవాలా?
6. కల్యాణ లక్ష్మి /షాదీముబారక్ తో తులం బంగారం కేవలం మాటలకు పరిమితం చేసినందుకు ఈ విజయోత్సవాలా ?
7. చదువుకునే ప్రతి ఆడపిల్లకు ఎలక్ట్రికల్ స్కూటీ ఇస్తామన్న హామీ ప్రచారానికే పరిమితం చేసినందుకు ఈ విజయోత్సవాలా ?
8. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనందుకు ఈ విజయోత్సవాలా ?
9. యువవికాసం పేరుతో యువతను మోసం చేసినందుకు ఈ విజయోత్సవాలా ?
10. నిరుద్యోగ భృతి 4వేల పేరుతో యువతను మోసం చేసినందుకు ఈ విజయోత్సవాలా ?
11. అంబేద్కర్ అభయ హస్తం పేరిట %ంఎ, ఽ% లకు 12లక్షలు అంటూ దళితులను దగా చేసినందుకు విజయోత్సవాలా ?
12. కార్పొరేషన్ల అభివృద్ధికి 750 కోట్ల నిధులు ఇస్తామని నమ్మబలికి -నమ్మకద్రోహం చేసినందుకు ఈ విజయోత్సవాలా ?
13. విద్యాజ్యోతి పథకం నీరుకార్చి %ాజ, ా% విద్యార్థులకు %ూాజ% 10 వేలు, %×త్వతీ 15000,ఐవస్త్రతీవవ% 25 వేలు,%ూ+% లక్ష రూపాయలు, %వీ.ౣాష్ట్రఅశ్రీ% 5 లక్షలు ఇచ్చినవ్ అని ఈ విజయోత్సవాలా ?
14. బీసీ సంక్షేమానికి ఏడాదికి 20 వేల కోట్ల నిధులు ఇస్తామని బిసిలను మోసం చేసినందుకు ఈ విజయోత్సవాలా ?
15. గొల్లకూరుమలకు 2వ దశ గొర్ల పంపిణీ అంటూ మోసం చేసినందుకు విజయోత్సవాలా ?
16. విద్యార్థులకు ఫీ రియంబర్స్మెంట్ బకాయిలు 6500 కోట్లు ఇప్పటివరకు చెల్లించనందుకు ఈ విజయోత్సవాలా ?
17. అర్హులైన వారికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వనందుకు ఈ విజయోత్సవాలా
18. ఆటో డ్రైవర్స్ కు 12000 ఆర్థిక సహాయం చేస్తామని డ్రైవర్ అన్నల పొట్టగూటి పై కొట్టినందుకు ఈ విజయోత్సవాలా ?
19. బెల్ట్ షాపుల రద్దు అంటూ మద్యం ఏరులై పారుతున్నందుకు ఈ విజయోత్సవాలా ?
20. జూనియర్ న్యాయవాదులకు నెలకు 5 వేలు ఇవ్వనందుకు ఈ విజయోత్సవాలా ?
21. జర్నలిస్టుల సంక్షేమానికి 100 కోట్ల నిధులు కేటాయించనందుకు ఈ విజయోత్సవాలా ?
22. చేయూత పథకం క్రింద 4000 రూ. వృద్దులకు ఫెన్షన్ ఇవ్వనందుకు ఈ విజయోత్సవాలా ?
23. గల్ఫ్ లో మరణించిన వారి కుటుంబాలకు 5 లక్షల రూ. ఇవ్వనందుకు ఈ విజయోత్సవాలా ?
24. గురుకుల పాఠశాలలలో ఆహారాన్ని కలుషితం చేసి విద్యార్థుల ఉసురు తీస్తున్నందుకు ఈ విజయోత్సవాలా ?
25. తెలంగాణాలో డ్రగ్స్ నియంత్రణ చెయ్యడంలో విఫలం అయినందుకు ఈ విజయోత్సవాలా ?
26. హిందువుల ఆరాధ్య దేవి దేవతలపైన, గుడుల పైన జరుగుతున్నా దాడులకు ఈ విజయోత్సవాలా%ౌ?

%ఇట్లు
ధన్ పాల్ సూర్యనారాయణ
నిజామాబాదు అర్బన్ శాసనసభ్యులు (17)

# కొమ్ముగూడెం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ



మానుకోట జిల్లా లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లయన్ రొయ్యురు సురేష్, మేనేజింగ్ డైరెక్టర్, సెక్రటరీ డాక్టర్ లయన్ ధరావత్ రెడ్డి నాయక్, తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లావుడియా మనోహర్ చౌహన్, ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లావుడియా మనోహర్ చౌహన్ మాట్లాడుతూ, శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు కొమ్ముగూడెం, లక్ష్మీపురం గ్రామం నందు ఉచిత కంటి శిబిరం నిర్వహించడం చాలా సంతోషం అని అన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాలలో పేదలకు కంటి పరీక్షలు చేసి ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్ చేయడం, పేదవారికి, ముసలివారికి కంటిని ప్రసాదించడం చాలా గొప్ప పని అని పేర్కొన్నారు. శ్రీ సత్య లయన్ చారిటబుల్ కమిటీ హాస్పిటల్ వారు ప్రసాదించడం,మహబూబాబాద్ జిల్లాలో అన్ని ప్రాంతాలలో క్యాంపులు నిర్వహించి, ఉచితంగా ఆపరేషన్లు చేయడం చాలామందికి కంటి చూపును ప్రసాదించి, జీవితంలో మరోసారి చూపులు ప్రసాదిస్తున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా కొమ్ముగూడెం, లక్ష్మీపురంలో ఉన్న గ్రామ ప్రజలకు కంటి వైద్య శిబిరంలో 150 మంది వైద్యపరీక్షలుచేయించుకున్నారు. పేదవారికి చూపుని ప్రసాదిస్తున్న శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ యజమానియానికి ధన్యవాదాలు అని అన్నారు.కొమ్ముగూడెం, లక్ష్మీపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాల నందు న్యూట్రిషన్ కిడ్స్ అందజేశారు.ఈ ఉచిత కంటి పరీక్ష శిభిరం, న్యూట్రిషన్ కిడ్స్ పంపిణీ

# బంగారు వ్యాపారి హత్య కేసును ఛేదించిన పోలీసులు



## - పథకం ప్రకారం వ్యాపారి హత్య. 70లక్షలు స్వాధీనం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్.

వ్యాపారంలో నష్టం వచ్చిందని ఆ అప్పుల నుండి బయట పడడానికి తనను నమ్మిన బంగారు వ్యాపారి దగ్గరున్న సొమ్మును కాజేసి నిండు ప్రాణాలు తీసి కటకటాల పాలయ్యారు కొందరు ప్రబుద్ధులు.మంగళవారం రోజు సాయంత్రం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పటు చేసిన విలేకరుల సమావేశంలో బంగారు వ్యాపారి హత్య కేసుకు సంబంధించి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ వివరాలు వెల్లడించారు.ఈ హత్య కేసులో నిందితులుఎ-1: దీపక్ మాలి తండ్రి షోహన్ లాల్ మాలి, వయస్సు 24 సం.లు, కులం: మార్వాడి, వృత్తి : బంగారు వ్యాపారం, గ్రామం గురబచ్చరాజ్ గ్రామం, చంద్రావల్ నగర్ మండలం, సోజత్ తాలూకా, పాళీ జిల్లా, రాజస్తాన్ రాష్ట్రం, ప్రస్తుతం బిజనపల్లి గ్రామం %ఱ% మండలం, నాగర్ కర్నూల్ జిల్లా.ఎ-2: రమేష్ మాలి తండ్రి షోహన్ లాల్ మాలి, వయస్సు: 22 సం.లు, కులం: మార్వాడి, వృత్తి : బంగారు వ్యాపారం, గ్రామం దవస్టియోకా బస్ గురబచ్చరాజ్ గ్రామం, చండావల్ నగర్ మండలం, సోజత్ తాలూకా, పాళీ జిల్లా, రాజస్తాన్ రాష్ట్రం, ప్రస్తుతం బిజనపల్లి గ్రామం %ఱ% మండలం, నాగర్ కర్నూల్ జిల్లా,%ూా%-3: జగదీష్ భార్వాడ్ తండ్రి బైరారం, వయస్సు: 26 సం.లు, కులం: %ాజ%-మేఘ్వాల్, వృత్తి: విద్యార్థి గ్రామం వృత్తి విద్యార్థి మేఘ్వల్కో బస్, హిరవాస్ గ్రామం, గుడరాం సింగ్ మండలం, సోజత్ తాలూకా, పాళీ %ూా%-4: ముఖేష్ మేఘ్వాల్ 5/0 ఉమరాం, వయస్సు: 27 సం.లు, కులం: %ాజ%-మేఘ్వాల్, వృత్తి : పెయింటర్, గ్రామం మలియోంక బస్, గురబచ్చరాజ్ గ్రామం, చండవల్ మండలం, సోజత్ తాలూకా, పాళీ జిల్లా, రాజస్తాన్ రాష్ట్రం,రాజస్థాన్ కు చెందిన దీపక్ అనే వ్యక్తి నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలో ధనలక్ష్మి నగల దుకాణం నిర్వహిస్తున్నాడు. గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన శేషు బంగారు, వెండితో తయారు చేసిన నగలను నాగర్ కర్నూలు, బిజినపల్లి, ఇతర సమీప ప్రాంతాల్లోని దుకాణాలకు సరఫరా చేసి నగదును తీసుకెళ్ళేవాడు. అతని దగ్గరనే బంగారు ఆభరణాలను తీసుకునేవాడు అయితే రాజస్తాన్ రాష్ట్రానికి చెందినా దీపక్ వ్యాపారంలో నష్టం వచ్చి అప్పులు చేసి, ఆర్థిక ఇబ్బందుల కలిగినందున, తన షాపు కు రేగులేర్ గా వచ్చే బంగారు వ్యాపారి శేషు వచ్చినప్పుడు అతనితో ఎక్కువ బంగారం మరియు డబ్బులు ఉన్నది. చూసి ఎలాగైనా తను చేసిన అప్పులు తీర్చాలనే ఉద్దేశంతో శేషును తుదిముట్టించి అట్టి బంగారు మరియు డబ్బులను దోచుకోవాలనే ఉద్దేశంతో రాజస్తాన్ లో వున్న తన తమ్ముడు రమేష్ కు ఫోన్ చేసి తన పథకం గురించి చెప్పిగా అతను ఒప్పుకొని అట్టి విషయం నిందితులు జగదీశ్ మరియు ముకేష్ లకు చెప్పగా వారు కూడా ఒప్పుకునారు.పతకం ప్రకారం తేది 21.11.2024 రోజు రమేష్ తన తో పాటు నిందితులు జగదీశ్ మరియు ముకేష్ లను జైపూర్ నుండి హైదరాబాద్ కు దీపక్ బుక్ చేసిన ఫ్లైట్ లో వచ్చి జడచెర్ల వద్ద ఉండగా, వారిని తీసుకొనిరావటానికి వెళ్ళుచున్న దీపక్ కు శేషు, ఫోన్ చేసి నాకు ఇవ్వాల్సిన డబ్బులు ఇస్తే నేను మహబూబ్ నగర్ వెళ్ళాలని చెప్పగా, దీపక్ తన బొలెరో లో రాజస్తాన్ నుండి వచ్చిన ఆ ముగ్గురిని జడ్చర్ల నుండి బూత్పూర్ మీదుగా బిజినేపల్లికి వస్తూ పథకం ప్రకారం వారిముగ్గరిని మంగనూర్ గ్రామంలో ఆంజనేయస్వామి గుడివద్ద దింపేసి, బిజినేపల్లికి వచ్చి మద్యాహ్నం అందాజా 2:30 గంటలప్పుడు తన షాప్ కు వచ్చిన బంగారు వ్యాపారి శేషుకి తను ఇవ్వవలిసిన పాత బాకి డబ్బులు రూ.6,50,000/- ఇచ్చి మహబూబ్ నాగర్ కు వెల్లుతున్నానని చెప్పిన శేషును పథకం ప్రకారం నేను కూడా మహబూబ్ నాగర్ కు వస్తున్నానని శేషు ను తన బొలెరో లో ఎక్కించు కొని బూత్పూర్ వైపు వెల్లుచూ ఇదివరకే మంగనూర్ లో ఉన్న ఆ ముగ్గురిని తన కారులో ఎక్కించుకొని కొద్ది దూరం వెళ్ళిన తరువాత నిందితుడు జగదీశ్ మరియు రమేష్ లు కలిసి, శేషును చేతులతో గట్టిగా అతను స్పృహ కోలుపోగా శేషు చేతిలో ఉన్న ఫోన్ ను తీసుకొని హైవే పై వెళ్ళుచు నీల్లున్న వాగులోకి విసిరేసి ఎవరులేని ప్రాంతం కొరకు వెతుకుచూ చిన్నంబవి మండలం వెలగొండ గ్రామ సమీపంలో స్పృహలోకి వచ్చిన శేషును ఆ నలుగురు కలిసి అక్కడే అదే బొలెరో లో తువాలతో ముక్కు నోరు మూసి ఉపిరి ఆడకుండా చేసి చంపి బీటీ రోడ్ ప్రక్కన గుంతలో పడవేసి మృతుని బంగారు ఆభరణాలు మరియు నగదు దోచుకెల్లిచూ సాక్షం ఉండకూడదని అతని ఖాలీ బ్యాగ్ లో శేషు వస్తువులు బట్టలు పెట్టి బుద్దారం గండి చెరువులో పడవేసి వెల్లినామని నిందితులు నలుగురు వారు చేసిన నేరం ఒప్పుకున్నారు.ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన వనపర్తి సీఐ, కృష్ణ, సిసిఎస్ సీఐ, రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, సి సి ఎస్ ఎస్సైలు, రామరాజు,వేణు తిరుపతి రెడ్డి, గోపాల్పేట ఎస్సై నరేష్,వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, పోలీసు సిబ్బందిని క్యాష్ రివార్డ్ తో జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అబినధించారు.ఈ సమావేశంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పి, రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు. వనపర్తి సీఐ, కృష్ణ, సిసిఎస్ సీఐ, రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, సి సి ఎస్ ఎస్సైలు, రామరాజు,వేణు తిరుపతి రెడ్డి, గోపాల్పేట ఎస్సై నరేష్,వనపర్తి పట్టణ ఎస్సై,హరిప్రసాద్, పోలీసు సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఏడాది పాలనలో అద్భుత విజయాలు సాధించాం







రామగుండం డిసెంబర్ 3. (నిజం చెపుతా%శీ%) -ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతాం-అభివృద్ధి పనులకు సీఎంచే శంకుస్థాపన -పత్తిపాక రిజర్వాయర్‌పై స్పష్టమైన ప్రకటన-పెద్దపల్లిలో సభను విజయవంతం చేయాలిడిసెంబర్ ,4 వ తేది. బుధవారం రోజున యువశక్తి యువవికాస విజయోత్సవ సభ సందర్భంగా.. పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని పెద్దపెల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో.. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఆధ్వర్యంలో... మంగళవారం రోజున ఏర్పాటు చేసిన పత్రిక, మీడియా సమావేశంలో రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రెడ్డిని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మీడియా సమావేశంలో మాట్లాడుతూ..బుధవారం పెద్దపల్లిలో యువ వికాస విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క,వివిధ శాఖల మంత్రులు బహిరంగ సభలో పాల్గొననున్నారని మంత్రి తెలిపారు.ఉమ్మడి జిల్లాలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయనున్నట్లు పేర్కొన్నారు.పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేస్తారని తెలిపారు.ప్రాజెక్టు సర్వే కోసం నిధులు కేటాయింపు చేస్తారని వివరించారు.పెద్దపల్లి ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు ప్రకటన కూడా చేయనున్నారని తెలిపారు.పెద్దపల్లి, సుల్తానాబాద్ బైపాస్ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన,జిల్లా కేంద్రంలో రూ.5కోట్లతో స్వశక్తి మహిళా ప్రాంగణం భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో రూ. 60 కోట్లతో ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణ పనులకు, మంథనిలో ఆర్అండ్‌బీ పెండింగ్ రోడ్ల పూర్తికి శంకుస్థాపనలు చేస్తారన్నారు.రూ.10 కోట్లతో అంతర్గాంలో, మంథని గంగపురిలో, పోతారం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లిలో బండ్లవాగు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పూర్తికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలోని పెద్దపల్లి,సుల్తానాబాద్, మంథని,రామగుండం మున్సిపాలిటీల పరిధిలో రూ.51 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను సీఎం ప్రారంభించనున్నట్లు వివరించారు.ఓదెల మండలం రూపునారాయణపేట వద్ద మానేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ.80 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేస్తారని,కాల్వశ్రీరాంపూర్ నుంచి మొట్లపల్లి రూ. 25కోట్లతో,పీడబ్ల్యు రోడ్ నుంచి ఎల్లంపల్లి వరకు రూ.7 కోట్లతో రోడ్ల నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేస్తారన్నారు.రూ.6కోట్లతో గర్రెపల్లి నుంచి ఎలిగేడు వరకు రహదారి విస్తరణ,రూ.5కోట్లతో హుస్సేన్ మియా వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణానికి,రూ.12 కోట్లతో సుగ్లాంపల్లి నుంచి ధూళికట్ట వరకు రహదారి విస్తరణ పనులకు సీఎం శంకుస్థాపన చెస్తారని మంత్రి తెలిపారు. రామగుండంలో రూ. 60 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు,మంథనిలో బ్రిడ్జి,రోడ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేస్తారని మంత్రి పేర్కొన్నారు. మంథని ప్రభుత్వ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ..పనులకు శంకుస్థాపన చేస్తారని, గుంజపడుగులో 30 పడకల ఆస్పత్రి నిర్మాణం,పెద్దపల్లి 50 పడకల ఆస్పత్రిని,150 పడకల ఆస్పత్రిగా.. అప్‌గ్రేడ్ చేసే పనులను సీఎం ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు.పెద్దపల్లి రూరల్, మహిళా,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లతోపాటు, ఎలిగేడులో పోలీస్ స్టేషన్ ఏర్పాటు పై ప్రకటన చేస్తారని తెలిపారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణానికి అన్ని హంగులతో పనులు నిర్వహించేలా శంకుస్థాపన చేయడంతోపాటు, ఆర్అండ్‌బీ,పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు.రూ. 23వేల కోట్ల రూపాయలతో,రాష్ట్ర వ్యాప్తంగా 2లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. జిల్లాలో 60,619 రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు.సీఎం సభలో 500 మందికి సింగరేణి ఉద్యోగాల నియామకాలు,గ్రూప్- 4,ఇతర ఉద్యోగాలు దాదాపు 8500 మందికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా..నియామక పత్రాలు అందించనున్నట్లు మంత్రి తెలిపారు.సీఎం సభకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, యువత,మహిళలు,అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని మంత్రి శ్రీధర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కార్పొరేషన్ల చైర్మన్లు జనక్ ప్రసాద్,ప్రకాశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప,మినుపాల ప్రకాశ్‌రావు, నాయకులు ఊట్ల వరప్రసాద్,బుషనవేని సురేశ్ గౌడ్,బండారి రామ్మూర్తి,నూగిళ్ల మల్లయ్య,మస్రత్,సర్వర్ పాషా,ముడుసు సాంబరెడ్డి,బొడ్డుపల్లి శ్రీనివాస్,భూతగడ్డ సంపత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కులాంతర వివాహితులకు రక్షణ చట్టం చేయాలి

## నాగమణి కులదురహంకార హత్యకిపాల్పడిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

## మిర్యాలగూడ లో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 03:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కులాంతర వివాహితులకు రక్షణ చట్టం చేయాలని కులావివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ లోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు గ్రామానికి చెందిన కొంగరి నాగమణి అనే కానిస్టేబుల్ నవంబర్ 10న యాదగిరి గుట్టలో శ్రీకాంత్ అనే దళిత యువకుడిని కులాంతర వివాహం చేసుకున్నది. నాగమణికీ తల్లి తండ్రి లేరు.ఆ కుటుంబానికి కొంత అస్తి ఉంది తక్కువ కులం వాడిని పెళ్లి చేసుకోవడమే కాకుండా ఆస్తి లో వాటా తీసుకుంటుందని నాగమణి తమ్ముడు ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. తక్కువ కులం వాడిని పెళ్లిచేసుకుంటావా అంటూ డ్యూటీకి వెళ్తున్న కానిస్టేబుల్ నాగమణి తోబుట్టువైన తన తమ్ముడు పరమేష్ కారుతో వెనుక నుంచి స్కూటీని ఢీకొట్టి వేట కోడవలితో నరికి చంపాడు. ఈ దారుణ ఘటన అగ్రకులదురహంకారం తో జరిగింది. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సహం లేక పోవడంతో ఇలాంటి కులదురహంకారహత్యలు బహిరంగంగా జరుగుతున్నాయని అన్నారు. గతంలో మిర్యాలగూడకు చెందిన మారుతి రావు తన బిడ్డ అమృత తక్కువ కులానికి చెందిన ప్రణయ్ ని పెళ్లి చేసుకుంటే అతికిరాతకంగా చంపాడు, అదే రూపంలో నాగమణి తమ్ముడు పరమేష్ కూడా కులదురహంకార హత్యకు పాల్పడ్డాడు కేవీపీఎస్ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ హత్యకు ప్రోత్సహించిన వారిని హత్య చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కేవిపిఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. దళితుడి వివాహం చేసుకున్నందుకు హత్య చేసిన పరమేష్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు హత్యానేరం కింద కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు నాగమణి భర్త శ్రీకాంత్ కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పిస్తూ శ్రీకాంత్ కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను,రాష్ట్ర కమిటీ సభ్యులు రేమిడాల పరుశరాములు బొట్టు శివకుమార్ జిట్టా నగేష్ కోడిరెక్క మల్లన్న గాదె నర్సింహా దైదా శ్రీను వంతెపాక కృష్ణ పెరిక విజయ్ పుల్లెమ్లా శ్రీకర్ దేవయ్య జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యంగ దినోత్సవ వేడుకలు






**భీమారం, డిసెంబర్ 03(తెలంగాణ పత్రిక ):**భీమారం మండల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగ దినోత్సవం వనరుల కేంద్రం నందు మండల విద్యాధికారి సమక్షంలో నిర్వహించారు. ప్రపంచ దివ్యాంగ దినోత్సవంలో భాగంగా దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్బంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ, దివ్యాంగ పిల్లలకు విద్యాపరంగా అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలను అందజేస్తుందని పిల్లలందరూ బాగా చదువుకోవాలని అన్నారు. ప్రత్యేక ఉపాధ్యాయులు ఐ ఇ ఆర్ పి సమ్మయ్య మాట్లాడుతూ, తెలంగాణ సమగ్ర శిక్ష విభాగం నందు మండల కేంద్రంలో దివ్యాంగ పిల్లల విద్యా బోధనకు సంబంధించి భవిత కేంద్రం ఏర్పాటు చేశారని, ఈ భవిత కేంద్రంలో దివ్యాంగ పిల్లలకు విద్యా బోధనతో పాటు తల్లిదండ్రులకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, దివ్యంగా పిల్లలకు ప్రభుత్వం ద్వారా అందించే ఉపకరణాలను అందించడం సదరం సర్టిఫికెట్లు క్యాంపులకు తీసుకెళ్లడం, గ్రహణ మొర్రి ఆపరేషన్లు ఉచితంగా చేపించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు ఇబ్బంది పడుతూ ఒకరి సహాయంతో వచ్చే దివ్యాంగ పిల్లలకు ఎస్కార్ట్ అల్లోవేన్స్ ఇప్పించడం పాఠశాలకు రాలేనటువంటి పిల్లలకు ఇంటి వద్ద విద్య అందించడం లాంటి కార్యక్రమాలు తెలంగాణ సమావేశ విద్యాశాఖ విభాగం ఆధ్వర్యంలో ప్రతి మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, దివ్యంగా పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆటల పోటీలలో పాల్గొన్న దివ్యాంగ పిల్లలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం దివ్యాంగ పిల్లలు తల్లిదండ్రులకు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమలో భీమారం మండల విద్యాధికారి కే.సురేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ.వెంకటేశ్వర్ రావు, దివ్యాంగ పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయలు ప్రత్యేక ఐ ఇ ఆర్ పి సమ్మయ్య, ఏం ఐ ఎస్ సునీల్, సి సి ఓ ఇంతియాజ్, సి ఆర్ పి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను సాక్షులను బెదిరిస్తున్న నిందితులపై కేసు నమోదు చేయాలి

## డిబిఎఫ్ డిమాండ్




**సిద్దిపేట,డిసెంబర్03(తెలంగాణ పత్రిక):**కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముద్దాపురం గ్రామంలో దళితులపై దాడి చేసిన కేసులో బాధితులను సాక్షులను కేసు ఉపసంహరించుకోవాలని బెదిరిస్తూ సాంఘిక బహిష్కరణకు పాల్పడుతున్న నిందితులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ డిమాండ్ చేశారు. నిందితులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ ,సిద్దిపేట పోలీస్ కమిషనర్, కుకునూర్ పల్లి ఎస్సై ని బాధితులతో సాక్షులతో కలిసి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ 2021 సంవత్సరంలో దసరా వేడుకల్లో దళితుల పై దాడి చేసిన సంఘటనలో 19 మందిపై కేసు నమోదు అయిందన్నారు. అన్నారు. ప్రస్తుతం కేసు సంగారెడ్డి ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక కోర్టులో ట్రయల్ జరుగుతున్నందున కేసును ఉపసంహరించుకోవాలని నిందితులైన తుమ్ శ్రీకాంత్ తదితరులు బాధితులను, సాక్షులను బెదిరిస్తూ భయాబంతులకు గురి చేస్తున్నారన్నారు. బాధితులతో సాక్షులతో ఎవరు మాట్లాడొద్దని మాట్లాడితే 50 వేల జరిమానా విధిస్తామని హెచ్చరిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా బాధితుల సాక్షుల ను పనులకు పిలవద్దని వారి ఇండ్లలో పాలు పోయొద్దని వారి ఇల్లు కట్టదని వారికి వ్యవసాయనికి నీరు అందించద్దని తదితర రూపాల్లో వేధిస్తున్నారన్నారు. కనుక బాధితులకు సాక్షులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు సాంఘిక బహిష్కరణకు ప్రయత్నిస్తున్న నిందితులపై మరో కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. బాధితులను సాక్షులను బెదిరిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యం చేస్తున్నారని కమిషనర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో డిపిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులికల్పన, జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు, జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్ బాధితులైన రాజవ్వ పెద్ద నరసయ్య సాక్షులు ప్రతాప్ అనురాధ స్వప్న కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ



**తెలంగాణ పత్రిక ఖమ్మం (డిసెంబర్ 3)** వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు వీలు చైర్లు పంపిణీ చేశారు విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ముఖ్య పాల్గొని దివ్యాంగుల గురించి మాట్లాడుతూ, ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగులకు అందిస్తున్న సహాయ సహకారాలను గురించి వివరించారు అనంతరం దివ్యాంగ బాల బాలికలకు ఉపకరణాల చైర్మన్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది సమగ్ర శిక్ష అభియాన్, తెలంగాణ ప్రభుత్వం అందించిన వీల్ చైర్లు, రొలేటర్లు, వినికిడి యంత్రాలు గుర్తించబడిన పిల్లలకు ఉచితంగా అందించటం జరిగింది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం జరిగింది. మండలం లోని దివ్యాంగ బాలికలకు డాక్టర్ శ్వేత సహాయ సహకారాలతో శానిటరీ నాప్కిన్స్ అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎస్. వైరా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.మాధవ రావు, హైస్కూల్ హెచ్.ఎమ్. మల్లీశ్వరి, పి.ఎస్. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు స్వప్న , ఉపాధ్యాయులు సైదులు, వాసు, లక్ష్మి, ప్రత్యేక ఉపాధ్యాయుల వసంత, ఓ.ఎస్. పద్మావతి, సైదమ్మ యం.ఆర్.సి. సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములలో ఉన్న బహుళ నిర్మాణాలను కూల్చి వెయ్యాలి

## ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్



**( తెలంగాణ పత్రిక) వెంకటాపుర డిసెంబర్ 3** వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ 5వ షెడ్యూల్డ్ భూభాగంలో 1/59,1/70, పేసా చట్టాలను అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా 1970 సంవత్సరం తర్వాత గిరిజనేతరులు వలసలు వచ్చి వ్యాపారాలు చేస్తూ ఏజెన్సీ ప్రాంతంలో విచ్చలవిడిగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బహుళ అంతస్థుల భవనాలు ప్రభుత్వం లో నిర్మిస్తున్నారు. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా క్రయావిక్రయాలు చేస్తూ ఆదివాసి చట్టాలను కఠినంగా అమలు చేయాల్సిన అధికారులు చట్టాలను మర్చిపోయినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1/59,1/70, పేసా చట్టాలకు విరుద్ధంగా షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి తెగల అన్యాక్రాంతమును అడ్డుకునే అధికారం ఉంటుంది 1/70(డి)ప్రకారం అక్రమ వ్యాపార దుకాణాలు మరియు బహుళ నిర్మాణ కట్టడాలను నిరోధించే అధికారం ఉన్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఎవరిస్తున్నారని వాపోయారు. వెంకటాపురం(%%) సర్వే నెం:68,69 ప్రభుత్వ భూములలో అక్రమంగా 1970సం,తర్వాత వలసలు వచ్చి వ్యాపారాలు చేస్తూ నూతనంగా నిర్మించిన గిరిజనేతరులపై %బు=% కేసులు నమోదు చేయాలని మరియు ఇంటి పన్నులను రద్దు చేయాలని వాటిని కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, కుర్సం ముత్తయ్య, మీడియం పెద్ద ముత్తయ్య, కుంజ సంతోష్, మడకం ప్రసాద్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీం కాలనీ ఆదివాసీల భూములను అసైన్మెంట్ చేయాలి...

## జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనేం సాయి దొర



**(తెలంగాణ పత్రిక) వెంకటాపురం డిసెంబర్ 3**ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని మంగళవారం కొమరం భీం కాలనీ ఆదివాసులతో సమావేశం తాటి లక్ష్మయ్య అధ్యక్షతన అత్యవసర సమావేశంఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర పాల్గొని మాట్లాడుతూ కొమరం భీమ్ కాలనీ ఆదివాసీలు గత 30 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నా ప్రభుత్వ భూమిని తక్షణమే అసైన్మెంట్ చేసి పట్టాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు కొమరం భీం కాలనీ ఆదివాసీలు ప్రభుత్వ భూమిని సాగుచేసుకుంటున్న ఇంతవరకు పట్టాలు రాకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే గ్రామానికి చెందిన కొంతమంది గిరిజనేతరులు ప్రభుత్వ భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకొని రెవెన్యూ అధికారులకు మూడు పూలు చెల్లించి అక్రమ పట్టాలు అడ్డదారిలో తీసుకుంటుంటే మాత్రం అది తప్పు కాదా? ఆదివాసీలు ప్రభుత్వ భూమిపై సాగులో ఉంటే తప్ప అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఆదివాసీలకు 5వ షెడ్యూల్ ప్రకారంగా ప్రభుత్వ భూములపై ఆదివాసీలకే హక్కు ఉంటుందని ఐక్యరాజ్య సమితి చెబుతున్నప్పటికీ అధికారి యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కొమురం భీమ్ కాలనీ ఆదివాసీలు ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నారని ఇంతవరకు రెవెన్యూ అధికారులు ఎందుకు సర్వే చేయలేదని ఆయన మండిపడ్డారు కొమరం భీం కాలనీ ఆదివాసీల భూములను అసైన్మెంట్ చేసి పట్టాలు మంజూరు చేయాలని లేని పక్షంలో ఆదివాసీలతో ఉద్యమ బాట పట్టక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో తాటి మనోజ్,భీమయ్య,లక్ష్మయ్య తాటి రాజేష్, అనీల్,సురేష్,సమ్మక్క,సుక్కమ్మ తదితరులు కొమరం భీం ఆదివాసులు పాల్గొన్నారు.

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం కాచారం పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది





**వాజేడు మండల తెలంగాణ పత్రిక డిసెంబర్ 3.** వాజేడు మండల కేంద్రంలోని కాచారం పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి టి వెంకటేశ్వర్లు, హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమ తప్పకుండా రోజు పాఠశాలకు హాజరుకావాలని ప్రభుత్వం అందించే స్కాలర్షిప్ వంటి పథకాలు ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగింది. అలాగే విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులందరికీ తగిన ప్రోత్సహక బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాచారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాసరావు, మరియు రాంబాబు, ఇర్ప దుర్గా నందు, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ లక్ష్మి, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# అధికారుల నిర్లక్ష్యం గ్రామపంచాయతీ ట్రాక్టర్ చోరీ

## పోలీస్ స్టేషన్ సమీపంలో ట్రాక్టర్ దొంగలిస్తే మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రజల పరిస్థితి ఏంటి..?






**తెలంగాణ పత్రిక, మిర్యాలగూడ డిసెంబర్ 03:**అధికారుల నిర్లక్ష్యంతో గ్రామపంచాయతీ ట్రాక్టర్ చోరీకి గురైంది. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం కేంద్రంలో గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్ ను సోమవారం రాత్రి దొంగలు ఎత్తుకెళ్లారు. పోలీస్ స్టేషన్ కు 20 మీటర్ల సమీపంలో గ్రామపంచాయతీ ఎదురుగా ఉన్న ట్రాక్టర్ ను దొంగతనాలకు పాల్పడితే మారుమూల గ్రామాల్లోని ప్రజలు పరిస్థితి ఏంటి...? ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పోలీస్ లు రాత్రి సమయాలలో పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలను నిర్మూలించాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామపంచాయతీ సెక్రటరీ ఫిర్యాదు మేరకు చోరీ జరిగిన ఘటన స్థలాన్ని వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు పరవేక్షించి త్వరలో నిందితులను పట్టుకుంటామని తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల,డిసెంబర్ 03(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**రాయికల్ మండలం కుమ్మరిపల్లి కి చెందిన వెంకటేశ్వర రావు కూతురు సుప్రియ దుబాయ్ లో ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. గ్రామానికి చెందిన యూత్ నాయకులు వద్లూరి శేఖర్,అశోక్ నానమ్మ గంగమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాముని నరేష్ తల్లి లక్ష్మి అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంట మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,మండల అధ్యక్షులు రవీందర్ రావు,నాయకులు కోల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ స్వప్న వెంకటేశ్వర రెడ్డి,రాజేందర్,మాజీ ఉప సర్పంచ్ బొంగు రాజు,విలేజ్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ బొంగురాజు, గంగయ్య,నవీన్,రాజు,అరుణ్,భాషం,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కార్యదర్శి నియామక పత్రం అందుకున్న అంగోతు వీరాసింగ్

## -తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు

**నర్సంపేట డిసెంబర్ 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలానికి చెందిన అంగోతు వీరాసింగ్ వారి తల్లిదండ్రులు ద్వాలమ్మ మంగ్య నాయక్, చిన్నకుమారుడు వీరాసింగ్ 1982 /మార్చి20/ ధర్మత0డ (పాపయ్యపేట ) గ్రామంలో జన్మించారు, 2001 నుండి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ యూత్ మండల మరియు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి గా 2019 ధర్మతాండ తొలి సర్పంచ్ గా అరుణ వీరాసింగ్ ఎన్నికయ్యారు తెలంగాణ మలిదశ ఉద్యంలో 2009 నుండి అనేక కార్యక్రల్లో చురుకుగా పాల్గొంటూ అనేకసార్లు, అరెస్టులు, బైండోవర్స్,లాటిలదెబ్బలకు ,తూటాలకు భయపడకుండా తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక పాత్ర పోషించడం జరిగింది .తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ , రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి,చేస్తున్న పోరాటానికి మద్దతు గా తెలంగాణ ఆత్మగౌరం , సంక్షేమం కోసం,నాపై నమ్మకం తో నన్ను రాష్ట్ర కార్యదర్శి గా నియమించిందుకు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్ అడ్వకేట్ , నియామక పత్రం అందజేశారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత

**జగిత్యాల,డిసెంబర్ 03(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**జగిత్యాల జిల్లాలోని బుగారం మండలం లో చిన్నపూర్ గ్రామం లో పిఎసిఎస్ ధర్మపురి మండలం నేరెళ్ళ,రాజారామ్ మరియు మగ్గిడి గ్రామాలూ వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత ఆకస్మి కంగా తనిఖీ నిర్వహించారు తూకం వేసిన వడ్లను వెంటనే రాయిస్మిల్లు లకు కు తరలించాలని వర్షం పడినచో కుప్పల పై టర్పైన్ లను కప్పాలని దాన్యం తడువకుండా చూడాలని రైతులకు అధికారులను సూచించారు ఎప్పటికప్పుడు డాటా నమోదు చేయుటకు తెలిపి నారు జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత వెంట



మండల ఎమ్మార్వో లు సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:03తెలంగాణ దినపత్రిక** :మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు కోగ మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి తేతుల మీదుగా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన షేక్ అశోక్ గౌడ్ 60000 వేల రూపాయల చెక్కు వడ్ల వీరయ్య కు 13500 నాసంపల్లి వద్ది శేఖర్ కి 14,500 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఒక వరం లాంటిదని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ స్వప్న కిషోర్ గౌడ్ , నాయకులు అశోక్ గౌడ్ విష్ణు సారా ప్రతాప్ గౌడ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం వితరణ

**వలిగొండ మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 3.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 200 మంది అయ్యప్ప స్వామి భక్తులకు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని బాలశెట్టి వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో. అన్నదానం వితరణ నిర్వహించినారు. ముందుగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభం చేసినారు .గురు స్వామి మురళి ఆధ్వర్యంలో బాలిశెట్టి ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములు బాలిశెట్టి కుటుంబ సభ్యులను ఆశీర్వదించి భగవంతుని ఆశీస్సులు కలగాలని తీర్థప్రసాదాలు అందజేసినారు.



# సి ఎం ఆర్ ఏఫ్ చెక్కులు పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు

చొప్పదండి, తెలంగాణ పత్రిక డిసెంబర్ 03 చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు గుమ్లాపూర్ గ్రామంలో లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తురి మహేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, చొప్పదండి పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు , వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగల రాజేందర్,మాజీ జెడ్పీటీసీ దుంపల మోహన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలపూరి శ్రీకాంత్, గ్రామ కార్యదర్శి, వెల్మ రఘుపతి రెడ్డి, మండల మల్లేశం, రాములు, లక్ష్మారెడ్డి, రాజయ్య, కనుకయ్య, సత్తయ్య, ఐలేందేర్, అనిల్, వెంకటేష్, అంజయ్యా, తదితరులు పాల్గొన్నారు.



# మద్దుకూరు కొనుగోలు కేంద్రంలో ధాన్యం కాంటాలు

## గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ.

చంద్రుగొండ మండలం డిసెంబర్ 03 ( తెలంగాణ పత్రిక). చంద్రుగొండ మండల పరిధిలోని మద్దుకూరు గ్రామంలో గుంపెన సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటాలను మంగళవారం గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని సూచించారు. దళారులకు ధాన్యాన్ని అమ్ముకోవద్దని కొనుగోలు



కేంద్రంలోని అమ్ముకోవాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు దగ్గరుండి కాంటాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అద్వర్యంలో కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి నివాళులు అర్పించారు






**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 03 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ అద్వర్యంలో కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబెర్ మాట్లాడుతు తెలంగాణ మలి దశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారి అతను చేసిన త్యాగంనీ వెలకట్టలేనిదని అన్నారు ఈ కార్యక్రమంలో మోచి గణేష్, చాకలి మహేష్,రమేష్ యాదవ్,శివసూరి,గౌస్,నల్లోల సాయిలు,బోర్లం అనిల్ ,ఆటో మౌలా,జావీద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకాంత చారి వర్ధంతి సందర్భంగా మొక్క నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య

**నర్సంపేట డిసెంబర్ 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్ లో ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య కాజోజు శ్రీకాంత చారి వర్ధంతి సందర్భంగా రావి మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి పశుపక్ష జీవుల కొరకు నేను నాటిన ఈ రావి మొక్క వటవృక్షంగా మారి గాలి నీడ మంచి వాతావరణం అందించడానికి రావి మొక్క నాటడం జరిగింది. నాటిన ఈ మొక్క చెట్టును పెంచే బాధ్యత నాదేనన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి విద్యార్థి యావత్ తెలంగాణలో రాష్ట్ర సాధనకై ముందడుగు వేసినా విద్యార్థి అమరుడైన శ్రీకాంత చారి కి సమ్మయ్య ఘన నివాళులర్పించారు.



# పెద్దపల్లి మాజీ ఎంపీ కొట్టే భూపతి మీ పరమశించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక)**పెద్దపల్లి మాజీ ఎంపీ గొట్టే భూపతి సతీమణి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తల్లి గొట్టే శాంత అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం తో వారి నివాసం కరీంనగర్ వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు , మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల (తెలంగాణ పత్రిక )డిసెంబర్ 3.**కోరుట్ల పట్టణంలో ఒక కోటి నలపై మూడు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించబోయే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కోరుట్ల పట్టణ నీటి సరఫరా కోసం అమృత్ స్కిం కింద నలపై మూడు కోట్లతో నిర్మించబోయే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ఈకార్యక్రమంలో మునిసిపాలిటీ కమీషనర్, చెర్మన్ కార్యకర్తలు,వార్డ్ కౌన్సిలర్,లు తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్ సర్కిల్ టు జిహెచ్ఎంసి కార్యాలయంలో మెడికల్ క్యాంపు





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక)** ప్రజాపాలన విజయోత్సవం సెలబ్రేషన్స్ సందర్భంగా ఉప్పల్ జిహెచ్ఎంసి సానిటేషన్ వర్కర్లకు మెడికల్ క్యాపిటల్ నిర్వహించడం జరిగింది,

# బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో గురుకుల బాట కార్యక్రమం

## -విద్యార్థుల స్థితి గతులు తెలుసుకోవడానికి

**నర్సంపేట డిసెంబర్ 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**తెలంగాణ ఉద్యమ నేత %ం% నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మరియు బీ ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర పిలుపు మేరకు.. నర్సంపేట నియోజకవర్గం బి ఆర్ ఎస్ వి నాయకులు సదిరం వినయ్ మరియు నర్సంపేట బి ఆర్ ఎస్ వి పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్ ఆధ్వర్యంలో..నర్సంపేట పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల మరియు కళాశాల అదేవిధంగా ఎస్సీ ఎస్టీ మరియు బిసి బాయ్స్ %ం% గర్ల్స్ హాస్టల్స్ సందర్శించి విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటించి మరి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.ముఖ్యంగా కొన్ని హాస్టల్స్ లో ఆహారం సరిగ్గా ఉండడంలేదు అని తెలియచేశారు.. అదేవిధంగా సరిపడ మరుగుదోడ్ల లేక ఇబ్బందిగా ఉంది అని తెలిపారు..పడుకోవడానికి వెడ్స్ లేక నేల మీద పడుకోవాల్సిన పరిస్థితి ఉందని విద్యార్థులు తెలియజేయడం.. అదేవిధంగా వార్డెన్స్ కి గత కొన్ని నెలలుగా జీతాలు రాక ఇబ్బందిగా ఉందని మా దృష్టికి తీసుకురావడం..రెంటెడ్ బిల్డింగ్..బిల్డింగ్ రెంట్ కట్టక 10 నెలలు అవుతోంది..బిల్డింగ్ యజమాని నుండి ఇబ్బందులు



ఎదురవుతాయి అని యాజమాన్యం తెలియజేశారు..స్పోర్ట్స్ ఆక్టీవీస్ కి ఇంపార్టెన్స్ ఇవ్వడం లేదు.. స్పోర్ట్స్ కిట్స్ కూడా పంపిణీ చేయడం లేదు అని తెలిపారు..ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్వి ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ ను నోటీస్ బోర్డ్ కు అతికించి..మీకు ఏ సమస్య ఉన్న హెల్ప్ లైన్ నెంబర్ కు వాట్సప్ లో మెసేజ్ లేదా కాల్ చేసి మీ యొక్క సమస్యను తెలియజేయగలరని చెప్పడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి నాయలు సందీప్,శ్రీశాంత్,రవీందర్, ఎండి బోలే భాష, సామల ఉషా కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## - ఎస్సై అశోక్

**నిర్మల్ జిల్లా లోకేశ్వరం డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక):**సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని లోకేశ్వరం ఎస్సై అశోక్ అన్నారు. స్థానిక బీసీ సంక్షేమ వసతి గృహంలోని విద్యార్థులకు మంగళవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లా డుతూ.. మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మొబైల్లో ఎటువంటి థర్డ్ పార్టీ యాప్ లను డౌన్లోడ్ చేసుకోవద్దని, అదేవిధంగా తెలియని లింకులను ఓపెన్ చేయకపోవడమే శ్రేయస్కరమని సూచించారు. విద్యార్థులు చట్టాల గురించి అవగాహన పెంచుకుంటూనే చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు చెడు వ్యసనాలకు




మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఓటీపీలు చెప్పకపోవడమే మంచిదని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే తక్షణమే డయల్ 100 కు గానీ 1930 కి సమాచారం అందించి తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది, కానిస్టేబుళ్లు తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు

## 2 కే రన్ ప్రారంభించిన-కలెక్టర్ ఇలా త్రిపాఠి

**తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 03:**ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్. జి కళాశాల మైదానం నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన 2 కె రన్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ జండా ఊపి ప్రారంభించారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



# హమాలీల కూలీరేట్లను పెంచాలి

**- ప్లాస్టిక్ సంచులను నిషేధించాలి,**
**-మండల డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేత**

నర్సంపేట డిసెంబర్ 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ అనుబంధం మండల కార్యవర్గం ఆధ్వర్యంలో ఖానాపురం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీల కూలీ రేట్లు పెంచాలని, అలాగే రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతులకు ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని, తదితర డిమాండ్స్ తో ధర్నా నిర్వహించి మండల డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగినది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం హాజరై ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగినది. ప్రధానంగా గతంలో యాజమాన్యాలతో హమాలీ కార్మికులు చేసుకున్న రేట్ల ఒప్పందం డిసెంబర్ 21 తో ముగుస్తున్నందున మళ్లీ నూతన రేట్ల ఒప్పందం చేసుకోవలసిన అవసరం ఉన్నది. ప్రస్తుత పరిస్థితులలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటి ఉన్నాయి. మరోవైపున ప్రభుత్వ విద్య, వైద్యం కనీస సౌకర్యాలు లేక పేదలకు అందని ద్రాక్ష లాగా మిగిలిపోయింది. దానితో ప్రైవేట్ విద్య, వైద్యుల దోపిడి విచ్చలవిడిగా పెరిగిపోయినది. దీని మూలంగా కార్మికులు నిరంతరం శ్రమించిన కానీ పిల్లలకు మంచి చదువులు చదివించుకోలేక, మంచి వైద్యం అందించుకోలేక, కనీసం రెండు పూటలా తిండి పెట్టలేని పరిస్థితులు కార్మికులకు ఎదురవుతున్నాయి. దీనికి తోడు పాలకులు తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల మూలముగా కార్మిక వర్గం నిరంతరం శ్రమ దోపిడికి గురి అవుతున్నది. ప్రధానంగా కేంద్రంలోని బిజెపి సర్కార్ రెండవ దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత, కరోనా సమయంలో అనేక సంవత్సరములుగా పోరాడి సాధించుకున్న, అనేకమంది కార్మికుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకురావడం జరిగినది. ఇది కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టకరమైనటువంటిది. కార్మిక హక్కులను హరించే విధానము. కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మిక కోడులను రద్దుచేసి గత కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాము. కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీ కార్మికుల పాత రేట్లపైన 50 శాతం పెంచి ఇవ్వాలి, రైస్ మిల్లులలో దిగుమతికి ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచుల మూలంగా, ఒక్కో బస్తాలో 80 కేజీల నుండి 90 కేజీల వరకు నింపుకొని రావటం వలన, హమాలీ కార్మికులకు దిగుమతుల సందర్భంగా, మరియు బెడ్లకు వేసే సందర్భముగా, బట్టి పోసే సందర్భముగా అధిక బరువు మోయలేక అనారోగ్యాల పాలై తమ జీవితాలు దుర్భరమవుతున్నాయి. కావున వెంటనే ఈ ప్లాస్టిక్ బస్తాలను నిషేధించాలి, కార్మికులు పనిచేసే ప్రదేశాలలో త్రాగునీటి సౌకర్యం, విశ్రాంతి కోసం షెడ్ల నిర్మాణం, మరుగుదొడ్ల తదిత సౌకర్యాలను కల్పించాలి, 50 సంవత్సరములు నిండిన ప్రతి హమాలీ కార్మికుడికి నెలకు 5000 రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలి, అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తీసుకువచ్చి కనీస వేతనాలు, ఆరోగ్య బీమా సౌకర్యములు కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం



తీసుకువచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలి, అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఈరెల్లి రామచందర్, మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షులు చిన్న పెల్లి పోశాలు, అధ్యక్షులు కందుల లింగయ్య, కార్యదర్శి కౌనక్కటి రవేష్, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, ఉపాధ్యక్షులు గాదె సాంబయ్య,ఏకాంబరం, సహాయ కార్యదర్శి రవి, ఐలయ్య, మండల నాయకులు పుల్లన్న, వెంకన్న, గుగ్గిళ్ళ రాజు, చిన్న కొమురయ్య, గుంశ, బద్రు, మలికంటి సత్యం, కలకోట మురళి, తోటకూరి కుమారస్వామి, భూలక్ష్మి, లచ్చమ్మ, భద్రమ్మ, యాదమ్మ, బొందాలు తోకల నరేష్, మల్లేష్, దయాకర్, బండి సాగర్, పెర్నక వెంకన్న, మహేష్, నరేష్, యాకూబ్, సుక్క వీరన్న, అంకుష్ నాగరాజు స్వామి సురేష్ మల్లేష్ వెంకన్న రాములు కొమురయ్య సదయ్య కిషన్ రవీందర్ మురళి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుని ఆదుకున్న కల్లూరు ప్రెస్ క్లబ్..!



**తెలంగాణ పత్రిక ఖమ్మం: కల్లూరు (డిసెంబర్ 3)**మండల పరిధిలో చంద్రుపట్ల గ్రామం కు చెందిన మొలుగుమాటి సత్యం రెండు కిడ్నీలు పాడై అనారోగ్యముతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న కల్లూర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ఆధ్వర్యంలో 5 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఇటీవల గత ఏడాది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని మంగళవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఖమ్మంపాటి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో వారి నివాస గృహానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. వారానికి రెండుసార్లు డయాలసిస్ చేయబడుతుందని నెలకు మందులకు 5 వేలు ఖర్చవుతుందని తెలపడంతో తమవంతుగా ఒక నెలకు మందులకు సరిపడు ఖర్చులకు గాను ఐదు వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, కోశాధికారి కావేటి రాధాకృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి నలగట్ల గురవయ్య,ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాళ్లూరు సుమన్, కొప్పుల గౌతం బాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# లింగాపురం విద్యార్థి బూర వినయ్ కుమార్ కు

**అభినందనల వెల్లువ**
**-ముంబైలో జరిగిన సైన్స్ సెమినార్లో**
**పాల్గొన్న వినయ్ కుమార్**

**నర్సంపేట డిసెంబర్ 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**ఇటీవల ముంబై లోని నెహ్రూ సైన్ సెంటర్లో జరిగిన జాతీయ సైన్స్ సెమినార్ 2024 లో తెలంగాణ తరఫున "కృత్రిమ మేధస్సు – సంభావ్యతలు మరియు ఆందోళనలు" అనే అంశం పైన తన సెమినార్ ప్రజెంటేషన్ చేసి వేదిక మీద పలువురి శాస్త్రవేత్తల మన్ననలు పొందిన చేన్నారావు పేట మండలం లింగాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బూర వినయ్ కుమార్ ముంబై నుండి వరంగల్ కు తిరిగి వచ్చిన వేళ, తన ప్రతిభా పాటవాలకు జేజేలు పలుకుతూ లింగాపురం పాఠశాలలో అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. వినయ్ కుమార్ మరియు గైడ్ టీచర్ పరమేశ్వర్ మూడు రోజులపాటు ముంబైలో జరిగిన సైన్స్ సెమినార్లో పాల్గొన్నారు. విద్యార్థి తండ్రి అయినటువంటి లింగాపురం గ్రామవాసి బూర లక్ష్మణ్ గారిని కూడా ముంబై లోని సెమినార్ కు నిర్వాహకులు ఆహ్వానించడం జరిగింది. విద్యార్థి మరియు గైడ్ టీచర్ కు ప్రశంసా పత్రం, జ్ఞాపిక లతో పాటుగా, గౌరవ సూచక సెమినార్ కిట్ ను నిర్వాహకులు అందజేశారు. భారతదేశంలోని 28 రాష్ట్రాలు, 9 కేంద్రపాలిత ప్రాంతాల విజేతలు అయినటువంటి బాల మేధావులు అంతా ఒక్కచోట చేరి ఒక 'మిని ఇండియా' ను ఆవిష్కరింప చేయడం జరిగింది. లింగాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సమావేశంలో వినయ్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, గ్రామ ప్రముఖులు, తోటి విద్యార్థులు అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ...వరంగల్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతానికి చెందిన మన పాఠశాల విద్యార్థి జిల్లా స్థాయిలో, తదుపరి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం పొంది, తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ చక్కని సెమినార్ సమర్పణ చేసి లింగాపురం గ్రామానికి, పాఠశాలకు పేరు తెచ్చాడని కొనియాడారు. గైడ్ టీచర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా వినయ్ కుమార్ సన్నద్ధత ప్రత్యక్షంగా చూసిన లింగాపురం పాఠశాల విద్యార్థులందరూ ప్రేరణ పొందడం స్పష్టంగా గమనిస్తున్నామని తెలిపారు. అభినందన సమావేశంలో ఇటీవల జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులచే ఏకంగా 15 సైన్స్ ఎగ్జిబిట్స్ ను ప్రదర్శింపజేయడం పాఠశాలలోని ఉపాధ్యాయుల సమర్థవంతమైన ఉమ్మడి కృషికి నిదర్శనమని జయశ్రీ అన్నారు. జిల్లా సైన్స్ ఫెయిర్ లో లింగాపురం పాఠశాల 8వ తరగతి విద్యార్థి తాళ్లపల్లి రంజిత్ తయారుచేసిన "రైతులు మరియు కూలీల కోసం ముల్లులు దిగని చెప్పులు" ఎగ్జిబిట్ మొదటి స్థానం పొంది త్వరలో కామారెడ్డిలో జరగనున్న రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపిక అవడం హర్షనీయం. అంతేకాకుండా 8వ తరగతి విద్యార్థి బొంత రిషి తయారు చేసిన ఆవిష్కరణ 'సీలింగ్ ఫ్యాన్ క్లీనర్' కి ఆరోగ్యం పరిశుభ్రత సబ్ థీమ్ లో రెండవ బహుమతి, బూర క్రాంతి కుమార్ తయారుచేసిన 'పండ్లు కోయు పరికరం' కు సహజ సాగు సబ్ థీమ్




లో మూడవ బహుమతి, 'సుస్థిర భవిష్యత్తు మరియు ఆరోగ్యం కోసం సిరి ధాన్యాలు' అను అంశంపై జిల్లా సైన్స్ ఫెయిర్ లో సెమినార్ ప్రదర్శించిన 9వ తరగతి విద్యార్థిని కొమ్మెర అక్షిత ప్రోత్సాహక బహుమతి లభించడం ద్వారా ఒకే వేదిక మీద పలు బహుమతులు పొందిన పాఠశాలగా లింగాపురం ఉన్నత పాఠశాల పేరును విద్యార్థులు నిలిపారని పలువురు కొనియాడారు. జాతీయస్థాయిలో జిల్లా పేరు మార్మోగించిన బూర వినయ్ కుమార్ కు మరియు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో వివిధ బహుమతులు పొందిన లింగాపురం విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందానికి జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ గారు అభినందనలు తెలియజేశారు. ఈ అభినందన సమావేశంలో రమణయ్య, సురేష్, ఇంద్ర కర్ణాకర్ రెడ్డి, వీరస్వామి, పద్మ, పరమేశ్వర్ పాల్గొన్నారు.

## సభ్యత్వ సేకరణ వేగవంతం చేయాలి



**ఇల్లంతకుంట – డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక)** పార్టీ సభ్యత్వ సేకరణ వేగవంతం చేయాలనీ తెలుగుదేశం పార్టీ తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పొగాకు జై రాం సూచించారు. మంగళవారం ఇల్లంతకుంట మండల నాయకులు జైరాం ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం జైరాం మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పార్టీ సభ్యత్వాలు వేగవంతం చేయాలనీ, తెలంగాణలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ సత్తా చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దామెరా సత్యం, అన్నాడి నరేందర్ రెడ్డి, ఎల్లోజీ, ఎర్రోజు కిషన్, చిరంజీవి, రాజు తదితరులు పాల్గొన్నారు

## వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు వివరించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక):** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతను విద్యార్థులకు అవగాహన కల్పించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా వైద్య–ఆరోగ్యశాఖ అధికారి డా? హరీష్రజ్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి లతో కలిసి సంక్షేమ శాఖల అధికారులలతో విద్యార్థుల ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల పర్యవేక్షించాలని, వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి రోజు విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించి ఏమైనా మార్పు కనిపించినట్లయితే సంబంధిత విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో దాదాపు 12 వేల మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని, వైద్య–ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తూ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాల ప్రకారం తగు వైద్య సేవలు అందించాలని తెలిపారు. విద్యార్థులు మానసిక ఆందోళనకు గురి కాకుండా మానసిన వైద్య నిపుణులతో విద్యార్థులకు ప్రత్యేక



తరగతులు నిర్వహించి వారిలో మనోధైర్యాన్ని పెంపొందించాలని తెలిపారు. విద్యార్థులకు బయట నుండి ఆహారం లోనికి రాకుండా చర్యలు తీసుకోవాలని, సకాలంలో మెను ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, రిజిస్టర్ల నిర్వహణ పకడ్బంధీగా ఉండాలని తెలిపారు. అనారోగ్య సమస్యలు ఉన్న వారిని గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్య చికిత్స అందించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి. అభివృద్ధి శాఖ అధికారి రవీందర్రెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా సమన్వయకర్త నాగేశ్వర్, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు గట్ల మల్యాల విద్యార్థి

**నంగునూరు, డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లా




నంగునూరు మండలం గట్ల మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి బానోతు రోహిత్ నాయక్ బేస్ బాల్ క్రీడలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. గట్ల మల్యాల ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు డి.రాజ్ కుమార్ వద్ద బానోతు రోహిత్ నాయక్ బేస్ బాల్ క్రీడలో శిక్షణ పొందాడు. ఈ క్రీడలో దర్శనాల రాజ్ కుమార్ శిక్షణలో మెళకువలు నేర్చుకున్నాడు. క్రీడలో లోపాలను ఎప్పటికప్పుడు సరి దిద్దుకుని ఉత్తమ క్రీడాకారునిగా ఎదిగాడు. పాఠశాల క్రీడా సమాఖ్య(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో మండల, జిల్లా స్థాయిల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచాడు. దీంతో జిల్లా స్థాయి ఎంపిక కమిటీ బి.రోహిత్ నాయక్ ను రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక చేసింది. గత నెల(నవంబర్) 16 వ తేదీ నుండి 18 వ తేదీ వరకు నిర్మల్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలలో సిద్దిపేట జిల్లా తరపున ఆడాడు. ఈ పోటీల్లో ఆత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బి.రోహిత్



నాయక్ ను జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ నెల (డిసెంబర్) 17 వ తేదీ నుండి నుండి 20 వ తేదీ వరకు 68వ జాతీయస్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీల్లో ఆడనున్నాడు. తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలలో పాల్గొంటారని గట్లమల్యాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాదాసు రమేష్ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బానోతు సరోజన, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు విద్యార్థికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు డి.రాజ్ కుమార్ ను, జాతీయ స్థాయి బేస్ బాల్ ఎస్.జి.ఎఫ్. పోటీలకు ఎంపికైన విద్యార్థి బానోతు రోహిత్ కుమార్ ను అభినందించారు.

# పోరాట వీరుడు శ్రీకాంత్ చారి

**-తెలంగాణ కొరకు అగ్నికి ఆహుతి అయ్యాడు**
**-జై తెలంగాణ అంటూ ప్రాణాలు విడిచాడు**
**-మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వరుస కృష్ణ హరి**

**ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 3**మండల కేంద్రంలోని మలి దశ తెలంగాణ ఉద్యమంలో పోరాట స్ఫూర్తిని ఇస్తూ తనే అగ్నికి ఆహుతి అయి జై తెలంగాణ అంటూ ప్రాణాలు విడిచిన శ్రీకాంతచారి పోరాట వీరుడు అని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వరుస కృష్ణ కీర్తించారు. మండల కేంద్రంలోని మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణరావుఆఫీసులో మంగళవారం శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా ఆయన ముఖ్య కార్యకర్తలతో కలసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో దిక్కులు పెక్కటిల్లేల నినాదించి రాష్ట్రం అవతరణ గురించి అనుక్షణం, ప్రతిక్షణం పరితపించారని కొనియాడారు. ఉద్యమంలో కేసీఆర్ అరెస్టును ప్రభుత్వ అణిచివేతను సహించలేక 2009లో ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మబలిదానం చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ సంఘటన దేశవ్యాప్తంగా పెను సంచలనం



రేపిందన్నారు. శ్రీకాంతాచారి ఎక్కడ ఉన్నా తన ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకుంటున్నట్లు జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు, ముఖ్య నాయకులు మీసం రాజం, పందిర్ల పరుశరామ్ గౌడ్, గంద్రమేని సుధాకర్ రావు, ఎడ్ల లక్ష్మణ్, ఎనగందుల నర్సింలు, నాగరాజు, చందనం శివరామకృష్ణ, జుబేర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు ఎన్నిక

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు**
**ఆర్ కృష్ణయ్యను కలిసిన అధ్యక్షులు**

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్,03)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం ఈరోజు హైదరాబాద్ లో జాతీయ బిసి సంక్షేమ సంఘం కార్యాలయం లో,జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యను, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యకల పరుశు రాం, ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి. బైరగోని గోపి, అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, కార్యదర్శి సిలువేని మల్లేశం, ఎడ్ల నరేందర్ , నియోజకవర్గ ఇన్చార్జ్ తురిశెట్టి వరుణ్ తేజ చారి, రూరల్ మండల అధ్యక్షులు, దానే తిరుపతి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంబు ఎలేందర్, మర్యాదపూర్వకంగా సన్మానించి రాజన్న ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా.ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో. నియోజకవర్గ కమిటీలు, మండల కమిటీలు, గ్రామ కమిటీలు,యువజన విభాగం, మహిళా విభాగం, స్టూడెంట్ విభాగం. కమిటీలను నియమించాలని. జిల్లా అధ్యక్షులు మేకల పరుశు రాం కు ఆదేశాలు ఇచ్చారు. త్వరలో రాజన్న సిరిసిల్ల పర్యటిస్తానని




తెలిపారు. వేములవాడ అర్బన్ మండల అధ్యక్షునిగా తిగల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా సూరా రాము, గారికి, ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా జిల్లా కమిటీ అధ్యక్షుల సభ్యుల ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేశారు.

# హామీలను అమలు చేయకుండా ఉత్సవాలా.....

## - బిఆర్ఎస్ నాయకుల విమర్శ




**నంగునూరు, డిసెంబర్ 3(తెలంగాణ పత్రిక):**ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసి అప్పుడు విజయోత్సవ వేడుకలు జరుపుకుంటే బాగుంటుందని నంగునూరు మండల మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని పాలమాకుల లో మంగళవారం బి.ఆర్.ఎస్. పార్టీ మండల అధ్యక్షుడు అనగోని లింగంగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయిందని ఉత్సవాలు, వేడుకలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్నది వైద్య ఆరోగ్య ఉత్సవాలు కాదనీ, అనారోగ్య ఉత్సవాలు అని ఎద్దేవా చేశారు. పల్లెల్లో పట్టణాల్లో నిధులు లేక పారిశుధ్యం పడకేసింది అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించిందని, బ్లీచింగ్ లేక ప్రజలు రోగాల బారిన పడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస మందుల కొరత ఏర్పడి ప్రజలకు వైద్య సేవలు అందడం లేదని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో వైద్య రంగానికి పెద్దపీట వేశారని, బీఆర్ఎస్ పాలనలో గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ కిట్టు, న్యూట్రిషన్ కిట్టు అందించారని చెప్పారు. మగ పిల్లవాడు పుడితే 12 వేల రూపాయలు ఆడపిల్ల పుడితే 13 వేల రూపాయలు అందించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుంది అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి గ్రామానికి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పని చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నేడు వైద్య సేవలు అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఆరోగ్య శ్రీ కింద రూ. 10 లక్షల ఆరోగ్య భీమా అమలు చేయలేక పోయామని ఈ వైద్య ఆరోగ్య ఉత్సవాలు జరుపుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైసింగ్ నెంబర్ 1 ప్రకటనలు చేసుకోవడం సిగ్గు చేటని, మహిళలకు రూ. 2,500ల భృతి ఇవ్వనందుకు, సంపూర్ణ రుణమాఫీ చేయనందుకు, ఆటో కార్మికులకు రూ. 12,000ల జీవనభృతి ఇవ్వకుండా మొండి చేయి ఇచ్చినందుకు రాష్ట్రం రైసింగ్ నెంబర్ వన్ అయిందని ఉత్సవాలు జరుపుతున్నట్లుగా అని అన్నారు. సజావుగా సాగుతున్న రైతాంగాన్ని కుదేలు చేసినందుకా.. బోనస్ కాస్తా బోగస్ చేసినందుకా, ఈ వారోత్సవాలు ఎందు కోసమని ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో కాంగ్రెస్ పాలనలో నేను రాను బిడ్డో సర్కారు దావఖానా కు అనే నానుడి నుండి నేను పోతా బిడ్డో సర్కారు దావఖానా అనే విధంగా సర్కారు దావఖానాలకు పునర్జీవం పోసిన మహోన్నత వ్యక్తి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని తెలిపారు. కానీ మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి వైద్య సేవలు అందివ్వక పోవడంతో మళ్ళీ పాత నానుడి ముందుకు వచ్చిందని, వైద్య రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి, సిఎం రేవంత్ రెడ్డికి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజల పై అనేక రకాలుగా భారం మోపితే రాబోయే రోజుల్లో ప్రజలు ఆగ్రహానికి గురికాక తప్పదని, అందుకు తగిన మూల్యం చెల్లించక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంగ కుమార్ పాల్గొన్నారు.

## "ఆశ"ల బకాయిలు వెంటనే చెల్లించాలి..

### ఆశ వర్కర్ల రాష్ట్ర నేత మాధవి.

### మెడికల్ ఆఫీసర్ కు సిఐటియు వినతి..



**( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 3:** కలెక్టరేట్ వద్ద నేడు( బుధవారం)తలపెట్టిన ఆశా వర్కర్ల ధర్నాకు మానుకోట కు తరలిరావాలని ఆ సంఘం రాష్ట్ర నేత కాసు మాధవి ఆశ లకు పిలుపునిచ్చారు. చాలీచాలని పారితోషికంతో పనిచేసే ఆశా వర్కర్ల బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఆశా వర్కర్ల సమావేశానికి ఆమె హాజరయ్యారు. లెప్రసీ సర్వే బకాయిలు చెల్లించిన అనంతరం వారితో చేయించాలన్నారు. బకాయి డబ్బులు ప్రభుత్వం విడుదల చేసినట్లు చెబుతోందని జిల్లా అధికారులు రాలేదంటున్నారన్నారు. ఈ మేరకు సిఐటియు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ డి శారద కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులుమహేశ్వరి, అదిలక్ష్మీ, స్వరూప, సుజాత, కవిత, సునీత, కౌసల్య, బాబుగౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాలువలు

## లేకుండానే రోడ్డు విస్తరణ పనులు...

### మురికి నీరుతో ఇబ్బంది పడుతున్న మండల ప్రజలు....





వీర్నపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 03రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారికి ఇరువైపులా మురికి కాలువలు నిర్మించకుండా డబుల్ రోడ్డు పనులు చేపట్టడంతో రోడ్డు పై మురికి నీరు వరద ప్రహంల పారడంతో ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు చెప్తున్నారు. మండల ప్రజలు నడిచేందుకు సైతం వీలు లేకుండా రోడ్డు ఉందని వాపోతున్నారు . దీంతో తీవ్రమైన కంపు వెదజల్లుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రోడ్డుపై మురికి నీరు పారకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్ ఏడాది ప్రజాపాలనపై 'సబ్బండ వర్గాలు 'సంతోషం

## పెబ్బేరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేరు, డిసెంబర్ 03 ( తెలంగాణ పత్రిక)**బీఆర్ఎస్ పార్టీ ధృతరాష్ట్ర, అవినీతి,అక్రమ పాలన అంతమొందించి,కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా, కాంగ్రెస్ ప్రజా పాలనతో తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు అందుతున్నాయన్న సంతోషాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారని పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం పెబ్బేరు మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు రైతులను సన్మానించి సంబరాలు జరుపుకున్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలతో మమేకమై ఈ సంబరాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. 500 కు గ్యాస్ సిలిండర్ వస్తుందా, బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారా, 200 యూనిట్ల లోపు వినియోగించుకున్న లబ్ధిదారులకు గృహ జ్యోతి వస్తుందా,కులగణన సక్రమంగా జరుగుతుందా అని ప్రజలను తాము అడిగితే..సంతోషం వ్యక్తం చేస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ తాము తమకు సకాలంలో అందుతున్నాయని,ఆనందంగా చెప్పడంపై రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ పార్టీ పాపాలు తెలంగాణ ప్రజలకు శాపాలుగా మారాయని ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ చేసిన పాపాలను కడుగుతూ ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రజాపాలనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందన్నారు.ప్రజా పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాబోయే 20 సంవత్సరాల పాటు అధికారంలో ఉండాలని ప్రజలు



కోరుకుంటున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బూరమోని రాములు యాదవ్,దయాకర్ రెడ్డి,యుగేందర్ రెడ్డి,గంధం రాజశేఖర్,గంధం రంజిత్ కుమార్,బీరం రాజశేఖర్ రెడ్డి,నరసింహనాయుడు,శివ సాయి,రవీందర్ నాయుడు,దారపోగు వెంకటేష్,చంటి,కౌన్సిలర్ అక్కమ్మ,భారతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# అడవులను అగ్ని ప్రమాదాలకు గురికాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామస్థులదే

## రాచర్ల గొల్లపల్లి ఫారెస్ట్ సెక్షన్

## ఆఫీసర్ సక్కారాంనాయక్

**తెలంగాణ పత్రికఎల్లారెడ్డి పేట డిసెంబర్ 03 :** అడవులను అగ్ని ప్రమాదాలకు గురికాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామస్థులదేనని మండల కేంద్రంలోని రాచర్ల గొల్లపల్లి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సక్కారాం నాయక్ అన్నారు, ఎల్లారెడ్డిపేట గుండారం , తిమ్మాపూర్ బొంగుల కింది తండా దేవుని గుట్ట తండా రాశిగుట్ట గ్రామపంచాయతీ తండా గ్రామస్తులకు మంగళవారం అడవుల రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సెక్షన్ ఆఫీసర్ సక్క రామ్ నాయక్ అవగాహన కల్పించారు అడవులు ప్రధానంగా మేకల పశువుల కాపర్ల వల్ల అడవులలో ఇప్పపువ్వు సేకరణ చేసే వాళ్లు చుట్టలు బీడీలు తాగే పాదాచార్యుల వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించవచ్చునని అన్నారు, దీనివల్ల అడవి జంతువులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అంతేకాకుండా అడవులు కాలిపోవడం వల్ల వాతావరణ మార్పులు జరిగి అడవి జంతువులు గ్రామాల్లోకి వచ్చే ప్రమాదాలు ఉన్నాయని దీనివల్ల వాతావరణ కాలుష్యం కూడా జరగవచ్చునని వర్షాలపై ప్రభావం కూడా చూపుతున్నాయని వర్షాలు



పడడం ఆలస్యం అవుతున్నాయని స్వచ్ఛమైన గాలి దొరకడం లేదని వాతావరణం కాలుష్యం చెంది ఢిల్లీ లాంటి పెద్ద పెద్ద నగరాలలో స్వచ్ఛమైన గాలి దొరకగా కొనుగోలు చేసుకునే పరిస్థితిలు ఏర్పడ్డాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు, ఎవరైనా కావాలని అడవులను నిప్పు పెట్టి ధ్వంసం చేస్తే చట్టరీత్యా కొత్త చట్టాలతో కేసులకు గురవుతారని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బిట్ ఆఫీసర్ తిరుపతి నాయక్ , గుండారం , తిమ్మాపూర్ బొంగుల కింది తండా దేవుని గుట్ట తండా రాసిగుట్ట గ్రామపంచాయతీ తండా గ్రామస్తులు పాల్గొన్నారు

# మోడల్ స్కూల్ లో ఇన్స్పైర్ ప్రదర్శన,సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శన

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 3. (తెలంగాణ పట్టిక (ప్రతినిధి):-**మహబూబాబాద్ జిల్లా, అనంతారం తెలంగాణ మోడల్ స్కూల్ లో నిర్వహించిన, ఇన్స్పైర్ మానక్ ప్రదర్శన, సైన్స్ ఎగ్జిబిషన్ 30.11.2024 నుండి 01.12.2024, రెండు రోజుల పాటు నిర్వహించారు. ఈ ప్రదర్శనలో జడ్పీహెచ్ఎస్ బాయ్స్ గూడూర్ పాఠశాల విద్యార్థులు, ఎం. ప్రశాంత్, ఎం. ఋషి కుమార్, నాగచైతన్య, అరవింద్ లు పాల్గొన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్ లో సీనియర్స్ విభాగము నందు, ఫుడ్ అండ్ హెల్త్ హైజిన్ విభాగము నందు, జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సిహెచ్ నాగచైతన్య 9వ తరగతి విద్యార్థి గెలుపొందినాడు. ఈ ఎగ్జిబిషన్ కు దిడ్డి అనిల్ కుమార్ గైడ్ టీచరుగా వ్యవహరించారు. ప్రజా పాలన ఉత్సవాల నిర్వహణలో భాగంగా, జిల్లా స్థాయిలో వైల్డ్ ఎంట్రీ పోటీలలో అరవిందు కుమార్ తొమ్మిదవ తరగతి ద్వితీయ బహుమానం గెలుపొందారు . ఇట్టి సందర్భంగా బహుమతులు గెలుపొందిన విద్యార్థులకు జడ్పీహెచ్ఎస్ బాయ్స్ గూడూర్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉ




పాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు హరిశంకర్, సునీత, శరత్ బాబు, శ్రీధర్, గుంటి శ్రీనివాస్, అనిల్ కుమార్, వెంకటేశ్వర్లు, యాకలక్ష్మి, సులోచన, టి. సంధ్యారాణి, ఈ. సంధ్యారాణి, పి ఈ డి. వెంకటేశ్వర్లు, ప్రమీల, లచ్చయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మగౌరవ రాష్ట్ర సదస్సు

**వేములవాడ,డిసెంబర్ 3 తెలంగాణ దినపత్రిక** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద జరిగిన సమావేశంలో కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ ఈ నెల 21న సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాద్ నందు జరుగు తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మగౌరవ రాష్ట్ర సదస్సును 33 జిల్లాలలోని కళాకారులు కళాకారునిలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తెలంగాణ ఉద్యమ కళాకారుల పాత్ర మరువలేనిది మన ఆటపాటలతో తెలంగాణ ప్రాంత ప్రజలను చైతన్య పరిచిన కళాకారులను గత ప్రభుత్వం విస్మరించడం జరిగింది అన్నారు కళాకారులు లేకుండా జరిగిన సభే లేదు అని గుర్తు చేశారు గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమ కళాకారులని సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పిస్తామని అలాగే ఉద్యమ సారదులుగా గుర్తించి పెన్షన్ సౌకర్యం హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు ఉద్యమ కళాకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తున్నాము ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు రాజన్న సిరిసిల్ల



జిల్లా కళాకారుల విభాగం అధ్యక్షులు వారాల దేవయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి శంకరయ్య చందుర్తి మండల అధ్యక్షులు దొంగరి లక్ష్మీరాజం కళాకారులు వెదురు రవి మిద్దె వినీత్ గుమ్మడి రాజేశం గౌడ్ బిల్లా వెంకట్ నరసయ్య కనపర్తి హన్మాండ్లు చిలుముల రమేష్ చారి నాయిని సత్తిరెడ్డి మొగులోజి లక్ష్మీరాజ్యం ఆడెపు చందు మర్రి శిరిడి మల్లేశం బొడ్డు నారాయణ అన్నారపు హరీస్ వివిధ మండలాల కళాకారులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత బాధిత కుటుంబాలకు

**ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 3** మండల కేంద్రంలోని దుమాలగ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అందే సతీష్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కది రే రజిత శ్రీనివాస్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ రేండ్ల హనుమంత్. బీసీ సెల్ మండల అధ్యక్షుడు అనవేని రవి.. ధర్మారం సతీష్.బద్దిపడిగే మాధవరెడ్డి కర్రోల్ల రాజు. గుంటి ఆగం. మల్యాల ఎల్లయ్య. ఉల్లి అంజయ్య. బట్టు దేవయ్య. డాక్టర్ బాలయ్య పాత పెల్లి రాజ%శీ% ఉల్లి ఎల్లం గూడూరు ఎల్లయ్య పెరుమాండ్ల రాజయ్య మల్యాల రాములు వీర్నపల్లి కిషన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు లబ్ధిదారులు. సోమరపు భగవంతు కు 30000 నిమ్మల భాగ్యమ్మ 50000. చల్ల ప్రశాంత్ 36000




వీర్నపల్లి నరసవ్వ 15000 శ్రీరాముల వెంకవ్వ60000 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాల మొక్కులు సమర్పించిన భక్తజనం

**వేములవాడ, డిసెంబర్ 03తెలంగాణ దినపత్రిక**రాజన్న సిరిసిల్ల జిల్లావేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి అనుబంధ దేవాలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. అమ్మవారికి ఇష్టమైన బోనాల నైవేద్యాలు సమర్పించుకొని సేవలో తరించారు. సోమవారం రాజన్న దర్శించుకుని మంగళవారం అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి.



## కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే

# ధర్నాను జయప్రదం చేయండి

**తెలంగాణ పత్రిక : వనపర్తి జిల్లా మండలం పానుగల్ ప్రతినిధి నవంబర్ 3** తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ %జుఖ% మండల నాయకురాలు మహేశ్వరితెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు పాన్గల్ మండల కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 4 రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని. అనుమతి కోరుతూ పి హెచ్ సి డాక్టర్ నాగరాజు గారికి. పాన్గల్ మండల ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు. మహేశ్వరి, లక్ష్మి, రేణుక, కవిత, నాగమణి ప్రమీలలు కలసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకురాలు మహేశ్వరి మాట్లాడుతూ,ఆశాలకు లెప్రసీ,పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా మొండిగా ఉంది. ఎగ్గొట్టాలని చూస్తుంది. దీనికి వ్యతిరేకంగా పెండింగ్ సర్వే డబ్బులు చెల్లించాలని, చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేయించాలని, ఫిక్స్ వేతనం



రూ. 18,000/- లు నిర్ణయించాలని కోరుతూ డిసెంబర్ 4న కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నాలు కార్యక్రమాలకు రాష్ట్ర కమిటీ పిలుపునివ్వడం జరిగిందని. 19 రకాల డిమాండ్ల సాధన కోసం జరిగే ధర్నాలలో జిల్లావ్యాప్తంగా ఉన్న ఆశా కార్యకర్తల సోదరీమణులు అందరు కూడా మర్రికుంట పాల కేంద్రం దగ్గరికి రావాలని కోరారు.

# చొప్పదండి నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదమే ఎమ్మెల్యే పదవి

**- చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం**
**- సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేశానికే రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రం**
**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**గంగాధర టౌన్, డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక) :** చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గంగాధర మండలం మధురానగర్ లోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యేగా విజయం సాధించానని ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతో ముందుకు సాగుతున్నాము అని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని ఆరు మండలాలకు సాగునీరు అందించడానికి ఏర్పాటు చేయనున్న ఓటీలకు గతంలో ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలు రెండుసార్లు ప్రారంభించి పనులను అసంపూర్తిగా వదిలేశారు కానీ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సాగునీటి రంగంపై ప్రత్యేక దృష్టి సారించాము. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ల గా ఓటీల నిర్మాణం ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయి. వర్ధకాలపై ఓటీల నిర్మాణం పూర్తయితే చొప్పదండి నియోజకవర్గం లోని 27 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. చొప్పదండి నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మరియు డిగ్రీ కళాశాలను ప్రారంభిస్తామనీ అన్నారు ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలతో వెళ్లే వారికి అవసరమైన ట్రైనింగ్ ఇవ్వడానికి చొప్పదండి నియోజకవర్గం లో అడ్వాన్సుడ్ ట్రైనింగ్ సెంటర్ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి వివరించగా ఒప్పుకున్నారు అని చెప్పారు గత పాలకులు రామడుగు బ్రిడ్జిని అసంపూర్తిగా వదిలేయడంతో వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. భూములు కోల్పోయిన రైతులను ఒప్పించి బ్రిడ్జి పనులను పూర్తి చేసి రాకపోకలను పునరుద్ధరించాము. నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయడానికి ఏర్పాట్లు చేశాము. చొప్పదండి నియోజకవర్గం లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారయింది. రోడ్లను పునరుద్ధరించడానికి నిధులను మంజూరు చేయించి చొప్పదండి మండల కేంద్రం నుండి రామడుగు మండల కేంద్రం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసిపూడూర్ నుండి కొడిమ్యాల, రోడ్డు పనులను పునరుద్ధరించాం. రాజకీయ పార్టీలకతీతంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎంపీ నిధులతో మల్యాల నుండి కాచారం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశాము. గర్శకుర్తి నుండి కాసారం వరకు రోడ్డు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఆర్నకొండ నుండి మల్యాల వరకు, చిట్యాల పల్లి,కోట్ల నరసింహులపల్లి, ముప్పిడి నరసయ్య పల్లి, కిష్టాపూర్, కోనాపూర్, మల్యాల నుండి గుడిపేట వరకు పనులు పూర్తి చేస్తాము. తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమ ప్రభుత్వం నడుస్తోంది చొప్పదండి నియోజకవర్గం లోని రైతాంగానికి 250 కోట్ల రుణమాఫీ జరిగింది అని సాంకేతిక కారణాలు ఉంటే తప్ప ప్రతి రైతుకు రుణమాఫీ వర్తించింది. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. గత టిఆర్ఎస్ బిజెపి పాలనలో వెయ్యి రూపాయలకు పెంచిన సిలిండర్ ధరను తగ్గించి 500 కే ఇస్తోంది. అర్హులైన ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రభుత్వం



అందజేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తోంది అని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం ప్రజల సహకారంతో చొప్పదండి శాసన సభ్యునిగా విజయం సాధించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మున్సిపల్ చైర్మన్ గుర్రం నిరజ, చొప్పదండి, రామడుగు, బోయినపల్లి, మార్కెట్ కమిటీ చైర్మన్లు కొత్తూరి మహేష్,బొమ్మరవేణి తిరుమల, బోయిని ఎల్లేష్ యాదవ్, చొప్పదండి మున్సిపల్ కౌన్సిలర్ కొట్టే అశోక్ ,ఐదు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ,పురుమల్ల మనోహర్, చిలువేరి నారాయణ,
దొంగ ఆనంద రెడ్డి, వన్నెల రమణారెడ్డి, పుల్కం నరసయ్య, బండపల్లి యాదగిరి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, సత్తు కనకయ్య, రామిడి రాజిరెడ్డి, రోమాల రమేష్, దోర్నాల శ్రీనివాసరెడ్డి, రుద్ర మల్లేశం, తోట మల్లారెడ్డి, దుబ్బాసి బుచ్చయ్య, తోట కరుణాకర్, వేముల భాస్కర్, తోట సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి మండలాన్ని విస్తరించాలి..

**కాంగ్రెస్ మైనార్టీ నేత తాజుద్దీన్**



**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 3:** ఇనుగుర్తి మండల పరిధిని విస్తరింప చేయాలని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం నేత షేక్ తాజుద్దీన్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మండలం కొన్ని గ్రామాలతోనే చిన్న విస్తీర్ణంగా ఉందని మేచ రాజుపల్లి,రాజుల కొత్తపల్లి,గొట్లకొండ, ఎర్రబెల్లి గూడెం,బొల్లి కొండ గ్రామాలను కలుపుతూ కొత్త గెజిట్ విడుదల చేయాలన్నారు. విస్తరించినట్లయితే మండలానికి ఎక్కువ నిధులు విడుదలై మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే ఎంపీలు కృషి చేయాలని కోరారు.

## చందుర్తి మండలంలోని గ్రామ శాఖ అధ్యక్షుల నియామకం



**తెలంగాణ పత్రిక . చందుర్తి మండలం. డిసెంబర్ 03.** జాతీయ బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ మరియు చందుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని 18 గ్రామాలకు గ్రామ శాఖ అధ్యక్షులను మండల కేంద్రంలో మంగళవారం రోజ నియమించడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు వినోద్ మాట్లాడుతూ, గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామాల్లోని యువతను ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా చైతన్య పరచాలని పిలుపునిచ్చారు.

## రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి కి క్షీరాభిషేకం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 2** మండలంలోని రాచర్ల బొప్పాపూర్ మార్కెట్లో చైర్ పర్సన్ సాబేరా బేగం సోమవారం మాట్లాడుతూ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా మార్కెట్ కార్యాలయంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల కండ్లలో ఆనందాన్ని చూస్తున్నామని అన్నారు ఒకవైపు రెండు లక్షల రుణమాఫీ మరోవైపు 500 రూపాయల బోనస్ సంక్రాంతికి రైతు భరోసా ఇస్తానని చెప్పడం రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది అన్నారు ఇది రైతు ప్రభుత్వం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతిగా నిలవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గుండాటి రామ్ రెడ్డి డైరెక్టర్లు గంట చిన్న లక్ష్మి సూడిద రాజేందర్



నారాయణరెడ్డి తిరుపతిరెడ్డి శ్రీనివాస్ యాదవ్ రవీందర్ కిష్టారెడ్డి చెట్పల్లి బాలయ్య మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి నాయకులు చెన్నిబాబు నందికిషన్ రవీందర్ రెడ్డి అనవేని రవి దత్తాత్రేయ గౌడ్ ఎండి హిమాం నాగిరెడ్డి చేపూరి రాజేషం తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ తో భరోసా

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**గంగాధర డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక) :** గంగాధర మండలంలోని మధురనగర్ లోనీ క్యాంప్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 281 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పంపిణీ చేసారు. 281 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.76,68,748 పరిహారం మంజూరు అయ్యాయని అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పేద మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మంగళవారం గంగాధర మండలం మధురానగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. సి ఏం ఆర్ ఎఫ్ తో తమను ఆదుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.





## అటవీ అగ్ని ప్రమాదాలకు నివారణ చర్యలు

**అటవీ శాఖ ఆధ్వర్యంలో**

**మంగపేట,డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక)** మండలంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో మండల అటవీ శాఖ డిప్యూటీ రెంజర్ పి కోటేశ్వర్ ఆధ్వర్యంలో అటవీ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని నివారించే చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించి వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారుఅగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకునే చర్యల గురించి గ్రామాలలో ప్రజలకు వివరించాలని విద్యార్థులను కోరారు ఈ కార్యక్రమంలో బీట్ అధికారులు ప్రశాంత్ కుమార్ శ్రీలత బేస్ క్యాంపు సభ్యులు పాల్గొన్నారు.



## కరెంటు కష్టాలకు మోక్షమెన్నడో..?




వెంకటాపురం:అంతరాయం లేని కరెంటు సరఫరాపై తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ దృష్టి సారించింది. లోపాలను సవరించడంతో పాటు క్షేత్రస్థాయిలో అవాంతరాలను అధిగమించేందుకు చర్యలు చేపట్టింది. విద్యుత్తు ఉప కేంద్రాల్లోనూ మెరుగైన సదుపాయాలు కల్పించింది. మన్యంలోని వెంకటాపురం, వాజేడు మండలాల్లో పరిస్థితి భిన్నంగా ఉంది. గాలివీచినా.. చినుకురాలినా కరెంటుకు అంతరాయం ఏర్పడుతోంది. సిబ్బంది కొరతతో పునరుద్ధరణలో జాప్యం జరుగుతుండటంతో.. ఇంకెన్నాళ్లకు కరెంటు కష్టాలకు మోక్షం కలుగుతుందోననే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మెరుగైన సరఫరాకు ఏ, బీ స్విచ్‌ల ఏర్పాటుకు మోక్షం లేకుండా పోయింది. కరెంటు లైన్లలో సరఫరాలో తలెత్తే లోపాలను సిబ్బంది త్వరితగతిన గుర్తించడం, పరిష్కారానికి అవకాశం ఉండే వీటిపై దృష్టి సారించకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. అదేక్రమంలో నియంత్రిక పరిధిలోనూ వీటిని ఏర్పాటు చేయాలనే ఆదేశాలున్నా.. ఆచరణకు నోచుకోకపోవడంతో.. ఎక్కడ సరఫరాలో అంతరాయం కలిగినా అంతటా కరెంటు నిలిపివేయాల్సి వస్తోంది. దశాబ్దాల క్రితం వెంకటాపురం, వాజేడు, ధర్మవరం, ఆలుబాకలో విద్యుత్తు ఉప కేంద్రాలను ఏర్పాటు చేయగా, వందల్లో ఉన్న కనెక్షన్ల సంఖ్య వేలల్లోకి చేరింది. ఒక్కో ఉప కేంద్రంలో నలుగురు ఉద్యోగులను నియమించాల్సి ఉండగా ప్రస్తుతం ఇద్దరే రాత్రి, పగలు విధులు నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఉద్యోగుల కొరత వేధిస్తోంది. ఏపీఎస్ఈబీ నిబంధనల మేరకు ప్రతీ 1,500 కనెక్షన్లకు ఒక జేఎల్ఎం పోస్టు భర్తీ చేయాలనే నిబంధన అటకెక్కింది. రెండు మండలాల్లో 35 పంచాయతీల్లో 97 గ్రామాల పరిధిలో సరఫరా జరుగుతుండగా.. ఏఎల్ఎంలు ఆరుగురు, లైన్ ఇన్‌స్పెక్టర్లు ముగ్గురు, అన్‌మ్యాన్డ్ ఒకరు, ఏఈ, సబ్ ఇంజినీర్‌తోనే నెట్టుకొస్తున్నారు. జేఎల్ఎం పోస్టు ఒక్కటీ లేకపోవడం గమనార్హం. వెంకటాపురంలోని విద్యుత్తు సరఫరా సహాయ ప్రాంతీయ ఇంజినీరింగ్ కార్యాలయమిది. మెరుగైన సేవల కోసం 2021లో ఇక్కడ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. రూ.లక్షలు వెచ్చించి భవన సదుపాయం కల్పించారు. ఏడీఈ స్థాయి అధికారి పోస్టును భర్తీ చేశారు. కార్యాలయ నిర్వహణకు అవసరమైన ఏ ఒక్క ఉద్యోగి నియామకం చేపట్టలేదు. ఒక్క అధికారే అన్నీ తానై చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మన్యంలోని వెంకటాపురం, వాజేడు మండలాల పరిధిలో నాలుగు విద్యుత్తు ఉప కేంద్రాలున్నాయి. రెండు సెక్షన్లుగా విభజించిన అధికారులు 15 ఫీడర్ల పరిధిలో విద్యుత్తును సరఫరా చేస్తున్నారు. 190 కి.మీ పరిధిలో 11కేవీ, 70 కి.మీ పరిధిలో 33కేవీ లైన్ విస్తరించి ఉంది. 15కేవీ నుంచి 100 కేవీ సామర్థ్యం కలిగిన 753 నియంత్రికలను ఏర్పాటు చేశారు. 18,450గృహం,3,010 వ్యవసాయం, కేటగిరి-2 కింద 1,250, పరిశ్రమలకింద 40విద్యుత్తు కనెక్షన్ల ద్వారా కరెంటు సరఫరా అందుతోంది. ఎల్‌టీ, 6.3కేవీ లైన్ సైతం పెద్దఎత్తునే ఏర్పాటు చేశారు.

## మెప్మా ఆధ్వర్యంలో మహిళాశక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవం

**సద్వినియోగం చేసుకోండి-ఎమ్మెల్యే-అదనపు కలెక్టర్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-లోకేశ్వరం-(భైంసా)-డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక:-** భైంసా పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మహిళా శక్తి క్యాంటీన్ ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే రామారావు పాటిల్ మరియు సంబంధిత శాఖ అధికారులు కలిసి ప్రారంభించారు ఆస్పత్రికి వచ్చే రోగులు వారి కుటుంబ సభ్యులు సైతం క్యాంటీన్ ద్వారా అందించే ఆహారాన్ని తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, ఆస్పత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ బిసి సంఘం మండల అధ్యక్షులుగా ఎగుర్ల కర్ణాకర్

**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 03** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మంగళవారం జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పరుశురాం ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండల అధ్యక్షులుగా ఎగుర్ల కర్ణాకర్ ను నియమిస్తూ నియామక పత్రం అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైరగోని గోపి గౌడ్, అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్ ,వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ అరుణ్ తేజ చారి, వేములవాడ రూరల్ మండలం అధ్యక్షులు దానే తిరుపతి, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.



## ఇదా ఆకర్షణీయ నగరం..?

హనుమకొండ:ఎటు చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారంతో పరిసరాలన్నీ దుర్గంధంగా మారాయి. కొన్ని రోజులయితే ఈప్రాంతమంతా డంపింగ్ యార్డ్‌గా మారే అవకాశం ఉందని, నిత్యం దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నట్లు స్థానిక కాలనీవాసులు పేర్కొన్నారు. నగరంలోని 66 డివిజన్లలో పారిశుద్ధ్యం పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్యం పనులపై పర్యవేక్షణ కరవైంది. మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే సమీక్ష సమావేశాలతో సరిపెడుతున్నారు. ప్రజారోగ్య విభాగానికి చెందిన ఇద్దరు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టడం లేదనే విమర్శలున్నాయి. గతంలో వారానికి రెండుసార్లు డివిజన్లలో ఆకస్మిక తనిఖీలు చేసేవారు. కొన్ని నెలలుగా తనిఖీల్లేక పోవడంతో కొందరు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అడిగే వారు లేకపోవడంతో ప్రతిరోజూ 450- 500 మంది కార్మికులు పని చేయకుండానే జీతం పొందుతున్నారు. నెలవారీ మామూళ్లు అందుతుండటంతో పని చేయకున్నా జీతాలు ఇచ్చేందుకు సిఫార్సు చేస్తున్నారు. ఒప్పంద కార్మికులు 2650,. 452 తాత్కాలిక కార్మికులున్నా.. పారిశుద్ధ్యం పనులు దయనీయంగా ఉన్నాయి.' నగరంలోని 66 డివిజన్లలో చాలా మంది కార్మికులు పనికి రావడం లేదు. ఉదయం, మధ్యాహ్నం హాజరు వేసి ఇంటికెళ్తున్నారు. నెలకోసారి కూడా కాలనీల్లో మురుగు కాలువలు తీయడం లేదు. కాలనీవాసుల ఫిర్యాదులు పట్టించుకోవడం లేదు. ప్రధాన, అంతర్గత రహదారుల్లో రోజూ చెత్తను తరలించడం లేదు. డివిజన్లలోని పలు కూడళ్లలో రెండు రోజులకోసారి తీసుకెళ్తున్నారు. ఇంటింటా చెత్త సేకరణ రోజూ జరగడం లేదు. దీంతో



ఇళ్లలో పోగవుతున్న చెత్తను వీధుల్లో, కాలువల్లో పడేస్తున్నారు. స్వచ్ఛ ఆటోలు మూడు, నాలుగు ట్రిప్పులు వేయాలి. ఒకటి లేదా రెండింటితో సరిపెడుతున్నారు. చెత్తను తరలించే ట్రాక్టర్లు రెండేసి ట్రిప్పులు పూర్తి సామర్థ్యంతో వెళ్లాలి. ఒకటే ట్రిప్పు లేదా, తక్కువ చెత్తతో వెళ్తున్నాయి. మురుగు కాలువల శుభ్రం చేసేందుకు కార్మికులకు కాలనీలు కేటాయించాలి. ఇంటింటా చెత్త సేకరణను ఆకస్మికంగా తనిఖీలు చేయాలి. చెత్తను తరలించే వాహనాలకు జీపీఆర్ఎస్ సిస్టమ్(వెహికల్ ట్రాకింగ్) ఏర్పాటు చేయాలి. మేయర్, కమిషనర్, అధికారులు నిరంతరం డివిజన్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి. 66 డివిజన్ల వారీగా పారిశుద్ధ్యం పనులకు పక్కా ప్రణాళిక ఉండాలి. కాజీపేట, హనుమకొండ ప్రాంతాల్లో ఏ కాలనీకెళ్లినా మురుగు కాలువల నిండా వ్యర్థాలు, రహదారుల్లో చూస్తే చెత్త కనిపిస్తుంది. నగరంలో పారిశుద్ధ్యం పనులు అధ్వానంగా ఉన్నాయి. పనిచేయని ఉద్యోగులను బదిలీ చేయండి.

## చిన్నపాటి వర్షానికే రోడ్లపై నిలిచిన వర్షపు నీరు

**వేములవాడ, డిసెంబర్ 03 తెలంగాణ దినపత్రిక** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో సోమవారం రాత్రి కురిసిన చిన్నపాటి వర్షానికి రోడ్లపై వర్షపు నీరు నిలిచింది. దీంతో మంగళవారం పట్టణంలోని వాహనదారులు, ప్రయాణికులు, రాజన్న భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటికి ప్రధాన కారణం.. సరైన డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు లేకపోవడంతో రోడ్లపైకి వర్షపు నీరు నిలిచిపోతుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించాలని కోరారు.



# వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేసింది కేసీఆరే

**- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదైనా వికలాంగులకే చేసిందేమీ లేదు.- మనోధైర్యంతో ప్రపంచాన్ని జయించే సత్తా ఉంద.- ఎంతో మంది ఆదర్శంగా నిలుస్తున్నారు.- ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా వారితో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్సీ కవిత.- శేరిలింగంపల్లి వికలాంగులకు నూతన వస్త్రాలు అందజేత.- రవీందర్ యాదవ్ పేదల కోసం అహర్నిషలు శ్రమిస్తున్నారు -ఎమ్మెల్సీ కవిత.- కేసీఆర్ ఉంటేనే వికలాంగులకు భరోసా -రవీందర్ యాదవ్.**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 03, (తెలంగాణ పత్రిక) వికలాంగులకు అండగా నిలిచి ఆదుకుంది భారాస అధినేత కేసీఆర్ మాత్రమేనని ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత అన్నారు. అధికారంలోకి రాగానే రూ. 3000 పింఛన్ ను ఇవ్వడంతో పాటు దాన్ని పెంచిన ఘనత కూడా కేసీఆర్ దేనని వెల్లడించారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి వికలాంగులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వారికి నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ను ఎమ్మెల్సీ కవిత కొనియాడారు. సామాన్యుల కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసం రవీందర్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. వికలాంగులను కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చలేదన్నారు. దివ్యాంగుల సంక్షేమాన్ని చేసి చూపించింది కేవలం కేసీఆర్ మాత్రమేన న్నారు. వికలాంగులు అన్నింట్లోనూ రాణించాలన్నారు. మనోధైర్యంతో ప్రపంచాన్ని జయించే శక్తి వికలాంగులకు ఉందని, ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో సాధించిన ఘనతలు ఉన్నాయని గుర్తు చేశారు. భారాస పేదల పక్షాన నిలవడమే కాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తో పాటు శేరిలింగంపల్లి నుంచి తరలి వచ్చిన నేతలు, పలువురు



వికలాంగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లా డుతూ.. వికలాంగులు అన్నింట్లో రాణించాలని, మనోధైర్యంతో ప్రపంచాన్ని జయించే సత్తా ఉందని చెప్పారు. భారాస అధికారంలోకి రాగానే వికలాంగుల సంక్షేమం కోసం పలు కీలక నిర్ణయాలతో కేసీఆర్ అండగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు..

# నూతన పిఆర్సి వెంటనే ప్రభుత్వం ప్రకటించాలి

## తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్)మెదక్ జిల్లాశ శాఖ .-టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రణీద్ కుమార్

వెల్దుర్తి మండలం డిసెంబర్03 తెలంగాణ పత్రిక: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండవ పిఆర్సిని ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా వెంటనే ప్రకటించి అమలు పరచాలని, టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రణీద్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వెల్దుర్తి మండలం లోని సభ్యత్వ నమోదులో జిల్లా అధ్యక్షులు ప్రణీద్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో ఉపాధ్యా యులు, ఉద్యోగులు పెన్షనర్లు, కూడా భాగస్వాములే అని, వారి భాగస్వా మ్యంతోనే ప్రభుత్వం విజయాలు సాధిస్తుందని విజయ ఫలాలను ఉ ద్యోగులకు కూడా అందించాలని కోరారు. పెండింగ్లో ఉన్న నాలుగు డీఏల ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని వారు కోరారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. 317 జీవో మేరకు స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు అందరికీ స్థానిక జిల్లాలకు పంపించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తదనుగుణమైన ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు. మధ్యాహ్నం భోజనం నిర్వహణలో ఉపాధ్యాయులు పాత్ర తగ్గించి ప్రత్యేకమైన వ్యవస్థను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన



భోజనం అందించుటకు చర్యలు చేపట్టాలని కోరారు. విద్యా రంగ సంస్కరణలపై ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో, విద్యారంగ నిపుణు లతో చర్చించి విద్యార్థులకు శ్రేయస్సు కల్గించే నిర్ణయాన్ని అమలు పర చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి పరశురాం మల్లేశం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన విజయోత్సవాలు




నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:03తెలంగాణ దినపత్రిక: నర్సాపూర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో అర్బన్ డే కార్యక్రమాలను నిర్వహించారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రం నుండి పురపాలక సంఘం వరకు ఎస్ హెచ్ జి మహిళలు పురపాలక సంఘం సిబ్బంది మెప్మా సిబ్బంది తో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పురపాలక సంఘం వద్ద పురపాలక సంఘం సిబ్బందికి హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు .మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మెప్మా విభాగం వారికి సంబంధించినటువంటి ఎస్ ఎస్ జి మహిళలకు బ్యాంకు రుణాలు, వీధి వ్యాపారులకు రుణాలు ఇందిరా మహిళా శక్తి రుణాలకు సంబంధించినటువంటి జంబో చెక్కులను ముఖ్య అతిదిగా విచ్చేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పంపిణి చేశారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, మహిళా శక్తి గొప్పదని అన్నారు .ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ స్వామి శ్రీ దుర్గప్ప అశోక్ గౌడ్ నర్సాపూర్ ఆర్డిఓ శ్రీ మహిపాల్ రెడ్డి , కమీషనర్ శ్రీ పి. రామకృష్ణ రావు , వైస్ చైర్మన్ నయిముద్దీన్ , డిప్యూటీ డిం హెచ్ఓ సృజన పిడి ఇంద్ర గారు ,స్థానిక తహసిల్దార్ శ్రీనివాసరావు , మరియు కౌన్సిలర్, పంబల్ల రామచం దర్ , పట్టణ అధ్యక్షుడు, పంబాల బిక్షపతి నాయకులు, ఆంజనేయులు గౌడ్ బాల్ రెడ్డి , జ్ఞానేశ్వర్ ఎస్ హెచ్ జి మహిళలు, పత్రిక విలేకరులు మరియు పట్టణ ప్రజలు కార్యకర్తలు నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

## అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం - కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 03:వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనల నిమిత్తం ఈనెల 7 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆమె జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం తన చాంబర్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రాక ఏర్పాట్ల విషయమై జిల్లా అధికారులతో కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాత్కాలిక సమాచారం మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి 7 వ తేదీన బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్, నల్గొండ మెడికల్ కళాశాల ప్రారంభం, స్కిల్ సెంటర్ తదితర వాటిని ప్రారంభించి అనంతరం నల్గొండలోని నాగార్జున కళాశాల మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇందుకుగాను ఆయా కార్యక్రమాల వద్ద ఇన్చార్జి అధికారులు ఏర్పాట్లలో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని, ముఖ్యంగా బహిరంగ సభ వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆమె ఆదేశించారు .ఈ విషయమై ఆమె నీటిపారుదల శాఖ ,వైటీపీఎస్, మున్సిపల్ ,రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల అధికారులతో ఏర్పాట్ల పై సమీక్షించారు .రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు తదుపరి కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించడంతోపాటు, ఏర్పాట్లపై సూచనలను తీసుకొని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ జి. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ అమరేందర్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# పోటీల ద్వారానే విద్యార్థుల ప్రతిభ గుర్తింపు

## - ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్- రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు





టేక్మాల్ ప్రతినిధి డిసెంబర్ 03: తెలంగాణ పత్రిక:మండల కేంద్రమైన టేక్మాల్ జిల్లా మంగళవారం పరిషత్ ఉన్నతపాఠశాలలో 10 వ తరగతి, 9వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు ఐశ్వర్య, రేణుక లను క్రీడా పోటీలలో ఎంకరేజ్ చేసిన సైన్స్ టీచర్ ఉమామహేశ్వర రాజు,లను విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయులు ఆమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కుమ్మరి బాలమణి లతో కలిసి విద్యార్థులను ఘనంగా శాలువాతో సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా టేక్మాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ. అంతరించి పోతున్న జీవరాసుల రక్షణ పై చక్కటి ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయిలో ఎంపికై ప్రథమ బహుమతి పొంది రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ కు విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణించి సృజనాత్మకతను పెంపొందించాలన్న ఆలోచనలో శాస్త్ర విజ్ఞాన వారోత్సవాల పోటీల ద్వారానే విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను చాటుకున్నారని అన్నారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై మక్కువ చూపాలని అలాగే పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే బాగా చదువుకోని పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యా బోధన అందించాలని ఆయన సూచించారు ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉ పాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాదేపురం గంగన్న పై చేసిన ఆరోపణలు ఖండిస్తున్నాం

**- ఆరోపణలు చేసిన వారు గంగన్నకు బహిరంగ క్షమాపణ చెప్పాలి- లేదంటే అసోసియేషన్ పరంగా చర్యలు తీసుకుంటాం- క్షమాపణ కోరకపోతే చట్టరీత్యా చర్యలకు వెనకడం**

బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 03 తెలంగాణ పత్రిక తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కట్కూరి మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాదేపురం గంగారాంపై ఆరోపణలను ఖండిస్తున్నామని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పూరి మల్లేష్ పేర్కొన్నారు. మంగళవారం బాన్సువాడలోని రోడ్డు భవనాల శాఖ విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత నెల 29న హైదరాబాదులో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రథమ మహాసభ నిర్వహించామని ఆ మహాసభ నిర్వహణకు రాష్ట్ర కమిటీ సభ్యులందరూ తమవంతుగా నిధి వసూలు విలేకరులను సమీకరణ చేయాలని అనుకున్నామని అందుకు బాధ్యత తీసుకున్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జిగా ఉన్న కాదేపురం గంగన్న కు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బాన్సువాడ నుండి నిధి వసూలు చేసి రాష్ట్ర కమిటీకి అందించారని తెలిపారు. ఇదే విషయంపై కామారెడ్డి జిల్లా కమిటీ నాయకులు వారికి తెలియకుండా వారికి చెప్పకుండా ఉపాధ్యక్షులైన గంగన్న బాన్సువాడ నుండి అక్రమ వసూలకు పాల్పడ్డారు. విలేకరుల సమావేశంలో ఆరోపణలు చేయడం గంగన్నను అవమానం పరిచినట్లేనని అన్నారు. గంగన్న అక్రమ వసూలుకు పాల్పడినట్లయితే రాష్ట్ర కమిటీకి ఫిర్యాదు చేసి చర్చించాల్సి ఉండగా రాష్ట్ర నాయకత్వానికి చెప్పకుండా గంగన్న పై ఆరోపణలు చేయడం తీవ్రంగా పరిగణించబడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మహాసభల నిర్వహణలో భాగంగా రాష్ట్ర కమిటీ సభ్యులందరూ నిధి వస్తువులకు బాధ్యత తీసుకున్నారని, అందులో భాగంగానే రాష్ట్ర మహాసభల నిర్వహణ కోసం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాదేపురం గంగన్న బాన్సువాడ నుండి తమ వంతుగా నిధి వసూలు చేసి రాష్ట్ర కమిటీకి



అందజేశారని ఆయన ఇచ్చిన నిధి వల్లనే రాష్ట్ర మహాసభలు విజయవంతమయ్యాయని అన్నారు. అటువంటి గంగన్న పై జిల్లా నాయకులు రాష్ట్ర కమిటీ నాయకులతో చర్చించకుండా విషయం చెప్పకుండా తప్పుడు ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. అటువంటి జిల్లా నాయకులపై త్వరలోనే అసోసియేషన్ పరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందేల రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల విజయవంతానికి తమ వంతు బాధ్యతగా రాష్ట్ర ఉ పాధ్యక్షులు అయినా కాదేపురం గంగన్న నిధి వాసులు చేసి రాష్ట్ర కమిటీకి అందజేశారని రాష్ట్ర మహాసభల విజయవంతం కృషిచేసిన గంగన్న పై అవస్థవాలు మాట్లాడుతూ తప్పుడు ఆరోపణలు చేసిన జిల్లా కమిటీ నాయకులు వెంటనే విలేకరుల సమావేశంలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వారు క్షమాపణలు గనుక చెప్పినట్లయితే వారిపై అసోసియేషన్ పరంగా చర్యలు తీసుకోవడంతో పాటు చట్టరీత్యా కూడా చర్యలు తీసుకో వడానికి వెనకంజ వేసేది లేదని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాదేపురం గంగన్న, జగిత్యాల జిల్లా కమిటీ నాయకులు స్వామి పాల్గొన్నారు.

# భూములే మాకు ఆధారమని, భూములు ఇచ్చుటకు నిరాకరిస్తూ, గ్రామసభను బహిష్కరించిన రైతులు

మేడిపల్లి, భీమారం. డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక : భీమారం మండలం గోవిందారం గ్రామంలో సూరమ్మ చెరువు కుడి కాలువ నిర్మాణం కోసం భూసేకరణ కోసం ఏర్పాటు చేసిన గ్రామసభను రైతులు బహిష్కరించారు. భూసేకరణ నిమిత్తం వారం రోజుల క్రితం ప్రాథమిక నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేశారు. ఈ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ భూములు ఇచ్చుటకు నిరాకరిస్తూ రెవెన్యూ అధికారులు నిర్వహించినటువంటి గ్రామసభను బహిష్కరించారు. గోవిందారం రెవెన్యూ పరిధిలోని గోవిందారం, దేశాయిపేట, రాజలింగంపేట గ్రామాలు భూ నిర్వాసిత బాధితులందరూ కలిసి ఈ భూసేకరణను నిలుపుదల చేసి మాకు న్యాయం చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఈ భూసేకరణలో పూర్తిగా చిన్న సన్నకారు రైతులు ఉన్నామని, మా కుటుంబం జీవనాధారం ఈ భూములపై ఆధారపడి ఉందని, మా కుటుంబ పోషణ జరగాలంటే ఈ భూములే మాకు ఆధారమని, కావున ఇట్టి భూమి ఇచ్చుటకు మేము అంగీకారంగా లేము అని తెలియపరుస్తూ గ్రామ సభను బహిష్కరిస్తూ ఎలాంటి సంతకాలు చేయకుండా ఏకవాక్య తీర్మానం చేయడం జరిగింది. తదనంతరం ఎమ్మార్వోకు బాధితులందరూ కలిసి భూ సేకరణ నిలుపుదల



చేస్తూ ప్రాథమిక నోటిఫికేషన్ రద్దు చేయాలని వినతిపత్రం అందించడం జరిగింది. ఈ చెరువులను నింపుటకు అవసరమైతే గత ప్రభుత్వం సర్వే చేసిన విధంగా వరద కాలువ పునర్జీవ పథకం కింద ఎత్తిపోతల ద్వారా కథలాపూర్ మండలానికి దుంపెట వరద కాలువ నుండి భీమారం మేడిపల్లి మండలాలకు రంగాపూర్ వరద కాలువ నుండి లిఫ్టు ద్వారా చెరువుల నింపాలని సూచించడం జరిగింది.

# తండ్రి కోసం తపన-భర్త రాక కోసం ఆవేదన 3 సంవత్సరాలుగా ఆచూకిలేని ఇంటి యజమాని

నిర్మల్ జిల్లా ప్రతినిధి-డిసెంబర్-3-తెలంగాణ పత్రిక:- నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం గోడల పంపు గ్రామానికి చెందిన సింగం రాజేశ్వర్ అనే వ్యక్తి ఆరు సంవత్సరాల పాటు విదేశాల్లో ఉండి ఎంతో కొంత సంపాదించి ఉన్న బాకీలను తీరుద్దామని కొండంత ఆశతో సౌదీ అరేబియా కి గత ఆరు సంవత్సరాల కిందట వెళ్ళాడు మూడు సంవత్సరాల తర్వాత ఇంటికి డబ్బులు పంపిస్తానని చెప్పి బయటకు వెళ్లిన వ్యక్తి ఇంతవరకు డబ్బులు పంపకపోగా ఆ వ్యక్తి ఎక్కడికి వెళ్లాడు ఏంటి అన్నది ఇప్పటివరకు ఎవరికీ తెలియని విషయం ఇదే విషయమై కుటుంబ సభ్యులు భార్య లక్ష్మి కొడుకు సిద్ధార్థ కలిసి యజమానికి ఫోన్ చేసినప్పటికీ యజమాని స్పందించడం లేదు. కుటుంబ సభ్యులకు మాత్రం మూడు సంవత్సరాల క్రితం సౌదీ అరేబియాలోని దరియా అనే ప్రాంతంలో ఉన్నట్టు సమాచారం అందింది ఆ తర్వాత ఆ ప్రాంతంలోనే తను తప్పిపోయాడని తెలిసిందన్నారు. దీంతో దిక్కుతోచని పరిస్థితుల్లో తల్లి కొడుకు ఇద్దరు



కలిసి సింగం రాజేశ్వర్ ఆచూకీ ఎలాగైనా కనుక్కోవాలని కోరుతూ కన్నీటి పర్యంతం అవుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు ఒకవైపు భర్త రావడంలేదని ఆవేదన మరోవైపు తండ్రి ఎక్కడికెళ్లాడో తెలియని పరిస్థితిలో ఇద్దరు కలెక్టర్ కార్యాలయానికి వచ్చి తమ గోడును వెల్లబోసుకున్నారు.

## ధాన్యాన్ని పరిశీలించిన విజయ్ చంద్ర



తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం: ఈరోజు మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ.ఎస్.విజయ్ చంద్ర మధిర మార్కెట్ యార్డును సందర్శించి రైతులు పండించిన ధాన్యాన్ని పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా రైతులతో మాట్లాడుతూ తేమశాతం 17% లోపు ఉండాలని మరియు ఇతర నాణ్యత ప్రమాణాలను పాటించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి మద్దతు ధర పొందగలరని రైతులకు వివరించడం జరిగింది.

గ్రేడ్ ఏ (సన్న రకం) – రూపాయలు .2320/– కమాన్ (దొడ్డ రకం)– రూపాయలు .2300/– మరియు సన్నారకానికి తెలంగాణ ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ ఇస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు జిష్ణు అమృత మరియు మధిర,మడుపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు ,

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 03 తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామ శివారు వాగు నుండి మంగళవారం ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న గుర్రం శ్రీకాంత్ గౌడ్ మరియు సూర దేవరాజు అను ఇద్దరి వ్యక్తులను పట్టుకుని 2 ట్రాక్టర్‌లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించి వారిద్దరినీ రిమాండ్ చేయ డం జరిగిందని తంగళ్ళపల్లి ఎస్సై బి రామ్మోహన్ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ.. మండల పరిధిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తూ చట్ట వ్యతిరేక కార్యక లాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని ఆయన హెచ్చరిం చారు. ఎస్సై వెంట కానిస్టేబుళ్ల నరేందర్, శ్రీనివాస్, శ్రీకాంత్ ఉన్నారు.

## నాలుగు ద్విచక్ర వాహనాలకు నిప్పు పెట్టిన వ్యక్తి అరెస్టు

**కేసు నమోదుచేసిన 2 గంటల్లో సీసీ కెమెరాల సహాయంతో నిందుతున్ని పట్టుకొన్న పోలీసులు**



సిరిసిల్ల, డిసెంబర్ 03. (తెలంగాణ పత్రిక):తేదీ 2-12-2024 రోజున తెల్లవారుజామున అందాదా ఒంటిగంట సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు సిరిసిల్ల పట్టణంలోని పెద్దూర్ డబుల్ బెడ్ రూమ్ హౌసేస్ బ్లాక్ నెంబర్ 33 ముందు పార్కు చేసినటువంటి నాలుగు మోటర్ సైకిల్స్ ను గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి కాలబెట్టినారని అంకం సందీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది. కేసు నమోదైన రెండు గంటల వ్యవధిలోని సీసీ కెమెరాల సహాయంతో మరియు హ్యూమన్ ఇంటలిజెన్స్ ఉపయోగించి నిందితుల్ని పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ చేయడమైనది. నిందితుని వివరములు:ఆకారం బాలయ్య, తండ్రి: మల్లయ్య, కులం: మాల, నివాసం: డబుల్ బెడ్ రూమ్ హౌసెస్ పెద్దూర్ సిరిసిల్ల.

## కార్డెన్ సర్చ్ లో ద్విచక్ర వాహనాలకు చలాన్లు అక్రమ మద్యం పట్టివేత



ధర్మసాగర్ డిసెంబర్ 3( తెలంగాణ పత్రిక):మంగళవారం కమిషనర్ ఆఫ్ పోలీస్ వరంగల్ ఆదేశాల మేరకు కాజీపేట ఏసీపి పుప్పాల తిరుమల్ సూచన మేరకు ఉనికి చర్ల గ్రామంలో పోలీస్ సిబ్బంది కార్డన్ సెర్చ్ చేయడమైనది . కార్డెన్ సర్చ్ లో భాగంగా సరైన పత్రాలు లేని 27 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటికి చల్లాన్ లు వేయడమైనది. 79 వేల అక్రమ మద్యం పట్టుకొని కేసు నమోదు చేయడమైనది. ఈ కార్యక్రమంలో కాజీపేట ఏసీపి తిరుమల్ ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ ఏ ప్రవీణ్ కుమార్ ఎల్కతుర్తి ఇన్స్పెక్టర్ కమలాపూర్ ఇన్స్పెక్టర్ కాజీపేట డివిజన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఊళ్లె పోచమ్మ పునర్నిర్మాణ ఆలయానికి విరాళం

కొడిమ్యాల డిసెంబర్ 03.(తెలంగాణ పత్రిక) కొడిమ్యాల గ్రామ ఊళ్లె పోచమ్మ ఆలయ పునర్నిర్మాణం జరుగుచున్నది. స్నేహితుల ద్వారా విషయం తెలుసుకొని డబ్బు తిమ్మయ్యపల్లి వాస్తవ్యులు ప్రముఖ సామాజిక వ్యాపార వేత్త ఏలేటి కమలాకర్ రెడ్డి ఆలయ నిర్మాణం కొరకు ఇరువై వేల నూట పదహారు రూపాయలు 20.116.పోచమ్మ ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుల వారికి అందజేశారు. సహకరించిన దాత ఏలేటి కమలాకర్ రెడ్డికి కొడిమ్యాల గ్రామప్రజల తరపున ఆలయ కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ గ్రామం లోని ఊళ్లే పోచమ్మ తల్లి ఆశీర్వాదాలు మీకు ఎల్లవేళలా ఉంటాయని భవిష్యత్తులో మీరు ఉన్నత శిఖరాలని అవరోధించాలని మా కొడిమ్యాల గ్రామం పోచమ్మ ఆలయం కమిటీ తరపున కోరుకుంటు న్నాం.కొడిమ్యాల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణ కమిటీ గ్రామ ప్రజలు.

# చదువు శాపమా....? లేక లోపమా...?

### తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ నాయకుడు పుట్ట భాస్కర్ డిమాండ్...!

బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 03 తెలంగాణ పత్రిక:కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం ఉన్నత చదువులు చదివి వారి భవిష్యత్తుని మంచి బాటలో వేసుకుంటారని తల్లిదండ్రులు అప్పుల పాలైనప్పటికీ వారి పిల్లలను హైదరాబాదులో ఉండే కార్పొరేట్ కళాశాలలో చదివిస్తుంటారు... కానీ ప్రతి ఏడాది ఎంతోమంది విద్యార్థులు కళాశాలల యొక్క మరియు విద్యా సంస్థలలో బాత్రూంలో హాస్టల్లో బలం మరణానికి పాల్పడుతున్నారు... ఇలా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడానికి గల కారణాలను మాత్రం ఏ ప్రభుత్వాలు ఏ తల్లిదండ్రులు ఏ విద్యాసంస్థలు గుర్తించలేకపోతున్నాయి.... మనకెందుకులే చనిపోయింది మన పిల్లవాడు కాదు కదా అనుకుంటూ కొందరి తల్లిదండ్రులు అనుకుంటున్నారు.....కానీ అలాంటి సమస్యతో వారి పిల్లలు కూడా చెప్పుకోలేక లోలోపలేకుములిపోతున్నారని అర్థం చేసుకోలేకపోతున్నారు....సమస్య వారి వరకు వస్తే గానీ వారికి ఈ విషయం అర్థం కావటం లేదు.... చదువు అనేది ఎప్పుడు కూడా నిర్బంధంలో ఉండకూడదు స్వచ్ఛమైన వాతావరణంలో ఆహ్లాదకరంగా విద్యను అందించాలి...కానీ హైదరాబాదులో ఉండే పెద్ద పెద్ద కళాశాలలో పెద్ద విద్యాసంస్థలు అన్నీ కూడా భవనాల్లో నిర్వహిస్తుంటారు పిల్లలు ఆడుకోవడానికి కనీసం ఆట స్థలాలు కూడా ఉండవు... విద్యార్థులని కనీసం గేటు దాటి బయట కూడా రానివ్వకుండా నిర్బంధ విద్యను అందిస్తుంటారు....అది చాలామంది విద్యార్థులకి నరకప్రాయంగా ఉంటుంది ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పినప్పటికీని వారు వారి భవిష్యత్తు కోసం పట్టించుకోవటం లేదు.....అలా చాలాసార్లు చెప్పి చూసి విద్యార్థులు వారికి చదువు కంటే వారి భవిష్యత్తు కంటే చావే మేలుకొని అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు...చదువు ఎప్పుడూ అయితే వ్యాపారంగా మారిపోయిం దో అప్పుడు విద్యార్థులు బలిపశువులుగా మారిపోయారు.... వారి యొక్క తల్లిదండ్రులు కార్పొరేట్ విద్యాసం స్థలవారు చెప్పింది వింటూ గంగిరెద్దుల తల ఊపుతూ ఉన్నారు....! ఇది మారాలి....! ఇది మార్చడానికి ప్రభుత్వాలు కఠినమైన నిర్ణయాలు



తీసుకుని విద్యాసంస్థల్లో విద్యార్థులు చనిపోతే వారి ప్రభుత్వానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా వచ్చే విధంగా చట్టాన్ని చేయాలి అలాగే కచ్చితంగా ర్యాంక్ వస్తుందని చెబుతూ అబద్ధాలు చెబుతున్న కార్పొరేట్ కళాశాలల పైన చట్టపరమైన చర్యలు తీసుకునే విద్యా హక్కు చట్టంలో కటిన నిర్ణయాలను పొందుపరచాలి...! ఈ విషయం పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే ఇంకా ఎంతో మంది విద్యార్థులను చదువు అనే కార్పొరేట్ భూతం బలి తీసుకుంటూనే ఉంటుంది.....ఒకసారి తల్లిదండ్రులు కూడా మనస్ఫూర్తిగా ఆలోచించాలని పిల్లలకు దేని పట్ల ఆసక్తి ఉందో వారికి అదే చేయిస్తే వారు ఉన్నతమైన స్థానానికి చేరుకుంటారని...! బిసి సంఘం తెలుగు నాడు సంఘం తరపున నేను కోరుకుంటున్నాను...! ఏది ఏమైనా ఇందులో భాగమైన ప్రతి ఒక్కరు ఒకసారి పున పరిశీలన చేసుకోవాలి లేదంటే కార్పొరేట్ చదువు ఇంకా ఎంతో మంది జీవితాలను కబళించి వేస్తుంది....! అల్లారు ముద్దుగా పెంచుకునే బిడ్డలను వారి తల్లిదండ్రులకు దూరం చేస్తుంది కన్నీటిని మిగులుస్తుంది...!

# ఉత్పత్తిలో నాణ్యత, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

### ఏరియా జిఎం లను ఆదేశించిన సింగరేణి సిఎండి ఎన్ బలరాం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక):– పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని, సింగరేణితో ఒప్పందం ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరిపడా బొగ్గును సరఫరా చేసేందుకు వీలుగా రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సింగరేణి చైర్మన్, ఎండి ఎన్ బలరాం ఆదేశించారు. మంగళవారం సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల జిఎం లతో ఉత్పత్తిపై వీడియో కాన్ఫరెన్స్ తో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బొగ్గు ఉత్పత్తి సాధనకు వీలుగా రోజుకు 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలి ఉన్న 120 రోజుల్లో ప్రతీ నిమిషం విలువైనదని తెలిపారు. ఉత్పత్తి లక్ష్య సాధనకు అన్ని ఏరియాలు సమష్టిగా కృషి చేయాలన్నారు. గనులలో ప్రతీ నిమిషం ఉత్పత్తికి కీలకమైనదని, ఆలస్యంగా ఉత్పత్తి కార్యకలాపాలు జరగకుండా ప్రతీ గని మేనేజర్, ప్రాజెక్టు అధికారి చొరవ తీసుకోవాలన్నారు. ఉదయం 7 గంటల వరకు అందరు అధికారులు గనుల వద్దకు చేరుకుని, కార్మికులకు దిశా నిర్దేశం చేయాలని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ విధిగా 8 గంటల పాటు పనిచేసేలా చూడాలని, క్రమశిక్షణ పాటించకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కంపెనీ యంత్రాల పనితీరును మెరుగుపరచాలని, కనీసం 18 గంటలు వినియోగించేలా చూడాలన్నారు. అదే సమయంలో ఉత్పత్తి సాధనలో నాణ్యతకు, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడంతో సింగరేణి వినియోగదారులను కాపాడుకోగలమని, పోటీ మార్కెట్లో



నిలదొక్కుకోగలమని తెలిపారు. స్వీయ రక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, తద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. నూతన ప్రాజెక్టులైన కొత్తగూడెంలోని వీకే ఓసిపి, ఇల్లందులోని రోంపేడు ఓసిపి లో వచ్చే మూడు నెలల్లో ఉత్పత్తి ప్రారంభమయ్యేలా చూడాలని తెలిపారు. అదే సమయంలో ఒడిశా నైనీ బ్లాక్లో చెట్ల గణన కొంత పూర్తయిన నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తితో ముడిపడిన ఇతర కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు డి సత్యనారాయణ రావు, కో వేంకటేశ్వరరెడ్డి, కో ఆర్డినేషన్ జిఎం ఎస్డిఎం సుభానీ, మార్కెటింగ్ జిఎం డి రవిప్రసాద్, కార్పొరేట్ జిఎం లు, ఏరియా జిఎం లు పాల్గొన్నారు.

# సంబరాలు చేసుకోవడం కాదు రైతుల ధాన్యం కొనుగోలు చేయండి

- సీతారాంపూర్ లో సన్న వడ్లు కొనుగోలు చేయకపోవడంపై బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫైర్...
- నెలరోజులు కావస్తున్న సన్నవరి ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతు రాజిరెడ్డి ఆవేదన..



చిగురుమామిడి,డిసెంబర్ 03(తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏదో సాధించినట్లు సంబరాలు చేసుకోవడం కాదని,రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆరోపించారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామంలో మాజీ జెడ్పిటిసి ఏలేటి రాజిరెడ్డి 12ఎకరాల్లో సాగుచేసిన సన్న వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.సన్న వడ్లు 43కిలోల 3వందల గ్రాముల తూకం వేస్తామని లేకుంటే తూకం వేసే ప్రసక్తే లేదని సింగిల్ విండో సిబ్బంది వెనుక తిరిగి వెళ్లిపోయారని బాధిత రైతు రాజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.43కిలోలు తూకం వేయాలని బాధిత రైతు వేడుకొన్న వినకుండా వెళ్లిపోయారని చెప్పారు.కిలో 3వందల గ్రాములు ఎక్కువ జోకితే తాను లక్ష రూపాయలు వరకు నష్టపోయే అవకాశం ఉందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని, రైతులకు రైతు భరోసా,రుణమాఫీ చేయకుండా నానా ఇబ్బందులు పెడుతూ రైతుల ఉసురు పోసుకుంటుందని అంజయ్య పేర్కొన్నారు.రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి బాధిత రైతులు రాజిరెడ్డి, రాజయ్య,రాజు,చంద్రయ్యల సన్నవడ్లను వెంటనే తూకం వేయించాలని,అకాల వర్షాలతో బాధిత రైతు రాజిరెడ్డి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మహంకాళి కొమురయ్య,తదితర రైతులు ఉన్నారు.

# జమ్మికుంట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్



హుజురాబాద్ డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని జమ్మికుంట పోలీస్ స్టేషన్ ను మంగళవారం నాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు.సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు.పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు.నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సిపి వెంట ట్రైని ఐపీఎస్ వసుంధర యాదవ్ జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వరగంటి రవి,ఎస్సై ఆరోగ్యం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## భావోద్వేగానికి లోనై కంటతడి పెట్టిన ఎమ్మెల్యే సత్యం



గంగాధర డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక) : చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పదవి బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గంగాధర మండలం మధుర నగర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తన భార్య రూపాదేవిని గుర్తు చేసుకుంటూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కంటతడి పెట్టారు. తన జీవితంలో అతి ముఖ్యమైన వ్యక్తిని కోల్పోయినట్టు, అతి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న తనకు ఆ సమయంలో చొప్పదండి నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అండగా నిలిచినట్టు తెలిపారు. కష్ట సమయంలో అండగా నిలిచిన చొప్పదండి నియోజకవర్గం ప్రజలకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేనంటూ భావోద్వేకంతో మాట్లాడారు ఎమ్మెల్యే కంటతడి పెట్టడంతో అక్కడే ఉన్న నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను ఓదార్చారు

## కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం



వెంకటాపురం తెలంగాణ పత్రిక డిసెంబర్ 3 :వెంకటాపురం మండల కేంద్రంలోని బండ్ల బజారు వీధిలో జరిగినటువంటి కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిధిగా విచ్చేచిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కిరణ్ కుమార్ వర్మ పాల్గొని ఆ వీధి ప్రజలతో ఆప్యాతగా మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవటం జరిగింది. ఆ వీధిలోని ప్రజలు పలు సమస్యలు ఉన్నాయ్ అంటూ తెలియజేయటం జరిగింది. అట్టి సమస్యలను వీలైనంత త్వరగా తీరుస్తానని తెలియపరచటం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల %ంఎ% సెల్ అధ్యక్షులు రావుల నాని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చిట్టీమల్ల దేవా రాపోలు బాబురావు, జపాటి వెంకన్న, రెడ్డీబోయిన సర్వేశ్వరావు, కందుకూరి చిన గట్టు, తులసిగారి రాంబాబు, జూబ రమేష్, నామన రామకృష్ణ రాపోలు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సారంగపూర్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వార రైతులకి సూచనలు



సారంగపూర్ మండలం (తెలంగాణ దిన పత్రిక) డిసెంబర్ 3 సారంగపూర్ మండలంలోని రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వార రైతులకి వరిలో నారుమడి యాజమాన్యం పద్ధతులు వివరించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ సలహాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి,ఏఈవో ఆంజనేయులు,వెంకటేష్ రైతులు పాల్గొన్నారు.

## ఏబిసిడి వర్గీకరణ జరగకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు.. ముదిమాణిక్యం గ్రామ శాఖ అధ్యక్షుడిగా జేరిపోతుల రమేష్ ఎన్నిక**



చిగురుమామిడి,డిసెంబర్03(తెలంగాణ పత్రిక):ఏబిసిడి వర్గీకరణ జరగకుంటే ఉద్యమాన్ని మరింత వృద్ధుతం చేస్తామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు తెలిపారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశానికి దొబ్బల బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు వేస్తున్నట్లు తెలిపారు.అనంతరం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా జేరిపోతుల రమేష్ ను, ఉపాధ్యక్షులుగా బోయిని సంతోష్ తోపాటు పూర్తి స్థాయి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కాత మల్లయ్య,మండల ఉపాధ్యక్షులు బోయిని శ్రీనివాస్,బోయిని లక్ష్మణ్,జేరిపోతుల వెంకటస్వామి,కట్ల సుధాకర్,సదానందం,సురేష్, కుమార్,పోచయ్య,బాలయ్య, రాజయ్య,సంపత్, కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు జిల్లా కలెక్టర్..

- సివిల్స్ లో ఆలిండియా మొదటి ర్యాంకర్ దివ్యంగురాలే జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.
- దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది.
- వికలాంగులకు సమాన న్యాయం సమాన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు న్యాయ సేవా సహాయ సహకారాలు అందిస్తాం సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్..
- ఆత్మస్థైర్యంతో వికలాంగులు అన్ని రంగాల్లో ముందుండాలి అడిషనల్ ఎస్పీ మహేందర్
- ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు:జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 03 తెలంగాణ పత్రిక: మంగళవారం, జిల్లా కేంద్రంలోని మెదక్ స్టేడియంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ మహేందర్, జిల్లా సివిల్ కోర్టు జడ్జి జితేందర్, అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డి డబ్ల్యూ స్వరూప, డిపిఆర్ఓ రామచంద్ర రాజు తో కలిసి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి, వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. అందరూ కలిసి మెలిసి ఉంటూ వైకల్యాన్ని పారద్రోలాలి అనే థీమ్ తో ఈ 2024 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.దివ్యాంగులుగా పుట్టడం లోపం కాదు.. అదృష్టం అని అన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం – 2016 ప్రకారం వైకల్య లక్షణాలు 5 నుంచి 21 కి పెంపు చేసినట్లు వివరించారు ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకు ప్రత్యేక సీట్ సౌకర్యం కల్పించడంతోపాటు, మెదక్, నర్సాపూర్ బస్టాండ్లలో వారికి ప్రత్యేకంగా కుర్చీలు ఏర్పాటు చేసేందుకు దివ్యాంగులందరికీ అందరికీ తెలిసేలా నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేసేలా సంబంధిత ఆర్టీసీ డిఎం తో సంప్రదించి చర్యలు చేపడతామని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రౌండ్ ఫ్లోర్ నందు %+%- 32 ఆఫీసులో దివ్యాంగులకు వయోవృద్ధులకు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద వికలాంగులు ఎవరూ ఇబ్బంది పడకుండా వీరికి ప్రత్యేక వీల్ చైర్ తోపాటు ప్రత్యేక రాంపులు ఏర్పాటు చేసి వారు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సర్వే జిల్లాలో కొనసాగుతుందని రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంలో వారికున్న రిజర్వేషన్



ప్రకారం ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. అలాగే జిల్లాలో అన్ని మండలాల్లో ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయాల్లో వికలాంగుల సౌకర్యాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి స్వరూపను ఆదేశించారు. దివ్యాంగుల హక్కుల చట్టం – 2016 ప్రకారం 5 వైకల్యాల నుంచి 21 వైకల్య లక్షణాలకు పెరిగాయాన్నారు. దీంతో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు .చెప్పేదే చేయాలి చేసేదే ఆచరించాలి అనే నినాదంతో మనం చనిపోయిన కూడా మన అవయవాలు దానం చేయడం వల్ల వేరొకరికి ప్రాణం నిలబడుతుందంటే అవయవ దానంపై ముందుండాలన్నారు.జిల్లావ్యాప్తంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ మాట్లాడుతూ. జిల్లా న్యాయ సేవా సహకార సంస్థ దివ్యాంగులకు సమాన న్యాయం సమాన అవకాశాలు కల్పించేలా వారికున్న చట్టాలకతీతంగా దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో దివ్యాంగులు అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం వైకల్యం అనే పదాన్ని దివ్యాంగులుగా మార్చిందని, దివ్యాంగులందరూ అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని, చెప్పారు. అదే విధంగా ఉపాధి హామీ పథకం కింద ఎక్కువ పనిదినాల్లో పనిచేసిన దివ్యాంగులైన కూలీలకు ప్రశంసాపత్రాలతో కండువాతో సత్కరించారు. అలాగే రాష్ట్ర, జిల్లాస్థాయిలో దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా, ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. దివ్యాంగులను శాలువాలతో సత్కరించడం జరిగింది. ఉత్తమ సేవలు అందిస్తున్న పంచాయతీ సెక్రటరీలకు ప్రశంసా పత్రాల అందించారు. మెదక్ మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడీ పిల్లలకు ఏకరూప దుస్తులు ముఖ్య అతిథులు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి దేవయ్య, ఉపాధ్యక్షులు నజీర్ హుస్సేన్, నర్సాపూర్ దివ్యాంగుల యూనియన్ ఇంచార్జ్ శ్రీకాంత్ సంబంధిత దివ్యాంగుల సంక్షేమ శాఖ ఉద్యోగులు, అంగన్వాడి టీచర్స్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయవాదుల దినోత్సవం



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3: మంగళవారం ఆర్టిఐ మరియు జీవ ఆయుర్వేద సిబ్బంది కలిసి కామారెడ్డి కోర్టులోని సీనియర్ న్యాయవాదులైనటువంటి సలీం మరియు శ్రీనివాస్ షబానా అడ్వకేట్స్ కి న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా సన్మానించడం జరిగింది. జీవ్ ఆయుర్వేద స్థాపకులు ఎంవి భాస్కర్ సిబ్బంది మరియు ఆర్టిఐ ప్రతినిధులు శివ పూజ లింగయ్య, హరీష్, తాయిూర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు



కొమురవెల్లి, డిసెంబర్ 03, (తెలంగాణ పత్రిక):ప్రజా పాలన విజయోత్సవం సందర్భంగా మూడవరోజుగా మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్యక్రమం, అలాగే మహాగణపతి పూజ, వేద పారాయణం కార్యక్రమం వంటి కార్యక్రమాలు నిర్వహించి ఆలయంలో ముఖ మండపం ఎదుట లలిత సహస్ర నామ పారాయణం, రుద్రాభిషేకం మొద లగు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం జరిగినది.

# ఉద్యోగ నిర్వహణలో క్రమశిక్షణ ముఖ్యం

## ఐటీ కోర్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ శ్రీదర్ గౌడ్

సిద్దిపేట, డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక): ఉద్యోగ నిర్వహణలో క్రమశిక్షణ చాలా ముఖ్యమని ఐటీ కోర్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్ అన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రొబిషనరీ సివిల్ కానిస్టేబుళ్లకు సీసీటీఎన్ఎస్, టీఎస్ కాప్ నూతన టెక్నాలజీ, వర్టికల్స్, డయల్ 100 కాల్స్, తదితర వాటి గురించి వారం రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం నూతనంగా వచ్చిన ప్రొబీషనరీ సివిల్ కానిస్టేబుళ్లకు వారం రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో సిసిటిఎన్ఎస్, టీఎస్ కాప్, డయల్ 100, ఇంటిగ్రేటెడ్ ఫార్మ్స్, నూతన టెక్నాలజీ, రిసెప్షన్ వర్టికల్, ఎంఓ అఫెండర్స్, పాయింట్ బుక్స్, బ్లూ కోర్స్, పెట్రో కార్ సిడిఆర్ ఎనాలసిస్, సీఈఐఆర్, ఫింగర్ప్రింట్, ఎఫ్ఐఆర్, పార్ట్ వన్ స్టేట్మెంట్, పార్ట్ టు స్టేట్మెంట్, రిమాండ్ డైరీ, చార్జ్ షీట్ మరియు శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు నిర్వహించవలసిన విధుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.



ప్రతి ఒక్క ప్రొబిషనరీ కానిస్టేబుల్ క్రమశిక్షణతో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీ కోర్ సిబ్బంది శ్రీకాంత్, రాజిరెడ్డి, స్వామి, హరికృష్ణ, రమేష్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్, జగదేవపూర్ పోలీసులదాడి

- రూ.01,04, 833 రూపాయలు స్వాధీనం- సెల్ ఫోన్లతో పాటు మోటార్ సైకిళ్ళు స్వాదీనం - కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభంచిన పోలీసులు

జగదేవపూర్, డిసెంబర్ 03, (తెలంగాణ పత్రిక): పేకాట స్థావరంపై దాడి చేసి వారిపై కేసు నమోదు చేసి సంఘటన జగదేవపూర్ మండలంలో చోటుచేసుకుంది. సంఘటన వివరాల్లోకి వెళితే జగదేవపూర్ మండలం లోని గొల్లపల్లి గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, జగదేవపూర్ పోలీసులకు సమాచారం అందించడంతో వారిపై రైడ్ చేయగా 08 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1,04,833 వేల రూపాయలు, 09 మొబైల్ ఫోన్లు, 1 మోటార్ సైకిల్, 2 కార్లు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. భీమ్ యెల్లం తండ్రి మల్లయ్య, గ్రామం రిమ్మనగూడ, సామల కుమార్ తండ్రి రాములు, గ్రామం మునిగడప, కర్రే రాము తండ్రి నర్సిం లు, గ్రామం రాంపూర్ మండలం చేగుంట, వట్టిపల్లి శ్రీనివాస్ తండ్రి లక్ష్మణ్, నివాసం జోగిపేట్, చిత్తరాల యాదగిరి తండ్రి పెంటయ్య, నివాసం జోగిపేట్, కొంపల్లి నర్సింలు తండ్రి హనుమయ్య,%జ%నివాసం జోగిపేట, విరపట్నం స్వామి తండ్రి జోగయ్య, నివాసం గొల్లపల్లి, జెపల్ల రాములు తండ్రి రాజయ్య, నివాసం రిమ్మనగూడ వారు కాగా మధు, నివాసం మల్లారం, ప్రవీణ్, పోచయ్య నివాసం మల్లారం, ఈ



సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, గజ్వేల్ పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడంజరుగుతుందని అన్నారు.

## ఆశాలకు లెప్రసీ, పల్స్ పోలియో

# పెండింగ్ డబ్బులు చెల్లించాలి

- ఆశాలకు రూ.18000 వేతనం చెల్లించాలి - ఆశాలు లేని గ్రామాలలో వెంటనే ఆశాలను నియమించాలి - సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మరాఠీ కృష్ణమూర్తి

జగదేవపూర్, డిసెంబర్ 03, (తెలంగాణ పత్రిక): జగదేవపూర్ మండలంలోని తిగుల్ పిహెచ్సీ, జగదేవపూర్ పిహెచ్సీ పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మరాఠీ కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లతో కలిసి తిగుల్ ప్రైమరీ హెల్త్ సెంటర్, జగదేవపూర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ సత్య ప్రకాష్ లకు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆశాలకు కనీస పిక్స్ డ్ వేతనం రూ.18000 ఇవ్వాలని, ఆశాలు పోస్టులలో కొత్తవారిని నియమించాలని పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 2023 లో సగం జిల్లాలకు 2024 లో మొత్తం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు ఆశాలు చేసిన లెప్రసీ డబ్బులు 2024లో చేసిన పల్స్ పోలియో డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఆశాలకు చెల్లించలేదని అన్నారు. ఈ అంశం పైన కమిషనర్ ఆఫీసులో సంబంధిత అధికారులను సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో కలిసినప్పుడు లెప్రాసి రెండు సంవత్సరాల సర్వే డబ్బులు మేము రిలీజ్ చేసి చాలా కాలమైంది సర్వేకు ముందే ఈ బడ్జెట్ మేము రిలీజ్ చేస్తున్నామని తెలియజేస్తూ మాకు బడ్జెట్ వివరాలతో కూడిన సామాజిక ప్రొసీడింగ్ ఆర్డర్స్ అందజేశారు. ఈ ఆర్డర్ కాపీలు



తీసుకొని అన్ని జిల్లాలలో మా సీఐటీయు నాయకత్వం జిల్లా డీఎంహెచ్వో అధికారులు కలిసి పెండింగ్ లెప్రసీ సర్వే డబ్బులు చెల్లించాలని కోరారు. దీనిపైన జిల్లా అధికారులు స్పందిస్తూ మాకు పైనుండి డబ్బులు రాలేదని ప్రోజిడింగ్ ఆర్డర్స్ ఇచ్చినంత మాత్రాన డబ్బులు ఇచ్చినట్టు కాదని అన్నారు. ఈ అంశాన్ని రాష్ట్రస్థాయిలో సంబంధిత అధికారులకు తెలియజేశారని అన్నారు. ఇప్పటికైనా లెప్రసీ పల్స్ పోలియో డబ్బులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగదేపూర్ మండలంలోని ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు మాధవి, కవిత, నిర్మల, అనురాధ, పద్మావతి, ఉమారాణి, బాలమని, కవిత, ప్రియాంక, మమత, సంతోష, వసంత, సలీం తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు ఇప్పిస్తా అని మోసం చేసిన ఇద్దరు వ్యక్తుల రిమాండ్

## బాధితులు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయండి -వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

వేములవాడ, డిసెంబర్ 03. తెలంగాణ పత్రిక: నిందితుల వివరాలు :1 బందరకంటి తిరుపతి దుర్గయ్య, 45 సం, మాదిగ ఉప్పర మల్యాల, గంగాధర మండలం, కరీంనగర్ జిల్లా. 2 గుమ్మా జగన్నాథ రావు వెంకట రమణ మూర్తి, 56 సం, బ్రాహ్మణ ఇం. నెం. 1-176/8-16,వికాస్ నగర్, మంచిర్యాల గ్రామం జిల్లా.వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన ఎడపల్లి స్వామి అనే వ్యక్తి ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఉద్యోగం ఇప్పిస్తా అని నమ్మించి అతని వద్ద డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేసినందుకు గాను ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్టు వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతీ తెలిపారు. కేసు వివరాలు.. గంగాధర మండలం ఉప్పర మల్యాల కి చెందిన బందరకంటి తిరుపతి ఫిర్యాది కి అవుట్ సోర్సింగ్ జాబ్ ఇప్పిస్తా అని 260000/- రూపాయలు తీసుకున్నాడు, మంచిర్యాల కి చెందిన గుమ్మా జగన్నాధ రావు అనే వ్యక్తి మున్సిపల్ డేటా ఎంట్రీ జాబ్ ఇప్పిస్తా అని 240000/- రూపాయలు తీసుకున్నాడు తర్వాత జాబ్ గురించి జగన్నాధం ని అడగగా హైదరాబాద్ లో సర్వే జాబ్ వుంది అని పవన్ రాజ్ అనే వ్యక్తి ని పరిచయం చేసి ఇంటర్వ్యూ నిర్వహించి పవన్ 280000/- రూపాయలు తీసుకున్నాడు ఉద్యోగం ఇప్పించలేదు ముగ్గురు కలిసి స్వామి వద్ద నుండి మొత్తం 7,80,000/- రూపాయలు తీసుకొని ఎలాంటి ఉద్యోగం ఇప్పించకుండా



డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేసినారు, వీరి బాధితులు ఎవరైనా ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగలరు.ఉద్యోగాలు ఇప్పిస్తా అని మోసం చేసే వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలి అని, ఆన్లైన్ లో కూడా ఉద్యోగాలు ఇప్పిస్తాం అనే సైట్ ల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలి అని వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సూచించారు.

# వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు వినికిడి యంత్రం పంపిణీ:ఎంఈఓ లావూరి బాలు

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 03:మిర్యాలగూడ పట్టణంలోని భవిత కేంద్రం నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ఎంఈఓ లావూరి బాలు పాల్గొని విద్యార్థులకు బహుమతులు బిస్కెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు వినికిడి యంత్రం పంపిణీ చేయడం జరిగింది.ప్రత్యేక అవసరాలు గల పిల్లలు భవిత కేంద్రం నందు ఫిజియోథెరపీ క్యాంపు ప్రతి సోమవారం ఉచితంగా చేయబడును కావున సద్వినియోగం చేసుకోగలరు అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ ప్రభుత్వం కల్పిస్తుంది కావున ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని కోరారు. దివ్యాంగులకు అందరితో సమానంగా చూడాలని వాళ్ళని ప్రోత్సహించాలి ఉద్యోగాలలో మూడు శాతం రిజర్వేషన్ కలదు అని తెలియజేయడం జరుగుతుంది.



# శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన బుర్కుంట సతీష్

శంషాబాద్ ప్రతినిధి,డిసెంబర్ 03,తెలంగాణ పత్రిక..తెలంగాణ ఉద్యమకారుడు అమరవీరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో అమరుడైన శ్రీకాంత్ చారి కి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్ ఆర్బి నగర్ కౌన్సిలర్ కొనమొల్ల శ్రీనివాస్, డిసిసిబి కోఆప్షన్ మెంబర్ మోహన్ రావు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దీప మల్లేష్ ముదిరాజ్, శంషాబాద్ బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ హనుమంతు,చిన్నగండు రాజేందర్ గారు చరణ్,భాస్కర్,రాజు ,పరందములు అశోక్,రమేష్ గారు జగ్గయ్య,శ్రీకాంత్ యాదవ్,కొమ్ము జంగారావు లింగం శ్రీశైలం మహేష్ యాదవ్ పాల్గొన్నారు.



# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు పాఠశాలలు

# చదివేది నర్సరీ అయినా విద్యార్థి బరువులో సగం బరువు పుస్తకాలే

## సరైన సమయంలో పిల్లలను బాత్రూం వెళ్ళనివ్వకుండా చేయడం వల్ల ప్రాణాలకే ముప్పు వాటిల్లుతోంది-నిర్మల్ జిల్లాలో చాలా ప్రయివేట్ పాఠశాలల్లో ఇదే పరిస్థితి

నిర్మల్ జిల్లా ప్రతినిధి-(గ్రని భోజన్న) డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక:- రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలలు పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్నప్పటికీ అధికారులు అటువైపుగా చూడడం లేదు. కనీసం ఆ పాఠశాలలకి అనుమతులు ఉన్నాయా లేవా అనే అంశంపై సైతం ఎవరు మాట్లాడడం లేదు. చాలా పాఠశాలల్లో చిన్నారులకు ఆటవిడుపు కోసం కనీసం మైదానం సైతం లేకుండా ఉండే ప్రైవేట్ పాఠశాలలు పట్టణాలతో పాటు గ్రామాలలో సైతం వేలల్లో ఉన్నాయన్న సంగతి అటు అధికారులకు కూడా తెలుసు. ఎల్కేజీ, యూకేజీ, నర్సరీ చదివే పిల్లలకే 30 వేల నుండి 50 వేల వరకు వసూలు చేస్తూ యూనిఫామ్ మరియు పాఠశాలకు సంబంధించిన పుస్తకాలతో సహా వారి పాఠశాల ఐడిని సృష్టించి తల్లిదండ్రుల వద్ద నుండి డబ్బులను కాజేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా నిర్మల్ జిల్లాలో విరాజిల్లుతున్నాయని చెప్పవచ్చు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఈ మధ్యకాలంలో చాలామంది చిన్నారులు అనారోగ్యాల బారిన పడటం మరికొంతమంది చిన్నారులు హార్ట్ ఎటాక్ ద్వారా చనిపోయిన ఘటనలు మనం చూస్తూనే ఉన్నాం. దానికి కారణం ముఖ్యంగా పాఠశాలలో చదువు నేర్పించడంలో ఉన్న శ్రద్ధ పిల్లలకి కనీసం ఆటపాటలతో పాటు విశ్రాంతి తీసుకునేలాగా లేదా వారికి మూత్రశాలకు వెళ్లేందుకు సైతం చాలా పాఠశాలల్లో నిరాకరించడం మల మూత్ర విసర్జనకు చాలామంది చిన్నారులు టీచర్లకు భయపడి చెప్పకుండా ఉండడం వల్ల వారి శరీరంలో తెలియకుండానే చాలా జబ్బులకు కారణమయ్యే బ్యాక్టీరియా, వైరస్ లు తయారయ్యి చిన్నారులు ఆస్పత్రుల వెంట తిరుగుతున్నారు. అలాంటి సంఘటన నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియం దగ్గర ఉన్న ప్రైవేటు పాఠశాలలో ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. అలా నిర్మల్ పట్టణంలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రైవేట్ పాఠశాలలు చిన్నారులకు భయభ్రాంతులకు గురి చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తూ ఫీజుల వసూళ్లు మరియు వారి పాఠశాల మనుగడ కోసం చేస్తున్న ప్రయత్నాలు తప్పితే ఇంకేం కనిపించడం లేదు అనేది విద్యార్థి సంఘాల ఆరోపణ. ఇక చాలామంది తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో వేసేసి ఫీజులు కడుతూ పిల్లలు స్కూల్ కి వెళ్ళిపోయారు కదా మన పనిలో మనం అనే విధంగా ఉండడం ముఖ్య కారణంగా ఇక్కడ కనిపిస్తోంది. పిల్లలకు కనీసం అంటే మూడు సంవత్సరాల నుండి కనీసం ఆరు సంవత్సరాల పిల్లల వరకు అయినా మలమూత్ర విసర్జనకి వెళ్లేందుకు టీచర్లను అడగాలంటే భయపడి చాలామంది పిల్లలు స్కూల్ కి వెళ్లను అంటూ మారాం చేసినప్పటికీ తల్లిదండ్రులకి అదేం పట్టనట్టు పాఠశాలకి పంపిస్తుండడం కూడా డబ్బులు కట్టి మరీ తమ పిల్లలకి జబ్బులను కొని తెచ్చుకుంటున్నారు అనే ఆలోచన రాకపోవడం బాధాకరం. చాలా ప్రైవేట్ పాఠశాలల్లో చిన్నారులకి ఫీజులు కట్టకపోతే ఎండలో నిలబెడుతున్నట్లు సమాచారం ఉంది. అలాంటిది పిల్లల ఫీజులపై ఉన్న శ్రద్ధ వారి ఆరోగ్య స్థితిగతుల పైన సైతం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తమ పిల్లలుగా భావించి వారిని కంటికి రెప్పలా చూసుకుంటూ చదువు నేర్పించినట్లయితే తప్పకుండా ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా స్కూల్ అంటే ఇష్టపడి మరి వెళ్లేవారు చాలామంది ఉంటారు. కానీ చాలా ప్రైవేట్ పాఠశాలల్లో మాత్రం ఇలా జరగకపోవడం




అధికారులు సైతం ప్రభుత్వ పాఠశాలల వైపు ఎప్పుడో ఒకప్పుడు నామమాత్రపు తనిఖీలు చేస్తున్నట్లు ఉంటున్నారు తప్పితే పుట్టగొడుగుల్లాగా పుట్టుకొచ్చిన ప్రైవేటు పాఠశాలలపై తనిఖీలు నిర్వహించడం లేదనే విమర్శలు సైతం వెలువెత్తుతున్నాయి. పిల్లల భవిష్యత్తు తో పాటు వారి ఆరోగ్యం సైతం సరిగా ఉండాలి అని అంటే తప్పకుండా వారికి సంబంధించిన అన్ని విషయాలను పాఠశాల సిబ్బందికి తల్లిదండ్రులు తెలియచేపాల్సిన అవసరం తప్పకుండా ఉంటుంది. అలాగే పాఠశాల యాజమాన్యం సైతం ఆయాలను ఏర్పాటు చేసుకుని చిన్న పిల్లలను బడిలో ఉన్నంతసేపు ఆటపాటలతో చదువులు నేర్పిస్తూ ఇంటికి పంపే విధానాన్ని ప్రైవేటు పాఠశాలలు ఏర్పాట్లు చేసినట్లయితే తప్పకుండా ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్యం బాగుండడంతో పాటు అనారోగ్యాల బారిన పడకుండా ఉండేందుకు తప్పకుండా ఇలాంటి సూచనలు పాటిస్తే మెరుగైన ఆరోగ్యవంతమైన తమ పిల్లలను తల్లిదండ్రులు కల్లారా చూసుకోవచ్చు అని "తెలంగాణ పత్రిక" ఆశిస్తోంది.

## కుకునూరుపల్లి పాఠశాలలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం




కుకునూరుపల్లి, డిసెంబర్ 3.(తెలంగాణపత్రిక):అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ సత్తయ్య ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరిగాయి. దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంఓ భాస్కర్, ఎంఈఓ సత్తయ్య, తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ అవిటితనం అనేది లోపం కాదని వారిని చిన్నచూపు చూడడం తగదన్నారు. వారు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. స్పెషల్ టీచర్ ప్రశాంత్, ప్రియాంక చోప్రా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండలంలో విత్తన షాపులపై ఆకస్మిక తనిఖీ

**- జిల్లా వ్యవసాయ అధికారిణి రాధికా**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 03, (తెలంగాణ పత్రిక): విత్తన డీలర్లులందరూ స్టాక్, ధరల పట్టిక బోర్డులను రైతులకు కనపడేవిధంగా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి రాధిక అన్నారు. మంగళవారం మర్కుక్ మండలంలోని గణేశపల్లి , వర్ధరాజ్పూర్ గ్రామంలోని విత్తన షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తన డీలర్లులందరూ స్టాక్, ధరల పట్టిక బోర్డులను రైతులకు కనపడేవిధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యాపారులు విత్తనాల బిల్లులు, ఇన్వాయిస్‌లను తనిఖీ సమయంలో అధికారులకు చూపాలని తెలిపారు. విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు బిల్లులను తీసుకుని పంట కాలం పూర్తయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. నిబంధనలు పాటించని వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట సహాయ వ్యవసాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## నస్పూర్ పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి కాటంరాజు ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకాంతాచారి జయంతి వేడుకలు



నస్పూర్, డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక): నస్పూర్ పట్టణం లోని శ్రీరాంపూర్ ఏరియా 9వ వార్డు లో తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన తొలి అమరుడు శ్రీకాంత చారి జయంతి సందర్భంగా ఘన నివాళ్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. . తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరుడు ఆయన ఆశయ సాధనకు కృషి చెయ్యాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి కాటం రాజు, పట్టణ ఉపాధ్యక్షులు కందుల ప్రశాంత్, 9 వార్డ్ యూత్ అధ్యక్షులు గుమ్మల ప్రవీణ్, యూత్ జిల్లా యూత్ నాయకులు ఎర్రోళ్ల నరేష్, 4 వార్డ్ నరేష్ , నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పైసలున్న పస్తులు ఉంటున్నాం

**- కామారెడ్డి మున్సిపల్ కార్మికుల ఆవేదన**

**- కమిషనర్ బదిలీ అయినప్పటినుండి వేతనాలు లేవు**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3: మున్సిపల్ లో పైసలు ఉన్న అందులో పని చేస్తున్న కార్మికులము పస్తులు ఉంటున్నామని మున్సిపల్ కార్మిక సంఘం ( సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి రాజనర్సు అన్నారు. సోమవారం మంగళవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల సభకు హాజరైన జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి లతో మున్సిపల్ కార్మికులు తమ బాధను వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రాజనర్సు మాట్లాడుతూ మున్సిపల్ లో డబ్బులు ఉన్నాయి వాటిని విడుదల చేసేందుకు ఏ అధికారికి పర్మిషన్ లేకుండా పోయిందన్నారు. గత మూడు నెలల క్రితం మున్సిపల్ కమిషనర్ సుజాత ఇక్కడి నుండి బదిలీ కావడంతో అప్పటినుండి ఇప్పటివరకు ఎవరికి కూడా డిజిటల్ కి ఉపయోగించే అనుమతి ఇవ్వలేదని, దీంతో మున్సిపల్ నుంచి డబ్బులు తీసుకోవడానికి ఎవరికి అధికారం లేకుండా పోయిందన్నారు. జిల్లా అధికారుల చొరవ తీసుకొని డిజిటల్ కిని ఇన్చార్జిగా వచ్చిన మునిసిపల్ కమిషనర్ కు ఇవ్వాలని ఆయన కలెక్టర్, అడిషనల్ అడిషనల్ కలెక్టర్ లను కోరారు. ఇంటి అద్దెలు కట్టలేకపోతున్నామని, కనీసం తినడానికి అన్నం లేక కార్మికులు పస్తులు ఉంటూ అనారోగ్యం బారిన పడుతున్న విధులకు



మాత్రం హాజరవుతున్నమన్నారు. ఇకనైనా రెండు రోజుల్లో మాకు జీతాలు ఇవ్వాలి లేకుంటే ఆందోళనలు చేస్తమని కార్మికులు కలెక్టర్కు తెలిపారు. వెంటనే స్పందించిన కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లు సిడి ఎండి అసిస్టెంట్ డైరెక్టర్ ను పురమాయించగా వెంటనే ఫోన్లో ఉన్నతాధికారులతో మాట్లాడి 24 గంటల్లో డిజిటల్ కి ఇచ్చే విధంగా చూస్తామన్నారు. డిజిటల్ కి లేకపోవడం వల్ల సుమారు మున్సిపల్ పరిధిలో 700 వరకు జనన ధ్రువీకరణ పత్రాలు ఇవ్వలేదు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు ప్రభాకర్. ప్రభు. శ్రీను శివరాజవ్వ. నర్సవ్వ.లక్ష్మి. బుధవా. శంకర్. శానిటేషన్ కార్మికులు, వాటర్ వార్క్స్, కార్యాలయం సిబ్బంది సుమారు 500మంది పాల్గొన్నారు.

## ఘనంగా చక్రధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 03 తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమంలో మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సత్తు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కనిమెని చక్రధర్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగావృద్ధుల ఆశ్రమంలో వృద్ధుల సమక్షంలో నాయకులు కేక్ కట్ చేసిన సంబరాలు జరుపు కున్నారు.అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ..చక్రధర్ రెడ్డి ఆయురారోగ్యలతో ఉండాలని.. రాబోయే కాలంలో మంచి పదవులు అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం లక్ష్మణ్ గౌడ్,మాందాటి తిరుపతి యాదవ్, ఎడ్ల తిరుపతి,అసాని మహిపాల్ రెడ్డి,ఆకుల పర్శరములు,సాయి గౌడ్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం




కోటగిరి (తెలంగాణ పత్రిక) డిసెంబర్3. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భవిత వికలాంగుల స్కూల పిల్లలకు బోధన్ ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో ఉన్న వికలాంగుల పిల్లలకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మం సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర సహాయ కార్యదర్శి యే.శాల గంగాధర్. మాట్లాడుతూ.ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి వికలాంగులు యొక్క పోరాట ఫలితంగా ప్రపంచంలో వికలాంగుల అందరికీ అంత ర్జాతీయ దినోత్సవం డిసెంబర్ 3 ఏర్పాటు చేయడం జరిగింది దీనితోపాటు వికలాంగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల సమస్యలు పరిష్కరించడంలో మరింత చొరవ చూపాలని మరింత ముందటికి రావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. దీనిప క్షంలో దేశవ్యాప్తంగా వికలాంగుల హక్కుల పైన వారి సమస్యల పరిష్కారం కోసం వికలాంగుల కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి జాతీయ కమిటీ పనిచేస్తుందని అన్నారు .. జిల్లా అధ్యక్షులు దేశాల గంగాధర్ ఉపాధ్యక్షుడు ఫేక్. నజీర్ జిల్లా సహాయ కార్యదర్శి మంజం సాయిలు జిల్లా ఉపాధ్యక్షురాలు కుమ్మరి నాగమణి తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు- విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3: విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ దివ్యంగుల దినోత్సవ వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం 65 సంవత్సరాలుగా అధికారికంగా నిర్వహిస్తుందని, దివ్యాంగుల సంక్షేమ పథకాల్లో నిర్లక్ష్యం చేయడం సరికా%న%దని అన్నారు. ఇప్పడికైన ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమ శాఖ స్వతంత్రంగా నిర్వహించాలని, పెన్షన్ భిక్ష కాదు గౌరవ వేతనంగా గుర్తించి ప్రతి నెలా 5వ తేది లోపు పంపిణీ చేయాలని, ఉపాధి,ఉద్యోగ,విద్య,వైద్య, ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్లు, ఆర్థిక ఋణాలు, మోటారైజ్ వాహణాములు,పరికరాల పంపిణీ చేయాలని, వివాహక ప్రోత్సాహం ఎప్పడికప్పుడు, ఉపకార వేతనాలు, దివ్యాంగుల బడ్జెట్ అధికంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. 10 సంవత్సరాలుగా ముఖ్యమంత్రి పాల్గొనకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఇప్పడికైన రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో పంగ ఈశ్వర్, గాడి నర్సింలు, నితీష్ రెడ్డి, రంగ్యనాయక్,ముదులో శంకర్,కోండల్ రెడ్డి, బంటు స్వామి,బంజ రాజు,పేరుమండ్ల రవి,నరేందర్, రాజు,గాండ్ల సాయిలు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## "ఆధారం నీవే" పుస్తకావిష్కరణ

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక) :ప్రతికూల పరిస్థితులలోనూ ప్రభువును ఆధారం చేసుకోవాలని హనుమంతునిపేట గ్రామానికి చెందిన రచయిత పల్లె శాంతిరాజ్ అన్నారు. పెద్దపల్లి పట్టణ ప్రాంతం శాంతినగర్లోని అగాపే ఫుల్ గాస్పల్ చర్చిలో మంగళవారం పాస్టర్స్ ఆధ్వర్యంలో "ఆధారం నీవే" పుస్తకాన్ని బొంకూరి షడ్రక్ పాస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత మాట్లాడుతూ ఇండియాకు మిత్రవేషమైన ఇజ్రాయిల్ దేశంలోని దావీదు భక్తుని జీవిత ప్రతికూల పరిస్థితులలో ఆయన ఎలా ప్రభువును ఆధారం చేసుకున్నాడో వివరించానని తెలిపారు. విషమ పరిస్థితుల్లో మానసికంగా కృంగిపోయి ఆత్మహత్య చేసుకోవడం సరైనది కాదని తెలిపాడు. పల్లె శాంతిరాజ్ రాసిన ఈ పుస్తకం 8వ పుస్తకం కావడంతో క్రైస్తవ పెద్దలు అతనిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ జోసెఫ్, సురేష్, అశోక్, ప్రభాకర్ రావు, డేవిడ్, డానియల్, రాజేష్, ప్రసాద్, చందర్, ఏలీయా తదితరులు పాల్గొన్నారు.



## బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో



సిరిసిల్ల డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక) మంగళవారం రోజున హైదరాబాద్ లో జాతీయ బిసి సంక్షేమ సంఘం కార్యాలయం లో,జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యను, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యకల పరుశురాం, ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి. బైరగోని గోపి, అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, కార్యదర్శి సిలువేని మల్లేశం, ఎడ్ల నరేందర్ , నియోజకవర్గ ఇన్చార్జ్ తురిశెట్టి వరుణ్ తేజ చారి, రూరల్ మండలాధ్యక్షులు, దానే తిరుపతి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంబు ఎలేందర్, మర్యాదపూర్వకంగా సన్మానించి రాజన్న ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా.ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో. నియోజకవర్గ కమిటీలు, మండల కమిటీలు, గ్రామ కమిటీలు,యువజన విభాగం, మహిళా విభాగం, స్టూడెంట్ విభాగం. కమిటీలను నియమించాలని. జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం కు ఆదేశాలు ఇచ్చారు. రాజన్న సిరిసిల్ల పర్యటిస్తానని తెలిపారు.వేములవాడ అర్బన్ మండల అధ్యక్షునిగా తిగల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా సూరా రాము, ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా జిల్లా కమిటీ అధ్యక్షుల సభ్యుల ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేశారు.

## ఆటో, ద్విచక్రవాహం ఢీకొనీ భార్యా, భర్తలిద్దరికీ తీవ్ర గాయాలు

వేములవాడ, డిసెంబర్ 03 తెలంగాణ దినపత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లావేములవాడ పట్టణంలో ఆటో, ద్విచక్రవాహం ఢీకొనీ రోడ్డు ప్రమాదం.భార్యా, భర్తలిద్దరికీ తీవ్ర గాయాలు.. స్తానిక ఏరియా ఆసుపత్రికి తరలింపు వేములవాడ పట్టణంలోని కరీంనగర్ ప్రధాన రహదారిలోని సురభి టైలర్ సమీపంలో ఆటో బైకు ఢీకొని ప్రమాదం చోటుచేసుకుంది.అయితే ప్రమాదంలో బైక్ పై ఉన్నటువంటి భార్యాభర్తలు ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి వెంటనే వారిని చికిత్స నిమిత్తం స్థానికులు ఆంబులెన్స్ లో స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు



## దినోత్సవం సందర్భంగా పలువురికి ప్రశంసా పత్రాలను అందజేత



నర్సంపేట డిసెంబర్ 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా స్థాయిలో కాకతీయ మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా డిజేబుల్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణవేణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి చేతుల మీదుగా దివ్యాంగుల సంఘాల, ఏర్పాటులో, అధిక రు ణాలు అందించడంలో, ఎన్నికల సమయంలో పిడబ్ల్యూడి సూపర్వైజర్ గా చెన్నారావుపేట మండలంలో ప్రత్యేక సేవలు అందించినందుకు గాను అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ముక్కెర ఈశ్వరయ్య కి, దివ్యాంగుల శ్రమ శక్తి సంఘాలకు ప్రత్యేక పని దినాలు కల్పించడంలో కృషిచేసిన గ్రామ పంచాయతీ సెక్రెటరీ వికాస్ కి, దివ్యాంగులై ఉండి విధి నిర్వ హణలో విశిష్ట సేవలకుగాను పుప్పాల రజిత ఎం ఎస్ ఏ కి, ఉప్పరప ల్లి విఓఏ కందుల శరత్ బాబుకి, ఉపాధి హామీ పథకంలో విశిష్ట సేవ లు అందించిన కంప్యూటర్ ఆపరేటర్ రాధమ్మ కి , దివ్యాంగుల దినో త్సవం సందర్భంగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

# వేములవాడ ఏరియా ఆస్పత్రిలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవల్లో పాల్గొన ప్రభుత్వ విప్



వేములవాడ, డిసెంబర్ 03 తెలంగాణ దినపత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లావేములవాడ ఏరియా ఆస్పత్రిలో నిర్వహించిన ప్రజాపాలన విజయో త్సవల్లో పాల్గొని ఇటీవల నూతనంగా రుద్రంగి కోనరావుపేట మండలా లకు మంజూరు అయిన అంబులెన్స్లను జెండా ఊపి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు.సరిగ్గా ఏడాది క్రితం ఇదే రోజు రాష్ట్రంలో ప్రజా పాలనకు నాంది పలికింది ప్రజా ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా పాలన నేటికి సంవత్సరం పూర్తి చేసుకుంది.ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నాం.ఇప్పటికే వరంగల్లో మహిళల పండగ, మహబూబ్నగర్లో రైతుల పండుగ నిర్వహించాం.రేపు పెద్దపల్లిలో యువత కోసం పండగ నిర్వహించబోతున్నాం.రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు వేములవాడ సిరిసిల్ల మున్సిపాలిటీలో పండగ వాతావరణం ర్యాలీ చేపట్టడం జరిగింది.మున్సిపాలిటీలో పనిచేసే సిబ్బందికి హెల్త్ మెగా హెల్త్ క్యాంపు ఏరియా ఆసుపత్రిలో నిర్వహించి అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం జరిగింది.రుద్రంగి కోనరావుపేట మండలాలకు మంజూరు అయిన బులెన్స్లను నేడు ప్రారంభించడం జరిగింది.గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అంబులెన్స్ లను ప్రారంభించడం జరిగింది.గత నెల 20న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పట్టణంలో 1000 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళల ముందుకు వెళ్తున్నాం.76 కోట్ల ద్వారా రాజన్న భక్తులు ఎంతగానో ఎదురుచూసే ఆలయ విస్తరణకు భూమి పూజ నిర్వహించ%శీ%.47 కోట్లతో రోడ్డు వెడల్పు, తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి నిర్మాణానికి ఆరు కోట్లు నిర్వాసితులకు ఇచ్చి పనులు ప్రారంభించడం జరుగుతుంది.3 కోట్లతోగుడి చెరువు మూలవాగులలో మురికి నీరు కలవకుండా నిర్మాణం చేపట్టడం జరుగుతుంది.మల్కాపేట ప్యాకేజ్ 9, మర్రిపల్లి రిజర్వాయర్ కలికోట సూరమ్మ రిజర్వాయర్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.ప్రజా ప్రభుత్వం లో రైతన్నలకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేశాం.ఇప్పటికే రాష్ట్రంలో మహిళా తల్లులకు ఉచిత ప్రయాణం కల్పించాం.ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షల వరకు పెంపు,200 యూనిట్లకు ఉచిత కరెంటు రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగింది.వైద్య చికిత్స అందించడానికి ఎల్ఓసి లను కూడా మంజూరు చేయడం జరుగుతుంది.ఇప్పటికే 50 కోట్లు తో యారన్ డిపో మంజూరు,ఏరియా ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంక్ సేవలు ప్రారంభించ బోతున్నాం.మన ప్రాంతంలో ప్రజా అవసరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తీర్చే బాధ్యత తీసుకున్న.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే జిల్లా ప్రజలు కోరుకున్నది మంజూరు రూపంలో 90% పూర్తి చేసాం.. త్వరలోనే వాటిని ప్రారంభించుకో బోతున్నము. విద్యార్థులకు మెరుగైన విద్య అందించేలా మేడిపల్లి మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేయించడం జరిగింది.నాణ్యమైన విద్యుత్న అందించేందుకు మన ప్రాంతంలో అనేక సబ్ స్టేషన్లు మంజూరు చేయించడం జరిగింది.నియోజకవర్గంలో ఏ రంగాన్ని విస్మరించకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు పోతున్నాం.నియోజకవర్గంలో ఎక్కడ ఏ పని ఉన్న ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మంత్ర దృష్టికి తీసుకెళ్లి వాటిని నెరవేర్చడం జరుగుతుంది.మహిళా తల్లులను కోటీశ్వరులు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నారు.రాష్ట్రంలో ఇప్పటివరకు 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది రేపు పెద్దపల్లిలో మరో తొమ్మిది వేల ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరుగుతుంది.ఉమ్మడి రాష్ట్రంలో డీఎస్సీ నిర్వహిస్తే మళ్లీ మొన్న ప్రజా ప్రభుత్వంలో 12 వేల పై చిలుకు ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాం.రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళల ముందుకు పోతున్నాం..

# న్యాయవాద వృత్తి పవిత్రమైనది

## - బండారు రామ్మోహనరావు-ఏజిపి కిరణ్ సాగర్ కు ఘన సన్మానం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 03, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మంగళవారం ప్రపంచ న్యాయవాద దినోత్సవం నిర్వహించారు. ప్రపంచ న్యాయవాద వృత్తి దినోత్సవంతో పాటు మన దేశ ప్రథమ రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ జయంతి రోజు మన దేశంలో ప్రతి డిసెంబర్ 3 వ తేదీ న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా లోక్ సత్తా ఉద్యమ సంస్థ ఉభయ తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త, న్యాయవాది బండారు రామ్మోహన రావు శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయవాద వృత్తి స్వతంత్రమైనది, పవిత్రమైనది అని ఆయన పేర్కొన్నారు. న్యాయవాద వృత్తికి మంచి పేరు తేవాలని యువ న్యాయవాదులను ఆయన కోరారు. ఈ సందర్భంగా గజ్వేల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఎజిపి) గా నియమితుడైన తోటి యువ న్యాయవాది అష్టకాల కిరణ్ సాగర్ ను సన్మానించడం యువ న్యాయవాదులకు స్ఫూర్తినిస్తుందని రామ్మోహనరావు అన్నారు. సన్మాన కార్యక్రమం గజ్వేల్ లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో జరిగింది. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, గజ్వేల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ తదితరులు పాల్గొని యువ న్యాయవాది కిరణ్ సాగర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు బెజగామ నాగేందర్ రావు అధ్యక్షత వహించగా కార్యదర్శి బండారు రాంఫణిధరరావు హాజరయ్యారు. కార్యక్రమ సమన్వయకర్తగా ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం ప్రధాన అర్చకులు దేశపతి రాజశేఖరశర్మ వ్యవహరించారు.

# శ్రీ సరస్వతి శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శీతాకాలపు వేడుకలు





తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 03 తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గల శ్రీ సరస్వతీ శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మంగళవారం శీతాకాలపు వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఏం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. శీతాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చెప్పడం జరిగింది. చలి కాలము శశిర ఋతువుకు మరియు వసంత రుతుకు మధ్య ఉండే కాలమని, చలికాలంలో తేలికగా అరిగే ఆహార పదార్థాలుమాత్రమే తీసుకోవాలని చెప్పడం జరిగింది. శీతాకాలము మాకు ఇష్టమైన సీజన్ గా చెప్పుకోవడం జరుగుతుంది. నవంబర్ మాసంలో ప్రారంభమై మార్చి మాసంలో పూర్తవుతుందని, ప్రజలు కొన్ని స్థలాల్లో భారీ హిమపాతము వడగళ్లను ఎదుర్కొంటారు శీతాకాలంలో పిల్లలు పెద్దలు అందరు కూడా వెచ్చగా ఉండడానికి షెటర్లు టోపీలు ధరించి శరీరాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంటుంది. శీతాకాలంలో నారింజ, ఆపిల్, ఉల్లిపాయలు, పొప్పడి పండ్లు ఎక్కువగా పండుతాయి అని చలికాలంలో పగలు ఎక్కువ రాత్రి తక్కువగా ఉంటుంది ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి లతా రెడ్డి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి పద్మశ్రీ, ఉపాధ్యాయులు సరిత, కీర్తన, స్రవంతి, శిరీష ,అఖిల, స్వర్ణమా, మరియు పీఈటి ప్రణయ్ ఉపాధ్యాయుని ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈనెల 5న కలెక్టరేట్ ఎదుట ధర్నా - ఎం సి పి ఐ యు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3:రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపై ప్రభుత్వం కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ అన్నారు. ఈ నెల ఐదున రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ రేట్ల ఎదుట ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు దఫాలా రైతుబంధు చెల్లించారకుండా అన్యాయం చేశారని, ఉచిత బస్సు పథకం పెట్టిన ప్రభుత్వం గ్రామాలకు బస్సు సౌకర్యం లేక 3,000 బస్సులు రద్దు చేసినట్లు వివరించారు. వితంతు వృద్ధాప్య పింఛన్లను పాత వాళ్లకు ఇస్తూ కొత్తవాళ్లు అర్హులైన వారిని గుర్తించి పెన్షన్లు అమలు చేయాలని, ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆర్ గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఈనెల ఐదున రాష్ట్రంలోని ప్రతి జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సదానందం, నర్సింలు, రమేష్, కొర్ని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్




శేర్లింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 03,తెలంగాణ పత్రిక, 6 అబద్ధాలు-66 మోసాలతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి- అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలించే నైతిక హక్కు లేదు ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకునే ప్రజా ప్రతినిధులకు- రాబోయే రోజుల్లో ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని ప్రజలే తగిన బుద్ధి చెబుతారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్, ఈరోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు అమలు కానీ 6 గ్యారెంటీలు ,66 మోసాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు చాలా హామీలు నెరవేర్చలేక కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై నిరసనగా ఆల్విన్ కాలనీ, పాపిరెడ్డి నగర్,వివేకానంద నగర్, హైదర్ నగర్ డివిజన్లో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్రావు, కో -కన్వీనర్ మణి భూషణ్, సీనియర్ నాయకులు రామరాజు ,నరేందర్ రెడ్డి,నర్సింగ్ యాదవ్,కేశవ్ నరసింహాచారి, అరుణ్ కుమార్, కుమార్ యాదవ్, వేణుగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను, వారు చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను అర్థమవురీతిలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గద్దనెక్కడానికి అనేక అమలు కాని హామీలను ఇచ్చి ఈరోజు తెలంగాణ ప్రజల ఉసురు కాంగ్రెస్ పార్టీ పోసుకుంటుందని వాపోయారు. 6 గ్యారంటీలు అన్నారు 420 హామీలు ఇచ్చారు కానీ ఈరోజు వరకు ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలుకు నోచ లేక రాష్ట్ర ప్రజలు అయోమయ స్థితిలో ఉన్నారని గృహలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చదువుకునే బాలికలకు స్కూటీలు, కొత్త పెన్షన్స్, కొత్త రేషన్ కార్డ్స్, నిరుద్యోగులకు 4 వేల పెన్షన్, దివ్యాంగుల పెన్షన్స్,బీడీ కార్మికుల పెన్షన్స్, ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, ఇలా అనేక హామీలిచ్చి ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరం పూర్తయిన సందర్భంగా విజయోత్సవ కార్యక్రమాలు జరుపుకోవడం విడ్డూరమన్నారు.రైతులకు రైతు బీమా అన్నారు, పండిన పంటకు బోనస్ అన్నారు చివరకు రైతు పండించిన పంటలను కొనలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను, వారు అవలంబించిన ఆనవాళ్లను ఈ ప్రభుత్వం కూడా మూట కట్టుకొని పరిపాలన చేస్తున్న సందర్భంలో ఏదో ఒక రోజు ప్రజలు సరైన తీర్పిస్తారు మొన్న కెసిఆర్ కు పట్టిన గతి రేవంత్ రెడ్డికి కూడా పడుతుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, నర్సింగ్ రావు, భూపాల్ రెడ్డి,నవీన్ గౌడ్ ,స్రవంతి ,జ్యోతి రాష్ట్ర, జిల్లా మహిళా మోర్చా ,యువ మోర్చా ,ఎస్సీ మోర్చా ,ఎస్టీ మోర్చా మొదలగు వారు పాల్గొన్నారు.

# ..మందకృష్ణ మాదిగ ఖబడ్దార్..

## ..జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం..



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 3)రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జై తెలం గాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుదోసల చంద్రం మాట్లాడుతూ నిన్నటి రోజున కృష్ణ మాదిగ మాలలపై విషం కక్కుతున్న మాలలను మనువాదులు అంటూ మాట్లాడడం సరైనది కాదు వివేక్ వెంకటస్వామి పై అనుచిత వాక్యాలు చేస్తూ మాట్లాడడం మాలలను సైకోలు అంటూ చిత్రీకరించడం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటం అనేది ఒక వివేక్ ఉద్యమం కాదు దేశంలోని మాలల అందరి ఉద్యమం మందకృష్ణ మనువాదుల పార్టీ కాళ్ళు మొక్కుకుంటూ రాజ్యాంగం మారుస్తున్న పార్టీల వద్దకు వెళ్లి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసుకుంటూ మనువాదుల చేతిలో కీలుబొమ్మల మారిన మందకృష్ణ మాదిగ ఖబర్దార్ రిజర్వేషన్ ఎత్తివేయాలని బిజెపి చూస్తుంటే బిజెపికి వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసం అన్నారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసల ఉ పేంద్ర జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ల శివ శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ మాలలు ఢిల్లీ కేంద్రంలో ఉవ్వెత్తున ఉ ద్యమం చేస్తారని మందకృష్ణ మాదిగకు సవాల్ విసురుతు మాల మాదిగల మధ్య చిచ్చు పెడుతూ అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్ కోసం పోరాడలి తప్ప మనువాదుల పార్టీతో చేతులు కలుపుతూ రాజ్యాంగానికి విరుద్ధంగా మాట్లాడుతున్నారు . మాదిగలు నిన్ను వ్యతిరేకిస్తున్నారుచెన్నారు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పై అనుచిత వాక్యాలు చేస్తే ఊరుకోమని హెచ్చరి స్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రెడ్డిమల్ల రాజనర్స్ నల్లరాజ్ కుమార్ మండల అధ్యక్షులు లక్కం బాబు తోడేటి సుదర్శన్ దోసల కార్తిక్ టేకుమల్ల రాజు దోసల శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ఆటో యూనియన్ సమస్యలను పరిష్కరించండి

## తమ సమస్యలకు పరిష్కారం లభించకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తాం

### తెలంగాణ ఆటో - ట్యాక్సీ డ్రైవర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నంద కిషోర్రవాణా పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేసిన తెలంగాణ ఆటో- ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ ఐకాస ప్రతినిధులు



మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరో : ఆధ్వర్యంలో ఆటో ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసితెలంగాణ ఆటో -ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ ఐకాస ప్రతినిధులు యం.డి హాబీబ్ బి.యం.యస్ , ఎ.రవి యన్.టి.ఎ.డి.యు, పల్లెర్ల రవిటి.ఆర్.టి.ఎ.కె.టి.యు లు కలసిఅందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఆటో %ద% ట్యాక్సీ డ్రైవర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నంద కిషోర్,ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ మజ్దూర్ మహాసంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి రవి శంకర్,గత 9 నెలల క్రితం ఆటో సంఘాలతో జరిగిన చర్చల్లో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను మరిచిన ప్రభుత్వం ఇప్పటికీ సానుకూల నిర్ణయాలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లు ఉపాధి కొరకు అవలంబించాల్సిన చర్యలపైనా, అక్రమంగా నడుస్తున్న ఓలా, ఊబర్, రాపిడో వంటి సంస్థల పై నిషేధం విధించాలన్న డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా ప్రధానమైన డిమాండ్లను చని పోయిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలి.రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వార్షిక రూ. 12,000 అందించాలి.ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉద్యమాన్ని వేగవంతం చేయాలని వినతిపత్రంలోను అంశాలను వివరించారు. దానికి సానుకూలంగా స్పందించి ఆటో యూనియన్ కు న్యాయం చేయడంలో కొంత జాప్యం జరగవచ్చని, త్వరలోనే అన్ని ఆటో మరియు ప్రైవేట్ రవాణా సంఘాలతో చర్చలు నిర్వహించి సమగ్రమైన న్యాయం చేకూరుస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఆ ప్రతినిధుల్లో ఎం.డి. హాబీబ్ (బీ.యం.ఎస్), ఎ. రవి (ఎన్.టి.ఎ.డి.యు), పల్లెర్ల రవి (టి.ఆర్.టి. ఎ.కె.టి.యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంటయ్య గౌడ్ పాల్గొన్నారు ప్రముఖంగా ఉన్నారు.అదే విధంగా డిసెంబర్ నెలలో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించకపోతే, ముఖ్యమంత్రి రేవంత్ ఇంటిని ముట్టడిస్తామని ఆటో సంఘాలు హెచ్చరించాయి.

# ఆరోగ్య కేంద్రంముందు ఆశ కార్యకర్తల ధర్నా




చిగురుమామిడి,డిసెంబర్03 (తెలంగాణ పత్రిక):చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు మంగళవారం ఆశ కార్యకర్తలు 18,000 ఫిక్స్ వేతనం ఇవ్వాలా,పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పెండింగ్ లో లెప్రసి,పల్స్ పోలియో బిల్లులు వెంటనే ఇవ్వాలని ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ ధర్నాకి ఆశ యూనియన్ జిల్లా ప్ర ధాన కార్యదర్శి మారెళ్ళ శ్రీలత హాజరై మాట్లాడుతూ19 సంవత్సరాల నుండి ప్రభుత్వం ఫిక్స్ వేతనం నిర్ణయించకుండా ఆశ కార్యకర్తలతో వెట్టి చాకిరీ చేయించుకుంటుందిప్రభుత్వం 18,000 లు ఫిక్సుడు వేతనం నిర్ణయించాలని,పిఎఫ్, ఈఎస్ఐ.తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని,2 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న లెప్రసీ బిల్లులు వెంటనే ఇవ్వాలని,పల్స్ పోలియో బిల్లులు ఇవ్వాలని, పారితోషకాలు లేని పనులు చేయమని,ఇకనుంచి వెట్టి చాకిరి చేయమని ఆమె అన్నారు ఫిక్స్ వేతనం చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని ఆమె డిమాండ్ చేశారు ధర్నా అనంతరం మెడికల్ ఆఫీసర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆశయూనియన్ మండల అధ్యక్షురాలు నాగేలి పద్మ, మండల కార్యదర్శి బోయినీ ప్రియాంక,అంజలి,సరోజన, కమల, సునీత, శ్వేత,సరోజన, సాహిదవేగం,సంధ్య,లక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

## దశ దిన కార్యక్రమంనకు హాజరైన మోకు దెబ్బ రమేష్ గౌడ్



నర్సంపేట డిసెంబర్ 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణం వల్లభ్ నగర్ కు చెందిన నాలం విజయ్ కుమార్ గౌడ్, రవి కిషన్ గౌడ్ తండ్రి పుల్లయ్య గౌడ్ దశ దిన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమం నకు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరు అవడం జరిగింది. కీ.శే. పుల్లయ్య గౌడ్ చిత్ర పటానికి రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మోకు దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బోడిగే మల్లేశం గౌడ్, కొండి రాము గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి తాళ్లపెల్లి కృష్ణ గౌడ్, నర్సంపేట మండలం ఉపాధ్యక్షులు గంధసిరి సాంబరాజు గౌడ్, నర్సంపేట గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి కుమారస్వామి గౌడ్, వేముల రాజు గౌడ్, గోడిశాల గిరినాద్ గౌడ్, గుండె బోయిన శివకోటి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్ప సురభి కాలనీ లో శేర్లింగంపల్లి కార్పొరేటర్ సమీక్ష,



శేరిలింగంపల్లి నియోజకవర్గం,డిసెంబర్ 03,తెలంగాణ పత్రిక,శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీ పరిసర ప్రాంతలలో డిప్యూటీ కమీషనర్ ముకుంద్ రెడ్డి మరియు వివిధ విభాగల అధికారులతో కలిసి పాదయాత్ర చేపట్టిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. స్థానికవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కార మార్గాన్ని అందించేలా పాదయాత్ర చేపట్టినట్టు తెలిపారు. ముఖ్యంగా రాజీవ్ గృహకల్ప సురభి కాలనీ సరిహద్దులో వర్షాలకు వరద నీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందుకు పటిష్టమైన శాశ్వత పరిష్కారం కొరకు ప్రణాళిక సిద్ధం చేయమని సంబంధిత అధికారులకు ఆదేశించారు. డివిజన్ లోని పలు కాలనీలలో, బస్తిల్లో మంచినీటి లోప్రెషర్ మరియు సేవారేజ్ ఓవర్ ఫ్లో సమస్యల తీవ్రత అధికమయ్యిందని వాటి పరిష్కారానికి జలమండలి అధికారులు వెంటనే ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బస్తీలోని చెట్ల కొమ్మలకు కీటకాలు చేరి బస్తీ వాసులకు ఇబ్బందికరంగా మారినందువల్ల అర్బన్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సిబ్బందితో చెట్ల కొమ్మలు తొలగించాలని కార్పొరేటర్ సూచించారు. డివిజన్ పరిధిలోని ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారమందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డిపార్ట్మెంట్ ఏ హెచ్ ఎం ఓ డాక్టర్ శ్రీకాంత్, వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రేమ్ కుమార్, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, హెచ్ఎండబ్ల్యూ %డ% ఎస్ ఎస్ బి వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, తారానగర్ ఎలక్ట్రికల్ సెక్షన్ సబ్ ఇంజనీర్ వరుణ్, వార్డ్ మెంబర్ శ్రీకళ, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సురభి కళాకారుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్లు చంద్రశేఖర్, వెంకట్ రెడ్డి, సందయ్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ బస్వరాజ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, కోదండరావు, జయకృష్ణ, భాను, జితేంద్ర, యమున, సుధామాలిని, జై శంకర్, గోపికాంత్, వాణి, దుర్గా ప్రసాద్, జిహెచ్ఎంసి సిబ్బంది మరియు స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 15840క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు

### - 960క్వింటాళ్ల సన్న వడ్లు సేకరణ..
### - సమావేశంలో ముదిమాణిక్యం సెంటర్ ఇన్చార్జ్ చీల లక్ష్మారెడ్డి వెల్లడి..



చిగురుమామిడి,డిసెంబర్03(తెలంగాణ పత్రిక):రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముదిమాణిక్యం గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 15840క్వింటాళ్ల వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు డీసీఎంఎస్ సెంటర్ ఇన్చార్జి చీల లక్ష్మారెడ్డి తెలిపారు. మంగళవారం వారు కొనుగోలు సెం టర్ వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొనుగోలు సెంటర్ విజయవంతంగా నడిచేందుకు సహకరించిన రైతులకు, హమాలీలకు, అధికారులకు లక్ష్మారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకురావడంతో,ధాన్యం తూకంలో ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 960క్వింటల్లా సన్న వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసినట్లు లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గ్రామంలోని దాదాపు 3వందల మంది రైతుల వద్ద నుండి వరి ధాన్యాన్ని సేకరించామని, దాదాపు 2వందల మంది రైతులకు ధాన్యం విక్రయించిన డబ్బులను రైతుల అకౌంట్లో ప్రభుత్వం వేసిందన్నారు. రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని లక్ష్మారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని,గతంలో రైతులు ధాన్యం అమ్ముకోవాలంటే నానా ఇబ్బందులు పడేవారు అని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. ఈ సమావేశంలో సెంటర్ సిబ్బంది కోనేటి రాజు,స్వాతి,ఉన్నారు.

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అంతర్గత రహదారుల అభివృద్ధి పనులకు 120 కోట్లు మంజూరు

### -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక):- ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో భాగంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,అర్బన్ డవలప్ మెంట్,హైదరాబాద్ రోడ్ డవలప్ మెంట్ కార్పొరేషన్ శాఖల ద్వారా అంతర్గత రహదారుల పనులకు 120 కోట్ల రూపాయలను సీఎం రేవంత్ రెడ్డి నుండి నియోజక వర్గానికి మంజూరి చేయించారని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంగళవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు.ఇబ్రహీంపట్నం చౌరస్తా నుండి ఆక్టోపస్ వరకు రోడ్డు నిర్మాణ పనులకు 60 కోట్లు.వనస్థలి పురం సాహెబ్ నగర్ రోడ్డు నుండి హయత్ నగర్ వరకు రోడ్డు నిర్మాణ పనులకు 16 కోట్లు.ఇంజాపూర్ నాగార్జున సాగర్ రోడ్డు నుండి తొర్రూర్ వరకు రోడ్డు నిర్మాణ పనులకు 24 కోట్లు.ఇంజాపూర్ హయత్ నగర్ నుండి మునుగనూర్ వరకు రోడ్డు నిర్మాణ పనులకు 20 కోట్లు.మొత్తం 120 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతులమీదుగా శిలాఫలకం వేయనున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం నియోజక వర్గ ప్రజలు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పై హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజల తరపున సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## పదేళ్ల పాలనకి-సంవత్సరపు కాంగ్రెస్ పాలనకి చర్చకు సిద్ధమా..!?

### బి.ఆర్.ఎస్, బిజెపి పార్టీలకు సవాల్ విసిరిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి

నిర్మల్ జిల్లా ప్రతినిధి- డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక:- ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా నిర్మల్ మండలం మేడిపల్లి గ్రామంలో నిర్వహించిన విజయోత్సవాలలో భాగంగా తను మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలం నుండి తెలంగాణ ప్రజలకు గత ప్రభుత్వాలు ఏం చేశాయో చెప్పాలన్నారు దానికి బిజెపి పార్టీ సైతం ప్రజల కొరకు ఎంతవరకు పోరాడిందో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కేవలం సంవత్సర కాలం మాత్రమే గడిచినప్పటికీ పది సంవత్సరాల పాలనకి సంవత్సరపు పాలనకి ఎవరైనా సరే చర్చకు సిద్ధంగా ఉన్నామని ఇరువు పార్టీలకు సవాల్ విసిరారు. అల్లూరి కృష్ణవేణిని అభినందించిన నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు. తెలంగాణ రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్రములోనే అత్యధిక సభ్యత్వం చేసిన నిర్మల్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి ని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూల బొకేతో అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లూరి మల్లా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్, నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ ఎంబరి గంగాధర్, దాసరి మల్లయ్య యాదవ్ వేల్పుల రమేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ లీడర్ షేక్ సమి, పెండం రవి, మైపాల్ రెడ్డి, రియాల్టర్ సత్యం మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## పి జె ఆర్ స్టేడియంలో వికలాంగుల దినోత్సవం నిర్వహించిన గాంధీ



శేర్లింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 03,తెలంగాణ పత్రిక, ప్రజాపాలన విజయోత్సవాలు మరియు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఈరోజు 03-12-2024 పీజేఆర్ స్టేడియం చందానగర్ లో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీ పి.మోహన్ రెడ్డి పర్యవేక్షణలో, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే మరియు పి ఎ సి చైర్మన్ శ్రీ అరెకపూడి గాంధీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దివ్యంగులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ చేయడం జరిగింది, పారిశుధ్య కార్మికులకు అర్బన్ హెల్త్ సెంటర్ శేరిలింగంపల్లి వైద్యులు శ్రీమతి అన్నపూర్ణ మరియు వారి సిబ్బంది,మరియు పరిమిత హాస్పిటల్ నుండి స్త్రీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించి బి.పి,షుగర్,మరియు జనరల్ చెకప్ పరీక్షలు చేయడం జరిగింది. ఆట పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పొదుపు సంఘాల మహిళల తో బోనాలు,బతుకమ్మ ఆటలు నిర్వహించి తెలంగాణ ప్రజా పాలన విజయోత్సవాలను పాటల ద్వారా అలరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో వీల్ చైర్లు -10, ట్రైసైకిల్స్ - 10, హ్యాండ్ స్టిక్స్ - 10 అందచేయడం జరిగింది. చందానగర్ సర్కిల్ కి 141 దివ్యంగుల పరికరాలు అలింకో సంస్థ ద్వారా మంజూరు అయ్యాయని ఈ కార్యక్రమాన్ని సర్కిల్ ఇంజనీరింగ్, యు సి డి , పారిశుధ్య,ఆరోగ్య శాఖ అన్ని విభాగాల సమన్వయం తో విజయవంతం చేయడం జరిగిందని డిప్యూటీ కమిషనర్ గారు తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో శ్రీ జెరిపాటి జైపాల్ గారు తెలంగాణ రాష్ట్ర ఎంబిసి చైర్మన్, మరియు గౌరవ కార్పొరేటర్లు శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి చందానగర్ , శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ మియాపూర్ డివిజన్, శ్రీ వి జగదీశ్వర్ గౌడ్ మాదాపూర్ డివిజన్, శ్రీ రాగం నాగేందర్ యాదవ్ శేరిలింగంపల్లి డివి జన్, శ్రీ మేకల అశోక్ కుమార్, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు శేరిలింగంపల్లి, శ్రీ మహ్మద్ ఫకీర్ సాబ్ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి శేరిలింగంపల్లి, శ్రీ ముకుంద రెడ్డి డిప్యూటీ కమీషనర్ శేరిలింగంపల్లి గారు, శ్రీ పి.మోహన్ రెడ్డి డిప్యూటీ కమీషనర్ చందానగర్ , ప్రాజెక్ట్ అధికారిణి చందానగర్ సర్కిల్ శ్రీమతి ఉషారాణి,ప్రాజెక్టు అధికారిణి శేరిలింగంపల్లి శ్రీమతి నాగమల్లీశ్వరి గారు, సర్కిల్, ఈఈ రాజు , మెడికల్ ఆఫీసర్, డి ఆర్ . కె ఎస్ రవి , డిఇ దుర్గాప్రసాద్ , ఎఇ లు ప్రశాంత్,ప్రతాప్,సంతోష్ రెడ్డి సానిటరీ సూపెర్వైసర్ శ్రీనివాస్ , స్పోర్ట్స్ వీరానంద్ మరియు సర్కిల్ అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హాకీ పోటీలకు బిబిపేట విద్యార్థి ఎంపిక

### - విద్యార్థిని అభినందించిన ప్రధానోపాధ్యాయులు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3:జాతీయస్థాయి హాకీ పోటీలకు బిబిపేట మండల కేంద్రంలోని తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు విద్యార్థిని ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రస్థాయి హాకీ క్రీడా పోటీలలో అండర్ 14 బాలికల విభాగంలో హుజురాబాద్ లో జరిగిన పోటీలలో తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీబీపేట పాఠశాలకు చెందిన విద్యార్థిని సాంద్ర సిబి చక్కటి ప్రతిభ కనబ రిచి గోల్ కీపర్ గా జాతీయస్థాయి పోటీలకు ఎంపికయిందన్నారు. ఆ విద్యార్థినిని ఫిజికల్ డైరెక్టర్ ఆంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది సాంద్ర సి బి ని అభినందించడం జరిగిందన్నారు. ఈ విద్యార్థిని మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మాండ్ సర్ లో జరిగే జాతీయస్థాయి క్రీడా పోటీలలో తెలంగాణ జట్టులో గోల్డ్ కీపర్ గా ఆడనుందన్నారు. ఆ విద్యార్థినిను తాను ప్రత్యేకంగా అభినందిస్తున్నా నన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ తోనే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యం

### -బి ఎస్ పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు





ఇబ్రహీంపట్నం డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక):-బహుజన్ సమాజ్ పార్టీ తోనే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యం అని బి ఎస్ పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు అన్నారు.మంగళవారం రోజు బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో మంచాల మండల పరిధిలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు,మంచాల మండల అధ్యక్షులు నల్ల శివకుమార్ సొంత గ్రామం నోములలో జన కళ్యాణ్ దీవాస్ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు పల్లాటి రాములు మాట్లాడుతు బహుజన్ సమాజ్ పార్టీ తోనే బహుజన్ లకు రాజ్యాధికారం సాధ్యం అని బహుజన రాజ్య స్థాపన రాజ్యాధికార కాంక్ష చిందించే దీశగా పార్టీ నాయకులు పని చేయలన్నారు.జన కళ్యాణ్ దీవాస్ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వ్యాప్తంగా విజయవంతం చేయాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీం పట్నం నియోజకవర్గం అసెంబ్లీ అధ్యక్షులు వంగల క్రిష్ణ ప్రసాద్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మచ్చ మహేందర్,అసెంబ్లీ కోశాధికారి బంగరిగళ్ళ మహేందర్,మంచాల మండల అధ్యక్షులు నల్ల శివకుమార్,పల్లాటి రాజు,మంగళవారం శ్రీను,నల్ల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైకల్యం అనేది శరీరానికి కానీ సంకల్పానికి కాదు

### - మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం-చిన్నారులకు బహుమతులు అందజేసిన విద్యా శాఖ అధికారి మనోహర్



తెలంగాణ పత్రిక:- షాద్ నగర్ డిసెంబర్ 3ఫరూక్ నగర్,వైకల్యం అనేది శరీరానికి కానీ..సంకల్పానికి కాదని అన్నారు మండల విద్యా శాఖ అధికారి టి.మనోహర్.దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఉన్న దివ్యాంగుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా చిన్నారులకు డ్రాయింగ్, విల్ చైర్స్,బెలూన్ గేమ్స్ మొదలైన వాటిలో పోటీలు నిర్వహించడం జరిగింది.అనంతరం చిన్నారులకు బహుమతులు అం దజేశారు.ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ,,,సమా జం మరియు అభివృద్ధి యొక్క ప్రతి స్థాయిలో వికలాంగుల హక్కులు మరియు శ్రేయస్సును ప్రోత్సహించడానికి మరియు రాజకీయ,సామా జిక,ఆర్థిక మరియు సాంస్కృతిక జీవితంలోని అన్ని అంశాలలో వికలాంగుల పరిస్థితిపై అవగాహన పెంచడానికి ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఉండాలని సూచించారు. చిన్నారులతో కలిసి భోజనం చేశారు. చిన్నారుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## ఈవిఎం భద్రతపై కట్టుదిట్టమైన చర్యలు:జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక):జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ల వద్ద భద్రతా ఏర్పాట్లను హాజీపూర్ మండల తహశిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం, మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా క్యాంటీన్ ఓపెనింగ్



సిరిసిల్ల డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక) సిరిసిల్లలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం మరియు మహిళా క్యాంటీన్ ఓపెనింగ్ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాగుల సత్యనారాయణ, చొప్పదండి ప్రకాష్, సంగీతం, శ్రీనివాస్, వెలుమల స్వరూప, కాముని వనిత, ఆకునూరి బాలరాజు, సూర దేవరాజ్, ఎల్లే లక్ష్మీనారాయణ, పిట్టల శ్రీకాంత్, పిట్టల దేవరాజ్, మరియు కాంగ్రెస్ నాయకులతో కార్యక్రమంలో పాల్గొన్నారు

## రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్మాలి : ఏడిఏ ఎల్లయ్య



మునగాల - ప్రతినిధి, డిసెంబర్ 3, (తెలంగాణ పత్రిక)మునగాల మండలంలోని పలు విత్తనాల, ఎరువుల, పురుగుమందుల దుకాణాలను కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని సూచించారు. రికార్డులను తనిఖీ చేశారు. రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారి బి.రాజు తో పాటు డీలర్లు ప్రసాద్, శంకర్, విజయ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా

నస్పూర్, డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక): సింగరేణి వ్యాప్తంగా ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా శ్రీరాంపూర్ ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షులు, కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు ప్రెస్ నోట్ ద్వారా పంపిన 135 సంవత్సరాలుగా సింగరేణి దేశ సేవలో ఉంది. సింగరేణి సంస్థ మరొక 100 సంవత్సరాలు మనగడ సాధించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు శ్రీధర్ బాబు పొంగులేటి సుధాకర్ రెడ్డి, మంత్రి సీతక్క, మన కోల్ బెల్ట్ 12 మంది శాసన సభ్యులను - పార్లమెంట్ సభ్యులను సమన్వయం చేస్తూ అనునిత్యం కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న తెలంగాణ మినిమమ్ వేజెస్ చైర్మెన్ - వేజ్‌బోర్ట్ సభ్యులు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ కార్మికుల సమస్యలపై 40 కి పైగా ప్రభుత్వానికి - సింగరేణి యాజమాన్యానికి లేఖలు వ్రాసి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి - 30-11-2023 నాటి ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం గా ఒక సంవత్సరము పూర్తి చేసుకున్నసందర్భంగా ఈ సంవత్సర కాలంలో బి. జనక్ ప్రసాద్ ప్రభుత్వానికి అనేక కార్మిక సమస్యలు విన్నవించి పరిష్కరించడం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ వయస్సును 335 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలకు పెంచడం జరిగింది. మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ కారుణ్య నియామకాలు 1 సంవత్సరానికి 1000 మందికి ఇవ్వాలని స్వయంగా గౌరవ ఉప ముఖ్యమంత్రి తేది 21-02-2024 రోజున ప్రెస్ మీట్ లో ప్రకటించారు. ఒక్కరూపాయి ప్రీమియం చెల్లించకుండా ఒక కోటి రూపాయల నుండి ఒక కోటి యాభై లక్షల వరకు ఇన్సూరెన్స్ వర్తింప చేశారు. జైపూర్ పవర్ ప్లాంట్ - 1200 మెగా వాట్ల ఉత్పత్తి చేస్తున్నది. దానిలో మరొక 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ వ్యాపార విస్తరణలో భాగంగా 500 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నారు. దీని వల్ల ఉద్యోగ - ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. వ్యాపార విస్తరణలో భాగంగా - 540 మెగా వాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్‌ల నిర్మాణం - ఇప్పటికే 245 మెగా వాట్ల ఉత్పత్తి ప్రారంభించారు. మిగతావి త్వరలో పూర్తి అవుతాయి. సింగరేణి బలమైన ఆర్థిక పునాదులు వేయాలని - నైనీ బ్లాక్ ప్రారంభం ఉత్పత్తి జరిగిన వెంటనే అక్కడ ఉత్పత్తి అయ్యే బొగ్గును - 1600 మెగా వాట్ల థర్మల్ కేంద్రాన్ని అక్కడ పర్పాటు చేయడానికి నిర్ణయించారు. రాజస్థాన్‌లో 1000 నెగా నాట్ల సోలార్ సపర్ ప్లాంట్ ఏర్పాటు జరుగుతుంది. స్థల పరిశీలన చేసారు. అతి పెద్ద రిజర్వాయర్‌లు - నుల్లన్న సాగర్ - మూనేరు డ్యామ్ లలో 500 మెగా వాట్ల సోలార్ ఉత్పత్తికి నిర్ణయించారు. ఆర్.జి -1 ఏరియాలో మూత పడిన ఓపెన్ కాస్ట్ గని వాటర్ నుండి స్టోరేజ్ పంప్డ్ పవర్ ప్లాంట్ బర్పాటు చేయాలని గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ను పర్పాటు చేయాలని ప్రతిపాదించారు. సిమెంట్ కంపెనీలు నిర్మించాలని ప్రతిపాదనలు ఉన్నాయి. లక్షల నుండి 10 లక్షలకు పెంచడం. కార్మికుల వైద్యం కోసం కోట రూపాయలు ఖర్చు అయినా - సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ కు వైద్యం కోసం రెఫరల్ చేయడం. కోల్ బెల్ట్ ప్రాంతాలలో సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ నిర్మించడం. కార్మికులకు మంచినీటిని కాలనీలలో అందించడం కోసం భారీగా మంచినీటి పథకాలను ప్రారంభించడం. కార్తికులకు మిలీనయం క్వార్టర్లు నిర్మించడం - విద్య కోసం సి.బి.ఎస్.సి. సిలబస్ పర్పాటు చేయడం. క్యాంటీన్ల నిర్వహణ పరిశుభ్రంగా ఉంచడం. గనులు - ఓపెన్ కాస్ట్ లలో రక్షణ కొరకు ఎంత ఖర్చు అయినా వెనుకాడకుండా ఖర్చు చేయడం. యువత కోసం - స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ లను పర్పాటు చేయడం. ఒక సంవత్సర కాలంలో కారుణ్య నియామకాలు కాకుండా 2165 కొత్త ఉద్యగాలు వివిధ డిపార్ట్‌మెంట్ లలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా నియమించడం జరిగింది. కొత్త గనులకొరకు ప్రయత్నించి 6 గునులను అత్యవసరంగా ప్రారంభించడం. సింగరేణి కార్మికులకు గత 23 సంవత్సరాలుగా లాభాల వాటా 10% నుండి నేడు 33% గా -నికర లాభం 2412 కోట్ల నుండి 796 కోట్లు చెల్లించారు. దసరా అడ్వాన్సుగా 90 కోట్లు - దీపావళి బోనస్ - పి.ఆర్.సి. 375 కోట్లు - సింగరేణి కార్మికులకు - 10/2024 నెలలో - 1261 కోట్లు చెల్లించారు. కాంట్రాక్టు కార్మికులకు ఇన్సూరెన్స్ వర్తింపజేయడం జరిగింది. కాంట్రాక్టు కార్మికులకు - 25 వేల మందికి - 5,000/- ల బోనస్ గా చెల్లించారు. సింగరేణి వ్యాప్తంగా - ఉజ్వల సింగరేణికి - కార్మికుల పాత్ర అనే అంశంపై అవకాహన కల్పించడానికి సదస్సు నిర్వహించి "బడా ఖానా" పేరుతో అందరికి భోజన వసతి కల్పించారు. ఈ కార్యాచరణలో మంత్రులు - శాసన సభ్యులు -



పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు. సింగరేణి యాజమాన్యం ద్వారా ఐఎన్‌టియుసి సెక్రటరి జనరల్ బి. జనక్ ప్రసాద్ నేతృత్వంలో మన ఐఎన్‌టియుసి కేంద్ర కమిటి - బ్రాంచ్ కమిటి - పిట్ కమిటి నాయకులు అనునిత్యం కార్మికుల సేవలో ఉంటూ వారి హక్కులు కాపాడుతున్నారు - వారికి కృతజ్ఞతలు - ధన్యవాదములు. రాబోవు కాలంలో సింగరేణి కార్మికులకు - కాంట్రాక్ట్ కార్మికులకు అనేక హక్కులు సాధించాలని ఐఎన్‌టియుసి కేంద్ర కమిటి బృందం - మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, - ముఖ్యమంత్రి సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి తేది 28-11-2024 రోజున ప్రధాన సమస్యల పై వారితో చర్చించడం జరిగింది. స్వంత ఇంటి పథకం - 250 గజాల స్థలము - 25 లక్షల వడ్డి లేని ఋణం ఇవ్వాలి. పెర్క్‌లపై ఇన్‌కమ్ ట్యాక్స్ రద్దు గురించి. క్యాడర్ స్కీమ్‌లు సవరించాలి. మారు పేర్ల సమస్యను పరిష్కరించాలి. రిటైర్ అయిన కార్మికులకు 1/2 తులం బంగారం పై సింగరేణి చిహ్నం ముద్రించి ఇవ్వాలి. బి. జనక్ ప్రసాద్ నేతృత్వంలో సీనియర్ ఉపాధ్యక్షులు యస్. నర్సింహా రెడ్డి, పి. ధర్మపురి, యస్. త్యాగరాజన్, కాంపెల్లి సమ్మయ్య, జట్టి శంకర్ రావు ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. మిగిలిన 4 సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మికులకు మరింత సేవ చేయడానికి ఐఎన్‌టియుసి ముందుంటుందని కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నాము

# మావోయిస్టుల మృతదేహాలు బందువులకుఅప్పగింత

### - మావోయిస్టుల మృతదేహాలు బందువులకు అప్పగింతపై ములుగు ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ-సమగ్ర నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశం-మల్లయ్య మృతదేహాన్ని భద్రపరచాలని పోలీసులకు ఆదేశంనిబంధనల మేరకే నడుచుకున్నామని తెలిపిన పోలీసులు

ములుగు,తెలంగాణ పత్రిక. డిశంబర్ 3(ములుగు జిల్లా ప్రతినిధి) ఏటూరునాగారం ఏజెన్సీ చల్పాక దట్టమైన అడవిలో జరిగిన మావోయిస్టు పోలీస్ లకు జరిగిన ఎదురు కాల్పులలో ఆదివారం దళ కమండర్ తో సహా 7 గురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే వారి మృత దేహాలను బందువులకు అప్పగింత ఏటూరు నాగారం మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో ని మార్చరిలో భద్రపరిచిన చల్పాక అడవిలో ఎన్కౌంటర్లో మృతిచెందిన మావోయిస్టులు కుర్స%శీ% మంగు అలియాస్ బద్రు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం పోలీసులు ములుగు డిఎస్పి రవీందర్ . సీఐ అనుముల శ్రీనివాస్ . ఎస్సై తాజుద్దీన్లు వారి సోదరుడు కురుసం సోమ కు మృతదేహం అప్పగించడంతో ఇర్పునర్ బీజాపూర్. వారి స్వగ్రామం కు అంబులెన్స్‌లో వారి సోదరుడు సోమ తీసుకొని వెళ్లారు.జమున మృతదేహంను వారి చిన్నాన ముష్కి లక్ష్మణ్ కి పోలీసులు అప్పగించడంతో జమున స్వగ్రామం పోరువాడ తనం మిర్తూర్ బీజాపూర్ జిల్లాకు అంబులెన్స్ లో తీసుకొని వెళ్లారు. కర్ణాకర్ మృతదేహం నుకామ్ కేర్ పూజారి పామేడ్ స్వగ్రామం కు వారి కుటుంబ సభ్యులకు పోలీసులు మృతదేహం అప్పగించడంతో అంబులెన్స్ లో తీసుకెళ్లారు. కామేష్ మృతదేహంను చతిస్గడ్ అంబులెన్స్‌లో తీసుకెళ్లారు..చతిస్గడ్ చెందిన మావోయిస్టు మృతదేహాలు కిషోర్. జై సింగ్. వారి కుటుంబ సభ్యులు ఎవరూరాకపోవడంతో వారి మృతదేహాలను పోస్టుమార్టం గదిలోనే భద్రపరిచారు. పెద్దపల్లి జిల్లాకు కి చెందిన మల్లయ్య అలియాస్ మధు మృతదేహం ఈనెల ఐదు వరకు హైకోర్టు తీర్పు వెల్లడించేంతవరకు మూడు రోజులపాటు మృతదేహంను ఫ్రీజర్ లో భద్రపరచాలని హైకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో మధు మృతదేహా%శీ% నూ ఫ్రీజర్ లో భద్రపరిచారు.ములుగు ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణసమగ్ర నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశంమల్లయ్య మృతదేహాన్ని భద్రపరచాలని పోలీసులకు ఆదేశంనిబంధ నల మేరకే నడుచుకున్నామని తెలిపిన పోలీసులు, ఏటూరునాగారం ఏజెన్సీ చల్పాక దట్టమైన అడవిలో జరిగిన మావోయిస్టు పోలీస్ లకు జరిగిన ఎదురు కాల్పులలో ఆదివారం దళ కమండర్ తో సహా 7 గురు మావో యిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే వారి మృత దేహాలను బందువులకు అప్పగింత ఏటూరు నాగారం మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో ని మార్చరిలో భద్రపరిచిన చల్పాక అడవిలో ఎన్కౌంటర్లో మృతిచెందిన మావోయిస్టులు కుర్సమంగు అలియాస్ బద్రు.మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం పోలీసులు ములుగు డిఎస్పి రవీందర్ . సీఐ అనుముల శ్రీనివాస్ . ఎస్సై తాజుద్దీన్లు వారి సోదరుడు కురుసం సోమ



కు మృతదేహం అప్పగించడంతో ఇర్పునర్ బీజాపూర్. వారి స్వగ్రామం కు అంబులెన్స్ లో వారి సోదరుడు సోమ తీసుకొని వెళ్లారు.జమున మృతదేహంను వారి చిన్నాన ముష్కి లక్ష్మణ్ కి పోలీసులు అప్పగించడంతో జమున స్వగ్రామం పోరువాడ తనం మిర్తూర్ బీజాపూర్ జిల్లాకు అంబులెన్స్ లో తీసుకొని వెళ్లారు. కర్ణాకర్ మృతదేహంనుకామ్ కేర్ పూజారి పామేడ్ స్వగ్రామం కు వారి కుటుంబ సభ్యులకు పోలీసులు మృతదేహం అప్పగించడంతో అంబులెన్స్ లో తీసుకెళ్లారు. కామేష్ మృతదేహంను చతిస్గడ్ అంబులెన్స్ లో తీసుకెళ్లారు..చతిస్గడ్ చెందిన మావోయిస్టు మృతదేహాలు కిషోర్. జై సింగ్. వారి కుటుంబ సభ్యులు ఎవరూ రాకపోవడంతో వారి మృతదేహాలను పోస్టుమార్టం గదిలోనే భద్రపరిచారు. పెద్దపల్లి జిల్లా కు కి చెందిన మల్లయ్య అలియాస్ మధు మృతదేహం ఈనెల ఐదు వరకు హైకోర్టు తీర్పు వెల్లడించేంతవరకు మూడు రోజులపాటు మృతదేహంను ఫ్రీజర్ లో భద్రపరచాలని హైకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో మధు మృతదేహా%శీ% నూ ఫ్రీజర్ లో భద్రపరిచారు.

## వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలుపు.. నేటికి ఏడాది



వేములవాడ, డిసెంబర్ 03 తెలంగాణ దినపత్రిక, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టి నేటితో సరిగ్గా ఏడాది గడిచింది. తన ప్రత్యర్థి %దీ=ూ%కు చెందిన చల్మెడ లక్ష్మీనరసింహారావుపై 14,581 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అయితే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆయన 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోవడంతో చివరి క్షణంలో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి 5,286 ఓట్ల తేడాతో, 2018 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు.

## ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు

పాలకుర్తి,డిసెంబర్03(తెలంగాణ పత్రిక):డిసెంబర్ 3వ తేదీన ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా పాలకుర్తి మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో దివ్యాంగ విద్యార్థుల ఆటపాటలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రత్యేక బోధనతో పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారిని అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని కోరారు. ప్రతి ఒక్కరూ వైకల్యాన్ని అధిగమించి మానసిక ఉల్లాసంతో అన్ని రంగాలలో పోటీపడి మంచి అవకాశాలను పొంది జీవితంలో అభివృద్ధి చెందాలని కోరారు. అంగవైకల్యాన్ని అధిగమించి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.చెన్నూరు పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు రమేష్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల బమ్మెర ప్రధానోపాధ్యాయులు




ముచింతల రామ్మోహన్ రావు, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు విజయేందర్, రాజశేఖర్, తాడూరి రమేష్, దువ్వ ఇందిరా, పాలకుర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్, ఎమ్మార్సీ సిబ్బంది కిషన్, సరేష్, సునీత, అరుణ, సాంబయ్య, మల్లేష్, వీరస్వామి వివిధ పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ పట్టణంలో ఘనంగా ప్రజపాలన విజయోత్సవాలు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 03, (తెలంగాణ పత్రిక):గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి అధ్యక్షతన, కమీషనర్ గోల్కొండ నర్సయ్య ఆధ్వర్యంలో మంగళవారం గజ్వేల్ పట్ట ణంలో ప్రజాపాలన విజయోత్సవ2ం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 10:00 గంటల నుండి మున్సిపల్ కార్యాల యం నుండి ఓల్డ్ మార్కెట్ హనుమాన్ టెంపుల్ వరకు ర్యాలీ నిర్వహిం చారు. మున్సిపల్ చైర్మన్, కమీషనర్ ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేశారు. పారిశుద్ధ్య కార్మికులు అందించే సేవల గురించి మాట్లాడి సిబ్బందిని అభినందించారు. వారికి వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయించి వారికి కావాల్సిన మందులను ఇప్పించారు.

అనంతరం వారికి సామూహిక భోజన ఏర్పాట్లు కార్యాలయంలో చేశారు.మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, వైస్ చైర్మన్ జకీయోద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కో-అప్షన్ సభ్యులు, కార్యాలయ సెక్షన్ హెడ్స్, మెప్మా సిఓ, ఆర్పీలు, కార్యాలయసిబ్బంది, ఆశావర్కర్లు, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడిగా సలేంద్ర శ్రీనివాస్ యాదవ్

### -పాలకుర్తి మండల కమిటీ ఎన్నిక -ప్రధాన కార్యదర్శిగా సంఘీ వెంకన్న యాదవ్

పాలకుర్తి,డిసెంబర్ 03(తెలంగాణ పత్రిక)అఖిలభారత యాదవ మహాసభ పాలకుర్తి నూతన మండల అధ్యక్షుడిగా పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సిరిసిల్ల గూడెం గ్రామానికి చెందిన సంగి వెంకన్న యాదవ్ లతో పాటు నూతన కార్యవర్గాన్ని నియమించినట్లు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బనుక సిద్ది రాజ్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు, మండల నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా చిలువేరు వీరన్న యాదవ్ (ముత్తారం) తొడుసు మల్లేష్ యాదవ్ (ఈరవెన్ను) చిలువేరు మహేందర్ యాదవ్ (లక్ష్మీనారాయణ పురం) నియమించినట్లు ఆయన తెలిపారు, ఈ సందర్భంగా నూతనంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి సంఘీ వెంకన్న లు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అఖిల భారత యాదవ మహాసభ గ్రామ కమిటీలను పూర్తి చేస్తామని తెలిపారు, భవిష్యత్తులో యాదవ సంఘం హక్కుల సాధన కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు,



ఈ కార్యక్రమంలో చిలువేరి కృష్ణమూర్తి, తోటకూరి పాండు కృష్ణ, బైకానీ ఐలేష్, కత్తుల యాకయ్య, సలేంద్ర వెంకటయ్య, సలేంద్ర సోమన్న, కత్తుల రామచందర్, సంఘం సభ్యులు బెల్లి దేవేందర్, శిల లింగయ్య యాదవ్, బెల్లి సతీష్ యాదవ్ , బెల్లి యుగెందర్ యాదవ్, కత్తుల నరేష్ యాదవ్, కత్తుల సోమన్న యాదవ్, తొడుసు విరాన్న యాదవ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## పట్టణం పరిశుభ్రంగా ఉండాలంటే మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంగా ఉండాలి

### గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 03, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం గజ్వేల్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్మికులకు అందరికీ టెస్టులు చేయించి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. అలాగే మున్సిపల్ కార్మికులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని అన్నారు. అలాగే వారి ఆరోగ్యమే మాకు శ్రీరామరక్ష అని కొనియాడారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండి రోజువారి డ్యూటి సక్రమంగా చేసుకుని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. వారి ఆరోగ్యాన్ని




దృష్టిలో ఉంచుకొని ఈరోజు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని అన్నారు. అలాగే అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ వంటేరు గోపాల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు గంగిసేటి రాజు, మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.